

www.andhrajyothy.com
వెల (Price) : Rs. 8.00
విజయవాడ సిటీ
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI
ఆదివారం | 4-2-2024 | పేజీలు: 14 + 28 పేజీల ఆదివారం అనుబంధం | సంపుటి (Volume) : 64 సంచిక (Issue) : 290
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, హేమంతరుతువు, పుష్యమాసం, బహుళపక్షం; తిథి: నవమి సా. 5.51 తదుపరి దశమి; నక్షత్రం: విశాఖ ఉ. 7.22 తదుపరి అనూరాధ; వర్జ్యం: ఉ. 11.27-1.05; దుర్ముహూర్తం: సా. 4.38-5.23; అమృతఘడియలు: రా. 9.16-10.54; రాహుకాలం: సా.4.30-6.00; సూర్యోదయం: 6.51; సూర్యాస్తమయం: 6.08
Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru



చందమామ.. చిక్కిపోతున్నాడు!
ఇప్పటికే 150 అడుగులు తగ్గిపోయిన చుట్టుకొలత
2

భారతరత్నం



ఆడ్వాణీకి దేశ అత్యున్నత పురస్కారం

రాముడి ప్రాణప్రతిష్ఠ జరిగిన 2 వారాలకే..
'ఎక్స్'లో ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోదీ
ఆ తర్వాత రాష్ట్రపతి భవన్ నుంచి సమాచారం
ఒకే ఏడాదిలో ఇద్దరికి భారత రత్న అవార్డు

ఈ జీవితం దేశానికి అంకితం

నా ఆశయాలు, సిద్ధాంతాలకు దక్కిన గౌరవం
దశాబ్దాల నిస్వార్థసేవకు ప్రతిఫలం లభించింది
కుటుంబం, కార్యకర్తలకు నా కృతజ్ఞతలు
భారతరత్న ప్రకటన తర్వాత ఆడ్వాణీ స్పందన

అత్యంత వినయంతో భారతరత్న పురస్కారాన్ని స్వీకరిస్తున్నా. ఈ జీవితం నాది కాదు.. దేశానిది (ఇదం నమమ) అన్న సంస్కృత సూక్తే నాకు ప్రేరణ. 14వ ఏట ఆర్ఎస్ఎస్‌లో చేరా. నా దేశం కోసం ఏ బాధ్యత అప్పగించినా అంకితభావంతో సేవలందించా. కుటుంబం, లక్షలాది మంది పార్టీ, సంఘ్ కార్యకర్తలకు కృతజ్ఞతలు.
- ఎల్‌కే ఆడ్వాణీ

(న్యూఢిల్లీ - ఆంధ్రజ్యోతి)
రాజకీయ కురువృద్ధుడు.. దేశ రాజకీయాలనే మలుపు తిప్పిన రథ యాత్రికుడు.. ఢిల్లీ పీఠంపై కమలం పువ్వును కూర్చోబెట్టిన యోధుడు.. లాల్‌కృష్ణ ఆడ్వాణీకి కేంద్రం దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారత రత్న' ప్రకటించింది. ఉప ప్రధానిగా పని చేసి.. ప్రధాని రేసులోనూ ముందంజలో ఉండి.. 'మోదీ' ప్రభంజనంలో పక్కకు తప్పుకొన్న ఆయనకు ఇప్పుడు, ఇలా ప్రత్యేకమైన గుర్తింపు లభించింది. రాముడే నినాదంగా, రామజన్మభూమి సాధనే ధ్యేయంగా రాజకీయ ప్రస్థానం కొనసాగించిన ఆడ్వాణీకి.. అయోధ్యలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ జరిగిన రెండు వారాలకే 'భారత రత్న' ప్రకటించడం గమనార్హం! బిహార్ మాజీ ముఖ్యమంత్రి, వెనుకబడిన వర్గాల నాయకుడు కర్పూరీ
మిగతా 2వ పేజీలో...

'రామ రథ' సారథి!

రామజన్మభూమి ఉద్యమానికి రాజకీయ రూపునిచ్చిన ఆడ్వాణీ
'హిందుత్వ'ను ప్రధాన ఎజెండాగా మార్చేసిన అగ్ర నేత
రెండు సీట్ల నుంచి అధికారంలోకి తెచ్చిన ఘనత
ఆరెస్సెస్‌కు ఇష్టుడు
జిన్నాను పొగిడి తెరమరుగు
నరేంద్ర మోదీ రాకతో మసకబారిన ప్రభ



ఇది నాకు భావోద్వేగ క్షణం

అత్యంత గౌరవనీయ రాజనీతిజ్ఞుడు
అట్టడుగు స్థాయి నుంచి ఉప ప్రధానిగా ఎదిగారు
ఆడ్వాణీపై మోదీ ప్రశంసలు

స్వాగతిస్తున్నాం..

కానీ చాలా జాప్యం చేశారు!
ఆడ్వాణీకి అవార్డుపై కాంగ్రెస్ వ్యాఖ్య
ఓట్లు చెదిరిపోకూడదనే..: అఖిలేశ్





దాడి తర్వాత ఆస్పత్రిలో రమణయ్య

తహసీల్దారు దారుణ హత్య

విశాఖను వణికించిన ఘాతుకం
అపార్టుమెంట్ సెల్లార్‌లోనే కడతేర్చాడు
కన్వేయన్స్ డీడ్ జారీపై తహసీల్దారుతో మాట్లాడుతూనే దాడిచేసిన రియల్టర్
రాడ్‌తో తలపై మోదడంతో తీవ్ర రక్తస్రావం
చికిత్స పొందుతూ రమణయ్య మృతి
ఎన్నికలవేళ విజయనగరం జిల్లాకు బదిలీ
చార్జ్ తీసుకుని విశాఖలోని ఫ్లాట్‌కు..
అదే రోజు రాత్రి పథకం ప్రకారం హత్య

విశాఖపట్నం, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): విశాఖలో తహసీల్దారు దారుణ హత్యకు గురయ్యారు. బదిలీపై వెళ్లి విధుల్లో చేరిన కొన్ని గంటల్లోనే తహసీల్దారు సనపల రమణయ్యను కడతేర్చారు. బెదిరింపులు, అపహరణలతో ఇప్పటికే వణికిపోతున్న విశాఖవాసులను ఈ హత్యాకాండ నివ్వెరపరిచింది. రాజధానిగా ప్రభుత్వ పెద్దలు ప్రచారం చేసుకుంటున్న విశాఖలో ఓ ప్రభుత్వ ఉద్యోగిని ఆయన ఇంటి వద్దే హతమార్చిన తీరు సర్వత్రా భయభ్రాంతులకు గురిచేసింది. తమ భద్రత విషయంలో
మిగతా 12వ పేజీలో...



అభిమానమా.. ఉన్మాదమా?

..జగన్ రెడ్డి రాజకీయాలలోకి వచ్చిన నాటి నుంచే ఆయనకు చెందిన సోషల్ మీడియా సైన్యం హద్దూ అదుపూ లేకుండా వ్యవహరిస్తోంది. అతగాడు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఈ ఉన్మాద మూక వాచాలత్వానికి అంతులేకుండా పోయింది.

..రాష్ట్ర ప్రజలందరూ తనను 'జగనన్నా' అని పిలవాలని కోరుకుంటున్న జగన్ రెడ్డి, తనను యాభై ఏళ్లుగా 'అన్నా' అని పిలుస్తూ కలసిమెలసి ఆడుతూ పాడుతూ గడిపిన సొంత చెల్లెళ్లు తమను అవమానిస్తున్నారని రోదిస్తున్నప్పటికీ పట్టించుకోకుండా షిక్కటి షిరునవ్వులు చిందించడం ఎలా సాధ్యం?

..షర్మిల రాజశేఖర రెడ్డికే పుట్టిందని విజయమ్మ చెప్పుకోవాలా? ఇంతకంటే అవమానం, అపచారం ఉంటుందా? షర్మిల తన తండ్రి రక్తం పంచుకొని పుట్టలేదని జగన్మోహన్ రెడ్డి చెప్పగలరా?

..ఒక బ్రాహ్మణుడిని పెళ్లి చేసుకున్న షర్మిల 'రెడ్డి' కాబోదనే మరో దిక్కుమాలిన వాదాన్ని కూడా తెరపైకి తెచ్చారు. బ్రాహ్మణులైతే రాజకీయాలకు పనికిరారా? జగన్మోహన్ రెడ్డి తరఫున బైబిల్ పట్టుకొని మరీ ప్రచారం చేస్తున్న ఆయన మేనత్త విమల తనను తాను వైఎస్ విమలా రెడ్డిగానే చెప్పుకొంటున్నారు కదా? నిజానికి విమల ఒక దళితుడిని వివాహం చేసుకున్నారు.

..తమ ఏకైక సోదరి విమలకు హైదరాబాద్‌లో ఒక పెద్ద ఇల్లును, విజయవాడలోని రాజ్ -యువరాజ్ థియేటర్లలో వాటాను రాజశేఖర రెడ్డి, వివేకానంద రెడ్డి ఆనందంగా పంచి ఇచ్చారు. రాయలసీమ సంస్కృతి అంటే ఇదీ! అదే కుటుంబం నుంచి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు చేస్తున్నది ఏమిటి?

..జగన్‌కు బెయిల్ కోసం సోనియా వద్దకే కాదు- అప్పట్లో ఆమెకు సలహాదారుడుగా ఉన్న అహ్మద్ పటేల్‌ను విజయమ్మ, భారతీ రెడ్డి పలుమార్లు కలసి వేడుకున్నట్టు అప్పట్లోనే కొందరికి తెలుసు. బెయిల్ కోసం కాళ్ల బేరానికి దిగిన జగన్ రెడ్డి 'పులివెందుల పులి' ఎలా అవుతారు?

..తన బెయిల్ రద్దు కాకుండా ఉండటం కోసం, తన కేసుల విచారణ ముందుకు సాగకుండా ఉండేందుకు కేంద్రంలోని బీజేపీ పెద్దలకు ఊడిగం చేయడం నిజం కాదా? రాష్ట్ర ప్రయోజనాలు గాలికి పోయినా ఫర్వా లేదు- తనకు రక్షణ కల్పిస్తే చాలు అని ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా వద్ద మోకరిల్లడం నిజం కాదా? ఇలాంటి మనిషికి 'పులి' అంటూ భుజకీర్తులు తగిలించడం హాస్యాస్పదంగా ఉంటుంది.

..మడమ తిప్పడంలో కూడా జగన్ రికార్డు సృష్టించారు. గతంలో సోనియా వద్ద, ఇప్పుడు మోదీ-షాల వద్ద మడమ తిప్పుతూనే ఉన్నారు. అందుకే కాబోలు ఆయన కాలి మడమ తరచూ బెణుకుతూ ఉంటుంది.

కొత్త పలుకు | ఆర్కే విశ్లేషణ 4లో..



అనంతపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న డీఎస్సీ అభ్యర్థులు

దగా డీఎస్సీ వద్దు.. మెగా డీఎస్సీ కావాలి

నాలుగేళ్లు ఊరించి మినీ డీఎస్సీ ప్రకటనా? 12
నిరుద్యోగులకు జగన్ ప్రభుత్వం నయవంచన
పాలన చేతకాకుంటే రాజీనామా చేసి పోండి
సీఎం జగన్‌పై డీవైఎఫ్ఐ నేతల మండిపాటు
అనంత కలెక్టరేట్‌ను ముట్టడించిన నిరుద్యోగులు

మేం చెప్పిందే రూల్

ఐదేళ్లలో కోటి టన్నుల అమ్మకం సాధ్యమే
టెండర్ డాక్యుమెంట్ ఫీజు తగ్గించం
బెరైటీస్ ప్రీబిడ్ సమావేశంలో కాంట్రాక్టర్లకు ఏపీఎండీసీ సమాధానం 12
సంస్థకు నష్టం వచ్చే అంశాలపై మౌనం

ఇది పశు ప్రవర్తన

షర్మిలకు అండగా నిలబడతాం: రాహుల్



మహిళలను కించపరచడం అమానుషం
ఇలాంటి పిరికిపంద చర్యలతో కాంగ్రెస్ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరు
ప్రజా మద్దతు చూసి వణుకు: వేణుగోపాల్
ఓటమిని ఎదుర్కోలేని పిరికివాళ్లే క్రూరత్వాన్ని ఆశ్రయిస్తారు!
సీఎం జగన్‌పై షర్మిల పరోక్ష వ్యాఖ్యలు

అమరావతి, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, వివేకా కుమార్తె సునీతారెడ్డిపై వైసీపీ మూక సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది. వీరిద్దరికీ పార్టీ మొత్తం అండగా ఉంటుందని ప్రకటించింది. మహిళలను కించపరచడం అమానుషమని, ఇది పశు ప్రవర్తనేనని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా మండిపడ్డారు. మహిళలను బెదిరించడం, అవమానించడం నీచమని, పిరికిపందల చర్య అని ఆక్షేపించారు. ఇవి కాంగ్రెస్ ఆత్మస్థయిర్యాన్ని దెబ్బ తీయలేవని పేర్కొన్నారు. షర్మిలకు
మిగతా 11వ పేజీలో...

నాకొద్దీ రాజకీయాలు!



ఎన్నికల బరిలో నిలబడను.. విలువ లేనిచోట ఉండలేను
తేల్చిచెప్పిన ఎంపీ వేమిరెడ్డి?.. సీఎం జగన్‌కు మరో బిగ్ షాక్
నెల్లూరు సిటీ సమన్వయకర్తగా ఖలీల్ నియామకంతో మనస్తాపం
ఆయన్ను కలిసేందుకూ విముఖత.. కుటుంబంతో సహా ఢిల్లీకి
11

జగన్ రాకముందే.. జనం జంప్!

'నా అక్క చెల్లెమ్మలు' అనగానే వైసీపీ శ్రేణుల పరుగు
ప్రసంగం మొదలైన కాసేపటికే సగం సభా ప్రాంగణం ఖాళీ
వెళ్లిపోదామంటే దారిలేదు
వేదికపై సీఎం ప్రసంగిస్తుండగా హైవేపై బస్సుల నిలిపివేత
జిల్లాలు దాటి వచ్చినవారు బస్సుల్లోనే వేచిఉన్న వైనం



దెందులూరు సభలో సీఎం మాట్లాడుతుండగానే వెళ్లిపోతున్న జనం

(ఏలూరు-ఆంధ్రజ్యోతి)
నూట పదెకరాల సువిశాల ప్రాంగణంలో భారీ బహిరంగ సభ.. అందులోనే సీఎం దిగడానికి హెలిప్యాడ్.. అభ్యర్థులను పూర్తిగా ఖరారు చేయకముందే.. వారు పక్కన లేకుండానే ఎన్నికల ప్రచార సంరంభం.. 1,600 ఆర్టీసీ బస్సుల్లో 50 నియోజకవర్గాల నుంచి కేడర్ తరలింపు.. ఒక్కో జిల్లా నుంచి
మిగతా 11వ పేజీలో...

నేను సీఎం కాకపోతే..!

పెన్షన్లు సహా ఏ పథకాలూ అందవు
నాకు ఓటేయకపోవడమంటే పథకాలు వద్దనుకున్నట్లే
లబ్ధిపొందిన ప్రతి ఒక్కరూ నా స్టార్ క్యాంపెయినర్‌గా రండి
వంద ఇళ్లకు వెళ్లి ఓట్లేయించండి
'సిద్ధం' సభలో జగన్ బెదిరింపులు



'రామ రథ' సారథి!



రామజన్మభూమి ఉద్యమానికి రాజకీయ రూపునిచ్చిన ఆడ్వాణీ

లాల్ కృష్ణ ఆడ్వాణీ.. భారత రాజకీయాల్లో పరిచయమే అక్కర్లేని పేరు.. బీజేపీకి అగ్ర నేతగానే కాదు.. రామజన్మభూమి ఉద్యమానికి రాజకీయ రూపం తీసుకొచ్చి.. దేశ లౌకికవాద రాజకీయాల్లోకి 'హిందూత్వ'ను చొప్పించిన నాయకుడిగా విమర్శలపాలైనా.. బీజేపీ, ఆర్ఎస్ఎస్ శ్రేణుల గౌరవం మాత్రం ఇతోధికంగా సంపాదించారు. 1984లో కేవలం రెండు లోక్‌సభ సీట్లు ఉన్న పార్టీని.. తన కష్టంతో.. వ్యూహచాతుర్యంతో అనతికాలంలోనే బలోపేతం చేసి.. 1996లో ఏకైక అతిపెద్ద పార్టీగా.. 1998, 99ల్లో అధికార పార్టీగా ఎదిగేలా చేశారు. రామజన్మభూమికి సంపూర్ణ మద్దతు ప్రకటించడమే కాదు.. సోమ్‌నాథ్ నుంచి అయోధ్య వరకు రామ రథయాత్ర చేపట్టి.. రామాలయ నిర్మాణాన్ని బీజేపీ ప్రధాన ఎజెండాగా మార్చేశారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌కు అత్యంత సన్నిహితుడిగా మారారు. బీజేపీని కాంగ్రెస్, వామపక్షాలు అంటరాని పార్టీగా చూసినా.. సమతా పార్టీ, జనతాదళ్ వంటి సోషలిస్టు పార్టీలు దానిని అక్కున చేర్చుకునేలా చేశారు. తన సారథ్యంలో బీజేపీ గెలిచినా.. ప్రధాని పదవికి అటల్ బిహారీ వాజపేయిని ప్రతిపాదించి.. తనకు పదవీలాలస లేదని.. పదవుల కంటే పార్టీయే మిన్నని చాటారు. హిందీ రాష్ట్రాల్లో సంస్థాగతంగా బీజేపీని బలోపేతం చేయడానికి ఎంతో కృషిచేశారు. మచ్చలేని నాయకుడు. హవాలా కుంభకోణం దేశాన్ని ఊపేసినప్పుడు.. సదరు డైరీల్లో తన పేరు ఉండడంతో కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేశారు. కోర్టులో కేసు తేలేవరకు ప్రభుత్వానికి దూరంగా ఉన్నారు. పాకిస్థాన్‌లో తన జన్మస్థానమైన కరాచీ వెళ్లి.. ద్విజాతి సిద్ధాంతకర్త, మతప్రాతిపదికన దేశం విడిపోవడానికి కారణమైన ముస్లింలీగ్ వ్యవస్థాపకుడు మహ్మదాలీ జిన్నాను లౌకికవాది అని పొగిడి సంఘ్ ఆగ్రహాన్ని చవిచూశారు. దాని ఫలితంగానే క్రమంగా తెరమరుగయ్యారు. సంఘ్ 2014లో ఆయన్ను కాదని.. ఆయన శిష్యుడైన గుజరాత్ సీఎం నరేంద్ర మోదీని జాతీయ యవనికపైకి తేవడంతో ఆయన ప్రభ మసకబారింది. గత ఐదేళ్లుగా పూర్తిగా రాజకీయాలకు దూరంగా ఉన్న ఆయనకు మోదీ ప్రభుత్వం భారతరత్న పురస్కారం ప్రకటించి విస్మయానికి గురిచేసింది.

\- సెంట్రల్ డెస్క్



ఆడ్వాణీ రథయాత్ర (ఫైల్ ఫొటో)

జీవిత విశేషాలు..

- ఆడ్వాణీ 1927 నవంబరు 8న కరాచీలో పుట్టారు.
- 1942లో 14వ ఏట ఆరెస్సెస్‌లో చేరారు.
- 1947 సెప్టెంబరులో దేశ విభజన విద్వేషాలు ప్రజ్వరిల్లిన సమయంలో కట్టుబట్టలతో పాకిస్థాన్ నుంచి తప్పించుకుని రైలులో ఢిల్లీ చేరుకున్నారు.
- ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా రాజస్థాన్‌లో పనిచేశారు. గాంధీజీ హత్యానంతరం ఆరెస్సెస్‌ను నిషేధించినప్పుడు అజ్ఞాత వాసం గడిపారు.
- తర్వాత సంఘ్ మార్గదర్శకత్వంలో ఏర్పాటైన భారతీయ జనసంఘ్‌లో చేరారు. అప్పటికే జనసంఘ్ తరఫున లోక్‌సభ సభ్యుడిగా ఉన్న అటల్ బిహారీ వాజపేయికి సహాయకుడిగా పనిచేసేందుకు 1957లో ఢిల్లీ వచ్చారు.
- 1965లో కమలను వివాహం చేసుకున్నారు.
- 1972లో జనసంఘ్ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నిక.
- ఎమర్జెన్సీ వ్యతిరేక ఉద్యమంలో 1975 జూన్‌లో వాజపేయితో పాటు అరెస్టు. ఆ తర్వాత లోక్‌సభ ఎన్నికల్లో జనతా పార్టీ గెలిచాక మొరార్జీ ప్రభుత్వంలో 1977 మార్చి నుంచి 1979 జూలై వరకు కేంద్ర సమాచార మంత్రిగా బాధ్యతలు.
- 1980లో బీజేపీ స్థాపనలో కీలక భూమిక. 1986లో వాజపేయి తర్వాత బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నిక. 1991 వరకు కొనసాగిన ఆడ్వాణీ.
- 1989 ఎన్నికల్లో బీజేపీ 85 సీట్లలో విజయం. వీపీ సింగ్ నాయకత్వంలోని నేషనల్ ఫ్రంట్‌కు మద్దతు.
- రామాలయ నిర్మాణం డిమాండ్‌తో 1990 సెప్టెంబరు 25న సోమనాథ్ నుంచి అయోధ్యకు రామ రథయాత్రకు శ్రీకారం. రోజుకు 300 కి.మీ. చొప్పున ప్రయాణం.
- 1990 అక్టోబరు 24న బిహార్‌లోని సమస్తిపూర్‌లో ఆడ్వాణీ అరెస్టు. మతకల్లోలాలకు యాత్ర ఆజ్యం పోస్తోందంటూ నాటి సీఎం లాలూప్రసాద్ రథ యాత్రను అడ్డుకున్నారు.
- 1991 లోక్‌సభ ఎన్నికల్లో 120 సీట్లలో బీజేపీ ఘనవిజయం. ప్రధాన ప్రతిపక్షంగా అవతరణ.
- 1992 డిసెంబరు 6న అయోధ్యలో కరసేవ సందర్భంగా.. ఆడ్వాణీ, వాజపేయి, ఇతర బీజేపీ అగ్ర నేతల సమక్షంలోనే బాబ్రీమసీదు కూల్చివేత ఘటన.
- 1993 నుంచి 98 వరకు మళ్లీ బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నిక. 1996 ఎన్నికల్లో తొలిసారి బీజేపీ 161 స్థానాలతో అతిపెద్ద పార్టీగా అవతరణ. ప్రధానిగా వాజపేయి ప్రమాణం. సాధారణ మెజారిటీ కూడగట్టుకోలేక పదవికి రాజీనామా.
- 1998 ఎన్నికల్లో 182కి పెరిగిన బీజేపీ ఎంపీ స్థానాలు. ఇతర పార్టీలతో ఎన్‌డీఏ ఏర్పాటుచేసి గద్దెనెక్కిన వాజపేయి. హోం మంత్రిగా ఆడ్వాణీ బాధ్యతలు.
- 1998-2004 వరకు కేంద్ర హోం మంత్రిగా.. 2002 నుంచి 2004 వరకు దేశ ఉపప్రధానిగా ఆడ్వాణీ.
- 2009-14 నడుమ ప్రధాన ప్రతిపక్ష నేత.
- 2013లో బీజేపీ ఎన్నికల ప్రచార సారథిగా గుజరాత్ సీఎం మోదీని ప్రతిపాదించిన సంఘ్. వ్యతిరేకించిన ఆడ్వాణీ.
- 2014లో బీజేపీకి తొలిసారి లోక్‌సభలో సంపూర్ణ మెజారిటీ. మోదీ ప్రధానిగా ఎన్నిక. ఆడ్వాణీ లోక్‌సభకు ఎన్నికైనా.. ఎలాంటి పదవీ ఇవ్వని మోదీ.
- తాజాగా భారతరత్న పురస్కారం ప్రకటన.

ఈ జీవితం దేశానికి అంకితం

» రాష్ట్రపతి ముర్ము, మోదీకి ఆడ్వాణీ ధన్యవాదాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): "ఈ జీవితం నాది కాదు.. దేశానిది (ఇదం నమమ)" అన్న సంస్కృత సూక్తే నాకు ప్రేరణ. 14వ ఏట ఆర్ఎస్ఎస్‌లో చేరా. నా ప్రియమైన దేశం కోసం ఏ బాధ్యత అప్పగించినా అంకితభావంతో సేవలందించా. దశాబ్దాల ఈ నిస్వార్థ సేవకు ప్రతిఫలం లభించింది. వ్యక్తిగతంగానే కాదు.. నా ఆశయాలు, సిద్ధాంతాలకు గౌరవం దక్కింది" అని అన్నారు బీజేపీ కురు వృద్ధుడు, మాజీ ఉప ప్రధాని ఎల్‌కే ఆడ్వాణీ. 'భారత రత్న' ప్రకటన అనంతరం ఆయన ఓ ప్రకటనలో స్పందించారు. అత్యంత వినయంతో ఈ పురస్కారాన్ని స్వీకరిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపారు. తాను అత్యంత సన్నిహితంగా పనిచేసిన పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ, మాజీ ప్రధాని వాజపేయిని స్మరించుకున్నారు. కుటుంబం, లక్షలాది మంది పార్టీ, సంఘ్ కార్యకర్తలతో పాటు భార్య దివంగత కమలా ఆడ్వాణీని గుర్తు చేసుకుని కృతజ్ఞతలు తెలిపారు. వారందించిన మానసిక స్థైర్యంతోనే ప్రజాసేవలో కొనసాగినట్లు వివరించారు. అభివృద్ధిలో భారతదేశం వైభవోన్నతంగా ముందుకుసాగాలని ఆడ్వాణీ ఆకాంక్షించారు.

ప్రజా సేవకు గొప్ప గుర్తింపు: ఆడ్వాణీ కుటుంబం

ఆడ్వాణీకి భారతరత్న ప్రకటన పట్ల ఆయన కుటుంబం అత్యంత ఆనందించింది. జీవితాంతం అందించిన ప్రజా సేవకు గొప్ప గుర్తింపు లభించిందని పేర్కొంది. ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపింది. దేశ అత్యున్నత పురస్కారం దక్కిన సంగతి తెలిసి తన తండ్రి కళ్లలో ఆనందభాష్పాలు రాలాయని ఆడ్వాణీ కుమారుడు జయంత్ చెప్పారు. ఢిల్లీలోని నివాసంలో తండ్రికి కుమార్తె ప్రతిభా ఆడ్వాణీ లడ్డూ తినిపించారు. ఈసమయంలో తన తల్లి లేకపోవడం ఒక్కటే లోటని అన్నారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: బీజేపీ సీనియర్ నేత ఎల్‌కే ఆడ్వాణీకి దేశ 'భారత రత్న' ప్రకటించడం పట్ల ఆ పార్టీ నేతలు, కేంద్ర మంత్రులు హర్షం వ్యక్తం చేశారు. దేశానికి ఎనలేని సేవలందించిన తమ మార్గ నిర్దేశకుడికి తగిన గౌరవం లభించిందంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆడ్వాణీ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపారు. దేశానికి, పార్టీకి ఆడ్వాణీ అందించిన సేవలు వెలకట్టలేనివని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. భారత రాజకీయాల్లో ప్రమాణాలు నెలకొల్పిన గొప్ప రాజకీయవేత్త ఆడ్వాణీకి భారతరత్న ప్రకటించడం కోట్లాది మంది దేశ ప్రజలకు దక్కిన గౌరవం అని అభిప్రాయపడ్డారు. దేశ రాజకీయాల్లో

అంకితభావం అంటే ఆడ్వాణీ

అంకిత భావం అంటే ఎల్‌కే ఆడ్వాణీయేనని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. దేశ అభివృద్ధి కోసం ఆడ్వాణీ అందించిన సేవలు చిరస్మరణీయం, స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. స్వాతంత్ర్యం తర్వాత దేశ పునర్నిర్మాణంలో ఆడ్వాణీ పాత్ర కీలకమని, నిష్పక్షపాతానికి ఆడ్వాణీ నిదర్శనమని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. దేశ సేవకు జీవితాన్ని అంకితం చేసిన 'నేషనల్ హీరో' ఆడ్వాణీకి భారతరత్నతో తగిన గౌరవం లభించిందని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ హర్షం వ్యక్తం చేశారు. తన లాంటి ఎందరో సామాన్య కార్యకర్తలకు మార్గదర్శి, లక్షలాది మందికి స్ఫూర్తిప్రదాత అయిన ఆడ్వాణీకి భారతరత్న ప్రకటించడం ఆనందంగా ఉందని కేంద్ర మంత్రి కిరెన్ రిజిజు పేర్కొన్నారు. ఆడ్వాణీ నైతిక విలువలు, నిబద్ధతకు తిరుగులేని నిదర్శనమని బీజేపీ నేత, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామీ అభిప్రాయపడ్డారు. ఆడ్వాణీ ఓ గొప్ప రాజనీతిజ్ఞుడు అని అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ అన్నారు.

ఇది భావోద్వేగ క్షణం: మోదీ

ఆడ్వాణీకి భారత రత్న ప్రకటించిన సమయం తనకు ఎంతో భావోద్వేగం కలిగించిన క్షణమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ పురస్కారం గురించి ఆడ్వాణీతో స్వయంగా మాట్లాడి అభినందించానని ఎక్స్‌లో పోస్టు చేశారు. మన కాలంలో అత్యంత గౌరవనీయుడైన రాజనీతిజ్ఞుడు, దేశ అభివృద్ధికి చరిత్రాత్మకమైన పాత్ర పోషించిన నాయకుడు ఆడ్వాణీ అని కొనియాడారు. ఆయన జీవితం అట్టడుగు స్థాయి నుంచి దేశానికి సేవ చేయడం ప్రారంభించి ఉప ప్రధానిగా ఎదిగారన్నారు. ఆడ్వాణీ నుంచి నేర్చుకునేందుకు తనకు లెక్కలేనన్ని అవకాశాలు రావడం తన అదృష్టమన్నారు.

భారతరత్నం ఆడ్వాణీ

(మొదటి పేజీ తరువాయి)

ఠాకూర్‌కు ఇప్పటికే 'భారత రత్న' ప్రకటించారు. అనూహ్యంగా... ఆడ్వాణీని కూడా ఈ అత్యున్నత పురస్కారానికి ఎంపిక చేస్తూ శనివారం ప్రకటన వెలువడింది. ప్రధాని మోదీ స్వయంగా 'ఎక్స్' (ట్విటర్) వేదికగా ఈ ప్రకటన చేశారు. ఆ వెంటనే... రాష్ట్రపతి భవన్ కూడా అధికారికంగా ఈ ప్రకటన చేసింది. 'మాజీ ఉప ప్రధాని ఎల్‌కే ఆడ్వాణీకి భారత రత్న ప్రదానం చేయాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిర్ణయించారు' అని అందులో తెలిపారు. ఆ వెంటనే మీడియా ప్రతినిధులు ఆడ్వాణీ నివాసానికి చేరుకున్నారు. వారికి దూరం నుంచే ఆయన అభివాదం చేశారు. 'భారత రత్న' ప్రకటనపై తన తండ్రి ఎంతో సంతోషంగా ఉన్నారని, ప్రధానికి ధన్యవాదాలు తెలిపారని ఆడ్వాణీ కుమార్తె ప్రతిభ తెలిపారు. బీజేపీ వ్యవస్థాపకులు, ఆ పార్టీ కీలక నేతలందరికీ మోదీ ఈ పదేళ్లలో ఉన్నత పౌర పురస్కారాలు ప్రకటించారు. మరీ ముఖ్యంగా... 'ఇద్దరు మిత్రులు' వాజపేయి, ఆడ్వాణీ ఇద్దరినీ 'భారత రత్న'తో సత్కరించారు. వాజపేయికి 2015లో ఆయన అవసాన దశలో ఉన్న కాలంలో భారత రత్న ప్రకటించారు. 2017లో మరో బీజేపీ కురువృద్ధ నేత 89 సంవత్సరాల మురళీ మనోహర్ జోషికి కూడా పద్మ విభూషణ్ పురస్కారాన్ని అందించారు. ఇటీవల వెంకయ్య నాయుడుకు 'పద్మవిభూషణ్' ప్రకటించారు. ఇలా బీజేపీలోని పాత తరం నేతలందరినీ మోదీ సత్కరించుకున్నారు.



శనివారం ఎక్స్‌లో మోదీ పోస్టు చేసిన ఫొటో

ఆడ్వాణీ మహనీయుడు: కిషన్ రెడ్డి, సంజయ్

హైదరాబాద్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): ఆడ్వాణీ మార్గదర్శకుడు, మహనీయుడు అని బీజేపీ తెలంగాణ నేతలు కిషన్ రెడ్డి, బండి సంజయ్ అన్నారు. ఆడ్వాణీతో నడిచిన ప్రతీ క్షణం కొత్త విషయం నేర్చుకోవచ్చునని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. దేశ భక్తుడిగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా దేశానికి ఎనలేని సేవలందించిన ఆడ్వాణీ... రథయాత్రతో రామమందిర నిర్మాణానికి అంకురార్పణ చేసిన మహనీయుడని బండి సంజయ్ అన్నారు.



ఆడ్వాణీకి శుభాకాంక్షలు తెలుపుతున్న మనోహర్ జోషి

స్వాగతిస్తున్నాం.. కానీ జాప్యం చేశారు: కాంగ్రెస్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: ఎల్‌కే ఆడ్వాణీకి భారతరత్న ప్రకటించడంతో ఆయనకు పలువురు ప్రతిపక్ష నేతలు అభినందనలు తెలిపారు. ఆడ్వాణీకి భారతరత్నను స్వాగతిస్తున్నామని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే చెప్పారు. కాంగ్రెస్ ఢిల్లీ నేత సందీప్ దీక్షిత్ స్పందిస్తూ ప్రధాని మోదీకి, బీజేపీకి ఆడ్వాణీ చాలా ఆలస్యంగా గుర్తుకొచ్చారన్నారు. రానున్న ఎన్నికల్లో తన ఓట్లు చెల్లాచెదురుకాకుండా కాపాడుకునేందుకు బీజేపీ ప్రభుత్వం తన పదవీకాలం చివర్లో ఆడ్వాణీకి భారతరత్న ప్రకటించిందని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ అన్నారు. ఇది ఆడ్వాణీపై గౌరవంతో ఇచ్చిందికాదన్నారు. ఆడ్వాణీకి భారతరత్నపై శివసేన (ఉద్ధవ్ వర్గం) హర్షం వ్యక్తం చేసింది. ఆడ్వాణీకి ఎన్సీపీ అధ్యక్షుడు శరద్ పవార్, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, ఆర్జేడీ నేత మనోజ్ ఝా అభినందనలు తెలిపారు. ఇదిలా ఉండగా, ఆడ్వాణీకి భారత రత్న ప్రకటించడం దురదృష్టకరమని మజ్లిస్ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. ఆడ్వాణీ చేపట్టిన రథయాత్రతో దేశ వ్యాప్తంగా మతఘర్షణలు జరిగాయని, అల్లర్లలో అనేక మంది అమాయకులు అసువులు బాసారని గుర్తు చేశారు. వారి సమాధులనే ఆడ్వాణీ మెట్లుగా వినియోగించుకున్నారని ఒవైసీ మండి పడ్డారు.

చందమామ... చిక్కిపోతున్నాడు!

ఇప్పటికే 150 అడుగులు తగ్గిపోయిన చుట్టుకొలత

» ఎండిన ద్రాక్షపై వచ్చినట్లు చంద్రుడిపై ముడతలు

» జాబిల్లి అంతర్భాగంలో శీతలీకరణ ప్రక్రియతోనే...

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: 'తెలిసిందిలే... తెలిసిందిలే.. నెలరాజ నీ రూపు తెలిసిందిలే...' అంటూ ఎన్ని పాటలు పాడుకున్నా చంద్రుడి గురించి మనకు తెలిసింది ఆవగింజంత కూడా లేదని తేలిపోయింది. జాబిల్లికి సంబంధించి ఆసక్తికరమైన, సవాలుతో కూడిన విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. అదేమిటంటే మన చందమామ బక్కచిక్కిపోతోంది. అంతర్భాగంలో శీతలీకరణ ప్రక్రియ ఫలితంగా జాబిల్లి కుంచించుకుపోతున్నట్లు తేలింది. ఈ క్రమంలో ఏర్పడే సంకోచాలతో ఎండిన ద్రాక్ష పండుపై వచ్చినట్లే చంద్రుడి ఉపరితలంపైనా ముడతలు పడుతున్నాయి. సాంకేతిక పరిభాషలో 'పీడన భ్రంశం'గా పిలిచే ఈ ముడతలు ప్రాథమికంగా చంద్రుడి భౌగోళిక స్వరూపాన్నే మార్చేస్తున్నాయి. గత కొన్ని లక్షల సంవత్సరాల కాలంలో చందమామ దాదాపు 150 అడుగుల మేర చిక్కిపోయాడని తాజా అధ్యయనంలో వెల్లడైంది. లోపలి పొరలు చల్లబడుతున్న కొద్దీ పెళుసుగా ఉన్న చంద్రుడి ఉపరితలంపై పగుళ్లు, గుట్టలు, లోయలు వంటివి ఏర్పడుతున్నాయి. కొన్ని పదుల మీటర్లు ఎత్తున ఉండే ఈ గుట్టలు చంద్రుడి మారుతున్న స్వరూపానికి నిదర్శనం. జాబిల్లి ఉపరితలం భౌగోళికంగా నిద్రాణ స్థితిలో ఉంటుందని ఇప్పటి వరకూ ఉన్న భావనలకు ఇది పూర్తి విరుద్ధంగా ఉండటంతో పాటు భవిష్యత్తులో చంద్రుడిపై చేపట్టే అన్వేషణలకు సంబంధించి ఆందోళన రేకెత్తించే అంశంగా మారింది. తాజాగా ఏర్పడిన పగుళ్ల చంద్రుడి ఉపరితలం నేటికీ చురుకుగానే స్పందిస్తోందని చెప్పడానికి ఒక సూచన. వీటి కారణంగానే జాబిల్లి ఉపరితలంపై తరచూ ప్రకంపనాలు వస్తున్నాయని శాస్త్రవేత్తలు విశ్లేషిస్తున్నారు. ఈ చంద్రకంపాలను ఎదుర్కోవాల్సి రావడం వ్యోమగాములకు అదనపు సవాలుగా మారుతుందని హెచ్చరిస్తున్నారు. చంద్రుడి క్రియాశీల స్వభావానికి విరుద్ధంగా దాని డైనమిక్ స్వభావాన్ని గుర్తించాల్సిన అవసరాన్ని ఈ పరిశోధనలకు నేతృత్వం వహించిన థామస్ ఆర్. వాటర్స్ నొక్కిచెప్పారు. ఈ కారణంగానే చంద్రుడి ఉపరితలంపై బలమైన ప్రకంపనలు వస్తున్నట్లు తమ అధ్యయనంలో తేలిందని వివరించారు. భవిష్యత్తు లూనార్ మిషన్లతో పాటు చంద్రుడిపై కాలనీల ఏర్పాటు గురించి చర్చలు సాగుతున్న నేపథ్యంలో అక్కడి ప్రకంపనాలపై మరింత లోతైన అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని థామస్ అభిప్రాయం వ్యక్తం చేశారు.



చంద్రుడిపై ముడతలు

సమన్లకు స్పందించట్లేదు!

» కేజ్రీవాల్‌పై ఢిల్లీ కోర్టులో ఈడీ ఫిర్యాదు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: ఢిల్లీ మద్యం కేసు దర్యాప్తులో సీఎం, ఆప్ అధినేత కేజ్రీవాల్ తమకు సహకరించటం లేదని ఢిల్లీలోని ఓ స్థానిక కోర్టులో ఈడీ శనివారం ఫిర్యాదు చేసింది. పలుమార్లు సమన్లు జారీ చేసినప్పటికీ కేజ్రీవాల్ విచారణకు రావటం లేదని ఈడీ పేర్కొంది. ఈడీ తొలిదశ వాదనలు విన్న కోర్టు తదుపరి విచారణను ఈ నెల 7వ తేదీకి వాయిదా వేసింది. మద్యం పాలసీ కేసులో ఈడీ పలుమార్లు సమన్లు జారీ చేసినప్పటికీ కేజ్రీవాల్ విచారణకు హాజరుకాని విషయం తెలిసిందే. మరోవైపు, ఆప్ ఎమ్మెల్యేలను ప్రలోభపరిచి తమ ప్రభుత్వాన్ని కూల్చాలని బీజేపీ కుట్ర పన్నిందన్న కేజ్రీవాల్ ఆరోపణలపై బీజేపీ నేతల ఫిర్యాదు మేరకు ఢిల్లీ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కేజ్రీవాల్ నివాసంలో శనివారం నోటీసులు అందించారు. ఈ సందర్భంగా ఐదు గంటలపాటు హైడ్రామా నెలకొంది. స్వయంగా సీఎంకే నోటీసులు అందిస్తామని పోలీసులు.. తమకు ఇస్తే ఆయనకు అందజేస్తామని సిబ్బంది వాగ్వాదానికి దిగారు. అంతకుముందు రోజు కూడా పోలీసులు నోటీసులు తీసుకురాగా ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో శనివారం మీడియాను వెంటబెట్టుకొని పోలీసులు వచ్చారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులు తమ రాజకీయ బాసుల ఆదేశాల మేరకు ఇటువంటి పనుల్లో ఉండటం వల్లనే ఢిల్లీలో నేరాలు పెరుగుతున్నాయని కేజ్రీవాల్ ఎక్స్‌లో విమర్శించారు. చివరికి, పోలీసులు సీఎం నివాసం సిబ్బందికి నోటీసులు అందించారు.



కేజ్రీవాల్ నివాసం దగ్గర ఢిల్లీ పోలీసులు

కేజ్రీవాల్ మెడకు మరో ఉచ్చు!

కేజ్రీవాల్ మెడకు మరో ఉచ్చు బిగుసుకుంది. ఆప్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మొహల్లా క్లినిక్స్ కేంద్రంగా భారీ అవినీతి బయటపడింది. గతేడాది 65 వేల మంది రోగులకు టెస్టులు చేసినట్టు ఆయా క్లినిక్‌లలో నమోదు చేశారు. ఈ టెస్టులను ప్రైవేటు ల్యాబుల్లో నిర్వహించినట్టు తెలిపారు. వీటికి సంబంధించి ప్రభుత్వ ఖజానా నుంచి రూ.4.63 కోట్లను చెల్లించారు. అయితే.. ఈ విషయంపై తమకు అందిన ఫిర్యాదుల మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు విచారణ చేపట్టి అసలు ఎలాంటి టెస్టులూ జరపలేదని, రికార్డుల్లో నమోదు చేసిన 65 వేల మంది రోగులు నకిలీనని తేల్చారు. దీంతో ఈ విషయంపై సీబీఐతో విచారణ జరిపించాలని కోరుతూ ఎల్జీ వీకే సక్సేనా కేంద్ర హోం శాఖకు సిఫారసు చేశారు. దీనిపై స్పందించిన హోం శాఖ విచారణ చేపట్టాలని సీబీఐని ఆదేశించింది.

సమాచారం ఇవ్వాల్సిందే!

ఆర్టీఐ నుంచి సీబీఐకి పూర్తి మినహాయింపు లేదు

» కేంద్ర దర్యాప్తు సంస్థకు ఢిల్లీ హైకోర్టు ఆదేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) నుంచి సీబీఐకి పూర్తి మినహాయింపు లేదని ఢిల్లీ హైకోర్టు తెలిపింది. అవినీతి ఆరోపణలు, హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన సమాచార వివరాలను వెల్లడించాల్సిందేనని స్పష్టంచేసింది. ఆర్‌టీఐ చట్టం పరిధిలోకి రాని సంస్థల జాబితాను సెక్షన్ 24లో పొందుపరిచారు. జాబితాలో సీబీఐ కూడా ఉంది. అయితే, దాని అర్థం సమాచార హక్కు చట్టం పూర్తిగా సదరు సంస్థలకు వర్తించబోదని చెప్పడం కాదని జస్టిస్ సుబ్రహ్మణ్యం ప్రసాద్ వివరించారు. ఎయిమ్స్‌లోని జై ప్రకాశ్ నారాయణ్ అపెక్స్ ట్రామా సెంటరుకు చెందిన మెడికల్ స్టోర్‌ల కోసం అప్పట్లో సొల్యూషన్లు కొనుగోలు చేశారు. అందులో పెద్దఎత్తున అవినీతి జరిగిందని ఆరోపణలు వచ్చాయి. దీనిపై సమాచారం ఇవ్వాల్సిందిగా సీబీఐని చదుర్వేది కోరారు. అప్పట్లో ఆయన ఎయిమ్స్ చీఫ్ విజిలెన్స్ అధికారిగా ఉన్నారు. పైగా ఆయనే ఈ వ్యవహారంపై ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. అనంతరం దీనిపై సీబీఐ దర్యాప్తు సాగించింది. ఈ క్రమంలో సీబీఐ దర్యాప్తునకు సంబంధించిన వివరాలను కోరుతూ చదుర్వేది ఆర్‌టీఐలో దరఖాస్తు చేశారు. దీనిపై సీబీఐ స్పందించకపోవడంతో కేంద్ర సమాచార కమిషన్‌కు వెళ్లారు. చదుర్వేదికి అనుకూలంగా కమిషన్.. సీబీఐకి ఆదేశాలు జారీచేసింది. దీనిపై ఢిల్లీ హైకోర్టును సీబీఐ సంప్రదించింది. సమాచార హక్కు చట్టం సీబీఐకి వర్తించబోదని ఆ సంస్థ వాదించింది. అయితే, ఈ వాదనను న్యాయమూర్తి తోసిపుచ్చారు.

మోదీ మళ్లీ వస్తే బానిసత్వమే

రాజ్యాంగ రక్షణకే రాహుల్ పోరాటం: మల్లికార్జున ఖర్గే

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడటానికే రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయయాత్ర చేపట్టారని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే అన్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో మోదీని ఓడించకపోతే దేశంలోని ప్రతి ఒక్కరినీ ఆయన బానిసలుగా మార్చుతారని ఆరోపించారు. ప్రతిపక్ష నాయకులను బెదిరించి తన దారికి తెచ్చుకుంటున్నారని విమర్శించారు. ఇలాంటి అవాంతరాలు ఎదురవుతున్నప్పటికీ అన్ని వర్గాల వారికి న్యాయం దక్కాలన్న లక్ష్యంతోనే రాహుల్ పాదయాత్ర చేస్తున్నారని చెప్పారు. దేశంలోని ఏ రాజకీయ నాయకుడూ ఇలాంటి యాత్ర చేయలేదని అన్నారు. మోదీ నియంతగా మారుతున్నారని వ్యాఖ్యానించారు. అందువల్ల ప్రజల దగ్గరకు వెళ్లి మోదీ అనుసరిస్తున్న విభజన రాజకీయాలపై అవగాహన కలిగించాలని కార్యకర్తలను కోరారు. బూత్ కమిటీల నిర్వహణపై కార్యకర్తలకు ఖర్గే సూచనలు ఇచ్చారు. నిజాయితీపరులు, సమర్థులనే ఏజెంట్లుగా నియమించాలని అన్నారు. లేకుంటే అధికారుల సాయంతో 'వారు' ఓట్లు వేసుకుంటారని, అందువల్ల దీనిపై దృష్టి పెట్టాలని చెప్పారు. కాగా, యువత, రైతు, మహిళలు సహా దేశంలో అన్ని వర్గాలకు మోదీ ప్రభుత్వం అన్యాయం చేసిందని.. ఇదే సమయంలో పారిశ్రామికవేత్త అదానీకి మాత్రం న్యాయం చేసిందని రాహుల్‌గాంధీ ధ్వజమెత్తారు. కేంద్రం గిరిజనులు, ఆదివాసీలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.



ఝార్ఖండ్‌లోని బాబా బైద్యనాథ్ ఆలయంలో రాహుల్ పూజలు

చనిపోలేదు.. బతికే ఉన్నా!

ముంబై, ఫిబ్రవరి 3: తాను చనిపోలేదని, జీవించే ఉన్నానని నటి, మోడల్ పూనమ్ పాండే ప్రకటించారు. గర్భాశయ క్యాన్సర్‌పై మహిళల్లో చైతన్యం తీసుకురావటం కోసమే తాను సదరు క్యాన్సర్‌తో చనిపోయినట్లు వార్తలు సృష్టించామని తెలిపారు. ఈ మేరకు ఇన్‌స్టాగ్రామ్‌లో శనివారం ఒక వీడియోను, మెసేజీని పోస్ట్ చేశారు. 'ఇతర క్యాన్సర్ల లాగా గర్భాశయ క్యాన్సర్ ప్రాణాంతకం కాదు. హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను వేయించుకోవటం ద్వారా దీని బారిన పడకుండా విఎమ్మల్ని మీరు కాపాడుకోవచ్చు' అని పూనమ్ పాండే పేర్కొన్నారు.



లోకం తీరు



'పోకిరి' సినిమా చూపిస్తూ బ్రెయిన్ సర్జరీ

- రోగి మెలకువగా ఉండగానే గుంటూరు జీజీహెచ్‌లో ఆపరేషన్
- ఏపీ ప్రభుత్వ వైద్య రంగంలో ఇదే మొదటిసారి


ఆపరేషన్ టేబుల్‌పై నుంచి పోకిరి సినిమా చూస్తున్న పండు

గుంటూరు(మెడికల్), ఫిబ్రవరి 3: గుంటూరు ప్రభుత్వ సమగ్రాస్పత్రిలోని ఆపరేషన్ థియేటర్ కాసేపు సినిమా థియేటర్‌గా మారింది. రోగికి ఇష్టమైన 'పోకిరి' సినిమా చూపిస్తూ వైద్యులు అతనికి బ్రెయిన్ ట్యూమర్ సర్జరీని విజయవంతంగా చేశారు. రాష్ట్రంలోని ప్రైవేటు ఆసుపత్రుల్లో ఇప్పటికే పదుల సంఖ్యలో ఈ తరహా ఆపరేషన్లు జరిగాయి. కానీ ఏపీ ప్రభుత్వ వైద్యరంగంలో మాత్రం తొలిసారిగా రోగి మెలకువలో ఉండగానే మెదడు ఆపరేషన్ (ఎవేకెన్ బ్రెయిన్ సర్జరీ) చేసినట్లు గుంటూరు జీజీహెచ్ వైద్య వర్గాలు ప్రకటించాయి. పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ మండలం ఐలాపురానికి చెందిన పండు(48) కాలు, చేయి బలహీనపడి అపస్మారక స్థితికి చేరడంతో జనవరి 2న గుంటూరు ప్రభుత్వ సమగ్రాసుపత్రికి తీసుకొచ్చారు. స్కానింగ్‌లో అతని మెదడులోని మోటార్ కార్టెక్స్ అనే భాగంలో కణితి ఏర్పడినట్లు గుర్తించారు. ఇది అత్యంత సున్నితమైన భాగం కావడంతో.. దానిని తొలగించే క్రమంలో రోగి కుడి కాలు, చేయి చచ్చుబడే ప్రమాదం ఉంది. ఆపరేషన్ సమయంలో రోగిని మెలకువగా ఉంచి, అతని కాళ్లు, చేతుల కదలికలను గమనించడం ద్వారా ఈ ప్రమాదాన్ని నివారించాలని న్యూరో వైద్యులు నిర్ణయించారు. జనవరి 25న రోగికి లోకల్ అనస్థీషియా ఇచ్చి ఎవేకెన్ బ్రెయిన్ సర్జరీ చేశారు. పండు హీరో మహేశ్‌బాబు అభిమాని కావడంతో, ల్యాప్‌ట్యాప్‌లో 'పోకిరి' సినిమా చూపిస్తూ విజయవంతంగా సర్జరీ ముగించారు. అరుదైన ఆపరేషన్ చేసిన వైద్య బృందాన్ని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ అభినందించారు. రోగి పూర్తిగా కోలుకోవడంతో డిశ్చార్జి చేస్తున్నట్లు ప్రకటించారు.

దళితులకు ప్రభుత్వం తీరని ద్రోహం

- సర్కారు తీరును నిరసిస్తూ సచివాలయ ఉద్యోగి రాజీనామా


చీరాల మునిసిపల్ కమిషనర్‌కు రాజీనామా సమర్పిస్తున్న విజయ్‌కుమార్

చీరాల టౌన్, ఫిబ్రవరి 3: 'నేను నిరుపేదను.. ఉద్యోగం చాలా అవసరం.. కానీ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు తీరని ద్రోహం చేస్తోంది. సకాలంలో జీతాలు ఇవ్వకపోగా ఉద్యోగులపై పనిభారం పెంచి వేధిస్తోంది. అందుకే నా వంతు తిరుగుబాటును ప్రారంభించాను' అంటూ బాపట్ల జిల్లా చీరాల మునిసిపల్ పరిధిలోని వార్డు సచివాలయ వెల్ఫేర్, డెవలప్‌మెంట్ సెక్రటరీ కొణిదల విజయ్‌కుమార్ పేర్కొన్నారు. తన రాజీనామా పత్రాన్ని శనివారం మునిసిపల్ కమిషనర్ విజయసారథికి అందజేశారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ దళిత ఓటు బ్యాంకుతో గెలుపొందిన జగన్‌రెడ్డి ఎస్సీ కార్పొరేషన్‌లో నిధుల్లేకుండా నిర్వీర్యం చేశారన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కాలర్స్ స్కీమ్‌ను తీసివేసి ఎస్సీ, ఎస్టీలకు నాణ్యమైన విద్యను దూరం చేశారని తెలిపారు. రాష్ట్రమంతా పర్యటించి దళిత, ఇతర సంఘాల నాయకులతో మమేకమై ప్రభుత్వ తీరును ఎండగట్టనున్నట్టు చెప్పారు. పథకాలకు అంబేడ్కర్ పేరు మార్చి, దళితులను ఆర్థికంగా అణగార్చినందుకు నిరసనగా రాజీనామా చేసినట్టు తెలిపారు.

ఇండో-పసిఫిక్ రీజియన్‌లో తిరుగులేని శక్తిగా భారత్

వాణిజ్య నౌకల రక్షణ, స్మగ్లింగ్ నియంత్రణలో రాజీ లేదు: రాజ్‌నాథ్‌సింగ్
సర్వే నౌక 'ఐఎన్ఎస్ సంధాయక్' జాతికి అంకితం


ఐఎన్ఎస్ సంధాయక్‌ను జాతికి అంకితం చేస్తున్న రాజ్‌నాథ్‌సింగ్

విశాఖపట్నం, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): ఇండో-పసిఫిక్ రీజియన్‌లో భారతదేశం తిరుగులేని శక్తిగా నిలవడానికి సర్వే నౌక 'ఐఎన్ఎస్ సంధాయక్' ఉపయోగపడుతుందని రక్షణ శాఖా మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. కోల్‌కతాలో తయారుచేసిన ఈ నౌకను విశాఖపట్నం నేవల్ డాక్‌యార్డులో శనివారం ఆయన ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ, భారత నౌకాదళం దేశానికి రక్షణ కల్పించే స్థాయి నుంచి మిత్రదేశాలకు సాయం అందించే స్థాయికి ఎదిగిందన్నారు. హిందూ మహాసముద్రం మీదుగానే అత్యధికంగా ప్రపంచ వ్యాపారం జరుగుతుందని, వాణిజ్య నౌకలకు రక్షణ కల్పించడంతో పాటు స్మగ్లింగ్‌ను అరికట్టాల్సిన బాధ్యత నేవీపై ఉందని పేర్కొన్నారు. ఈ రెండు విషయాల్లో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టంచేశారు. ఇటీవల సముద్రపు దొంగలు బ్రిటిష్ నౌకపై డ్రోన్‌తో దాడి చేసినప్పుడు ఆయిల్ ట్యాంకర్లకు నష్టం జరగకుండా నేవీ సాయపడిందన్నారు. ఈ కార్యక్రమంలో భారత నేవీ చీఫ్ అడ్మిరల్ హరికుమార్, తూర్పు నౌకాదళం చీఫ్ వైస్ అడ్మిరల్ రాజేశ్ పెంధార్కర్, సంధాయక్ కమాండర్, కోల్‌కతా షిప్‌యార్డ్ ప్రతినిధులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

మిలాన్‌కు 46 దేశాల ప్రతినిధులు

ఈ నెల 19 నుంచి విశాఖపట్నంలో జరగనున్న మిలాన్ కార్యక్రమానికి 46 దేశాల నుంచి ప్రతినిధులు వస్తున్నారని చీఫ్ అడ్మిరల్ హరికుమార్ తెలిపారు. ఇందులో భారతదేశం తరఫున రెండు యుద్ధ విమాన వాహక నౌకలు పాల్గొంటాయన్నారు. మిలాన్ వల్ల భారతదేశంతో పాటు విశాఖ నగరానికి కూడా మంచి పేరు వస్తుందన్నారు. నేవీలో ఇప్పుడు లింగ భేదం లేదని, శక్తిసామర్థ్యాలు కలిగిన మహిళలకు అన్ని కేడర్లలో అవకాశం కల్పిస్తున్నామన్నారు.

'సంధాయక్' అంటే ప్రత్యేక పరిశోధక శక్తి

'సంధాయక్' అంటే ప్రత్యేక పరిశోధక శక్తి అని అర్థం. పోర్టులు, హార్బర్లు, తీరప్రాంతాలు, లోతైన సముద్రాల గుండా నౌకలు ప్రయాణించడానికి అనువైన, సురక్షితమైన మార్గాలను సూచించడం దీని విధి. సముద్రం కిందన ఉండే కొత్త అంశాలను హైడ్రోగ్రాఫిక్ సర్వే ద్వారా వెలుగులోకి తీసుకువస్తుంది. నౌకలు ప్రయాణించే మార్గంలో ఎక్కడైనా అడ్డంకులు ఉన్నట్టయితే అప్రమత్తం చేస్తుంది. ఈ తరహా సర్వే నౌకలు నాలుగు తయారు చేస్తుండగా అందులో మొదటిది ఇది. దీని బరువు 3,400 టన్నులు. 16 మీటర్ల బీమ్‌తో 110 మీటర్ల పొడవున నిర్మించారు. అత్యాధునిక హైడ్రోగ్రాఫిక్ పరికరాలు అమర్చారు. రెండు డీజిల్ ఇంజన్లు ఉంటాయి. గంటకు 18 నాటికల్ మైళ్ల వేగంతో ప్రయాణిస్తుంది.

జాతీయ సముద్ర శక్తిగా ఐఎన్ఎస్ సంధాయక్: నేవీ చీఫ్


ఐఎన్ఎస్ సంధాయక్ నౌక

స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందిన సర్వే నౌక ఐఎన్ఎస్ సంధాయక్‌ను జాతీయ సముద్రశక్తిగా భారత నేవీ చీఫ్ అడ్మిరల్ ఆర్.హరికుమార్ అభివర్ణించారు. అత్యవసర సమయాల్లో ఈ నౌక సముద్రంలో ఆస్పత్రిగా కూడా ఉపయోగపడుతుందని వివరించారు. కాగా.. మాల్దీవులతో ఇటీవల పొడచూపిన విభేదాల ప్రభావం నేవీపై ఏమీ లేదని ఆయన స్పష్టంచేశారు. ఇరు దేశాల మధ్య రక్షణపరంగా చక్కటి అవగాహన ఉందన్నారు. డిసెంబరు 2022లో తీసుకువచ్చిన యాంటీ పైరసీ చట్టం నేవీకి ఎంతో శక్తినిచ్చిందని వెల్లడించారు. దేశ ప్రయోజనాల కోసం నేవీ ఎటువంటి శక్తినైనా ఢీకొట్టడానికి సదా సిద్ధంగా ఉంటుందని స్పష్టంచేశారు. ఇటీవల కాలంలో సముద్రపు దొంగల బెడద అధికమైందని, ఇప్పటివరకు వారి నుంచి ఐదు నౌకలను, అందులో 80 మందిని కాపాడామని తెలిపారు.

సనాతన ధర్మపరిక్షణలో టీటీడీ ముందంజ

- ధార్మిక సదస్సులో పీఠాధిపతులు


సదస్సును ప్రారంభిస్తున్న పెద్దజీయర్ స్వామి

తిరుమల, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): సనాతన హైందవ ధర్మాన్ని పరిరక్షించే విషయంలో టీటీడీ ముందంజలో ఉందని వ్యాసరాజమఠాధిపతి విద్యాశ్రీశతీర్థస్వామి అభిప్రాయపడ్డారు. తిరుమలలోని ఆస్థానమండపంలో సనాతన ధార్మిక సదస్సు శనివారం ఘనంగా ప్రారంభమయ్యింది. మూడ్రోజుల పాటు కొనసాగనున్న ఈ సదస్సులో శనివారం 25 మంది పీఠాధి, మఠాధిపతులు అనుగ్రహ భాషణం చేశారు. విద్యాశ్రీశతీర్థస్వామి మాట్లాడుతూ అఖండ సుందరకాండ, గీతాపారాయణం వంటి కార్యక్రమాలతో యువతలో భక్తిని పునరుజ్జీవింపజేసేందుకు టీటీడీ కృషి చేస్తోందన్నారు. శుశ్రతానంద మాత మాట్లాడుతూ.. సనాతన హిందూ ధర్మప్రచారం కోసం చేస్తున్న టీటీడీ కార్యక్రమాలు ప్రతి మూలకూ చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. విశాఖ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి మాట్లాడుతూ గోసంరక్షణ కార్యక్రమాలు చక్కగా ఉన్నాయన్నారు. గుంటూరుకు చెందిన శైవక్షేత్రం శివస్వామి మాట్లాడుతూ.. గోసంరక్షణలో భాగంగా ప్రతి జిల్లాలో గోశాలలు ఏర్పాటు చేయాలని, గురుకుల పాఠశాలలను విస్తరింపజేయాలన్నారు. ఆలయాల్లో అన్యమతస్థులను తొలగించాలని సూచించారు.

సీపీఐ జాతీయ కార్యదర్శి డి.రాజాను కలిసిన కోడికత్తి శ్రీను తల్లి


డి.రాజాకు నమస్కరిస్తున్న సావిత్రమ్మ.. చిత్రంలో నారాయణ

విజయవాడ, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి) : కోడికత్తి కేసులో నిందితుడు జనుపల్లి శ్రీనివాసరావు తల్లి సావిత్రమ్మ, సోదరుడు సుబ్బరాజు హైదరాబాద్‌లోని మగ్దూం భవన్‌లో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, కేరళ ఎంపీ సంతోష్‌ను శనివారం కలిశారు. తన కుమారుడికి, కుటుంబానికి జరుగుతున్న అన్యాయాన్ని ఆమె వారికి వివరించింది. వారి వెంట మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఫారూక్ షుబ్లీ, సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, న్యాయవాది అబ్దుల్ సలీం ఉన్నారు.

ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

ఆర్కే RK



కొత్తపలుకు

అభిమానమా... ఉన్మాదమా?

రాజకీయ పార్టీలకు కార్యకర్తలు, అభిమానులు ఉంటారు. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం పరిస్థితి వేరు! ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏ ముహూర్తంలో సొంత పార్టీని ఏర్పాటు చేసుకున్నారోగానీ, అప్పటి నుంచి ఆయనకు మద్దతుగా ఉన్మాద మూక పోగైంది. తమ నాయకుడిపై ప్రత్యర్థుల విమర్శలను తిప్పికొట్టడంలో తప్పు లేదుగానీ అభిమానం కాస్తా ఉన్మాదంగా మారి ఇళ్లలోని ఆడవాళ్లను కూడా బజారుకు ఈడ్చే దుష్ట సంస్కృతి జగన్ పాలనలో జరగడం దారుణం! ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు సతీమణి భువనేశ్వరి వ్యక్తిత్వ హననంతో మొదలైన ఈ దాడి... ఇప్పుడు రాజశేఖర రెడ్డి కుటుంబంలోని ఆడవాళ్లకు కూడా చుట్టుకుంది. తల్లితోపాటు చెల్లెళ్ల వ్యక్తిత్వాలను కించపరుస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నప్పటికీ ముఖ్యమంత్రి బెల్లం కొట్టిన రాయిలా మౌనంగా ఉండటం ఆశ్చర్యం కలిగిస్తోంది. నిండు శాసనసభలో తన సతీమణిని కించపరచడంతో ఆ బాధను భరించలేక అప్పట్లో చంద్రబాబు

> వివేకానంద రెడ్డి హత్య కేసులో కడప ఎంపీ అవినాశ్ రెడ్డిని రక్షించడం కోసం జగన్ చేసిన ప్రయత్నాలు తెలియనివి కావు. అవినీతి కేసులలో ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి సిసోడియాను, ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను అరెస్టు చేయగలిగిన సీబీఐ అధికారులు వివేకానంద రెడ్డి కేసులో అవినాశ్ రెడ్డిని అరెస్టు చేయడానికి వెళ్లి ఉత్త చేతులతో తిరిగి వచ్చారంటే జగన్ ప్రయత్నాలు ఎంతగా ఫలించాయో అర్థం చేసుకోవచ్చు. ఆయన మేకవన్నె పులి కనుకే తనను సవాలు చేస్తున్న చెల్లెళ్ల పైకి సోషల్ మీడియాలోని కిరాయి మూకలను ఉసిగొల్పుతున్నారు. నిన్నటి వరకు తెలంగాణలో జగన్ అనుకూల కేసీఆర్ ప్రభుత్వం ఉన్నందున సోషల్ మీడియా వికృతాలపై ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినందున డాక్టర్ సునీత శుక్రవారం నాడు చేసిన ఫిర్యాదుపై తెలంగాణ పోలీసులు స్పందిస్తారని ఆశిద్దాం!

నాయుడు విలపించడాన్ని చూశాం! అప్పుడు కూడా జగన్మోహన్ రెడ్డి నోరు మెదపలేదు. తనకోసం పనిచేస్తున్న సోషల్ మీడియా కిరాయి సైన్యాన్ని నిలువరించే ప్రయత్నం చేయలేదు. ఇప్పుడు జగన్‌కు వ్యతిరేకంగా ఆయన సొంత చెల్లి షర్మిల నోరు విప్పడంతో ఆమెను కూడా టార్గెట్ చేసుకున్నారు. జగన్‌కూ, ఆయన భార్య భారతి రెడ్డికీ వ్యతిరేకంగా సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు పెడితే ఆగమేఘాలమీద స్పందించే సీఐడీ అధికారులు ఇప్పుడు దివంగత రాజశేఖర రెడ్డి కుటుంబంలోని మహిళలను కించపరుస్తున్నప్పటికీ నిద్ర నటిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో చోటు చేసుకుంటున్న పోకడలను గమనిస్తే ముఖ్యమంత్రి దంపతులకు మినహా ఆ రాష్ట్రంలో మరెవరికీ పరువు లేదనుకోవాల్సి వస్తుంది. తమ కుటుంబంలోని ఆడపడుచులను ఆదరించి గౌరవించడం రాయలసీమ సంస్కృతి. సీమకు చెందిన రెడ్డి సామాజిక వర్గీయులు తమ ఇంటి ఆడపడుచులనే కాదు, ప్రత్యర్థుల ఇళ్లలోని మహిళలను కూడా గౌరవిస్తారు. కరుడుగట్టిన ఫ్యాక్షనిస్టులు సైతం మహిళలు, పిల్లలకు అపకారం తలపెట్టరు. కానీ, అదే రాయలసీమ నుంచి వచ్చిన జగన్మోహన్ రెడ్డి మాత్రం రక్తం పంచుకుపుట్టిన చెల్లిని కించపరుస్తున్నా, తమ తల్లి శీలాన్నే శంకించే విధంగా పోస్టులు పెడుతున్నా కిమ్మనకపోవడం వింతగా ఉంది.

హద్దుల్లేని అరాచకం...

జగన్‌రెడ్డి రాజకీయాలలోకి వచ్చిన నాటి నుంచే ఆయనకు చెందిన సోషల్ మీడియా సైన్యం హద్దూ అదుపు లేకుండా వ్యవహరిస్తోంది. అతగాడు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఈ ఉన్మాద మూక వాచాలత్వానికి అంతులేకుండా పోయింది. రాజశేఖర రెడ్డి ఆకస్మిక మరణంతో ప్రజల్లో నెలకొన్న సానుభూతిని సొమ్ము చేసుకొని అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి... ఇప్పుడు తన తల్లి శీలాన్ని సైతం శంకించే విధంగా పోస్టులు పెడుతున్నా చర్యలు తీసుకోక పోవడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలిగా షర్మిల బాధ్యతలు స్వీకరించాక జగన్‌కు చెందిన కిరాయి మూక ఆమెను టార్గెట్ చేసుకుంది. ఈ దాడి ఎంత దూరం వెళ్లిందంటే, షర్మిల అసలు రాజశేఖర రెడ్డికే పుట్టిందా? అని శంకించే వరకూ వెళ్లారు. షర్మిల పుట్టుకను శంకించడం అంటే రాజశేఖర రెడ్డి భార్య విజయమ్మ శీలాన్ని శంకించడమే కదా? తన తల్లిని అంతగా అవమానిస్తున్నప్పటికీ జగన్‌రెడ్డి స్పందించకపోవడాన్ని బట్టి అతనిలో మానవత్వం ఉందా? అన్న అనుమానం కలగడం సహజం. తనపై సోషల్ మీడియాలో జరుగుతున్న హీనమైన దాడిని చూసి షర్మిల కుమిలి పోతున్నారు. ఆమె తెలంగాణలో రాజకీయ పార్టీ ఏర్పాటు చేసుకొని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై తీవ్రమైన విమర్శలు చేసినప్పటికీ ఆమె వ్యక్తిత్వం గురించి ఎవరూ పల్లెత్తు మాట అనలేదు. షర్మిల ఎప్పుడైతే తెలంగాణను వదిలేసి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ తరఫున జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం మొదలుపెట్టారో... అప్పటి నుంచి ఆమెకు కష్టాలు మొదలయ్యాయి. జగన్ మద్దతుదారులుగా ఉంటున్న ఉన్మాద మూక ఆమెను హీనాతిహీనంగా కించపరుస్తూ పోస్టులు పెడుతున్నారు. గత కొన్ని రోజులుగా ఈ దాడి జరుగుతున్నప్పటికీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి చీమ కుట్టినట్టయినా లేదు. రాష్ట్ర ప్రజలు అందరూ తనను 'జగనన్నా' అని పిలవాలని కోరుకుంటున్న జగన్‌రెడ్డి, తనను యాభై ఏళ్లుగా 'అన్నా' అని పిలుస్తూ కలసిమెలసి ఆడుతూ పాడుతూ గడిపిన సొంత చెల్లెళ్లు తమను అవమానిస్తున్నారని రోదిస్తున్నప్పటికీ పట్టించుకోకుండా పిక్కటి పిరునవ్వులు చిందించడం ఎలా సాధ్యం? 'ఆదుకో అన్నా!' అని ఆర్తనాదం వినిపించినప్పుడు ఎంతటి పాషాణ హృదయమైనా కరుగుతుంది, స్పందిస్తుంది. ఒక బ్రాహ్మణుడిని పెళ్లి చేసుకున్న షర్మిల 'రెడ్డి' కాబోదనే మరో దిక్కుమాలిన వాదాన్ని కూడా తెరపైకి తెచ్చారు. బ్రాహ్మణులైతే రాజకీయాలకు పనికిరారా? ప్రకాశం పంతులు రాజకీయాల్లో ఎంతటి ఉన్నత విలువలు నెలకొల్పారో ఈ వీధి కుక్కలకు తెలియకపోవడంలో ఆశ్చర్యపోవాల్సింది లేదు. పెళ్లి తర్వాత ఆడపిల్ల ఇంటి పేరు మారుతుంది. అయితే, అదేమీ రూల్ కాదు. పుట్టింటి వారి ఇంటిపేరునే కొనసాగించుకొనే హక్కు ఆడపిల్లలకు ఉంటుంది. షర్మిలను ఇప్పుడు 'షర్మిల శాస్త్రి' అని కించపరుస్తున్న వారు ఒక విషయం మర్చిపోతున్నారు. జగన్మోహన్ రెడ్డి తరఫున బైబిల్ పట్టుకొని మరీ ప్రచారం చేస్తున్న ఆయన మేనత్త విమల తనను తాను వైఎస్ విమలా రెడ్డిగానే చెప్పుకుంటున్నారు కదా? జగన్ తరఫున ప్రచారం చేసే వారు మాత్రమే రెడ్డి అనే తోక తగిలించుకోవడానికి అర్హులా? నిజానికి విమల ఒక దళితుడిని వివాహం చేసుకున్నారు. అయినా, ఆమె తన ఇంటి పేరును వైఎస్ గానే చెప్పుకొంటున్నారు. 'వైఎస్ విమలారెడ్డి'గానే చెలామణి అవుతున్నారు. విమలకు ఒక రూల్, షర్మిలకు మరో రూల్ ఎందుకు? విమలకు వివాహం చేసినప్పుడు ఆ కుటుంబానికి ఇంత సంపద లేదు. అయినప్పటికీ తమ ఏకైక సోదరి విమలకు హైదరాబాద్‌లో ఒక పెద్ద ఇల్లును, విజయవాడలోని రాజ్–యువరాజ్ థియేటర్లలో వాటాను రాజశేఖర రెడ్డి, వివేకానంద రెడ్డి ఆనందంగా పంచి ఇచ్చారు. రాయలసీమ సంస్కృతి అంటే ఇదీ! అదే కుటుంబం నుంచి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు చేస్తున్నది ఏమిటి? ఆస్తుల్లో తన వాటా పంచి ఇవ్వాలని షర్మిల మొత్తుకుంటున్నప్పటికీ జగన్‌రెడ్డి తిరస్కరించడం నిజం కాదా? ఆస్తుల పంపకంలో మొదలైన వివాదం ఇప్పుడు రాజకీయ వైరంగా మారింది. అంతే, జగన్‌కు వత్తాసు పలుకుతున్న ఉన్మాద మూక ఊర కుక్కల్లా మొరగడం మొదలుపెట్టింది. సీమ పౌరుషం, ప్రతాపం అంటే ఇదేనా జగన్‌రెడ్డీ?

అన్నా... అని పిలిచినా!

నిండు సభలో ద్రౌపది వస్త్రాపహరణాన్ని నిలువరించలేక పోయినందుకు భీష్ముడు జీవితాంతం కుమిలిపోయాడు. చివరకు మరణాన్ని స్వయంగా ఆహ్వానించి ప్రాయశ్చిత్తం చేసుకున్నాడు. ఇప్పుడు తన తల్లిని, చెల్లిని దారుణంగా అవమానిస్తున్నప్పటికీ నిలువరించే ప్రయత్నం చేయని జగన్ ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నారు? రాయలసీమ సంస్కృతిని పక్కనపెడితే, ఒక మనిషిగా అయినా జగన్‌రెడ్డి స్పందించాలి కదా! రాజకీయంగా విభేదించినంత మాత్రాన షర్మిల సహోదరి కాకుండా పోతుందా? "తల్లినీ, చెల్లెళ్లనూ తిడుతున్నా చేతులు దులుపుకొంటారా? జగనన్నా, నీకు బాధ్యత లేదా?" అని వివేకానంద రెడ్డి కుమార్తె డాక్టర్ సునీతా రెడ్డి వేస్తున్న ప్రశ్నల్లో ఆవేదన కనిపిస్తోంది. తన తండ్రిని దారుణంగా చంపించిన వాళ్లను జగన్‌రెడ్డి రక్షిస్తున్నారని తెలిసినా డాక్టర్ సునీత ఆయనను 'అన్నా' అనే పిలుచుకుంటున్నారు. తనకు ప్రాణహాని ఉందని ఆమె మొరపెట్టుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ కేంద్రంగా దాడి జరుగుతున్నా అక్కడి పోలీసులు న్యాయం చేస్తారన్న నమ్మకంలేక డాక్టర్ సునీత సైబరాబాద్ పోలీసులను కలిసి ఫిర్యాదు చేశారు. జగన్‌రెడ్డి ప్రభుత్వానికి ఇది అవమానం కాదా? 'శత్రు శేషం ఉండకూడదు! షర్మిల, సునీతలను కూడా లేపెయ్ అన్నా' అని ఉన్మాద మూక జగన్‌రెడ్డిని కోరడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? అంటే, జగన్ కనుసన్నల్లో లేదా ఆయనకు తెలిసే వివేకానంద రెడ్డి హత్య జరిగిందని ఉన్మాద మూక కూడా నమ్ముతున్నట్టే కదా? వివేకాను చంపినట్టు షర్మిల, సునీతను కూడా చంపేస్తే శత్రు శేషం ఉండదనుకోవడం వారి కిరాతక మనస్తత్వానికి నిదర్శనం కాదా? ఇంత జరుగుతున్నా పౌర సమాజం తమకు ఏమీ పట్టనట్టుగా ఉండిపోవడం బాధాకరంగా ఉంది. చంద్రబాబు సతీమణిని అవమానించినప్పుడు అది ఆయన సమస్య అని సరిపెట్టుకున్నారు. ఇప్పుడు దివంగత రాజశేఖర రెడ్డి కుటుంబంలోని ఆడవాళ్లను అవమానిస్తున్నా దాన్ని వారి సమస్యగానే చూస్తున్నారు. మహిళల పట్ల జగన్ ప్రభుత్వానికి ఉన్న నీచాభిప్రాయంగా ఈ సంఘటనలు నిలువడం లేదా? రాజశేఖర రెడ్డిని ఇంద్రుడు, చంద్రుడు అని పొగుడుతున్న వాళ్లు కూడా... ఇప్పుడు ఆయన సతీమణి శీలాన్ని శంకించే విధంగా పోస్టులు పెట్టడాన్ని ప్రశ్నించకపోవడం ఏమిటి? రాజశేఖర రెడ్డి అమితంగా ఇష్టపడే షర్మిలను సైతం చంపేయాలని రెచ్చగొడుతున్నప్పటికీ మౌనంగా ఉండటం ఏమిటి? ఆంధ్రప్రదేశ్ పౌర సమాజం ఇంత నిస్తేజంగా ఎందుకు మారిపోయింది? రాజకీయాల్లోకి ఉన్మాద సంస్కృతిని ప్రవేశపెట్టడాన్ని ప్రతిఘటించాల్సిన అవసరం లేదా? ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను బలంగా ప్రభావితం చేసిన వారిలో చంద్రబాబు నాయుడు, రాజశేఖర రెడ్డి ముందు వరుసలో ఉంటారు. ఆ కుటుంబాలలోని మహిళలకే రక్షణ లేకుండాపోతే ఇక సామాన్య మహిళల రక్షణ ఎలా? ఇంత జరుగుతున్నప్పటికీ స్పందించని జగన్‌కు తనను అందరూ 'అన్నా' అని పిలవాలని కోరుకునే హక్కు ఉందా? రాజశేఖర రెడ్డిని అభిమానించే వారు ఈ చర్యలను సమర్థిస్తారా?

వైఎస్ వారసుడి లక్షణాలు ఇవేనా?

రాజశేఖర రెడ్డి వారసుడు జగన్మోహన్ రెడ్డి మాత్రమే అని ఉన్మాద మూక ప్రచారం చేస్తున్న విషయానికి వద్దాం! రాజశేఖర రెడ్డి తన అధికారానికి అడ్డు వస్తారనుకున్న వారిని మాత్రమే ప్రత్యర్థులుగా పరిగణించే వారు. సదరు ప్రత్యర్థులపై విమర్శలు చేసేవారే కానీ ఇలా వాళ్ల ఇళ్లలోని ఆడవారిపైకి తన మద్దతుదారులను ఉసిగొల్పలేదే? ఇప్పుడు తన వారసుడి చర్యల కారణంగా తన సతీమణి శీలపరీక్షకు నిలవాల్సి వస్తుందని రాజశేఖర రెడ్డి కలలో కూడా ఊహించి ఉండరు. షర్మిల రాజశేఖర రెడ్డికే పుట్టిందని విజయమ్మ చెప్పుకోవాలా? ఇంతకంటే అవమానం, అపచారం ఉంటుందా? షర్మిల తన తండ్రి రక్తం పంచుకొని పుట్టలేదని జగన్మోహన్ రెడ్డి చెప్పగలరా? జగన్ నిజంగా రాజశేఖర రెడ్డి రాజకీయ వారసుడే అయితే దివంగత నేత కుటుంబంలోని ఆడవాళ్లకు అతడే పెద్ద దిక్కు అవుతాడు కదా? అయినా తాను ముఖ్యమంత్రిగా ఉన్న రాష్ట్రంలో తమకు రక్షణ లేదని ఆయన చెల్లెళ్లు రోదించడం ఏమిటి? ఈ పరిస్థితికి కారకుడైన జగన్‌ను ముఖ్యమంత్రిగానే కాదు ఒక మనిషిగా గుర్తించి గౌరవించాలన్నా ఇబ్బందిగా ఉంటోందని ఎవరైనా అంటే ఎందుకు అభ్యంతర పెట్టాలి? రాజకీయాల్లో ఇంతటి నీచ సంస్కృతిని ప్రవేశపెడుతున్న జగన్ చివరకు సాధించబోయేది ఏమిటి? కుటుంబ సభ్యుల ఆర్తనాదాలనే ఆలకించని మనిషి ప్రజల ఆర్తనాదాలను పట్టించుకుంటారని అనుకోవడం అత్యాశే అవుతుంది. తండ్రిని మించిన తనయుడిని అనిపించుకుంటానంటే ఏమో అనుకున్న వాళ్లు ఇప్పుడు ముక్కున వేలేసుకుంటున్నారు. తమకు తెలిసిన జగన్ వేరు, అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ వేరు అన్న షర్మిల వ్యాఖ్యల్లో అర్థం లేకపోలేదు. తన పుట్టుకను సైతం బజారుకీడ్చడంతో తొలుత రోదించిన షర్మిల ఇప్పుడు మనసుకు సర్దిచెప్పుకొని 'ఏం పీక్కుంటారో పీక్కోండి. నేను వెనక్కి తగ్గేది లేదు' అని సవాలు చేసే స్థితికి వచ్చారు. జగన్ ఇంట్లో కూడా ఆడవాళ్లు ఉన్నారు. అధికారంలో ఉన్నందువల్ల ఇప్పుడు సోషల్ మీడియా నుంచి వారికి రక్షణ లభిస్తుండవచ్చు. రేపు అధికారం కోల్పోతే వారి పరువును మాత్రం బజారుకు ఈడ్వరన్న గ్యారంటీ ఏమిటి? రాజశేఖర రెడ్డి జీవించినంత కాలం ఆయన కుటుంబ సభ్యులు తలెత్తుకొని బతికారు. ఇప్పుడు ఆయన భార్య, కూతురు పరువు బజారున పడింది. ఇంతకంటే విషాదం ఉంటుందా? ఆడపడుచుల ఆక్రందనకు ప్రభుత్వం స్పందించకపోయినా పౌరసమాజం అయినా స్పందిస్తుందని కోరుకుందాం!

ఇదీ అసలు స్వరూపం...

పీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత షర్మిల తన సోదరుడైన జగన్ పాలనపైన నేరుగా విమర్శలు చేయడంతో పాటు ఆయన నిజ స్వరూపాన్ని ఆవిష్కరిస్తున్నారు. 'రాయలసీమ పౌరుషం, పులివెందుల పులి' అని జగన్‌రెడ్డిని ఆయన మద్దతుదారులు శ్లాఘిస్తూ ఉంటారు. అయితే ఆయన 'పులి కాదు పిల్లి' అని ఇప్పుడు షర్మిల బయటపెట్టిన రహస్యంతో స్పష్టమవుతోంది. ఒకప్పుడు దేశంలోనే అత్యంత బలవంతురాలిగా ఉన్న సోనియాగాంధీని ధిక్కరించి మరీ జగన్ అధికారంలోకి వచ్చారని ఇప్పటిదాకా జరిగిన ప్రచారం బోగస్ అని షర్మిల మాటలతో తేలిపోయింది. జైలులో ఉన్నప్పుడు తనకు బెయిల్ కోసం సహకరించవలసిందిగా సోనియాగాంధీ వద్దకు జగన్‌రెడ్డి తన భార్య భారతీ రెడ్డిని రాయబారం పంపారని షర్మిల చెప్పకనే చెప్పారు. జగన్‌కు బెయిల్ కోసం సోనియా వద్దకే కాదు– అప్పట్లో ఆమెకు సలహాదారుడుగా ఉన్న అహ్మద్ పటేల్‌ను విజయమ్మ, భారతీ రెడ్డి పలుమార్లు కలసి వేడుకున్నట్టు అప్పట్లోనే కొందరికి తెలుసు. అయితే శంఖంలో పోస్తేనే తీర్థం అవుతుందన్నట్టుగా... 'నా భర్తతో కలసి భారతి.. సోనియాగాంధీ వద్దకు వెళ్లలేదా? నన్ను ముఖ్యమంత్రిని చేయాలని అప్పుడు నేను సోనియాకు నా భర్త ద్వారా ప్రతిపాదన పంపానా? సోనియా వద్ద ఏమి జరిగిందో భారతీ రెడ్డి చెప్పగలరా?' అని షర్మిల సూటిగా సవాలు చేయడంతో అప్పుడు తెర వెనుక ఏమి జరిగిందో తెలుస్తోంది. ఆనాడు సోనియా వద్దకు తన కుటుంబ సభ్యులను పంపిన జగన్‌రెడ్డి కాళ్ల బేరానికి దిగారని ఇప్పుడు స్పష్టం అవుతోంది. తనకు బెయిల్ ఇప్పిస్తే తన మద్దతు కాంగ్రెస్ పార్టీకే ఉంటుందని జగన్ ప్రతిపాదన కూడా పంపారు. కేవలం బెయిల్ కోసం కాళ్ల బేరానికి దిగిన జగన్‌రెడ్డి 'పులివెందుల పులి' ఎలా అవుతారు? అతడొక పిల్లి మాత్రమే! ఇప్పుడు తన బెయిల్ రద్దు కాకుండా ఉండటం కోసం, తన కేసుల విచారణ ముందుకు సాగకుండా ఉండేందుకు కేంద్రంలోని బీజేపీ పెద్దలకు ఊడిగం చేయడం నిజం కాదా? రాష్ట్ర ప్రయోజనాలు గాలికి పోయినా ఫర్వాలేదు– తనకు రక్షణ కల్పిస్తే చాలు అని ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా వద్ద మోకరిల్లడం నిజం కాదా? ఇలాంటి మనిషికి 'పులి' అంటూ భుజకీర్తులు తగిలించడం హాస్యాస్పదంగా ఉంటుంది. మడమ తిప్పడంలో కూడా జగన్ రికార్డు సృష్టించారు. గతంలో సోనియా వద్ద, ఇప్పుడు మోదీ–షాల వద్ద మడమ తిప్పుతూనే ఉన్నారు. అందుకే కాబోలు ఆయన కాలి మడమ తరచూ బెణుకుతూ ఉంటుంది. వివేకానంద రెడ్డి హత్య కేసులో కడప ఎంపీ అవినాశ్ రెడ్డిని రక్షించడం కోసం జగన్ చేసిన ప్రయత్నాలు తెలియనివి కావు. అవినీతి కేసులలో ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి సిసోడియాను, ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను అరెస్టు చేయగలిగిన సీబీఐ అధికారులు వివేకానంద రెడ్డి కేసులో అవినాశ్ రెడ్డిని అరెస్టు చేయడానికి వెళ్లి ఉత్త చేతులతో తిరిగి వచ్చారంటే జగన్ ప్రయత్నాలు ఎంతగా ఫలించాయో అర్థం చేసుకోవచ్చు. ఇవన్నీ గమనిస్తే జగన్‌రెడ్డి నిజమైన పులి కాదు – మేకవన్నె పులి మాత్రమే అని భావించవచ్చు. ఆయన మేకవన్నె పులి కనుకే తనను సవాలు చేస్తున్న చెల్లెళ్ల పైకి సోషల్ మీడియాలోని కిరాయి మూకలను ఉసిగొల్పుతున్నారు. నిన్నటి వరకు తెలంగాణలో జగన్ అనుకూల కేసీఆర్ ప్రభుత్వం ఉన్నందున సోషల్ మీడియా వికృతాలపై ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినందున డాక్టర్ సునీత శుక్రవారం నాడు చేసిన ఫిర్యాదుపై తెలంగాణ పోలీసులు స్పందిస్తారని ఆశిద్దాం! సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న వికృత మూకకు కూడా కుటుంబాలు ఉంటాయి. ఈ వికృత వ్యాఖ్యలు, పోస్టులు, వీడియోలను వాళ్ల ఇళ్లలోని ఆడవారు ఎలా సహిస్తున్నారో తెలియదు. మరికొద్ది రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్నప్పటికీ ఉన్మాద మూక రాజశేఖర రెడ్డి కుటుంబాన్ని కూడా వదలకుండా వేధిస్తున్నారంటే జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే పరిస్థితి ఏమిటో? ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ ఉంటుందా? పోలీసులను సైతం కిరాయి సైనికులుగా మార్చివేసినందున జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే ప్రజలు ప్రాథమిక హక్కులను మరచిపోవాల్సిందే. ఒకప్పుడు థగ్గులు, పిండారీలు గ్రామాలపై పడి దోచుకొనే వాళ్లు. మహిళలను చెరపట్టే వాళ్లు. ఆంధ్రప్రదేశ్‌లో నాటి పరిస్థితులు పునరావృతమైనా ఆశ్చర్యపోవాల్సినది ఉండదు. తస్మాత్ జాగ్రత్త! తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం గద్దె దిగాక పౌర సమాజం ప్రజాస్వామ్య గాలులు పీలుస్తోంది. రానున్న ఎన్నికల తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో కూడా ప్రజాస్వామ్య

> రాజశేఖర రెడ్డిని ఇంద్రుడు, చంద్రుడు అని పొగుడుతున్న వాళ్లు కూడా... ఇప్పుడు ఆయన సతీమణి శీలాన్ని శంకించే విధంగా పోస్టులు పెట్టడాన్ని ప్రశ్నించకపోవడం ఏమిటి? రాజశేఖర రెడ్డి అమితంగా ఇష్టపడే షర్మిలను సైతం చంపేయాలని రెచ్చగొడుతున్నప్పటికీ మౌనంగా ఉండటం ఏమిటి? ఆంధ్రప్రదేశ్ పౌర సమాజం ఇంత నిస్తేజంగా ఎందుకు మారిపోయింది?



> నిజానికి విమల ఒక దళితుడిని వివాహం చేసుకున్నారు. అయినా, ఆమె తన ఇంటి పేరును వైఎస్ గానే చెప్పుకొంటున్నారు. 'వైఎస్ విమలారెడ్డి' గానే చెలామణి అవుతున్నారు. విమలకు ఒక రూల్, షర్మిలకు మరో రూల్ ఎందుకు? తమ ఏకైక సోదరి విమలకు హైదరాబాద్‌లో ఒక పెద్ద ఇల్లును, విజయవాడలోని రాజ్–యువరాజ్ థియేటర్లలో వాటాను రాజశేఖర రెడ్డి, వివేకానంద రెడ్డి ఆనందంగా పంచి ఇచ్చారు. రాయలసీమ సంస్కృతి అంటే ఇదీ! అదే కుటుంబం నుంచి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు చేస్తున్నది ఏమిటి? ఆస్తుల్లో తన వాటా పంచి ఇవ్వాలని షర్మిల మొత్తుకుంటున్నప్పటికీ జగన్‌రెడ్డి తిరస్కరించడం నిజం కాదా? ఆస్తుల పంపకంలో మొదలైన వివాదం ఇప్పుడు రాజకీయ వైరంగా మారింది. అంతే, జగన్‌కు వత్తాసు పలుకుతున్న ఉన్మాద మూక ఊర కుక్కల్లా మొరగడం మొదలుపెట్టింది. సీమ పౌరుషం, ప్రతాపం అంటే ఇదేనా జగన్‌రెడ్డీ?

> రాజశేఖర రెడ్డి తన అధికారానికి అడ్డు వస్తారనుకున్న వారిని మాత్రమే ప్రత్యర్థులుగా పరిగణించే వారు. సదరు ప్రత్యర్థులపై విమర్శలు చేసేవారే కానీ ఇలా వాళ్ల ఇళ్లలోని ఆడవారిపైకి తన మద్దతుదారులను ఉసిగొల్పలేదే? ఇప్పుడు తన వారసుడి చర్యల కారణంగా తన సతీమణి శీలపరీక్షకు నిలవాల్సి వస్తుందని రాజశేఖర రెడ్డి కలలో కూడా ఊహించి ఉండరు. షర్మిల రాజశేఖర రెడ్డికే పుట్టిందని విజయమ్మ చెప్పుకోవాలా? ఇంతకంటే అవమానం, అపచారం ఉంటుందా? షర్మిల తన తండ్రి రక్తం పంచుకొని పుట్టలేదని జగన్మోహన్ రెడ్డి చెప్పగలరా? జగన్ నిజంగా రాజశేఖర రెడ్డి రాజకీయ వారసుడే అయితే దివంగత నేత కుటుంబంలోని ఆడవాళ్లకు అతడే పెద్ద దిక్కు అవుతాడు కదా? అయినా తాను ముఖ్యమంత్రిగా ఉన్న రాష్ట్రంలో తమకు రక్షణ లేదని ఆయన చెల్లెళ్లు రోదించడం ఏమిటి? ఈ పరిస్థితికి కారకుడైన జగన్‌ను ముఖ్యమంత్రిగానే కాదు ఒక మనిషిగా గుర్తించి గౌరవించాలన్నా ఇబ్బందిగా ఉంటోందని ఎవరైనా అంటే ఎందుకు అభ్యంతర పెట్టాలి?

యూట్యూబ్‌లో 'కొత్త పలుకు' కోసం QR Code scan చేయండి

కులగణన విదేశీశక్తుల ఎజెండా!?

ప్రపంచీకరణ నేపథ్యంలో ఏ దేశంలో ఏ సమస్య లేవనెత్తినా దానికి ప్రాంతీయ కారణాలే కాక విదేశీశక్తుల ప్రమేయం ఉంటుంది. ప్రజాస్వామ్య దేశాలు కావచ్చు, నియంతృత్వదేశాలు కావచ్చు వాటిలో జరిగే అనేక సంఘర్షణల వెనుక ఇతరుల పాత్ర ఉంటుంది. మనదేశంలో కులగణన అనే ఆలోచన మన నాయకుల మేధోశిశువా, ఇతరుల పాత్ర ఎంత అని చూడాలి. నేను సామాజిక విశ్లేషకుడిని కాకున్నా ప్రపంచ విషయాల్ని గమనించే వ్యక్తిగా కొన్ని ఆలోచనల్ని ప్రస్తావిస్తున్నాను.

మార్క్సిస్టు సిద్ధాంతంలో వచ్చిన ఒక ముఖ్య పరిణామం సాంస్కృతిక మార్క్సిజం (Cultural Marxism). సంప్రదాయ మార్క్సిజం ఆర్థిక దృష్టి కోణంలో కేవలం వర్గ పోరాటాన్నే ఆయుధంగా వాడుకుంది. కాని అనేక దేశాల్లో ఆర్థిక అసమానతలున్నా వర్గపోరాటాలు జరగలేదు. మార్క్సిస్టు మేధావులు దీనిపై ఆలోచించారు. గ్రాంసీ (Gramsci) అనే ఇటాలియన్ కమ్యూనిస్టు (Cultural hagemony) సాంస్కృతిక పెత్తందారీ అనే భావనను ప్రతిపాదించాడు. ప్రతి సమాజంలోను దాని మూల సంస్కృతిని కాపాడాలనే వర్గం ఒకటి ఉంటుంది. అదే సంస్కృతిలోనే కొంత బడుగువర్గాలు కూడా ఉంటాయి. ఈ బడుగువర్గాల్ని ఆర్థిక దృష్టి కోణం నుంచి వేరు చేయడం కాక సాంస్కృతికంగా మీరంతా పీడితులు, బాధితులు అని చెప్పడం ఇందులోని కొత్త విషయం. మూల సంస్కృతి జాత్యహంకారం, పురుషాధిక్యత లాంటి భావజాలంతో ఉంది. ఆ సంస్కృతిని కూలదోసి కొత్త సంస్కృతిని తీసుకురావాలి అని వీరి వాదన.

జర్మనీ నుంచి తరిమివేయబడ్డ మార్క్సిస్టులు అమెరికా ఉదార విధానాలను ఉపయోగించుకుని క్రమక్రమంగా విశ్వవిద్యాలయాల్లో ఒక శక్తిగా ఎదిగారు. అమెరికాలో వీరికి కావలసిన సాంస్కృతిక వైవిధ్యం ఉంది. నల్లవారు సాంస్కృతికంగా పీడితులు. తెల్లజాతి అమెరికన్లు జాత్యహంకార వాదులు అనే ఒక చట్రంలోకి సరిపోతారు. దీనికితోడు అమెరికాలో ఇతర మతాల వారి (ముఖ్యంగా ఇస్లాం) వలసలు ఎక్కువయ్యాయి. నల్లవారితో పాటు పీడితుల జాబితాలో ఇస్లామిక్ సంస్థలు, రాడికల్ భావాలున్న ఇతరులు చేరగలిగారు. అమెరికాను బలహీనపర్చాలనే లక్ష్యం ఇస్లామిక్ వాదులకు ఉంది. భారతీయుల్లో దళిత వర్గాల వారిని మాత్రం పీడితుల జాబితాలో చేర్చారు. సెక్సు స్వాతంత్ర్యవాదులు, స్వలింగ సంపర్కులు కూడా వీరితో కలిశారు. అందరి లక్ష్యం అమెరికన్ సంస్కృతిని నశింపజేయడమే. ఇలాగే కమ్యూనిజం సాంస్కృతిక మార్క్సిజం అని రూపాంతరం చెంది విశ్వవిద్యాలయాలను ఆక్రమించింది.

Cultural hagemony పేరిట ప్రారంభమైన భావన Critical Race Theory (CRT) అనే సిద్ధాంతంగా మారింది. ప్రతి వ్యక్తి ఏదో ఒక సాంస్కృతిక వర్గానికి చెందినవాడే కావున వెంటనే వీడు పీడితుడు, వీడు జాత్యహంకారి అని ముద్రవేయబడతాడు. భావజాల ప్రభావంతో అమెరికా విలవిల్లాడుతోంది. ఈ పరిణామాల్ని NIALL FERGUS JOHN ANDERSON మొదలగు వారి రచనల్లో, భాషణల్లో వివరంగా తెలుసుకోగలం. ఇదంతా భారతీయ సమాజానికెలా వర్తిస్తుంది? అమెరికాలో CRITICAL RACE THEORY ప్రయోగంతో విజయం సాధించిన వామపక్షవాదులు, పై సిద్ధాంతాన్ని CRITICAL CASTE THEORY అని మార్చి పశ్చిమ దేశాల్లోని భారతీయుల్ని విడదీశారు. ముఖ్యంగా UK, USAలలో Caste Lawను కూడా తేవడానికి ప్రయత్నించారు. భారతదేశంలో కమ్యూనిజం ప్రారంభం నుంచి దేశ విభజనవాదాలున్నాయి. దేశంలో జాతీయ భావన లేదని ఇది 56 చిన్న రాజ్యాల కలయిక అని, అవి మళ్లీ విడిపోవాలనీ వీరి వాదం. దానితో పాటు వర్గపోరాటాన్ని తేవడానికి ప్రయత్నించి విఫలమయ్యారు. ఇప్పుడు మిగిలింది సాంస్కృతిక పోరాటం. బ్రిటిష్ పాలన సమయంలో సమాజాన్ని విడగొట్టడానికి మారుమూల ప్రాంతాల్లోని తెగలను కూడా గుర్తించి నాలుగువేలకు పైగా కులాలున్నట్లు నమోదు చేశారు. వాటిలో కొన్ని అగ్రవర్ణాలు, కొన్ని వెనుకబడినవి అని గుర్తించారు. వారి లక్ష్యం అనేక వర్గాల్ని మతమార్పిడి చేయడమే.

హిందూమతం కులాన్ని నిర్మించింది అన్న అసత్య ప్రచారం బ్రిటిష్ వారి పాలన వల్ల మనకు జరిగిన గొప్ప హాని. కులాన్ని మతానికి అంటగట్టడం పూర్తి అసత్యం. హిందూ మత గ్రంథాల్లో కేవలం నాలుగు వర్ణాల నిర్మాణం గురించి ఉంది కానీ నాలుగు వేల కులాలను ఏ దేవుడూ, ఏ ఋషీ ఆజ్ఞాపించలేదు. కులాలను సృష్టించడమనేది బ్రాహ్మణులు అనే వర్గం చేయగలిగేది కాదని అంబేడ్కర్ కూడా స్పష్టం చేశాడు. దీన్ని గూర్చి విస్తృతంగా ఇటీవలి నా పుస్తకం (India Religion–Challenges for Survival)లో రాశాను. ఈ వ్యాసంలో ఆ వివరాలు అక్కరలేదు.

ప్రస్తుత చర్చ కులాల గణన గురించి. బ్రిటిష్ పాలకులు కొంత సత్యం, కొంత అసత్యం కలిపి పరిపాలన చేశారు. బడుగువర్గాలకు రాజకీయ రంగంలో ప్రవేశం కల్పించారు. ఇది హర్షించదగిందే. కానీ స్వతంత్రం వచ్చిన తర్వాత క్రమక్రమంగా కులరహిత సమాజానికై ప్రయత్నం చేయకపోగా, కులాల విభజనను రాజకీయ ప్రయోజనాలకు వాడుకొని ఓటు బ్యాంకుగా మార్చుకోవడం శోచనీయం.

కులాల గణన అనే అంశాన్ని నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ అందరూ వ్యతిరేకించారు. దేశంలో అద్వానీ రథయాత్ర సమయంలో ఒక సాంస్కృతిక జాగరణ జరిగే సమయంలో వి.పి. సింగ్ ప్రభుత్వం మండల్ కమిషన్ నివేదికను అమలు చేసింది. ఇది ఎవరి సలహా వల్లనో తెలియదు. దేశంలో జాతీయ భావన పెరగకూడదనే శక్తులు తెరవెనుక ఉండవచ్చు. రాజీవ్‌గాంధీ కూడా పార్లమెంటులో మండల్ రిపోర్టును వ్యతిరేకించారు. మండల్ కమిషన్ కాలం నుంచి అనేక ప్రాంతీయ పార్టీలు, కులాల సమూహాలు రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చాయి. జాతీయ భావన బలహీనమైంది.

ఇటీవలి కాలంలో జాతీయ భావన బలపడుతున్న సమయంలో మళ్లీ కులగణన అనే ప్రస్తావన వెనుక ఏ శక్తులున్నాయో తెలియదు. కుల విభజన చేసే ధైర్యం ఉందా అని ఒక నాయకుడు కేంద్రాన్ని ప్రశ్నించాడు. సమాజాన్ని విడగొట్టడంలో ధైర్యమేమిటో తెలియదు. ఒకప్పుడు ఆయా కులాల వారు ఆయా కులవృత్తుల్ని చేసేవారు. ఇవాళ చాలామంది కులవృత్తుల్లో లేరు. హైదరాబాద్‌లో హేర్ కటింగ్ రంగంలో చాలా మంది ముస్లింలే ఉన్నారు. ఇలాగే మిగతా కులాల్లోనూ.

కులం అనేది భారతీయ సమాజంలో హిందువుల్లోనే కాక ఇస్లాంలో, క్రైస్తవంలో కూడా ఉంది. కేవలం హిందూ కులాలను మాత్రం విభజించి హెచ్చుతగ్గుల్ని నిర్ణయించడం క్రిటికల్ క్యాస్ట్ (Critical Caste) సిద్ధాంతానికి అనుకూలంగా ఉంటుంది. భిన్న భిన్న సంస్కృతులుగా వేరుపర్చడానికీ, హిందూ సంస్కృతిపై ఏహ్యభావాన్ని పుట్టించడానికీ వీలవుతుంది.


కులగణన వల్ల ఎవరికి లాభం? కొందరికి రాజకీయంగా తాత్కాలిక లాభం ఉండవచ్చు. కాని దేశంలో సాంస్కృతిక మార్క్సిజం బలపడి భారతీయ సంస్కృతి మూలాలు నశించే అవకాశం ఉంది. దీనివల్ల భారతదేశాన్ని విభజించాలనే శక్తుల్ని బలపరచడమే అవుతుంది. దీర్ఘకాలిక దృష్ట్యా దేశ సమగ్రతకు హానికరం. మార్క్సిస్టులు దేశంలో విప్లవం తేవడంలో విఫలమయ్యారు. తాము సాధించలేనిది సాంస్కృతిక మార్క్సిస్టులు రాజకీయ నాయకుల ద్వారా చేస్తున్నట్టు కనిపిస్తోంది.

> హిందూమతం కులాన్ని నిర్మించింది అన్న అసత్యప్రచారం బ్రిటిష్ వారి పాలన వల్ల మనకు జరిగిన గొప్ప హాని. కులాన్ని మతానికి అంటగట్టడం పూర్తి అసత్యం. హిందూ మత గ్రంథాల్లో కేవలం నాలుగు వర్ణాల నిర్మాణం గురించి ఉంది కానీ నాలుగు వేల కులాలను ఏ దేవుడూ, ఏ ఋషీ ఆజ్ఞాపించలేదు.
>
> ***
>
> కులగణన వల్ల ఎవరికి లాభం? కొందరికి రాజకీయంగా తాత్కాలిక లాభం ఉండవచ్చు. కాని దేశంలో సాంస్కృతిక మార్క్సిజం బలపడి భారతీయ సంస్కృతి మూలాలు నశించే అవకాశం ఉంది. దీనివల్ల భారతదేశాన్ని విభజించాలనే శక్తుల్ని బలపరచడమే అవుతుంది. దీర్ఘకాలిక దృష్ట్యా దేశ సమగ్రతకు హానికరం.



• డా. కె. అరవిందరావు
మాజీ డీజీపీ

వ్యాసాలు, ఉత్తరాలు పంపవలసిన చిరునామా
ఎడిట్‌పేజీ, ఆంధ్రజ్యోతి, ప్లాట్–76, అశ్వినీ లే ఔట్, హుడా హైట్స్, రోడ్ నంబరు–70, జూబ్లీహిల్స్, హైదరాబాద్–500033. మెయిల్: editpage@andhrajyothy.com



టీడీపీ తిరువూరు అభ్యర్థిగా కొలికపూడి?

- పరిశీలిస్తున్న అధిష్ఠానం



(విజయవాడ-ఆంధ్రజ్యోతి) : టీడీపీ తిరువూరు అభ్యర్థిగా కొలికపూడి శ్రీనివాసరావు పేరు తెరపైకి వచ్చింది. ప్రస్తుతం తిరువూరు నియోజకవర్గ ఇన్‌చార్జిగా శావల దేవదత్ ఉన్నారు. వైసీపీ నుంచి నల్లగట్ల స్వామిదాసు అభ్యర్థిగా ఖరారైన నేపథ్యంలో శావల దేవదత్ అభ్యర్థిత్వంపై టీడీపీ అధిష్ఠానం పునరాలోచనలో పడినట్లు సమాచారం. ఆయన కంటే బలమైన అభ్యర్థిని రంగంలోకి దించాలన్న ఉద్దేశంతో అమరావతి ఉద్యమంలో కీలకంగా ఉన్న కొలికపూడి శ్రీనివాసరావు పేరును తెరపైకి తెచ్చారు. శ్రీనివాసరావు మాదిగ సామాజికవర్గానికి చెందినవారు. తెలంగాణ ప్రభుత్వంలో పనిచేస్తున్న ఆయన సతీమణి లంబాడ సామాజికవర్గానికి చెందినవారు. తిరువూరులో మాదిగ ఓట్లు 42 వేలు వరకు ఉండగా, లంబాడ సామాజికవర్గం ఓట్లు 17 వేలు ఉన్నాయి. ఈ సమీకరణాలను దృష్టిలో పెట్టుకుని శ్రీనివాసరావు అభ్యర్థిత్వాన్ని పరిశీలిస్తున్నట్లు సమాచారం.

ఆపరేషన్ ఆకర్ష్

వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు

- ముఖ్య నాయకుల నుంచి కార్యకర్తల వరకు..
- సత్ఫలితాలిస్తున్న కేశినేని చిన్ని ప్రణాళిక

(విజయవాడ-ఆంధ్రజ్యోతి) : ఎన్నికలు సమీపిస్తున్న వేళ టీడీపీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. అధికారపక్షానికి చెందిన ఎమ్మెల్యేల నుంచి క్షేత్రస్థాయిలో పనిచేసే కార్యకర్తల వరకు అందరూ వైసీపీని వీడి టీడీపీలో చేరుతుండటంతో నిన్నటి వరకు స్తబ్దుగా ఉన్న శ్రేణుల్లో హుషారు కనిపిస్తోంది. విజయవాడ పార్లమెంట్ పరిధిలో తిరువూరు ఎమ్మెల్యే రక్షణనిధి, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వైసీపీకి గుడ్‌బై చెప్పి టీడీపీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. వైసీపీ విజయవాడ నగర అధ్యక్షుడు బొప్పన భవకుమార్ వైసీపీని వీడి టీడీపీ యువ నాయకుడు లోకేశ్‌ను కలిసి పార్టీలో చేరనున్నట్లు ప్రకటించారు.

కేశినేని చిన్ని పక్కా ప్లాన్

త్వరలో టీడీపీ మొత్తం ఖాళీ అయిపోతుందంటూ ఎంపీ కేశినేని నాని చేసిన వ్యాఖ్యలను విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ బాధ్యతలు పర్యవేక్షిస్తున్న ఆయన సోదరుడు కేశినేని

- మిగతా 6లో

పులిపిరి ఆకు పసరుతో మటుమాయం

ఎన్టీఆర్ జిల్లా : అందమైన శరీరంపై పులిపిర్లు వచ్చి ఎంతగానో చింతిస్తున్నారా? అయితే ఇప్పుడు ఆ దిగులు అవసరం లేదు అంటున్నాడు మన సేవా రత్న, విశిష్ట పురస్కారం మరియు జాతీయ స్థాయిలో "వైద్యశ్రీ" అవార్డ్స్ అందుకున్న వడియార మల్లిఖార్జునుడు.



వైద్యానికి దారి తీసిన విధానం

గతంలో ఈ మల్లికార్జునరావు ఒక వైద్యుని దగ్గర సహాయకుడు. అతనికి పులిపిర్లు అధికంగా వుండేవి. సదరు వైద్యులను సంప్రదించినా ఫలితం లేదు కదా అవి ఇంకా వృద్ధిచెందేవి. తీరా శ్రీశైలం అడవులనందు ఎవరో వైద్యుడు ఈ పులిపిర్లకు వైద్యం అందిస్తున్నారు అని తెలిసింది. త్వరితగతిన అక్కడికి వెళ్లగా పులిపిర్లు మటుమాయం. ఆ క్షణం నుండి ఈ మల్లికార్జునుడు శ్రీశైలంలోని ఆ పులిపిర్ల వైద్యుని వెంటపడి తను కుదరదు అన్న వినకుండా అన్నిరకాలుగా ఈ వైద్యాన్ని అవపాసన పట్టించాడు. తన గురువుగారు తనువు చాలించాక ఇప్పుడు తన శిష్యుడైన ఈ మల్లి అదే వైద్యాన్ని కొనసాగిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా తన వైద్య సేవలు అందిస్తున్నాడు.

4, 5, **తేదీల్లో** ఎన్టీఆర్ జిల్లా లోని, బందరు రోడ్డు హోటల్ మనోరమ ప్రక్కన రెండవ వీధి, హోటల్ తనీయా నందు వైద్యం. ఒక్క చిన్న పులిపిరికి కేవలం రూ. 100/- మాత్రమే, పెద్దపులిపిరికి **(సైజును బట్టి చార్జి చేయబడును). ఈ పులిపిరి వైద్యం షుగర్ వ్యాధి ఉన్నవారు కూడా చేయించుకోవచ్చును.** ఉదయం 9.00 గం. నుండి సాయంత్రం 6 గం. వరకు ఈ వైద్యసేవలు అందించబడును. అపాయింట్‌మెంట్స్ కొరకు ఫోన్ నం.: **9849628485**ను సంప్రదించగలరు. ఒక వేళ ఈ క్యాంపుకు రాలేక పోయినవారు **హైదరాబాద్‌లోని బాలాపూర్‌లో** గల మా క్లీనిక్ లో వచ్చి వైద్యం చేయించుకోగలరు ఫోన్ నం. **9440251969** మరిన్ని వివరాలకు youtube: pulipiri mallikarjun

మల్లి చేతిలో దివ్యమైన మూలికలు

సాధారణంగా 7 రకాలుగా కనిపించే ఈ పులిపిర్లు మనిషి శరీరంపై ఎక్కడైనా రావచ్చు. "హ్యూమన్ పాపిలోమా వైరస్" కారణం ద్వారా మరియు వంశపారంపర్యంగా కూడా ఈ పులిపిర్లు రావచ్చు. అయితే ఏ రకమైన పులిపిరినైనా సరే తను సేకరించిన పొడిని తడిపిన దూదితో పులిపిరిపై అద్ది మరుక్షణం కట్‌చేస్తాడు. అనంతరం అదే పొడిని మరలా తీసిన ప్రదేశంలో అద్దుతాడు. అంతే వైద్యం అయిపోయింది. తన 20 సం॥ల అనుభవంతో సామాన్యుల నుండి ప్రముఖులు కొన్ని వేల మంది ఈ వైద్య సేవలు పొందారు. ఈ వైద్యం మనకు అందుబాటులో వుండటం మనం గర్వించదగ్గ విషయం.

ఇసుక దోపిడీ..!



రెండు జిల్లాల్లో వైసీపీకి నెలకు రూ.90 కోట్ల ఆదాయం



ఘంటసాల మండలం పాపవినాశనం క్వారీలో భారీగా తవ్వకాలు (ఇన్‌సెట్‌లో) తోట్లవల్లూరు మండలం రొయ్యూరు క్వారీలో భారీ ఎక్స్‌కవేటర్లు

ఇసుకను ఇష్టారాజ్యంగా దోచేస్తున్నారు. నిన్నటి వరకు జేపీ సంస్థ ముసుగులో అధికార పార్టీ నాయకులు కృష్ణమ్మ గర్భాన్ని కొల్లగొట్టగా.. నేడు జీసీకేసీ సంస్థ పేరిట తాడేపల్లి పెద్దలే దోపిడీకి తెరతీశారు. ఒక్క నెలలో రూ.90 కోట్ల ఆదాయాన్ని జేబులో వేసుకుంటున్నారు. ఇసుక దోపిడీకి సాక్షాత్తూ సీఎం పేషీనే అండగా ఉండటంతో జిల్లా యంత్రాంగం చేష్టలుడిగి చూస్తూ ఉండిపోతోంది. ఎవరు తవ్వుతున్నారు.. ఎంత తవ్వుతున్నారు.. అనే లెక్కే లేదు. కలెక్టర్ ఆపమన్నా ఆపే ప్రసక్తే లేకుండా ఇరు జిల్లాల్లో ఇసుకను కొల్లగొట్టేస్తున్నారు.

పర్యావరణ అనుమతులు లేకున్నా తవ్వకాలు

- జీసీకేసీ సంస్థ పేరిట భారీగా తరలింపు
- లంకపల్లి రీచ్‌లో ప్రమాదకరస్థాయికి..
- నందిగామ రీచ్‌ల నుంచి తెలంగాణాకు తరలింపు
- వందల లారీల్లో ఇసుక హైదరాబాద్‌కు..
- తాడేపల్లి పెద్దల ఆశీస్సులతో అక్రమ రవాణా
- అధికారులు ఆపమంటున్నా బేఖాతరు

(విజయవాడ-ఆంధ్రజ్యోతి/నందిగామ/అవనిగడ్డ/తోట్లవల్లూరు) : కృష్ణాజిల్లాలోని చోడవరం, కాసరనేనిపాలెం, మద్దూరు, వల్లూరుపాలెం, రొయ్యూరు, లంకపల్లి, శ్రీకాకుళం రీచ్‌ల్లో నిత్యం లక్షల టన్నుల ఇసుకను తవ్వి తరలించేస్తున్నారు. అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలోని ఘంటసాల మండలంలో జరుగుతున్న ఇసుక తవ్వకాలను వెంటనే నిలిపివేయా లంటూ గతంలో గ్రీన్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాలను బేఖాతరు చేస్తూ పాపవినాశనం క్వారీ నుంచి పెద్ద ఎత్తున ఇసుక అక్రమంగా తరలిస్తున్నారు. గత డిసెంబరులో డిపార్ట్‌మెంట్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ సంస్థ రాష్ట్రంలోని ఇసుక రీచ్‌లకు ఈ-టెండర్లు పిలవగా, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాలకు చెందిన టెండర్‌ను జీసీకేసీ సంస్థ దక్కించుకుంది. ప్రకాశం బ్యారేజీ దిగువన ఉన్న అన్ని క్వారీల్లోనూ ఇసుక తవ్వకాలకు అనుమతి లేకున్నా జీసీకేసీ సంస్థ తవ్వకాలు జరిపేస్తోంది. జిల్లా యంత్రాంగం ఆ ఆదేశాలు పక్కనపెట్టి ఇసుక మాఫియాకు సహకరిస్తుండటం గమనార్హం. పైగా ఇసుక తవ్వకాలకు అనుమతులు ఉన్నాయని తహసీల్దార్లే ఎండార్స్‌మెంట్లు ఇస్తుండటం అధికార పార్టీ ఒత్తిళ్లకు నిదర్శనం.

తహసీల్దార్ ఆపినా..

తోట్లవల్లూరు మండలం రొయ్యూరు క్వారీకి అనుమతులు లేకున్నా జీసీకేసీ సంస్థ ఇష్టారాజ్యంగా ఇసుక తవ్వేస్తోంది. వాల్టా చట్టం నిబంధనలను సైతం ఉల్లంఘించి భూగర్భ జలాలకు ప్రమాదం కలిగేలా ఈ తవ్వకాలు జరుపుతున్నారు. కృష్ణాజిల్లాలోని క్వారీలన్నీ ప్రభుత్వం తమకు ఇచ్చిందంటూ జీసీకేసీ సంస్థ అడ్డగోలుగా తవ్వకాలు

- మిగతా 6లో



విన్నకోట శివారు జేమ్స్‌పేటలో రాజేష్‌ను పరామర్శిస్తున్న జనసేన నాయకులు

జనసేన దళిత కార్యకర్త ఇంటికి నిప్పు

- అర్ధరాత్రి పెట్రోల్ పోసి తగలబెట్టిన దుండగులు
- స్థానికుల అప్రమత్తతతో తప్పిన ముప్పు..కుటుంబం సురక్షితం

గుడ్లవల్లేరు, ఫిబ్రవరి 3: మండలంలోని విన్నకోట గ్రామ శివారు జేమ్స్‌పేట లో జనసేన దళిత కార్యకర్త కాటూరి రాజేష్ రేకుల ఇంటికి శుక్రవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు పెట్రోలు పోసి నిప్పంటించారు. కుటుంబసభ్యులతో కలిసి రాజేష్ ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో ఈ దారుణానికి ఒడిగట్టారు. పాల్పడ్డారు. మంటల వేడికి రాజేష్, కుటుంబ సభ్యులకు మెళకువ వచ్చి బయటకు వచ్చేశారు. చుట్టుపక్కల వారు కేకలు వేయడంతో అందరూ కలిసి మంటలను అదుపులోకి తెచ్చారు. ఒక గదిలో మంచం, టీవీ మంటల్లో కాలిపోయాయి. గుర్తుతెలియని వ్యక్తులు పెట్రోల్‌పోసి ఇంటికి నిప్పంటించారని రాజేష్ పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఎస్సై సత్యనారాయణ సంఘటన స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న జనసేన నాయకులు సందు పవన్, పార్టీ మం డల అధ్యక్షుడు తోట చిన్నారి, జిల్లా కార్యదర్శి పేర్ని జగన్ తదితరులు శనివారం జేమ్స్‌పేటలోని రాజేష్ ఇంటికి వెళ్లి, కుటుంబసభ్యులను పరామర్శించారు. రాజేష్ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పోలీసు అధికారులతో మాట్లాడి ఘటనకు కారకులైన వారికి శిక్షపడేలా చూస్తామన్నారు. తూము వెంకటరత్నం, నోబుల్‌నాయుడు పాల్గొన్నారు.

నర్సింగ్ కళాశాలకు రేపు శంకుస్థాపన

- ఏర్పాట్లు చేయాలని అధికారులకు కృష్ణా కలెక్టర్ రాజాబాబు ఆదేశం

మచిలీపట్నం, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): మచిలీపట్నం నర్సింగ్ కళాశాలకు శంకుస్థాపనను సోమవారం సాయంత్రం 4గంటలకు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ వర్చువల్ పద్ధతిలో చేస్తారని కృష్ణా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. శంకుస్థాపన ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. నర్సింగ్ కళాశాల శంకుస్థాపన పనుల ఏర్పాట్లపై మెడికల్ కళాశాల అధికారులతో శనివారం ఆయన సమావేశం నిర్వహించారు. ఇందుకు వేదికను సుందరంగా తీర్చిదిద్దాలని, ఎక్కడ ఎలాంటి అవాంతరాలు లేకుండా చూడాలని ఆదేశించారు. కేంద్ర ఆరోగ్యకుటుంబ సంక్షేమ శాఖ పరిశీలకుడు ధీరజ్‌కుమార్, మచిలీపట్నం ఆర్డీవో ఎం.వాణి, మచిలీపట్నం ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ ఆశాలత, డీఎంఈ డాక్టర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.





కేశినేని చిన్ని సమక్షంలో తిరువూరులో, వీరులపాడు మండలం జుజ్జూరులో టీడీపీలో చేరుతున్న వైసీపీ నాయకులు

ఆపరేషన్ ఆకర్ష్

వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు

(ఐదో పేజీ తరువాయి)

చిన్ని సీరియస్‌గా తీసుకున్నారు. నానికి చెక్ పెట్టేందుకు ఆపరేషన్ ఆకర్ష్‌కు తెరతీశారు. వైసీపీ నుంచి టీడీపీవైపు చూసే పెద్దనాయకులతో పాటు క్షేత్ర స్థాయిలో బలంగా పనిచేసే అధికార పార్టీ కార్యకర్తలపైనా దృష్టిసారించి పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. అందులో భాగంగా కొన్ని రోజులుగా విజయవాడ పార్లమెంట్ పరిధిలో వైసీపీ నుంచి చేరికలు జోరందుకున్నాయి. శనివారం తిరువూరులో వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు జరిగాయి. వైసీపీలో బలంగా ఉన్న మైనారిటీ, బీసీ కార్యకర్తలను టీడీపీలోకి తీసుకొచ్చేందుకు 'టీం చిన్ని' చేసిన ప్రయత్నాలు ఫలితమిచ్చాయి. అంతకుముందు వీరులపాడు మండలం జుజ్జూరులో వైసీపీకి చెందిన 50 కుటుంబాలు టీడీపీలో చేరాయి. వీరంతా వైసీపీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీలో కొనసాగుతున్నవారే. ఎన్నికలు దగ్గరపడే కొద్దీ ఈ చేరికలు మరింత ఊపందుకోనున్నట్లు టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. విజయవాడ పార్లమెంట్ పరిధిలో వివిధ మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో అసంతృప్తితో ఉన్న కౌన్సిలర్లపై దృష్టిసారించి వారిని టీడీపీలోకి తీసుకొచ్చేందుకూ ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇదేజరిగితే ఎన్నికలకు ముందే మున్సిపాలిటీలు, నగరపంచాయతీల సమీకరణాలు తారుమారయ్యే అవకాశముంది.

బాలశౌరికి మద్దతుగా..

- వందకార్లు, పది బస్సుల్లో మంగళగిరికి తరలివెళ్తున్నాం
- జనసేన మచిలీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ

మచిలీపట్నం టౌన్, ఫిబ్రవరి 3: జనసేన అధి నేత పవన్‌కల్యాణ్ సమక్షంలో ఆదివారం మధ్యాహ్నం వైసీపీ ఎంపీ వల్లభనేని బాలశౌరి పార్టీలో చేరుతు న్నారని ఆయనకు మద్దతుగా మచిలీపట్నం నుంచి పెద్ద సంఖ్యలో జనసేన నాయకులు, కార్యకర్తలు మంగళగిరికి వందకార్లు, పది బస్సుల్లో తరలి వెళ్త న్నామని ఆమచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్ చార్జి బండి రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం నియోజ కవర్గ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ నాయకుల నియంతృత్వపు పోకడలకు విసిగిపోయిన ఎంపీ బాలశౌరి, పలు వురు అనుచరులూ జనసేన పార్టీలో చేరుతున్నారని తెలిపారు. మంగళగిరికి తరలి వెళ్తున్నారన్నారు. కార్యక్ర మానికి వెళ్తున్న నాయకులకు, కార్యకర్తలకు పార్టీ కార్యాలయం వద్ద భోజనాలు ఏర్పాటు చేశామన్నారు. నగరం నుంచే కాకుండా గ్రామాల నుంచి కూడా భారీ సంఖ్యలో వాహనాల్లో మంగళగిరికి తరలి వెళ్తున్నారన్నారు. మంగళగిరిలో ఆదివారం సాయంత్రం నాలుగున్నర గంటలకు బాలశౌరి జనసేన పార్టీలో చేరతారన్నారు. బాలశౌరి గుంటూరు నుంచి మంగళగి రికి వస్తారన్నారు.



ఇబ్రహీంపట్నంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన దీక్షకు సంఘీభావం తెలుపుతున్న దేవినేని ఉమా, అక్కల రామ్మోహన్‌రావు

అధికార పార్టీ నేతలు బూడిదను

పందికొక్కుల్లా తిన్నారు

- దేవినేని ఉమా ఆరోపణ

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 3: అధికారపార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు భాగస్వాములై బూడిదను పందికొక్కులా దోచుకుంటున్నారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు ఆరో పించారు. బూడిద అనధికార రవాణా నిలిపి వేయా లంటూ టీడీపీ-జనసేన ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన రా..కదిలిరా నిరసన దీక్షకు జనసేన నియోజ కవర్గ అధ్యక్షుడు అక్కల రామ్మోహన్‌రావుతో కలిసి ఆయన సంఘీభావం తెలిపారు. థర్మల్ స్టేషన్ లోపల చేయాల్సిన పనులు చేయకుండా బూడిదను డ్రైయినేజీలోకి రప్పించి జేసీబీలు పెట్టి బూడిదను తరలిస్తున్నారని ఉమా ఆరోపించారు. బూడిద చెరువులో వేలాది లారీలతో అడ్డగోలుగా దోచేస్తున్నా రన్నారు. వీటీపీఎస్‌లోని ఉన్నతాధికారులందర్నీ డమ్మీలను చేశారన్నారు. పెద్దిరెడ్డి ఓఎస్‌డీ డీఈ భాస్కరరావుదే ఈ పాపమంతా అన్నారు. నిరసన దీక్షకు టీడీపీ మాజీ కార్యదర్శి జంపాల సీతారా మయ్య సంఘీభావం తెలిపారు.

వైద్యకళాశాల, ప్రభుత్వాస్పత్రిలో

పోస్టుల భర్తీకి దరఖాస్తులు

ప్రభుత్వాసుపత్రి, ఫిబ్రవరి 3: విజయవాడ ప్రభుత్వ సిద్ధార్థ వైద్యకళాశాల, ప్రభుత్వ సర్వజన ఆస్పత్రుల్లో పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కంచర్ల సుధా కర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆడియో టెక్నీషియన్(1), రేడియేషన్ సేఫ్టీ ఆఫీసర్(1), స్పీచ్ థెరపిస్ట్(2), సీ-ఆర్మ్‌టెక్నీషియన్(2), ఓటీ టెక్నీషియన్(5), ఈఈజీ టెక్నీషియన్(2), డయాలసిస్ టెక్నీషియన్(2), జనరల్ డ్యూటీ అటెండెంట్(17), సిటీ టెక్నీషియన్(3), క్లినికల్ ఫార్మసిస్ట్(1), స్టోర్ కీపర్ కం క్లర్క్(3), ఫిమేల్ నర్సింగ్ ఆర్డర్ లీ(6) మేల్ నర్సింగ్ ఆర్డర్ లీ(3), అటెండర్స్(3) మొత్తం 50 పోస్టులకు క్రాంటాక్ట్, అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో నియామకాలకు దరఖాస్తులుకోరుతున్నట్లు తెలిపారు.







రెడ్డిగూడెం, మోపిదేవిలో జనం లేకపోవడంతో వెనుదిరిగి వెళ్లేందుకు సిద్ధంగా బస్సులు, ప్రయాణికుల ఇబ్బందులపై బందరులో ఆర్టీసీ అధికారులకు వినతిపత్రమిస్తున్న టీడీపీ నేతలు

సంసిద్ధంగా లేరు!

దెందులూరు సభకు.. **అంతంతమాత్రంగా వెళ్లిన జనం**

- సభకు జనాన్ని తరలించేందుకు ఆర్టీసీ, ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులు
- సభకు వెళ్లేందుకు జనం పెద్దగా రాకపోవడంతో వెనుదిరిగి వెళ్లిన బస్సులు
- ఆర్టీసీ బస్సులు లేక ప్రయాణికుల పాట్లు

రెడ్డిగూడెం, ఫిబ్రవరి 3: దెందులూరులో వైసీపీ సిద్ధం సభకు రెడ్డిగూడెం మండలం నుంచి జనాన్ని తరలించేందుకు భారీగా ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు చెందిన బస్సులు పంపారు. అయితే సభకు వెళ్లేందుకు నాయకులు కాని, జనం కాని ఆసక్తి చూపలేదు. దీంతో వచ్చిన వాటిలో చాలా బస్సులు ఖాళీగానే వెనుతిరిగి వెళ్లాయి. స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సిద్ధం సభకు తాను హాజరు కానని చెప్పడంతో పాటు జనసమీకరణ కూడా చేయనని చెప్పడంతో ఒక్క రోజులోనే మైలవరం ఇన్‌చార్జిని వైసీపీ మార్చి వేసింది. ఈక్రమంలో సభకు జనాన్ని నడిపించే నాయకులు మాకెందుకులే అని మిన్నకున్నారు. దీంతో బస్సులు ఖాళీగా వెనుతిరగాల్సి వచ్చింది. మొత్తం మీద వైసీపీలో తీవ్ర నైరాశ్యం నెలకొంది.

రూ.300, బిర్యానీ ప్యాకెట్ ఇచ్చి..

తోట్లవల్లూరు: తోట్లవల్లూరు మండలం నుంచి దెందులూరులో సిద్ధం సభకు ఒక్కొక్కరికీ రూ 300, బిర్యాని ప్యాకెట్లను పంపిణీ చేసి, ఆర్టీసీ బస్సుల్లో జనాన్ని వైసీపీ నేతలు తరలించారు.

వైసీపీ కార్యకర్తల్లా ఆర్టీసీ అధికారులు

- మోటమర్రి బాబాప్రసాద్ ఆగ్రహం

మచిలీపట్నం టౌన్: దెందులూరు సభకు ఆర్టీసీ బస్సులను పెద్ద సంఖ్యలో తరలించారని, దీంతో ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆర్టీసీ అధికారులు వైసీపీ కార్యకర్తల్లాగా పనిచేస్తున్నారని మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు చిన్నం సురేష్ ఆధ్వర్యంలో టీడీపీ నేతలు మోటమర్రి బాబాప్రసాద్, టీడీపీ నగర పాలక అధ్యక్షుడు ఎండీ ఇలియాస్ పాషా, పిప్పళ్ల కాంతారావు, అసీం బేగ్ తదితరులు ఆందోళన చేశారు. అధికారులకు వినతిపత్రమిచ్చారు.

బస్సులు లేక ప్రయాణికుల పాట్లు

అవనిగడ్డ రూరల్: దెందులూరు సభకు అవనిగడ్డ డిపో నుంచి ఆర్టీసీ బస్సులు భారీగా వెళ్లటంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు. అవనిగడ్డ, కోడూరు, నాగాయలంక, మోపిదేవి మండలాలకు చెందిన ప్రైవేట్ పాఠశాలల బస్సులను తీసుకున్నారు. బస్సులు లేకపోవడంతో పాఠశాలలకు సెలవులు ప్రకటించారు.

సిద్ధం సభ కోసం..

ఇంటర్ పరీక్ష వాయిదా సిగ్గుచేటు

- ఎన్నికలకు ముందు డీఎస్సీనా?: నెట్టెం

జగ్గయ్యపేట, ఫిబ్రవరి 3: దెందులూరులో నిర్వహించే సిద్ధం సభ సభ కోసం ఇంటర్ పబ్లిక్ పరీక్షలను వాయిదా వేయడం సిగ్గుచేటని, సీఎం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడటం సరికాదని టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురాం ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం జగ్గయ్యపేటలోని తన నివాసంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. యువతను గంజాయి మత్తులో చిత్తు చేస్తున్నారన్నారు. మద్యం, గంజాయి, ఇసుక, మట్టి అనధికార ఆదాయం ద్వారా తాడేపల్లి బొక్కసాన్ని నింపుకొని, ఆ డబ్బుతో వచ్చే ఎన్నికల్లో గెలవాలని జగన్‌రెడ్డి భావిస్తున్నారని, ఆయనకు శృంగభంగం తప్పదని హెచ్చరించారు. ఆర్థిక నేరస్థుడు ముఖ్యమంత్రిగా ఉంటే రాష్ట్రంలో అరాచకం రాజ్యమేలుతుందన్నారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు 10 రోజుల ముందు డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వటం నిరుద్యోగులను మోసం చేయటం కాదా అని నెట్టెం ప్రశ్నించారు.

ప్రైవేట్ పాఠశాలలకు సెలవిచ్చి..

దెందులూరు సభకు బస్సులు



మోపిదేవిలో ప్రైవేట్ పాఠశాలల బస్సులు

మోపిదేవి: మండలంలోని పలు ప్రైవేట్ పాఠశాలలకు జిల్లా విద్యాశాఖాధికారులు సెలవు ప్రకటించారు. సిద్ధం సభకు ఆ పాఠశాలల బస్సుల్లో వైసీపీ కార్యకర్తలను తరలించారు. మోపిదేవి మండలంలోని ఆయా గ్రామాల్లో 8 బస్సులు ఏర్పాటు చేయగా, ఏడు బస్సుల్లో అంతంత మాత్రంగా కార్యకర్తలు, జనాన్ని ఎక్కించగా, ఒక ఆర్టీసీ బస్సులో ఎక్కే జనం లేక బస్సును వెనుతిరిగి పంపించారు. అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు జెండా ఊపి బస్సులను ప్రారంభించారు.

ఇసుక దోపిడీ..!

(ఐదో పేజీ తరువాయి)

జరుపుతోంది. అనుమతి లేదని గత గురువారం తహసీల్దార్ ఎం.కుసుమకుమారి ఈ ఇసుక తవ్వకాలను నిలిపివేయించారు.

లంకపల్లి రీచ్‌లో ప్రమాదకరంగా..

పమిడిముక్కల మండలం లంకపల్లి ఇసుక రీచ్‌లో ఇసుకకు మంచి డిమాండ్ ఉంది. దీంతో ఇక్కడ కృష్ణానది గర్భంలో తాటిచెట్టు లోతున ఇసుకను తవ్వేశారు. రెండు జిల్లాల నుంచి నిత్యం 30 వేల టన్నుల ఇసుకను తరలిస్తుంటే, ఒక్క లంకపల్లి రీచ్ నుంచే నిత్యం 5వేల టన్నులు తరలుతోంది. ఈ తవ్వకాల కారణంగా చుట్టుపక్కల గ్రామాల్లో భూగర్భ జలమట్టం తగ్గిపోయి ఉప్పునీరు వస్తోందని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. దీంతో గత సెప్టెంబరులో స్థానిక అధికార పార్టీ నాయకులు కలెక్టర్ రాజాబాబును కలిసి లంకపల్లి రీచ్‌లో తవ్వకాలు ఆపేలా చూడాలని కోరారు. కలెక్టర్ ఆదేశించి 24 గంటలు కూడా గడవకముందే మళ్లీ యథాతథంగా తవ్వకాలు మొదలుపెట్టారు.

తెలంగాణకు తరలిస్తూ..

ఎన్టీఆర్ జిల్లా నుంచి ఇసుక భారీగా తెలంగాణాకు తరలిపోతోంది. నిబంధనల ప్రకారం ఇసుకను పొరుగు రాష్ట్రాలకు తరలించకూడదు. కానీ, సీఎం పేషీ ఆశీస్సులు ఉండటంతో ఈ నిబంధనలను పెద్దగా పట్టించుకోవట్లేదు. నందిగామ రెవెన్యూ డివిజన్ పరిధిలో కంచికచర్ల మండలం చెవిటికల్లు, మున్నలూరు రీచ్‌లలో ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి. నెల్లూరు, చెన్నై నుంచి వచ్చిన గుత్తేదారుడి సిబ్బంది పర్యవేక్షణలో ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి. ఇందుకోసం రేయింబవళ్లు ఆరు యంత్రాలు పనిచేస్తున్నాయి. టన్ను ఇసుక రూ.475. గత నెలలో ర్యాంపు నిర్వహణ పేరుతో రూ.500 నుంచి రూ.2 వేల వరకు బలవంతంగా వసూలు చేశారు. దీనిపై లారీ యజమానులు, డ్రైవర్లు ఆందోళన చేయటం, పత్రికల్లో కథనాలు రావటంతో బాట పేరుతో సొమ్ము వసూలు చేయటాన్ని నిలిపివేశారు. ఈ రెండు రీచ్‌లకు తెలంగాణ లారీలే ఎక్కువగా వస్తున్నాయి. స్థానిక లారీలకు టన్ను, అరటన్ను తప్ప ఓవర్‌లోడ్ వేయటం లేదు. తెలంగాణా లారీలకు మాత్రం భారీగా ఓవర్‌లోడ్ వేస్తున్నారు. ఒక్కో లారీకి రూ.25 వేల వంతున తీసుకుని, 50 టన్నుల వరకు లోడ్ చేస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణాలో ఇసుకకు డిమాండ్ ఎక్కువగా ఉంది. సమ్మక్క-సారలక్క జాతరకు ఏర్పాట్లు జరుగుతుండటంతో మణుగూరులో గోదావరిలో ఇసుక తవ్వకాలు నిలిపివేశారు. దీంతో చెవిటికల్లు, మున్నలూరు రీచ్‌ల నుంచి ఇసుక భారీగా హైదరాబాద్, ఖమ్మం తరలిపోతోంది. నిబంధనలకు విరుద్ధంగా వందల సంఖ్యలో ఇసుక లారీలు పక్క రాష్ట్రానికి వెళ్తున్నా నిలువరించే ధైర్యం ఒక్క అధికారికి కూడా లేకుండాపోయింది. కొన్ని లారీలు చిల్లకల్లు, వత్సవాయి, బోనకల్లు రూటులో, ఇంకొన్ని కంచికచర్ల, ఎర్రుబాలెం, మధిర రూటులో ఖమ్మం వెళ్తున్నాయి. హైదరాబాద్ వెళ్లే లారీలు నేరుగా జాతీయ రహదారి మీదుగా వెళ్తుండటం విశేషం. తెలంగాణ లారీలకు సరిహద్దు గ్రామాల పేరుతో వే బిల్లులు ఇస్తున్నారు. అయితే, సరిహద్దుల వద్ద ఇసుక లారీలను ఆపటానికి అధికారులకు ధైర్యం చాలట్లేదు. తాడేపల్లి నుంచి నేరుగా ఆదేశాలు వెలువడుతుండటంతో అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడట్లేదు.

- చందర్లపాడు మండలంలో కాసరబాద ఇసుక రీచ్‌లో అధికార పార్టీకి చెందిన ఒక ప్రజాప్రతినిధి కనుసన్నల్లో తవ్వకాలు జరుగుతున్నాయి. దూరం ఎక్కువగా ఉండటంతో ఈ రీచ్‌కు తెలంగాణ లారీలు ఎక్కువగా రావట్లేదు. రోజుకు 50లోపు మాత్రమే లారీలు వస్తున్నాయి.
- నందిగామ మండలంలో మునేటిపై ఉన్న కంచెల రీచ్‌లో కూడా తవ్వకాలు జరుగుతున్నాయి. కంచెల వైపు నిల్వలు అయిపోవటంతో ఇసుక దొరకట్లేదు. దీంతో కొద్దిరోజుల నుంచి కంచికచర్ల మండలం పెండ్యాల వైపు ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి. ఇక్కడకు రోజుకు 25 లారీలే వస్తున్నాయి.
- వత్సవాయి మండలంలో మునేటిపై ఉన్న కన్నెవీడు రీచ్‌లో తవ్వకాలు జరుగుతున్నాయి. ఈ రీచ్ ఇసుక బోనకల్లు మీదుగా ఖమ్మం తరలిపోతోంది. ఇక్కడకు 25 నుంచి 50 లారీలు వస్తున్నాయి. రీచ్‌లో పగలు ఇసుక లోడ్ అయ్యాక లారీలను లింగాల వద్ద నిలుపుతారు. చీకటి పడగానే ఇసుక లారీలు ఒకదాని వెంట ఒకటి ఎలాంటి ఆటంకం లేకుండా ఖమ్మం వెళ్తాయి.

జోగి రూటు సప'రేటు'

పెనమలూరు నియోజకవర్గంలోని మద్దూరు, వల్లూరుపాలెం, చోడవరం, రొయ్యూరు, యనమలకుదురు, పులిపాక ఇసుక రీచ్‌లన్నింటిలోనూ జోగి రమేశ్ మనుషులు చొరబడిపోయారు. నదిలో ఇసుకతో పాటు సమీప ప్రాంతాల్లోని బుసకకు రేటు కట్టి తన అనుచరగణానికి అప్పగించేశారు. వణుకూరుకు చెందిన ఓ వ్యక్తి మంత్రికి రూ.25 లక్షలు ముట్టజెప్పి ఆ ప్రాంతంలో బుసక తోలకానికి అనుమతి పొందాడని, మిగిలిన ప్రాంతాలకు భారీగా ధరలు కట్టి వసూలు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. నియోజకవర్గ ఇన్‌చార్జిగా బాధ్యతలు తీసుకుని పట్టుమని నెల కూడా గడవకముందే ఎన్నికల ఖర్చు కోసం పిండేయడానికి జోగి సిద్ధమైనట్లు సొంత పార్టీ నాయకులే చెబుతున్నారు.

విజయవాడ

• తూర్పు • సెంట్రల్ • పశ్చిమ

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	117, 125, 136
చికెన్ విత్ స్కిన్	222
చికెన్ స్కిన్‌లెస్	232

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 5.33

ఓటర్ వెరిఫికేషన్

అజిత్‌సింగ్‌నగర్, ఫిబ్రవరి 3: నూతన ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్‌లో భాగంగా డివిజన్‌లోని 43వ పోలింగ్ బూత్ పరిధిలో ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా 58వ డివిజన్ టీడీపీ ఇన్‌చార్జ్ పిరియా సోమేశ్వరరావు, క్లస్టర్ ఇన్‌చార్జ్ దాసరి కనకారావులు మాట్లాడుతూ నూతన ఓటర్ లిస్ట్‌ను క్షుణ్ణంగా పరిశీలించి ఏమైనా అవకతవకలు ఉంటే తమ నేత బొండా ఉమా దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. శ్రీపాద యాదగిరి, దర్గారావు, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.





హాకీ క్రీడాకారులకు కిట్లు పంపిణీ

అజిత్‌సింగ్‌నగర్, ఫిబ్రవరి 3: ప్రదీప్ పార్ట్స్ ఆధ్వర్యంలో అజిత్‌సింగ్‌నగర్ ఎంబీవీకే స్టేడియంలో హాకీ క్రీడాకారులకు కిట్లు పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ అధినేత ప్రదీప్ 25 మంది క్రీడాకారులకు రూ. 50 వేలు విలువ చేసే హాకీ స్టిక్స్, జెర్సీలతో పాటు క్రీడా సామాగ్రిని అందజేశారు. కోచ్ రాజశేఖర్, తారక చక్రవర్తి, రాజీవ్, దినేష్ పాల్గొన్నారు.



లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ

రోడ్డు భద్రతా వారోత్సవాల ర్యాలీ

లబ్బీపేట, ఫిబ్రవరి 3: ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం 35వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బెంజిసర్కిల్ వద్ద గల అసోసియేషన్ హాల్ నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు రోడ్ సేఫ్టీ ర్యాలీ నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు నాగుమోతు రాజా, ప్రధాన కార్యదర్శి అల్లాడ వీరవెంకట సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కుచ్చర్లపాటి సత్యనారాయణరాజు, కాజ వెంకట సత్యచలపతి రావు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను సాగనంపేందుకు ప్రజలు సిద్ధం

మొగల్రాజపురం, ఫిబ్రవరి 3: రాబోయే ఎన్నికల్లో జగన్‌ను ఇంటికి పంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. 8వ డివిజన్ గాయత్రీనగర్ వైభవ్ అపార్టుమెంట్ ఏరియాలో శనివారం బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు సీఎం కాగానే ప్రజలకు అందించే సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఒక్కసారి ఛాన్స్ అని ప్రజలను ప్రాధేయపడి మోసం చేసి అధికారంలోకి వచ్చిన జగన్ తన అనుభవలేమితో రాష్ట్రాన్ని అన్ని రకాలుగా సర్వనాశనం చేశాడన్నారు.

సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను నమ్మించి తరువాత వాటిలో కోతలు విధించిన ఘనత జగన్‌దేనన్నారు. నాలుగున్నరేళ్లలో ఏడు సార్లు విద్యుత్ బిల్లులు పెంచారని, రాజధాని లేని రాష్ట్రంగా ఏపీని తయారు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీ మాట్లాడుతూ జగన్ చేసిన మోసాలను ప్రజల్లోకి ప్రతి ఒక్కరూ తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపు ఇచ్చారు. కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, జాస్తి లక్ష్మీపతి, మల్లెల రామకృష్ణ, కొత్తపల్లి రమేష్, వాసిరెడ్డి లక్ష్మణరావు, గొర్రిపాటి మురళీ, శిరీషా, రమణి, జంతిక నాగేంద్రమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

8వ డివిజన్‌లో జరిగిన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



మాట్లాడుతున్న గద్దె రామ్మోహన్

వైసీపీ వికృత చేష్టలతో ప్రజలకు కష్టాలు : బొండా ఉమా

పాయకాపురం: వైసీపీ ప్రభుత్వ వికృత చేష్టలతో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు విమర్శించారు. 62వ డివిజన్ రాధానగర్ నాలుగు స్తంభాల సెంటర్ వద్ద శనివారం బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను స్థానికులకు వివరించారు. టీడీపీ అధికారంలోకి రాగానే అమలు చేయనున్న వివిధ పథకాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ చూసిన జగన్ అండ్ కో దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని తద్వారా రాష్ట్రంలో ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తారని హామీ ఇచ్చారు. పైడి తులసి, దాసరి ఉదయశ్రీ, లబ్బా దుర్గ, పైడి శ్రీను, బెజ్జం జైపాల్, ఎస్. నాగరాజు పాల్గొన్నారు.

పలగాని ప్రభాకర్‌కు ఘన నివాళి

సత్యనారాయణపురం, ఫిబ్రవరి 3: స్థానిక బీఆర్టీఎస్ రోడ్డులోని పలగాని ప్రభాకర్ విగ్రహం వద్ద శనివారం పలగాని ప్రభాకర్ 14వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు తొలుత పలగాని ప్రభాకర్, వైష్ణవి, డ్రైవర్ లక్ష్మణ్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. పేదలకు అన్న సంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గ గౌడ సంఘం అధ్యక్షుడు పలగాని శివగౌడ్, టీడీపీ రాష్ట్రకార్యదర్శి నవనీతం సాంబశివరావు, పడమటి రామకృష్ణ, డి. బుజ్జి, జి. నాగేశ్వరరావు, సీతారామయ్య, మోహన్, సోమేశ్వరరావు, పడమటి రామకృష్ణ ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

మా క్లయింట్లు అయిన మండపాటి రాజేంద్రప్రసాద్ గారి భార్య మండపాటి ప్రమీల గారు మరియు కాకర్లపూడి వెంకటేశ్వరరాజు గారి కుమారుడు కాకర్లపూడి శ్రీనివాసరాజు గార్లు, నివాసం డోరు నెం. 3-2-9, రాజుల వీధి, చెరువు సెంటర్, విద్యాధరపురం, విజయవాడ, యన్.టి.ఆర్. జిల్లా కాపురస్తులు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా.
ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు ఆస్తిని డి. 17-09-2005వ తేదీన నున్న గ్రామ కాపురస్తురాలు యర్కారెడ్డి గోపిరెడ్డి గారి భార్య యర్కారెడ్డి గంగమ్మ గారు వారి కుటుంబసభ్యులైన యర్కారెడ్డి గోపిరెడ్డి వారి కుమారులు పిచ్చిరెడ్డి, ఏసుసుబ్బారెడ్డి గార్ల నుండి విజయవాడ జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు దస్తావేజు నెం. 8429/2005 ద్వారా దఖలు పొంది అందలి షెడ్యూలు ఆస్తిని స్వాధీన పరచుకొని అనుభవించునంతలో పై దస్తావేజు నెం. 8429/2005లో తప్పులు దొర్లినవి అని గ్రహించి డి. 21-09-2005న దస్తావేజు నెం. 8477/2005 ద్వారా సవరణ పొంది అనుభవించుచూ డి. 26-09-2005వ తేదీన బోళ్ళపాడు గ్రామ కాపురస్తురాలు కొల్లి (లేటు) రామకృష్ణారెడ్డి గారి భార్య కొల్లి పార్వతికి విక్రయఖరారు గావించి అందుకు నిదర్శనముగా విజయవాడ జిల్లా రిజిస్ట్రారు ఆఫీసులో దస్తావేజు నెం. 8515/2005 విక్రయ ఎగ్రిమెంట్ కమ్ జనరల్ పవర్ అఫ్ అటార్నీ రిజిష్టరు చేయించి దరిమిల డి. 10-10-2005వ తేదీన విక్రయ రశీదు ద్వారా షెడ్యూలు ఆస్తిని స్వాధీనపరచగా సదరు కొల్లి పార్వతి గారు జి.పి.ఎ. హోదాలో డి. 09-07-2010వ తేదీన నున్న గ్రామ కాపురస్తులు కొండా ప్రభాకారరెడ్డి గారి భార్య కొండా ప్రసూనాంబ గారికి విక్రయించి నున్న సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో దస్తావేజు నెం. 1654/2010గా రిజిష్టరు చేసి అందలి షెడ్యూలు ఆస్తిని క్రయ దారులకు స్వాధీన పరచినటువంటి ఆస్తిని సదరు కొండా ప్రసూనాంబ గారు నున్న గ్రామ కాపురస్తులు అవుతు కోటిరెడ్డి గారి కుమారుడు అవుతు సుధాకరరెడ్డి గారికి విక్రయ ఖరారు గావించి అందుకు నిదర్శనముగా నున్న సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో దస్తావేజు నెం. 2894/2020 విక్రయ అగ్రిమెంటు కమ్ జనరల్ పవర్ అఫ్ అటార్నీ దస్తావేజును రిజిష్టరు చేయించి దరిమిల డి. 20-12-2020 తేదీన విక్రయ రశీదు ద్వారా షెడ్యూలు ఆస్తిని స్వాధీన పరచగా సదరు అవుతు సుధాకరరెడ్డి గారు జి.పి.ఎ.హోదాలో డి. 30-12-2020వ తేదీన నున్న గ్రామ కాపురస్తులు భీమవరపు భాస్కర్ రెడ్డి గారి కుమారుడు భీమవరపు దినేష్ రెడ్డి గారికి విక్రయించి నున్న సబ్‌రిజిస్ట్రారు ఆఫీసులో దస్తావేజు నెం. 3186/2020 గా రిజిష్టరు చేసి అందలి షెడ్యూలు ఆస్తిని క్రయదారులకు స్వాధీనపరచినటువంటి ఆస్తిని సదరు భీమవరపు దినేష్ రెడ్డి గారు ఖమ్మం జిల్లా, సత్తుపల్లి మండలం, అయ్యగారిపేట కాపురస్తులు తలశిల కృష్ణమూర్తి గారి కుమారుడు తలశిల వెంకట సుబ్రహ్మణ్యం గారికి డి. 06-03-2023న విక్రయించి నున్న సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో దస్తావేజు నెం. 1503/2023 గా రిజిష్టర్ చేయించి అందలి షెడ్యూలు ఆస్తిని స్వాధీనపరచగా, అప్పటి నుండి సదరు తలశిల వెంకట సుబ్రహ్మణ్యం గారు సర్వసంపూర్ణ యాజమాన్య హక్కు భుక్తములతో అనుభవించుచున్నారని తెలిపినారు. సదరు తలశిల వెంకట సుబ్రహ్మణ్యం గారి నుండి మా క్లయింట్లు క్రయం పొందుటకు నిశ్చయించుకొని వారికి డి. 02-02-2024న కొంత సొమ్మును బయానాగా చెల్లించి వారితో విక్రయ ఖరారు చేసుకొనియున్నారు. కావున షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని విక్రయించుటలో ఎవరికైనను చట్టపరమైన అభ్యంతరములు గాని, చెల్లదగిన క్లెయిమ్స్ గాని, సరిహద్దు వివాదములుగాని, భాగలబ్ధి తగాయిదాలుగాని, సెక్యూరిటీలు గాని, తనఖాలు గాని, ఈజ్‌మెంట్ హక్కులుగాని, ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 15 రోజులలోగా మాకుగాని, మా క్లయింట్లుకు గాని వ్రాత పూర్వకముగా తగిన డాక్యుమెంట్స్ జిరాక్స్ కాపీలతో తిరుగు రశీదుతో రిజిష్టర్ పోస్ట్ ద్వారా తెలియజేయగలరు. లేని యెడల షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని నిర్వివాదమైన ఆస్తిగా భావించి మా క్లయింట్లు వారి పేరుతో ఒక దస్తావేజు గానీ, విడివిడి విక్రయ దస్తావేజులను వ్రాయించుకొని వారి సొంత ఖర్చులతో రిజిష్టరు పొందగలరు. గడువు మీమ్మట వచ్చు అభ్యంతరములు మా క్లయింట్లును గాని షెడ్యూలు ఆస్తిని గాని బైండు చేయజాలవు.
షెడ్యూలు : ఎన్.టి.ఆర్.జిల్లా నున్న సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ రూరల్ మండలం, నున్న గ్రామం తాలూకు ఆస్తికి ఆర్.యస్.నెం. 6593 బి2 రు దాఖలా య. 0-36 సెంట్లు శేరీమెరక భూమికి హద్దులు : తూర్పు : భీమవరపు నిర్మల గారి భూమి, దక్షిణం : కలకోటి లింగరెడ్డి గారి భూమి, పడమర : కేసరి అనురాధ గారి భూమి, ఉత్తరం : అ.200.0లు వెడల్పు గల రోడ్డు.
చలసాని అజయ్‌కుమార్, కొత్తపల్లి రామకృష్ణ, న్యాయవాదులు
డోర్.నెం. 29-10-24, జిడుగు వారి వీధి, సూర్యారావుపేట,
విజయవాడ, డి. 03-02-2024 విజయవాడ-2. సెల్ : 9848128444

పేదలకు టీడీపీ అండ

కేశినేని చిన్ని, బొండా ఉమామహేశ్వరరావు

సత్యనారాయణపురం, ఫిబ్రవరి 3: పేద, మధ్యతరగతి వారికి అండగా నిలబడేది టీడీపీనే అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు, కేశినేని చిన్ని అన్నారు. 31వ డివిజన్ టీడీపీ కార్యాలయం వద్ద బొండా ఉమామహేశ్వరరావు ఆర్థికసాయంతో, దెందుకూరి మురళీకృష్ణంరాజు ఆధ్వర్యంలో శనివారం మహిళలకు కుట్టు మిషన్లు, చిరువ్యాపారులకు తోపుడు బండ్లు, స్కూల్ పిల్లలకు సైకిళ్లు, గ్రైండర్లు మొత్తం 50మందికి బొండా ఉమామహేశ్వరరావు, కేశినేని చిన్ని చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఉన్నదాంట్లో సేవా కార్యాక్రమాలు చేపట్టాలన్నారు. రజకులు ఇస్త్రీపెట్టెలు, తోపుడు బండ్లు, బడ్డీకొట్లు పంపిణి చేశామన్నారు. మాజీ కార్పొరేటర్ పిన్నంరాజు త్రిమూర్తిరాజు, పడమటి రామకృష్ణ, నవనీతం సాంబశివరావు, ప్రసాద్, చంటి, శేఖర్, జి. సుబ్బారావు, శేషమ్మ, చిన్ని, కవిత, తదితరులు పాల్గొన్నారు.



పేదలకు సైకిళ్లు, తోపుడు బండ్లు పంపిణీ చేస్తున్న బొండా ఉమా, కేశినేని చిన్ని

బిల్డ్ ఎంప్లాయిస్ ఆర్థికసాయం

గుణదల, ఫిబ్రవరి 3 : రోడ్డు ప్రమాదంలో చనిపోయిన బిల్డ్ ఎంప్లాయి కుటుంబానికి అసోసియేషన్ నుంచి ఆర్థిక సాయం అందించి ఆదుకోవడం జరిగిందని బిల్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ సలహాదారులు హుస్సేన్ షరీఫ్ తెలిపారు. చుట్టుగుంటలోని అసోసియేషన్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో రోడ్డు ప్రమాదంలో చనిపోయిన బిల్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు మంతెన లక్ష్మీ నారాయణ్ కుటుంబానికి రూ.50వేల చెక్కును అందజేశారు. సంఘం సభ్యులు నాగేశ్వరరావు, గౌతం పాల్గొన్నారు.

మహారాజశ్రీ విజయవాడ 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
O.S. No. 1167/2021

Between:
Bank of Baroda, Rep. by its
Branch Manager, Eluru Road Branch,
Vijayawada-2. ..... Plaintiff
And
Smt. Ganta Geethika,
W/o. Satyanarayana
D.No. 51-4-2, ESI Hospital Road,
Opp. Post Office, Gunadala,
Vijayawada-4. .... Defendant

పై నెంబరు దావా వాది బ్యాంకు వారు ప్రతివాదిపై దావా బాకీ రూ. 27,562.11పైసలు మరియు ఖర్చులు వగైరాలు రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు యేమైనా అభ్యంతరాలు వున్న యెడల తెలుపుకొనే నిమిత్తము ది: 28.02.24వ తేదీ ఉదయం 10-30 గం॥లకు స్వయముగా గాని లేక న్యాయవాది గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

డాక్టర్ ధారా సత్యనారాయణ,
వాది బ్యాంకు తరుపు న్యాయవాది,
గోపాలరెడ్డి రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ-2.
సెల్: 9440320435.
విజయవాడ తేది: 30.01.2024

అసలు సిసలు కాపుద్రోహి జగన్‌రెడ్డి

● కొత్త నాగేంద్రకుమార్

విద్యాధరపురం, ఫిబ్రవరి 3: జగన్‌రెడ్డి అసలు సిసలు కాపుద్రోహి అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొత్త నాగేంద్రకుమార్ విమర్శించారు. ఆటోనగర్‌లోని టీడీపీ జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్‌రెడ్డి పాలన మొత్తం మోసం, ద్రోహం అనేందుకు కాపు రిజర్వేషన్ల రద్దే ప్రత్యక్ష ఉదాహరణ అన్నారు. గడచిన ఐదేళ్లలో అన్ని వర్గాల వారూ బాధితులయితే 20 శాతం మేరకు ఉన్న కాపులు మరింత నష్టపోయారన్నారు. వ్యతిరేకత రాకుండా కాపునేస్తమంటూ కొత్త మోసానికి జగన్ పాల్పడుతున్నాడన్నారు. అన్ని విధాలుగా నష్టం చేసిన వైసీపీకి ఎలా కాపు కాస్తామంటూ కాపు సామాజిక వర్గం అంటోందని ఆయన తెలిపారు.

జగన్‌రెడ్డి పాలనలో విచ్చలవిడిగా గంజాయి అమ్మకాలు

● టీడీపీ సీనియర్ నాయకుడు ఎంఎస్ బేగ్

వన్‌టౌన్, ఫిబ్రవరి 3: టీడీపీ పాలనలో పెట్టుబడులు వస్తే, జగన్‌రెడ్డి పాలనలో గంజాయి, మాదక ద్రవ్యాలు విచ్చలవిడి అమ్మకాలు జరుగుతున్నాయని టీడీపీ సీనియర్ నాయకుడు ఎంఎస్ బేగ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్థిక ఉగ్రవాది సీఎం కావడంతో వనరులన్నీ దోపిడీకి గురవుతున్నాయన్నారు. వైసీపీ నాయకుల కనుసన్నలలోనే గంజాయి విక్రయాలు జరుగుతున్నాయన్నారు. పోలీసులను కూడా ఆ వ్యాపారంలోకి లాగారన్నారు. మెగా డీఎస్సీ అంటూ మరో మారు నిరుద్యోగులను మోసం చేశాడని దుయ్యబట్టారు. దెందులూరు సభకు జనాలను తరలించేందుకు స్కూల్, కాలేజీ బస్సులను వాడుకునేందుకు సెలవులు ఇవ్వడం దుర్మార్గమని వ్యాఖ్యానించారు.

రాష్ట్రాన్ని సర్వనాశనం చేసేందుకు వైసీపీ సిద్ధం

జనసేన అధికార ప్రతినిధి పోతిన మహేశ్

వన్‌టౌన్, ఫిబ్రవరి 3: రాష్ట్రాన్ని సర్వనాశనం చేసేందుకు వైసీపీ సిద్ధంగా ఉందని, ఆ పార్టీని ప్రజలు నమ్మి మరో సారి అధికారంలోకి తీసుకువస్తే మిగిలేది ఏదీ ఉండదని జనసేన అధికార ప్రతినిధి, పశ్చిమ ఇన్‌ఛార్జి పోతిన మహేశ్ అన్నారు. వన్‌టౌన్‌లోని పాడివీధి తదితర ప్రాంతాల్లో ఆయన శనివారం ఇంటింటికి రాబోయే టీడీపీ-జనసేన ప్రభుత్వం ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ- జనసేన అభ్యర్థులను గెలిపించి అధికారంలోకి తీసుకురావాలన్నారు. పశ్చిమలో కొంతమంది నాయకులు వ్యక్తిగత స్వార్థరాజకీయాలు చేస్తున్నారని, కులాలు, మతాలను అడ్డుపెట్టుకుని మాట్లాడుతున్నారంటూ విమర్శించారు. ప్రజలకు కనీస మాత్రంగానైనా సహాయం చేయని వారు సైతం ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు.



ప్రచార కార్యక్రమంలో పోతిన మహేశ్

నలందలో ముగిసిన వర్క్‌షాప్

లబ్బీపేట, ఫిబ్రవరి 3: నలంద డిగ్రీ కళాశాలలో ఫెవిక్రిల్ అండ్ పిడిలైట్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్‌షాపు శనివారం ముగిసింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎం.అనురాధ మాట్లాడుతూ ఈ వర్క్‌షాపులో విద్యార్థినులకు ఫ్యాబ్రిక్ పెయింట్, కుట్టి భారత్, పాస్టల్ ఔల్‌ల తయారీలో శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. చదువుతో పాటు విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. శిక్షణ కార్యక్రమాలను ఇన్‌స్ట్రక్టర్స్ ఎస్.రాధ, చందన లేఖలు నిర్వహించారని పేర్కొన్నారు. అనంతరం వర్క్‌షాపులో పాల్గొన్న విద్యార్థినులకు సర్టిఫికెట్స్ అందజేశారు. కెమిస్ట్రీ హెచ్‌వోడీ పి.అనీలసింధు పాల్గొన్నారు.



బాలికపై అత్యాచారానికి పాల్పడిన యువకుడిపై కేసు

చిట్టినగర్, ఫిబ్రవరి 3: ప్రేమపేరిట బాలికకు మాయమాటలు చెప్పి అత్యాచారానికి పాల్పడిన యువకుడిపై కొత్తపేట పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం వించిపేటలో కుటుంబంతో ఉంటున్న బాలికను (17) అదే ప్రాంతంలో ఉంటున్న భూపతి ఉదయ్‌కుమార్ ప్రేమిస్తున్నానని చెప్పి ఈ నెల ఒకటిన ఏలూరు తీసుకెళ్లాడు. అక్కడ నుంచి ద్వారక తిరుమల తీసుకెళ్లి పెళ్లి చేసుకుంటానని బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలిక కనిపించడం లేదని తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసిన పోలీసులు బాలిక ఆచూకీ తెలుసుకొని నగరానికి తీసుకొచ్చారు. పరీక్షల నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

విలువిద్య పోటీల్లో త్రినాథ్ చౌదరికి పతకం

గవర్నర్‌పేట, ఫిబ్రవరి 3: ఖేలో ఇండియా యూత్ గేమ్స్ ఆధ్వర్యంలో చెన్నైలో జరిగిన జాతీయ స్థాయి విలువిద్య పోటీల్లో రజత పతకం సాధించిన నలంద విద్యానికేతన్ విద్యార్థి పెండ్యాల త్రినాథ్ చౌదరి అభినందన కార్యక్రమం శనివారం స్కూల్ ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ మాదల పద్మజ త్రినాథ్ చౌదరిని సత్కరించారు. ఆమె మాట్లాడుతూ త్రినాథ్ జాతీయ స్థాయిలో రాణించడానికి ప్రోత్సహిస్తున్న తండ్రి లక్ష్మణ్, అకాడమీ అధ్యక్షుడు చెరుకూరి సత్యనారాయణ, కోచ్ నవీన్‌కుమార్‌లను అభినందించారు.

కన్నుల పండువగా కుటుంబ పండుగ



చిట్టినగర్, ఫిబ్రవరి 3: విద్యార్థులు విద్య, మానవత విలువలతోపాటు సంప్రదాయాలపై అవగాహన, పెద్దల పట్ల గౌరవ మర్యాదలు కలిగి ఉండాలని చిట్టినగర్ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ కె. సునీత అన్నారు. శనివారం చిట్టినగర్ స్కూల్ ప్రాంగణంలో కుటుంబ పండుగ కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. విద్యార్థులు తమ పాకెట్ మనీతో వారి కుటుంబీకులను సత్కరించారు. స్కూల్ ఏజీఎం మురళీకృష్ణ, ఆర్‌ఐ రాజేష్‌బాబు, డీన్ నరేష్, ప్రైమరీ ఇన్‌చార్జి లక్ష్మి, దుర్గ మీనాక్షి పాల్గొన్నారు.

భర్త, పిల్లలు కనపడటం లేదంటూ ఫిర్యాదు

చిట్టినగర్, ఫిబ్రవరి 3: ఇద్దరు ఆడపిల్లలతోపాటు భర్త అదృశ్యమైనట్లు కొత్తపేట పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం బంగారయ్యకొట్టు సెంటర్ కొండ ప్రాంతంలో రాయిపల్లి మేరి కుటుంబంతో ఉంటుంది. ఇద్దరు ఆడపిల్లలు నిఖిత మహాలక్ష్మి(12), గీత (10), భర్త రాజు ఆటో డ్రైవర్‌గా పని చేస్తాడు. భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఒకటవ తేదీన మేరి పిల్లలను స్కూల్‌కు పంపించి పనికి వెళ్లింది. సాయంత్రం పిల్లలను తీసుకొచ్చేందుకు స్కూల్ వద్దకు వెళ్లగా పిల్లలు తండ్రితో వెళ్లారని ఉపాధ్యాయులు తెలిపారు. ఇంటికి వచ్చి చూడగా భర్త, పిల్లలు ఇద్దరు కనిపించలేదు. బాధితురాలు బంధువులు, చుట్టు పక్కల వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది.







ప్రతి నెలా మా సంస్థ నుంచి ఒక సినిమా

టీజీ విశ్వప్రసాద్



రవితేజ హీరోగా కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో రూపొందిన 'ఈగల్' చిత్రం ఈ నెల 9న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర నిర్మాత టీజీ విశ్వప్రసాద్ సినిమా విశేషాలను మీడియాకు వెల్లడించారు.

- మేం నిర్మించిన 'ధమాకా' మాస్ ఎంటర్‌టైనర్ అయితే, 'ఈగల్' స్టయిలిష్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్. కంటెంట్ అద్భుతంగా ఉంటుంది. ఆడియన్స్‌ను అలరించే అంశాలు ఎన్నో ఉన్నాయి. రవితేజ చాలా కొత్తగా కనిపిస్తారు.
- ఈ సినిమాను జనవరిలో విడుదల చేయాలనుకున్నాం. కానీ పరిశ్రమ మేలుని దృష్టిలో పెట్టుకుని ఫిబ్రవరికి వెళ్లాం. ట్రేడ్ విషయానికి వస్తే అప్పుడు మేం సెకండ్ బెస్ట్. ఇప్పుడు నంబర్ వన్. మిగతా చిత్రాలు రీచ్ దేనికదే. ఈ ఏడాది మా సంస్థ నుంచి కనీసం 15 సినిమాలు విడుదలవుతాయి. అవి పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉన్నాయి. ప్రొడక్షన్‌లో దాదాపు 6 చిత్రాలు ఉన్నాయి. అలాగే దాదాపు నాలుగు సినిమాలు అమెరికాలో చేస్తున్నాం. ప్రతి నెలా మా సంస్థ నుంచి ఒక చిత్రం విడుదల కానుంది. ఈ ఏడాది 50 చిత్రాల మైలు రాయిని అందుకుంటామని భావిస్తున్నాం.

ఆపరేషన్ తేదీ మళ్లీ మారింది



వరుణ్ తేజ్ నటించిన తొలి హిందీ చిత్రం 'ఆపరేషన్ వాలెంటైన్' విడుదల తేదీ మళ్లీ మారింది. వైమానిక దళ వీరుల అలుపెరుగని పోరాటాన్నీ, దేశాన్ని రక్షించడంలో వారు ఎదుర్కొంటున్న సవాళ్లను అద్భుతంగా ఆవిష్కరించే ఈ చిత్రాన్ని మొదట గత ఏడాది డిసెంబర్ 8న విడుదల చేయాలనుకున్నారు. ఆ తర్వాత వాయిదా వేశారు. మళ్లీ ఫిబ్రవరి 16న విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ఆ డేట్ కూడా మారింది. మార్చి ఒకటిన ఈ చిత్రం విడుదల కానుందని తాజాగా వెల్లడించారు. తెలుగు, హిందీ భాషల్లో రూపుదిద్దుకొన్న ఈ చిత్రంలో మానుషి చిల్లర్ రాడార్ ఆఫీసర్‌గా నటించారు. శక్తి ప్రతాప్ సింగ్ హుడా దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని సోనీ పిక్చర్స్, రినైసన్స్ పిక్చర్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

మంచి కంటెంట్‌తో...



చైతన్యా రావు, భూమి షెట్టి జంటగా నటించిన చిత్రం 'షరతులు వర్తిస్తాయి'. కుమారస్వామి దర్శకత్వంలో నాగార్జున సామల, శ్రీష్ కుమార్, డాక్టర్ కృష్ణకాంత్ చిత్రజల్లు నిర్మించిన ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమైంది. ఈ సినిమా టీజర్‌ను శనివారం జరిగిన కార్యక్రమంలో దిల్ రాజు విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ 'ఒక మంచి కాన్సెప్ట్ తీసుకుని 'షరతులు వర్తిస్తాయి' చిత్రాన్ని నిర్మించారు. సాంగ్, టీజర్ చూశాను. బాగున్నాయి. ఇదొక మంచి సినిమా అవుతుందని ఆశిస్తున్నా' అన్నారు. దర్శకుడు కుమారస్వామి మాట్లాడుతూ 'ప్రేక్షకులకు చిన్న సినిమా, పెద్ద సినిమా అనే తేడా ఉండదు. మంచి కంటెంట్ ఉంటే తప్పకుండా చూస్తారు. మా సినిమాలో అది ఉంది. ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారని నమ్ముతున్నాం' అన్నారు. 'నేను కరీంనగర్ వాసిని. పరిశ్రమలో నటుడిగా ఎదిగి మళ్లీ కరీంనగర్ వెళ్లి షూటింగ్ చేయడం ఓ అఛీవ్‌మెంట్‌గా ఉంది' అన్నారు చైతన్యారావు.

లక్కీ భాస్కర్ కథ ఏమిటి?



తెలుగులోనూ అభిమానుల్ని సంపాదించుకొన్న మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్. తన తాజా చిత్రం 'లక్కీ భాస్కర్' కోసం సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో చేతులు కలిపారు. వెంకీ అట్లూరి ఈ చిత్రానికి దర్శకుడు. దుల్కర్ తన పన్నెండేళ్ల నట జీవితాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా 'లక్కీ భాస్కర్' చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. మగధ బ్యాంకులో క్యాషియర్‌గా పని చేస్తున్న లుక్‌లో దుల్కర్ కనిపించారు. 80ల కాలం నాటి బొంబాయి నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోందని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రం షూటింగ్ శరవేగంతో జరుగుతోంది. ప్రేక్షకుల అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా అద్భుతమైన చిత్రాన్ని అందించడం కోసం దర్శకనిర్మాతలు కృషి చేస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని తెలుగు, మలయాళ, తమిళ, హిందీ భాషల్లో విడుదల చేయడానికి నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ప్లాన్ చేస్తున్నారు.

ప్రేక్షకులకు ముఖ్య గమనిక



విరాన్ ముత్తంశెట్టి హీరోగా పరిచయమవుతున్న చిత్రం 'ముఖ్య గమనిక'. సినిమాటోగ్రాఫర్ వేణు మురళీధర్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. లావణ్య కథానాయిక. ఈ చిత్రం ట్రైలర్‌ను నిర్మాత బన్నీవాసు విడుదల చేసి సినిమా ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ 'హీరో పాత్రలో విరాన్ అద్భుతంగా నటించాడు. పాటలకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది' అన్నారు. నిర్మాతలు రాజశేఖర్, సాయికృష్ణ మాట్లాడుతూ 'వేణు అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. కిరణ్ నేపథ్య సంగీతం ఆకట్టుకుంటుంది' అని చెప్పారు.

హనీమూన్ ప్రేమగీతం



చైతన్యరావు, హెబ్బాపటేల్ జంటగా నటించిన చిత్రం 'హనీమూన్ ఎక్స్‌ప్రెస్'. తనికెళ్ల భరణి, సుహాసినీ కీలకపాత్రలు పోషించారు. బాల రాజశేఖరుని దర్శకత్వంలో కేకేఆర్, బాలరాజ్ నిర్మించారు. సంగీత దర్శకడు కల్యాణి మాలిక్ స్వరపరచిన హృద్యమైన ప్రేమగీతాన్ని శనివారం రచయిత విజయేంద్రప్రసాద్ చేతుల మీదుగా విడుదల చేసింది. ఈ గీతాన్ని అనురాగ్ కులకర్ణి ఆలపించారు.

హనుమాన్ బాటలో ఆదిపర్వం



మంచు లక్ష్మి ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'ఆదిపర్వం'. సంజీవ్ మేగోటి దర్శకత్వంలో ఎంఎస్‌కే నిర్మిస్తున్నారు. 1970 నేపథ్యంలో సాగే పీరియాడిక్ డ్రామా ఇది. "అమ్మోరు, అరుంధతి' చిత్రాల తరహాలోనే ఆదిపర్వం లోనూ గ్రాఫిక్స్ హైలెట్‌గా నిలుస్తాయని, 'హనుమాన్' చిత్రం లానే 'ఆదిపర్వం' కూడా ఘన విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందని దర్శకుడు తెలిపారు. ఈ చిత్రంలో నాగులాపురం నాగమ్మ పాత్రలో మంచు లక్ష్మి నట విశ్వరూపం చూడొచ్చని నిర్మాత చెప్పారు.

దిక్సూచి DIKSUCHI

ఎన్ఐఎస్ఎంలో పీజీ ప్రోగ్రామ్



ముంబైలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సెక్యూరిటీస్ మార్కెట్స్(ఎన్ఐఎస్ఎం)- 'పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ ఇన్ సెక్యూరిటీస్ మార్కెట్స్'లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది వీకెండ్ ప్రోగ్రామ్. దీని వ్యవధి 15 నెలలు. ఈ ప్రోగ్రామ్‌లో పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్, ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజరీ, రీసెర్చ్ అనాలిసిస్ అనే మూడు స్పెషలైజేషన్‌లు ఉన్నాయి. వర్కింగ్ ప్రొఫెషనల్స్‌కు ఈ ప్రోగ్రామ్ అనువుగా ఉంటుంది.

అర్హత-ఎంపిక: ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. డిగ్రీ సర్టిఫికెట్, మార్కుల పత్రాలు దరఖాస్తుకు జతచేయాలి. ఇంగ్లీష్‌లో వెర్బల్, రిటెన్ కమ్యూనికేషన్ స్కిల్స్ ఉండాలి. వయోపరిమితి నిబంధనలు లేవు. అకడమిక్ ప్రతిభ, ఆన్‌లైన్ పర్సనల్ ఇంటర్వ్యూల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు ఫీజు:** రూ.500
- **దరఖాస్తుకు చివరి తేదీ:** మార్చి 28
- **వెబ్‌సైట్:** www.nism.ac.in

ఐఐటీ గాంధీనగర్‌లో పీహెచ్‌డీ

గాంధీనగర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ)- పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. రాత పరీక్ష, ఇంటర్వ్యూల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

విభాగాలు: బయలాజికల్ సైన్సెస్ అండ్ ఇంజనీరింగ్, కెమికల్ ఇంజనీరింగ్, కెమిస్ట్రీ, సివిల్ ఇంజనీరింగ్, కాగ్నిటివ్ అండ్ బ్రెయిన్ సైన్సెస్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్-ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, ఎర్త్ సైన్సెస్-ఎర్త్ సిస్టమ్స్ సైన్స్ అండ్ ఆర్కియలాజికల్ సైన్సెస్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్-సొసైటీ అండ్ కల్చర్, మెటీరియల్స్ ఇంజనీరింగ్, మేథమెటిక్స్, మెకానికల్ ఇంజనీరింగ్, ఫిజిక్స్

అర్హత: గుర్తింపు పొందిన కళాశాల నుంచి సంబంధిత విభాగంలో కనీసం 55 శాతం మార్కులతో ఎంఏ/ఎమ్మెస్సీ/బీటెక్/ఎంటెక్/బీఎస్(ఐసర్/ఐఐఎస్సీ)/బీఎస్-ఎంఎస్(ఐసర్)ఉత్తీర్ణులై ఉండాలి. నెట్/గేట్ అర్హత ఉన్నవారికి; సీఎఫ్‌టీఐ సంస్థల నుంచి కనీసం 8 సీజీపీఏతో బీఈ/బీటెక్ ఉత్తీర్ణులకు; ఐఐటీలు, ఐసర్లు, ఐఐఎస్సీ నుంచి 8 సీజీపీఏతో పీజీ/ఎంఎస్ పూర్తిచేసినవారికి సంస్థ ఫెలోషిప్ ఇస్తుంది.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు ఫీజు:** జనరల్ అభ్యర్థులకు రూ.300; దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.150
- **దరఖాస్తుకు చివరి తేదీ:** మార్చి 20
- **వెబ్‌సైట్:** iitgn.ac.in

అప్లయిడ్ స్టాటిస్టిక్స్‌లో పీజీ డిప్లొమా

కోల్‌కతాలోని ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్(ఐఎస్ఐ)- పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ అప్లయిడ్ స్టాటిస్టిక్స్ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది ఏడాది వ్యవధి గల ఆన్‌లైన్ ప్రోగ్రామ్. ఇందులో రెండు సెమిస్టర్లు ఉంటాయి. గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు. హైస్కూల్ స్థాయి మేథమెటిక్స్‌లో ప్రావీణ్యం ఉండాలి. అకడమిక్ మెరిట్, అసెస్‌మెంట్ టెస్ట్ ఆధారంగా అడ్మిషన్స్ ఇస్తారు.

ప్రోగ్రామ్ వివరాలు

- మొదటి సెమిస్టర్‌లో బేసిక్ స్టాటిస్టిక్స్, బేసిక్ ప్రాబబిలిటీ, స్టాటిస్టికల్ మెథడ్స్, సర్వే శాంపిలింగ్, ఇంట్రడక్షన్ టు అఫీషియల్ స్టాటిస్టికల్ సిస్టమ్, స్టాటిస్టిక్స్ అండ్ ఎకానమీ కోర్సులు ఉంటాయి.
- రెండో సెమిస్టర్‌లో అఫీషియల్ స్టాటిస్టిక్స్, డేటా సైన్స్ స్పెషలైజేషన్‌లు ఎంచుకోవాలి.
- ప్రోగ్రామ్‌లో భాగంగా లెక్చర్లు, క్విజ్‌లు, అసైన్‌మెంట్లు, ఇంటరాక్షన్ సెషన్స్, కెరీర్ వర్క్‌షాప్‌లు, మెంటార్‌షిప్ సెషన్స్ ఉంటాయి.
- **దరఖాస్తు సబ్మిషన్‌కు చివరి తేదీ:** ఫిబ్రవరి 18
- **అసెస్‌మెంట్ టెస్ట్ తేదీ:** ఫిబ్రవరి 25

నిమ్‌హాన్స్‌లో సర్టిఫికెట్ కోర్సు




బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరో సైన్సెస్(నిమ్‌హాన్స్)- 'బేసిక్స్ ఆఫ్ యోగ థెరపీ ఫర్ మెంటల్ హెల్త్ ప్రొఫెషనల్స్' కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది సర్టిఫికెట్ కోర్సు. ఇందులో 100 సీట్లు ఉన్నాయి. అకడమిక్ మెరిట్, అనుభవం ఆధారంగా అడ్మిషన్స్ ఇస్తారు. కోర్సు వ్యవధి ఒక నెల. రోజుకి రెండు గంటలు చొప్పున వారానికి అయిదు రోజులు ఆన్‌లైన్ ట్రెయినింగ్ ఉంటుంది. సోమవారం నుంచి శుక్రవారం వరకు ప్రతిరోజూ సాయంత్రం నాలుగుంబావు నుంచి ఆరుంబావు వరకు ట్రెయినింగ్ సెషన్స్ నిర్వహిస్తారు. కోర్సు చివరలో ఒక రోజు ఆఫ్‌లైన్ వర్క్‌షాప్ నిర్వహిస్తారు.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాల నుంచి ఎంబీబీఎస్/బీఏఎంఎస్/బీహెచ్ఎంఎస్/బీఎన్‌వైఎస్/బీయూఎంఎస్/బీఎస్ఎంఎస్ ఉత్తీర్ణతతోపాటు మెంటల్ హెల్త్ క్లినికల్ సర్వీసెస్ విభాగాల్లో పని చేస్తున్నవారు అప్లయ్ చేసుకోవచ్చు. (పీహెచ్‌డీ/ఎమ్మెస్సీ/ఎంఫిల్)(సైకియాట్రీ/క్లినికల్ సైకాలజీ/సైకియాట్రిక్ సోషల్ వర్క్/సోషల్ వర్క్/సైకియాట్రిక్ నర్సింగ్) ఉత్తీర్ణులు; కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు సహా ఆర్మ్‌డ్ ఫోర్సెస్, ఎన్‌జీఓ సంస్థలు స్పాన్సర్ చేసిన అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

- **దరఖాస్తుకు చివరి తేదీ:** ఫిబ్రవరి 24
- **ప్రోగ్రామ్ ప్రారంభం:** మార్చి 1 నుంచి
- **ఈ-మెయిల్:** yogaforstress.nimhans@gmail.com
- **వెబ్‌సైట్:** nimhans.ac.in

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.
లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/GUALukCలో చదవండి.

"గతంలో ఒక సినిమా విజయవంతమయితే ఆ లాభాలు పదిమందితో పంచుకొనేవారు. ఇప్పుడు లాభాలొస్తే అందరూ పంచుకుంటారు. లేకపోతే నష్టమంతా ప్రొడ్యూసర్ మీద తోసేస్తారు. సినిమా విషయంలో త్యాగం చేసేది, ఇల్లు తాకట్టు పెట్టి డబ్బులు తెచ్చేది ప్రొడ్యూసరే! అతనిని బతికించుకోవాల్సిన బాధ్యత ఇండస్ట్రీదే!"



సండే సెలబ్రిటీ

ఇష్టపడ్డాను... కష్టపడ్డాను..!

నటుడిగా, నిర్మాతగా సినీ రంగంలోనే కాదు, వ్యాపార రంగంలోనూ 'జయభేరి' మోగించారు మురళీమోహన్. అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పుడూ విలువలకే కట్టుబడి ఉన్నానంటున్న ఆయన సినీ ప్రస్థానంలో 50 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా 'నవ్య'తో ప్రత్యేకంగా పంచుకున్న విశేషాలివి.

50 ఏళ్ల సినీ ప్రస్థానం ఎలా అనిపిస్తోంది?

చాలా త్వరగా గడిచిపోయినట్లుంది. వెనక్కి తిరిగి చూసుకుంటే- నాకే ఆశ్చర్యంగా అనిపిస్తోంది. యవ్వనంలో నాటకాలు వేసేవాణ్ణి. కానీ నేను ఎప్పుడూ హీరో కావాలనుకోలేదు.

సినిమాల్లోకి రాకపోతే ఏం చేసేవారు?

చిన్నప్పటి నుంచి వ్యాపారం అంటే చాలా ఆసక్తి. చదువుకోవాలి కాబట్టి ఇంటర్ దాకా చదువుకున్నా. నేను, హీరో కృష్ణ క్లాస్‌మేట్స్. ఇంటర్‌లో ఆయన పాస్ అయ్యారు. నేను ఫెయిలయ్యా. ఆ తర్వాత బిజినెస్ చేయాలనుకుంటే డబ్బులు లేవు. ఉద్యోగం చేయాలనుకుంటే డిగ్రీ లేదు. ఏం చేయాలో తెలియని పరిస్థితి. ఆ సమయంలో విజయవాడలో వ్యాపారం చేయటానికి ఒక అవకాశం వచ్చింది. నెలకు రూ.100 జీతం. లాభాల్లో 15 పైసలు వాటా. ఇలా 'కిసాన్ ఇంజనీరింగ్ వర్క్స్'లో వర్కింగ్ పార్టనర్‌గా జీవితం ప్రారంభమయింది. వ్యాపారం బాగా నడుస్తోంది. పార్టనర్‌షిప్ అమ్మేస్తుంటే నా భార్యకు ఇచ్చిన ఐదెకరాల పొలం అమ్మేసి కొన్నాం. ఆ తర్వాత వ్యాపారం బాగా సాగింది. ఒక వేళ సినిమాల్లోకి రాకపోతే వ్యాపారమే కొనసాగించి ఉండేవాణ్ణి.

మరి సినిమాల్లోకి ఎలా వచ్చారు?

చిన్నప్పటి నుంచి అందరూ- "బావున్నావు... హీరో కావచ్చు కదా..." అంటూ ఉండేవారు. నేను ఎప్పుడూ

చంద్ర రాజేశ్వరరావుగారి ఇంట్లో..

విజయవాడలో మేము ప్రముఖ కమ్యూనిస్టు నేత చంద్రరాజేశ్వరరావుగారి అవుట్‌హౌస్‌లో అద్దెకు ఉండేవాళ్లం. ఆయనతో మాకు ఎక్కువ పరిచయం లేదు. అప్పుడప్పుడు ఇంటికి వచ్చేవారు. ఇంట్లో ఆయన మామగారు ఉండేవారు. ఆయనను నేను ఒక్కసారి మాత్రమే కలిసిన జ్ఞాపకం. "నీ గురించి విన్నా.. బిజినెస్ బావుందిట కదా!" అన్నారు. ఆ ఇంటికి పెద్ద కాంపౌండ్ ఉండేది. దాంట్లో మా ఆవిడ రకరకాల కూరగాయలు పండించేది. పూల చెట్లు వేసేది. పెద్దాయన వాటిని చూసి బాగా మురిసిపోయేవారు. "ఇల్లు నీదే అనుకో.. ఏమి కావాలో కోసుకో" అనేవారు. అప్పుడు నాకు రూ.100 జీతం. దాంట్లో రూ.40 అద్దె. వారానికి రెండు సినిమాలు చూసేవాళ్లం. వచ్చేటప్పుడు ఐస్‌క్రీం తినేవాళ్లం. మార్కెట్‌కు వెళ్లి కూరలు తెచ్చుకొనేవాళ్లం. అప్పుడు నాకొక మోటార్ సైకిల్ ఉండేది. దాని వెనక మా ఆవిడ కూర్చొని బాబును ఎత్తుకొనేది. పాపను ముందు కూర్చోపెట్టుకునేవాళ్లం. ఆ రోజులు ఎంత ఆనందంగా గడిచాయా అనిపిస్తుంది.

పెద్ద ఆసక్తి చూపించలేదు. అట్లూరి పూర్ణచంద్రరావుగారు 'జగమే మాయ' అనే ఒక సినిమా తీస్తుంటే నాకు కూడా ఒక ఆఫర్ వచ్చింది. అది విలన్ వేషం. హీరో గిరిబాబు. నన్ను చూసిన తర్వాత- విలన్ వేషానికి గిరిబాబును, హీరో వేషానికి నన్ను మార్చారు. 'వ్యాపారం బాగా సాగుతోంది..వెళ్లాలా? వద్దా?' అనే మీమాంసలో పడ్డాను. అప్పుడు మా ఆవిడ- "లక్ష్మీదేవి తలుపు తట్టింది. ఎవరికో కానీ ఆ అదృష్టం రాదు. మీకు వచ్చింది. వద్దంటే వెళ్లిపోతుంది.. మీరు వెళ్లండి. షూటింగ్ అయిన వెంటనే విజయవాడ

రఫ్‌గా ఉన్నా చూస్తున్నారు...

ఒకప్పుడు హీరో కావటం కష్టం. 'ఆరడుగులు ఉండాలి. తెల్లగా ఉండాలి. అందంగా ఉండాలి' అనుకొనేవారు. ఆ తర్వాత పరిస్థితులు మారిపోయాయి. రజనీకాంత్‌ను హీరోగా ప్రేక్షకులు ఆదరిస్తారని ఆ సమయంలో ఎవ్వరూ అనుకోలేదు. ఇప్పుడు హీరో అంటే అందంగా ఉండాల్సిన అవసరం లేదు. రఫ్‌గా ఉన్నా చూస్తారు. ఎక్కడికో ఎందుకు... మొదట చిరంజీవిగారు అంత గ్లామరస్‌గా ఉండేవారు కాదు. కానీ ఆయనకో ప్రత్యేకమైన స్టైల్ ఉంది. అందుకే ఆయన ప్రజల మనస్సుల్లోకి దూసుకువెళ్లిపోయారు.

వచ్చేయండి" అంది. ఆ షూటింగ్‌ను నేను బాగా ఎంజాయ్ చేశాను. ప్రముఖ నటుడు రమణమూర్తి గారు నాతోను, గిరిబాబుతోను రిహార్సల్స్ చేయించేవారు. డబ్బింగ్ సమయంలో సాయికుమార్ వాళ్ల నాన్నగారు (పి.జె.శర్మ) - మాకు డైలాగ్స్ మాడ్యులేషన్‌లో తర్ఫీదు ఇప్పించారు. సినిమా బాగానే ఆడింది. ఆ తర్వాత గిరిబాబుకు చాలా వేషాలు వచ్చాయి. నాకు ఏడాది గ్యాప్ వచ్చింది. మళ్లీ విజయవాడ వచ్చేసా. ఆ తర్వాత దాసరి నారాయణరావుగారు 'తిరుపతి' అనే సినిమా తీసారు. అది కూడా బాగా ఆడింది. దాసరిగారితో అనుబంధం బలపడింది. ఆ తర్వాత ఆయన నాకు ఎన్నో వేషాలు ఇచ్చారు.

ఆ రోజుల్లో విజయవాడలో కమ్యూనిస్టు భావజాల ప్రభావం ఎక్కువగా ఉండేది.. మీపై ఆ ప్రభావం లేదా?

లేదు. దీనికి రెండు కారణాలున్నాయి. మొదటిది- నేను రాజకీయాలకు దూరంగా ఉండేవాణ్ణి. రెండోది మాది కాంగ్రెస్ ఫ్యామిలీ. నాన్నగారు- మాగంటి మాధవరావుగారు స్వాతంత్య్ర పోరాట యోధుడు. ఆయన కజిన్స్ అందరూ జాతీయోద్యమంతో సంబంధం ఉన్నవారే. మాకు మాగంటి అన్నపూర్ణమ్మగారనే బంధువు ఉండేవారు. ఆమె ఎప్పుడూ ఇంగ్లాండ్ నుంచి దిగుమతి అయిన చీరలు కట్టేవారట! ఏలూరులో గాంధీగారి సభ తర్వాత- విదేశీ చీరలన్నీ తగలబెట్టి.. కేవలం ఖాదీ మాత్రమే కట్టేవారు. నేను ఇలాంటి వాతావరణంలో పెరిగాను. ఎందుకో తెలియదు కానీ... నాకు చిన్నప్పటి నుంచి వ్యాపారంపైనే ఆసక్తి ఉండేది. నాన్నగారు ఆ సమయంలో ఆదిలాబాద్ జిల్లాలో ఫారెస్ట్ కాంట్రాక్ట్స్ చేసేవారు. సెలవుల్లో నేను అక్కడికి వెళ్లి పనిచేసేవాణ్ణి. అక్కడి వర్కర్లు - " చిన్న పిల్లవాణ్ణి ఫారెస్ట్‌లో తిప్పుతున్నారెందుకూ?" అని నాన్నను అడిగేవారు. అప్పుడు నాన్న - 'వాడు చెప్పినా వినటం లేదు.. పనిచేయనివ్వండి. జీవితమంటే తెలుస్తుంది" అని సమాధానం చెప్పేవారు.

పరిశ్రమను చూసి మీరు నేర్చుకున్నదేమిటి?

మా సమయంలో బాగుపడిన వారు ఉన్నారు. చెడిపోయిన వారు ఉన్నారు. కొందరిని చూసి ఎలా ఉండాలో నేర్చుకున్నా. మరి కొందరిని చూసి ఎలా ఉండకూడదో నేర్చుకున్నా. ఆ సమయంలో విలువలు, కట్టుబాట్లు కూడా అలాగే ఉండేవి. నేను హీరోగా మంచి ఫామ్‌లో ఉన్న సమయంలో ఒక తమిళం పత్రికలో- నాకు, జయచిత్రకు పెళ్లి జరగబోతోందని రాశారు. ఆ వార్తను చదివి- నాకు మొదటి అవకాశం ఇచ్చిన పూర్ణచంద్రరావుగారు ఫోన్ చేశారు. ఎక్కడున్నావని అడిగితే వాహినీ స్టూడియోలో షూటింగ్‌లో ఉన్నానన్నాను. ఆయన అక్కడకు వచ్చారు. "నువ్వు తప్పు చేయవని నాకు తెలుసు. అయినా ఒక వేళ తప్పు చేస్తే హెచ్చరిద్దామని వచ్చా" అన్నారు. ఆయన నాపై చూపించిన ఆ పుత్ర ప్రేమకు ఎలా స్పందించాలో అర్థం కాలేదు. "మీకు అగౌరవం కలిగే ఏ పని నేను చేయను" అని ఆ రోజున ఆయనకు హామీ ఇచ్చాను. ఎప్పుడూ దానికే కట్టుబడి ఉన్నాను. నా సినీ జీవితమంతా ఇష్టంగా కష్టపడ్డాను. ఇప్పుడు వెనక్కి తిరిగి చూస్తే- చాలా తృప్తిగా అనిపిస్తుంది.

ఈ రోజు అలాంటి పరిస్థితులు ఉన్నాయా?

లేవు. సినిమా అయిపోయిన తర్వాత ఒకరినొకరు మరచిపోతున్నారు. ఒకసారి పూర్ణచంద్రరావుగారు నాతో- "నేను ఎంతోమందిని పరిచయం చేశాను. ఏ ఒక్కరూ... ఏ ఇంటర్వ్యూలోనూ నా పేరు చెప్పరు. నువ్వు మాత్రం చెబుతున్నావు.. చాలా ఆనందంగా ఉంది" అన్నారు. మనకు సినీ జీవితాన్ని ఇచ్చిన వారిని మర్చిపోతే ఎలా? వారి పట్ల జీవితాంతం కృతజ్ఞతగా ఉండాలని నేను భావిస్తాను.

మీ కెరీర్‌లో- 'ఈ పాత్ర అనవసరంగా చేసానే' అని బాధపడిన సందర్భాలున్నాయా?

లేదు. ఎప్పుడూ కొన్ని విలువలకు కట్టుబడే చేశాను. కానీ దాసరిగారు తీసిన 'ముద్దబంతిపువ్వు' అనే ఒక సినిమా మాత్రం చేదు అనుభవం మిగిల్చింది. దీనిలో నాది తాగుబోతు పాత్ర. షూటింగ్ సమయంలో గురువుగారు దాసరి- "దీనితో నీ ఇమేజ్ మారిపోతుంది.. చూసుకో" అన్నారు. సినిమా విడుదలయిన తర్వాత నేను, దాసరిగారు విజయవాడలో సినిమా చూడటానికి వెళ్లాం. నా తాగుబోతు

ప్రేక్షకుల్లో మార్పు వచ్చింది

బెంగాలీ, మలయాళ భాషల్లో సింగిల్ పాయింట్‌తో సినిమాలు తీస్తారు. మనకు మాత్రం సినిమాలో అన్నీ ఉండాలి. సంపూర్ణమైన మృష్టాన్న భోజనంలా ఉండాలని ఆశిస్తారు. కానీ ఈ మధ్యకాలంలో తెలుగు ప్రేక్షకుల్లో కూడా మార్పు వచ్చింది. ఇంగ్లీషు సినిమాల మాదిరిగా ఉంటే తప్ప చూడటం లేదు.

సీన్లలో ప్రేక్షకులు గట్టిగా అరవటం మొదలుపెట్టారు. నాకు ఎక్కడో తేడా జరిగిందని అర్థమయింది. ఇంటర్వెల్ తర్వాత- నేను, గురువుగారు వచ్చేశాం. ఆ తర్వాత తాగుబోతు క్యారెక్టర్లు చేయకూడదని నిర్ణయించుకున్నా.

నెంబర్ వన్ హీరో కావాలని ఎప్పుడూ అనుకోలేదా?

లేదు. నాకు ఎప్పుడూ అలాంటి ఆశలు లేవు. కుటుంబపరమైన పాత్రల్లో నాగేశ్వరరావు, శోభన బాబు, మురళీమోహన్- అని అనుకొనే స్థాయికి వెళ్లాను. నేను ఎప్పుడూ పెద్ద హీరోలతో పోటీ పడలేదు. నా సినిమాల బడ్జెట్ తక్కువ ఉంటుంది కాబట్టి పెద్ద హీరోల సినిమాల్లో చేస్తే మంచి పేరు వస్తుందనుకొనేవాణ్ణి. అందుకే సెకండ్ హీరో

మార్పు తెచ్చింది చిరంజీవే!

'మనవూరి పాండవులు' సమయంలో నాకు మంచి మార్కెట్ ఉంది. నాకు తమ్ముడుగా వేసిన చిరంజీవి నా కళ్లముందే ఆకాశమంత ఎత్తు ఎదిగిపోయాడు. ఆయనను చూస్తే నాకు జెలసీ ఉండదు. నేను ఎందుకంటున్నానంటే- ఆ స్టైల్ భిన్నంగా ఉండేది. మంచి కళ్లు ఉండేవి. సాంగ్స్, ఫైట్స్‌లో వ్యవస్థనే మార్చేశాడు. రిథమిక్‌గా చేసేవాడు. మార్పును తీసుకువచ్చింది మాత్రం చిరంజీవే!

విలువల ఆధారంగానే...

నేను 25 సినిమాలు తీశా. 'జయభేరి ప్రొడక్షన్'లో వచ్చే సినిమాలకు కొన్ని విలువలు ఉండాలనుకొనేవాడిని. మా బ్యానర్‌లో వచ్చిన చిత్రాలలో ఎక్కడా అశ్లీలత, అసభ్యత ఉండదు. ఉమ్మడి కుటుంబాలను ప్రోత్సహిస్తాం. మహిళలను గౌరవిస్తాం. కానీ కాలం మారిపోయింది. ఇప్పుడు హీరోలకు కూడా నెగెటివ్ షేడ్స్ ఉండాలంటున్నారు. 'అతడు' సినిమా తీయకముందు- త్రివిక్రమ్ మాకు మూడు గంటల కథ చెప్పాడు. అంతా అయిన తర్వాత- "కథ బావుంది. కానీ హీరో క్యారెక్టర్‌లో నెగిటివ్ షేడ్స్ ఉన్నాయి" అన్నాను. అప్పుడు త్రివిక్రమ్ - "హీరో శ్రీరామచంద్రుడిలా ఉండాల్సిన అవసరం లేదు. నెగిటివ్ నుంచి పాజిటివ్‌గా ఎలా మారాడనే విషయమే ముఖ్యం. ఇంగ్లీషు సినిమాలు చూస్తే అలాగే ఉంటాయి" అన్నాడు.

పాత్రలు కూడా చేశా. నన్ను ఎవరు చూసినా- ఇలాంటి భర్త.. ఇలాంటి అన్నయ్య.. ఇలాంటి నాన్నగారు.. ఇలాంటి తాతయ్య ఉంటే బావుండునని అనుకుంటారు. ఆ ఇమేజ్ నాకు చాలు. అందుకే 50 ఏళ్లు దాటిన తర్వాత - నేను ఇకపై హీరో క్యారెక్టర్లు చేయనని చెప్పాను. ఎందుకంటే- జనం విసిగిపోయి- 'వీడు హీరో ఏమిట్రా' అనుకొనే పరిస్థితికి రాకూడదనేది నా ఉద్దేశం.

మీరు గతంలో 25 సినిమాలు తీశారు. ఇప్పుడు మళ్లీ తీసే ఆలోచన ఉందా?

గత రెండేళ్లుగా ప్రయత్నిస్తున్నా. నాకు నచ్చే కథలు ఇతరులకు నచ్చుతాయో లేదో తెలియదు. నా ఉద్దేశంలో సినిమాకు సామాజిక బాధ్యత కూడా



విశ్వాసం ఉండేది...

ఒకప్పుడు 90 రోజుల్లో సినిమాను విడుదల చేసేసేవాళ్లం. 20 రోజులు ప్రీ-ప్రొడక్షన్, 30 రోజులు షూటింగ్, 20 రోజులు పోస్ట్ ప్రొడక్షన్ ఉండేవి. అప్పట్లో మాకు మానిటర్స్ ఉండేవి కావు. కాబట్టి డబ్బింగ్ సమయం దాకా షాట్స్ ఎలా వచ్చాయో తెలిసేవి కావు. డైరక్టర్స్, యాక్టర్స్.. అందరం చాలా జాగ్రత్తగా ఉండేవాళ్లం. మేము తీసిన షాట్ మీద మాకొక విశ్వాసం ఉండేది. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. ఒక షాట్ అయిన వెంటనే అందరూ మానిటర్ దగ్గరకు వచ్చి చూస్తున్నారు. దాంతో మళ్లీ ఇంకో షాట్ తీయటం ఆలస్యమవుతోంది. దీనివల్ల వ్యయం విపరీతంగా పెరిగిపోతోంది.

ఉంది. యువతీ, యువకులను పాడుచేసే సినిమాలు తీయకూడదు. గతంలో నేను, మా తమ్ముడు కిషోర్, ప్రభాకరరెడ్డిగారు, సత్యన్నారాయణగారు- ఇలా అందరూ కూర్చుని కథ వినేవాళ్లం. ఏ ఒక్కరికి నచ్చకపోయినా వదిలేసేవాళ్లం. ఇప్పుడు ట్రెండ్ మారిపోయింది. 'ఒసేయ్...', 'ఏరా...' అనటం.. మగాళ్లు, ఆడవాళ్లు కలిసి మందు తాగటం, సిగరెట్లు కాల్చటం... ఇలాంటి సినిమాలు నేను తీయలేను. అంతేకాదు... పెద్ద హీరోల చుట్టూ తిరిగి... రెండేళ్ల తర్వాత డేట్స్ ఇస్తే సినిమా చేయాలని లేదు. హీరో మార్కెట్ ఎలా ఉంటుందో తెలియదు. ఇదివరకు ఆరేడు సినిమాలు ఫెయిల్ అయినా ఒక సక్సెస్ వస్తే మార్కెట్ ఉండేది. ఇప్పుడు రెండు సినిమాలు ఫెయిల్ అయితే ఎవరూ దగ్గరకు వెళ్లరు.

● సీవీఎల్ఎన్ ప్రసాద్

భరద్వాజీయం

రీల్ హీరోలు రియల్ హీరోల్లా నిలబడ్డారు

కోటశ్రీనివాసరావు గారికి నిమ్మ రసం ఇవ్వడంతో కథ సుఖాంతం అయిపోయిందని గత వారం చెప్పుకున్నాం కదా. అంటే ఆ 'పార్ట్' మాత్రమే అక్కడితో ముగిసింది.. అంతే. కానీ అసలు కథ ఆ తరువాతే మొదలైంది. అంటే 'పార్ట్-2' అన్నమాట. నాడు మా ముందున్న ప్రధాన ప్రశ్న ఏంటంటే... షూటింగ్‌లు ఎలా చేయాలని. మద్రాసు నుంచి వర్కర్లు రామన్నారు. కొంతమంది హీరోలేమో... 'డ్యాన్స్‌లు, ఫైట్లు ఇక్కడవాళ్లకు సరిగ్గా రావు కదా. ఫైటింగ్ సన్నివేశాల్లో ముఖం మీద ఏదన్నా దెబ్బ తగిలితే మేం ఏమైపోతాం? మా ముఖం చూసే కదా మమ్మల్ని ఆదరించేది' అని భయపడ్డారు. ఈ పరిస్థితులను ఎలా అధిగమించాలి? అప్పట్లో నేను, శ్యాం, సురేశ్‌బాబు, అక్కినేని వెంకట్, నాగార్జున, వెంకటేశ్... మేమంతా రోజూ 'పద్మాలయ స్టూడియో'లో కూర్చొనేవాళ్లం. సాయంత్రం అయ్యేసరికి హనుమంతరావు గారు అందరికీ టిఫిన్లు ఏర్పాటు చేసేవారు. సరదాగా అక్కడ కబుర్లు చెప్పుకొంటూ గడిపేవాళ్లం కానీ... ఎవరికి వాళ్లకి టెన్షన్. 'మొదలు పెట్టిన సినిమాల పరిస్థితి ఏంటి? నిర్మాతలు ఏమైపోతారు? ఓడిపోయి మళ్లీ మనందరం చెన్నై వెళ్లాల్సి వస్తుందా? పరిశ్రమను ఇక్కడ నిలబెట్టుకోవాలంటే ఏంచేయాలి?'.. అందరి మదిలో ఇవే మెదులుతుండేవి. వీటిని పరిష్కరించే ఆలోచనతోనే నేను, సురేశ్‌బాబు, శ్యాం, వెంకట్ చెన్నై వెళ్లాం. అక్కడ మా దినచర్య ఏంటంటే... పొద్దున్నే లేచి దాసరి నారాయణరావు గారి ఇంటికి వెళ్లాలి. ఆయన మమ్మల్ని కూర్చోబెట్టి, ఏ ఫెడరేషన్ వాళ్లకో, చాంబర్‌కో ఫోన్ చేసేవారు. మేం వెళ్లి వాళ్లను కలిసేవాళ్లం.



చాంబర్‌లో రెండు మూడు సమావేశాలు జరిగాయి. నిర్మాతలంతా వచ్చారు. 'ఫెఫ్సీ'వాళ్లను పిలిచి, కలిసి పని చేయడానికి ఉన్న మార్గాల మీద చర్చించారు. 'ఫెఫ్సీ' వాళ్లతో పాటు ఇక్కడి ఫెడరేషన్ కార్యదర్శిగా నేను, అధ్యక్షుడిగా సీవీఆర్ ప్రసాద్ గారు చర్చల్లో పాల్గొన్నాం. సురేశ్‌బాబు, నాగార్జున, వెంకటేశ్ తదితరులు ఆర్టిస్టులు, చాంబర్ తరుపున వచ్చారు. చెన్నై వర్కర్లు ముప్పై నలభై మంది ఒక్కొక్కళ్లూ అనర్గళంగా మాట్లాడారు. 'మా దగ్గర కూడా తెలుగువాళ్లు ఉన్నారు కదా. వీళ్లందరూ నమ్ముకున్నది హైదరాబాద్‌లో పనినే. అలాంటప్పుడు మమ్మల్ని కాదని వేరే వాళ్లను పెట్టుకొంటే వీళ్లంతా ఏమైపోతారు' అనేది వాళ్ల వాదన. "మీరు చెప్పిందంతా బాగుంది. మేం యాభైల్లో సారథి స్టూడియో పెట్టినప్పటి నుంచి హైదరాబాద్‌లో వర్కర్లు పని నేర్చుకొంటున్నారు. జూనియర్ ఆర్టిస్టులు, లైట్‌మెన్... ఇలా మా దగ్గర కూడా అన్ని క్రాఫ్ట్స్ ఉన్నాయి. పని లేకపోతే మరి మావాళ్లు ఏంచేయాలి" అని సీవీఆర్ ప్రసాద్ అడిగారు. 'మేం గుర్తించలేదు కాబట్టి మీవాళ్లు చేయకూడదు. మేమే చేయాలి' అన్నారు 'ఫెఫ్సీ' వాళ్లు. ఒక స్థాయిలో వాళ్ల నోట 'మీరు పనికిరానివాళ్లు... చేతగానివాళ్లు' అనే మాటలు వచ్చాయి. దాంతో నేను, సీవీఆర్ ప్రసాద్ సమావేశంలో నుంచి బయటకు వచ్చేశాం. సురేశ్‌బాబు తదితరులు 'మధ్యలో వెళ్లిపోతారేంటి? ఉండండి' అన్నారు. 'మేం ఉండం. మావాళ్లను మేం తయారు చేసుకొంటాం' అని వచ్చేశాం.

ఆ తరువాత ఆ సమావేశంలో చాలా ఘర్షణలు జరిగాయి. సురేశ్‌బాబు, నాగార్జున, వెంకటేశ్... 'ఫెఫ్సీ'వాళ్ల ధోరణిని తీవ్రంగా ఖండించారు. కొట్టుకొనే వరకు వెళ్లింది గొడవ. మన రీల్ హీరోలు రియల్ హీరోల్లా నిలబడ్డారు ఆ రోజు. నాగార్జున, వెంకటేశ్ అయితే అవతలివాళ్లను కొట్టినంత పని చేశారు. మేం ఇక్కడికి వచ్చాక మళ్లీ అదే ప్రశ్న... ఏంచేయాలి? అందరూ కలిసి ఒకరోజు నాకు ఫోన్ చేశారు... 'ఏం చేద్దాం' అని. 'ఏం చేద్దాం? చెప్పండి' అన్నాను. ఇక్కడున్న ఫెడరేషన్‌ను తీసేయాలన్నారు. 'మరి మా వర్కర్లంతా ఎక్కడికి పోతారు' అని అడిగాను. కొత్తగా సినిమా వర్కర్లు అందరూ ఒకేచోట ఉండేలా వేరే ఆర్గనైజేషన్ పెట్టండన్నారు. అలా కొత్తగా ఏర్పడిన సంఘంలో వర్కర్లందరూ చేరిపోయారు. "వీళ్లందరూ చెన్నై నుంచి వచ్చే 'ఫెఫ్సీ' వాళ్లతో కలిసి పని చేయవచ్చు. జూనియర్ ఆర్టిస్టులు, డ్యాన్సర్లు, ఫైటర్లు, లైట్‌మెన్ తదితరులకు ఇంత పర్సెంటేజ్ ఇస్తాం" అని ఏదో మాట్లాడారు. 'ఏదో ఒకటి ముందు పని జరుగుతుంది కదా. ఏమీ లేకుండా ఇక్కడ నిర్మాతలను, నటులను ఇబ్బంది పెట్టడం సరైంది కాదు' అని నేను అన్నాను. అలా ముందు పని మొదలుపెట్టాం. తరువాత మళ్లీ ఫెడరేషన్, యూనియన్లు పునరుద్ధరించాం. వాస్తవానికి వేటినీ మూసేయలేదు. చెన్నైవాళ్ల తృప్తి కోసం 'మూసేసి, కొత్త సంఘం పెట్టాం' అని చెప్పామంతే.

ఎప్పుడైతే ఫెడరేషన్, యూనియన్ల కార్యకలాపాలు తిరిగి ప్రారంభించామో... ఇక అక్కడి నుంచి 'మమ్మల్ని కూడా గుర్తించండి' అని మొదలుపెట్టాం. అలా పెరుగుతూ వచ్చి... ఇక్కడి డ్యాన్సర్లు, ఫైటర్లు ముప్పై శాతం చేయవచ్చన్నారు. కొంతకాలం అయ్యాక అది 50 శాతానికి పెరిగింది. ఇవన్నీ జరుగుతుండగా... 'మాకు గుర్తింపు కావాలి' అని పోరాటం షురూ చేశాం. చాంబర్ అప్పట్లో మాకు చాలా సహకరించింది. ముంబయిలోని కాన్ఫడరేషన్‌తో మాట్లాడి, అక్కడి నిర్మాతలు కూడా వాళ్లపై ఒత్తిడి తెచ్చి మాకు గుర్తింపు రావడానికి తోడ్పడ్డారు. ఆ సహాయ సహకారాలతో ఆంధ్రా ఫెడరేషన్‌కు కూడా కాన్ఫడరేషన్‌లో సభ్యత్వం లభించింది. తరువాత మన ఫెడరేషన్ ఏ స్థాయికి వెళ్లిందంటే... కాన్ఫడరేషన్ అధ్యక్షుడు అయ్యే అవకాశం మనకు వచ్చింది. ఆ అవకాశం అప్పుడు నాకే ఇచ్చారు. ఆ పదవిని చేపట్టిన ఏకైక తెలుగువాడిని నేనొక్కణ్ణి. అంతకుముందు, ఆ తరువాత మరెవరూ లేరు.

పెద్ద హీరోలు, దర్శకులు షూటింగ్‌ల కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లారని గతవారం చెప్పాను కదా. వాళ్లందరూ వెనక్కు వచ్చారు. హైదరాబాద్ మళ్లీ షూటింగ్‌లతో కళకళలాడింది. ఇవాళ మన దగ్గర నుంచి బయటకు వెళ్లేవాళ్లు ఉన్నారు తప్ప... బయటి నుంచి మనం తెచ్చుకోవాల్సిన అవసరం లేదు. మన డ్యాన్స్, ఫైట్ మాస్టర్లే ముంబయి వంటి నగరాలకు వెళ్లి పని చేస్తున్నారు. వీటన్నిటికంటే ముందు 'అన్నపూర్ణ స్టూడియో'లో ఫైట్ మాస్టర్ రాజుతో ఫైటర్స్‌కు తరగతులు నిర్వహించాం. రాకేష్ మాస్టర్, రాజు మాస్టర్ విడివిడిగా డ్యాన్సర్లను తయారు చేశారు. రాకేష్ మాస్టర్ తిరుపతి నుంచి ముప్పై మందిని తీసుకువచ్చి శిక్షణ ఇచ్చారు. రాజుగారేమో ఇక్కడున్నవాళ్లకే తర్ఫీదునిచ్చారు. అలాగే సంగీతం కూడా. ఇదివరకు అక్కడి నుంచి వచ్చేవాళ్లు. ఇప్పుడు అంతా హైదరాబాద్‌లోనే జరుగుతోంది. ఇంతమంది కృషితో నేడు హైదరాబాద్‌లో పూర్తిస్థాయి సినీ పరిశ్రమ కొలువుతీరింది. 'రామోజీ ఫిలిమ్ సిటీ'లో చూస్తే... పెద్ద పెద్ద హిందీ చిత్రాలన్నీ దాదాపు అందులోనే జరుగుతున్నాయి. తమిళ చిత్రాల నిర్మాణం కూడా చాలావరకు ఇక్కడే. అంటే ఎక్కడివాళ్లయినా సరే... హైదరాబాద్ వచ్చి పని చేసుకొనే పరిస్థితి నెలకొంది. తెలుగు సినీ పరిశ్రమను ఈ స్థాయికి తీసుకురావడానికి మేమందరం పడిన కష్టాన్ని మీతో పంచుకోవాలనిపించి, ఇదంతా చెప్పుకొచ్చాను. థ్యాంక్యూ.

● తమ్మారెడ్డి భరద్వాజ, దర్శకనిర్మాత



నేనొక ఎమోషనల్ ఫైటర్‌ని

బాలీవుడ్‌లో 'ఛయ్యా.. ఛయ్యా..' పాటతో పాపులర్ అయిన నటి మలైకా అరోరా. టెలివిజన్ వ్యాఖ్యాత, నటి, నిర్మాత అయిన మలైకా అనగానే గుర్తొచ్చేది ఐటం సాంగ్సే. ఆమె కెరీర్‌తో పాటు మరిన్ని జీవిత విశేషాలు ఇవిగో...

మలైకా అరోరా వయసు యాభై ఏళ్లు. ఆమె మాత్రం కుర్రహీరోయిన్లకు ఏమాత్రం తీసిపోకుండా హల్చల్ చేస్తుంది. ఆన్‌స్క్రీన్ మీదనే కాదు ఆఫ్‌లైన్‌లోనూ గ్లామర్‌లుక్‌లో కనపడుతోంటోంది బ్యూటీ. కోటి ఎనభై లక్షల మంది నెటిజన్లు ఈ మున్నీని ఇన్‌స్టాలో ఫాలో అవుతున్నారు అంటే ఆమె క్రేజ్ బావుందని అర్థం.

అలాంటివేమీ పట్టించుకోను...

తొంభయ్యిల్లో బాలీవుడ్ ఐటమ్ సాంగ్స్‌తో పాపులర్ అయిన మలైకా అరోరాకు అదే ఫ్రేమ్ కంటిన్యూ అవుతోంది. తన భర్త అర్బాజ్‌ఖాన్‌తో విడిపోయాక.. ఆమె ప్రస్తుతం అర్జున్ కపూర్‌తో లవ్‌లో ఉంది. 'ఎవరేమనుకున్నా పట్టించుకోను. ఐటమ్ బాంబ్.. లాంటి ఎలాంటి ట్యాగ్స్ వేసినా పట్టించుకోను. నేనో పాసివ్ అగ్రెసివ్ పర్సన్‌ను. ఎమోషనల్ ఫైటర్‌ను. దేన్నీ పట్టించుకోను. అర్జున్ విషయంలో వయసులో చిన్నవాడని.. అంటారు. అర్జున్ నాకు అసలైన భాగస్వామి. అతనో ప్యూర్ సోల్. అందుకే అతన్ని ప్రేమిస్తాను. నా గురించి నా కొడుక్కి కూడా తెలుసు. రిలేషన్‌షిప్స్ దాచిపెట్టాలనుకోను. జనాల ఆలోచనల్లో మలైకా అంటే.. 'గుడ్ ఫేస్', 'బెస్ట్ బాడీ' అనిపించుకోవాలంతే. అందుకోసం ప్రయత్నిస్తాను. అందుకే జిమ్, కసరత్తులు. మళ్లీ నేనేంటో ప్రూవ్ చేసుకుంటా. అలాంటి రోజు త్వరలో వస్తుందని అనుకుంటున్నాను' అంటుంది మలైకా అరోరా.

అలా ఇండస్ట్రీలోకి...

స్వాహిలీ భాషలో మలైకా అంటే అర్థం.. 'ఏంజెల్'. చిన్నతనంలోనే తన పేరెంట్స్ విడిపోవటంతో తన అమ్మతో ఉండిపోయింది. తన చెల్లి పేరు అమృతా అరోరా. పుట్టి పెరిగింది మహారాష్ట్రలోని థానే ప్రాంతంలో. చెంబూర్‌లో డిగ్రీ చదివేప్పుడే మోడలింగ్ కెరీర్ వైపు వచ్చింది. ఎమ్‌టీవీలో వీజేగా పని చేసింది. మోడలింగ్‌తో పాటు యాడ్స్‌లోనూ నటించింది. అలా ఆమెకు 'దిల్‌సే' (1998)లో తొలిసారి ఐటంసాంగ్‌లో ఆడిపాడే అవకాశం వచ్చింది. ఛయ్యా.. ఛయ్యా.. పాట పాపులర్ అవటంతో ఆమె క్రేజ్ పెరిగింది. ఆమె అనుకోకుండా స్పెషల్ సాంగ్స్‌కే పరిమితం అయ్యేలా చేశారు దర్శకులు. తెలుగులో కూడా 'అతిథి', 'గబ్బర్‌సింగ్'లో ఐటమ్‌సాంగ్స్‌లో చిందులేసింది. అవార్డు ఫంక్షన్లలో, రియాలిటీ షోల్లో, డ్యాన్ ప్రోగ్రాముల్లో ఇప్పటికీ ఆమె జడ్జిగా వ్యవహరిస్తోంది. స్మాల్ స్క్రీన్ అంటే ఎప్పటికీ ఇష్టమే అంటుందామె.



అలా ఉండటానికి ఇష్టపడతా...

'పెళ్లయి.. పిల్లలు అయినంత మాత్రాన కెరీర్ పోగొట్టుకోవాలనే నిబంధన లేదు. ఇప్పటికీ ట్రాక్ ప్యాంట్స్, జీన్స్‌లోనే కనిపిస్తా. అలా చిల్‌గా ఉండటానికే ఆసక్తి చూపుతా. అందమైన దుస్తులు ధరించి రెడ్‌కార్పెట్ మీద వాక్ చేయటం ఇష్టం. ఆ సమయంలో నన్ను నేను మర్చిపోతా. విల్‌పవర్ ఎక్కువే. ఆత్మవిశ్వాసంతో ఉంటా. జిమ్‌లో హార్డ్ వర్కవుట్స్ చేస్తా. యోగా సాధన చేస్తా. వీటితో పాటు ముఖ్యంగా మంచి ఆహారం తింటా. హెల్తీ లైఫ్ స్టయిల్ పాటిస్తా. ఏ జడ్జిమెంట్స్ పట్టించుకోను. జీవితం ఇలానే ఉండాలనే లేదు కాబట్టి మూవ్ అయ్యాను. జీవితం మీద ఎన్నో ఆలోచనలున్నాయి. ఇంకా ముప్పయ్యేళ్లు ఇలానే ఫిట్‌గా ఉండాలనుకునే మనిషిని. సినిమా, బిజినెస్, ప్రయాణాలు, స్నేహితులతో ఇపుడయితే హాయిగా జీవితం గడిచిపోతోంది. ఇప్పుడు మంచి స్థితిలోనే ఉన్నా'.

నవ్య 'దృశ్యం పేజీ' లో ఆసక్తికర కథనాల కోసం... ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/U0d7upP లో చదవండి.

బూమ్ బూమ్.. బుమ్రా

ఆరు వికెట్లతో విజృంభణ

భారత్ తొలి ఇన్నింగ్స్ 396

ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్ 253

రోహిత్ సేన ఆధిక్యం 171

రెండో టెస్టు



జైస్వాల్ ద్విశతకం

(209)

దృఢ సంకల్పానికి డబుల్ ఆనందం

(ఆంధ్రజ్యోతి క్రీడా విభాగం)

పుట్టింది పేద కుటుంబంలో.. అడుగడుగునా ఆర్థిక కష్టాలు.. కానీ, చిన్ననాటి నుంచే ఆటే ఆశ.. శ్వాస. క్రికెటర్ కావాలనే బలమైన సంకల్పంతో మరో ఆలోచన లేకుండానే 11 ఏళ్ల వయసులో ముంబై రైలెక్కేశాడు. ఆట కోసం అష్ట కష్టాలు పడ్డాడు.. చిన్నాచితక పనులతో కడుపు నింపుకొన్నాడు. కానీ, క్రికెట్ నుంచి మాత్రం దృష్టిని మరల్చలేదు. ముక్కుపచ్చలారని వయసులోనే జీవన పోరాటాన్ని ఆరంభించిన ఉత్తర ప్రదేశ్‌కు చెందిన యశస్వీ జైస్వాల్.. భారత క్రికెట్‌లో ప్రకంపనలు సృష్టిస్తున్నాడు. దేశవాళీ క్రికెట్‌లో అదరగొట్టిన జైస్వాల్.. అండర్-19 వరల్డ్‌కప్‌తో గుర్తింపు సాధించాడు. ఐపీఎల్‌తో వెలుగులోకి వచ్చి, అనతికాలంలోనే భారత జట్టులోకి ఎంట్రీ ఇచ్చాడు. అందివచ్చిన ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొంటున్న 22 ఏళ్ల జైస్వాల్.. వైజాగ్ టెస్టులో డబుల్ సెంచరీతో టీమిండియాలో తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. మ్యాచ్‌లో మిగతా బ్యాటర్లు పెవిలియన్ చేరుతున్నా.. మొక్కవోని పట్టుదలతో క్రీజులో నిలిచిన తీరు అతడి మానసిక దృఢత్వానికి అద్దంపడుతోంది. 5 టెస్టుల అనుభవమే ఉన్న యశస్వీ.. ఎంతో పరిణతి చెందిన ఆటను ప్రదర్శించాడు. ప్రత్యర్థి కెప్టెన్ బెన్ స్టోక్స్ ఎన్ని వ్యూహాలు రూపొందించినా, ఎంతగా ఊరించే బంతులేసినా కచ్చితమైన షాట్ సెలెక్షన్‌తో వాటికి సమాధానం చెప్పాడు. బషీర్ బౌలింగ్‌లో వరుసగా సిక్స్, ఫోర్‌తో కెరీర్‌లో తొలి ద్విశతకం మార్క్‌ను అందుకొన్నాడు. ఈ క్రమంలో మాజీ ఆటగాడు వినోద్ కాంబ్లీ తర్వాత డబుల్ సెంచరీ సాధించిన భారత పిన్నవయస్కుడిగా రికార్డులకెక్కాడు. గంభీర్ (2008లో) తర్వాత టెస్టుల్లో డబుల్ మార్క్‌ను అందుకొన్న తొలి ఎడమచేతి వాటం బ్యాటర్‌గా కూడా జైస్వాల్ నిలిచాడు.

3 టెస్టుల్లో భారత్ నుంచి డబుల్ సెంచరీ సాధించిన మూడో పిన్నవయస్కుడు (22 ఏళ్ల 37 రోజులు)గా జైస్వాల్. వినోద్ కాంబ్లీ, గవాస్కర్ తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. వీరిద్దరూ 21 ఏళ్ల వయసులో ఈ ఘనత అందుకున్నారు. అలాగే తక్కువ ఇన్నింగ్స్ (10)లో ద్విశతకం సాధించిన ఐదో భారత బ్యాటర్‌గా జైస్వాల్. కరుణ్ నాయర్ (3) తొలి స్థానంలో ఉన్నాడు.



బుమ్రా (6/45)

విశాఖపట్నం (స్పోర్ట్స్): ఓపెనర్ యశస్వీ జైస్వాల్ డబుల్ సెంచరీ (290 బంతుల్లో 19 ఫోర్లు, 7 సిక్సర్లతో 209)తో భారీ స్కోరు సాధిస్తే.. ఆ తర్వాత పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా (6/45) స్వింగ్ బౌలింగ్‌తో ప్రత్యర్థి వెన్నువిరిచాడు. ఫ్లాట్ వికెట్‌పై ఇంగ్లండ్ బజ్‌బాల్ ఆటతో చెలరేగుతుందనుకున్నా.. మిడిలార్డర్‌లో రూట్ (5), పోప్ (23), బెయిర్‌స్టో (25), బెన్ స్టోక్స్ (47), హార్ట్‌లీ (21)లకు బుమ్రా కళ్లెం వేయడంతో పర్యాటక జట్టు కుదేలైంది. ఫలితంగా రెండో టెస్టులో భారత్ ప్రస్తుతం 171 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది. అయితే, ఉప్పల్ టెస్టులోనూ రెండో రోజు ముగిసేసరికి భారత్ 175 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. కానీ, ఆ తర్వాత ఆ మ్యాచ్ ఎలా ముగిసిందో అందరం చూశాం. ఈసారి అలాంటి ఫలితం రాకుండా ఉండాలంటే ఆదివారం మన బ్యాటర్లు విజృంభించి భారీ ఆధిక్యం దక్కించుకోవాలి. ఇక.. శనివారం ఆటలో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 396 పరుగులకు ఆలౌటైంది. అండర్సన్, బషీర్, రెహాన్‌కు మూడేసి వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 55.5 ఓవర్లలో 253 పరుగులకు కుప్పకూలింది. జాక్ క్రాలే (76) అర్ధసెంచరీ సాధించాడు. కుల్దీప్ యాదవ్‌కు 3 వికెట్లు లభించాయి. రెండో రోజు ఆట ముగిసేసరికి భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 5 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 28 పరుగులు చేసింది. డబుల్ సెంచరీ హీరో జైస్వాల్ (15 బ్యాటింగ్), రోహిత్ (13 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు.



క్రాలే (76)

యశస్వీ డబుల్: రెండో రోజు ఆటలో తమ ఓవర్‌నైట్ స్కోరు 336/6కు భారత్ మరో 60 పరుగులు జోడించగలిగింది. ఇందులో యశస్వీవే 30 రన్స్ ఉన్నాయి. బషీర్ ఓవర్‌లో వరుసగా 6,4తో జైస్వాల్ డబుల్ సెంచరీని పూర్తి చేశాడు. అశ్విన్ (20)తో కలిసి ఏడో వికెట్‌కు 34 రన్స్ జోడించాడు. అనంతరం భారీ షాట్‌కు వెళ్లిన జైస్వాల్‌ను అండర్సన్ అవుట్ చేశాడు. ఆ తర్వాత లంచ్‌కు అరగంట ముందు భారత్ తొలి ఇన్నింగ్స్ ముగిసింది.

స్వింగ్ దెబ్బకు ఢమాల్: ఫ్లాట్ వికెట్‌పై బుమ్రా రివర్స్ స్వింగ్‌తో మాయ చేశాడు. కళ్లు చెదిరే యార్కర్లకు తోడు అవుట్ స్వింగ్, ఇన్‌స్వింగ్‌తో ఇంగ్లండ్ బ్యాటర్లకు ముచ్చెమటలు పట్టించాడు. భాగస్వామ్యం ఏర్పడిన ప్రతిసారీ కెప్టెన్ రోహిత్ బంతిని బుమ్రాకు అందించాడు. అందుకు తగ్గట్టే కెప్టెన్ నమ్మకాన్ని బుమ్రా నిలబెట్టాడు. కుల్దీప్ సైతం బుమ్రాకు మరో ఎండ్ నుంచి సహకరించాడు. వీరి దెబ్బకు ఇంగ్లండ్ 55.5 ఓవర్లు మాత్రమే ఆడగలిగింది. తొలి టెస్టు హీరో పోప్‌ను సూపర్ యార్కర్‌తో, కెప్టెన్ స్టోక్స్‌ను కట్టర్‌తో బుమ్రా క్లీన్‌బౌల్డ్ చేసిన తీరు అద్భుతం. వాస్తవానికి ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ వారి సహజశైలికి తగ్గట్టుగా ధాటిగానే సాగింది. ఓపెనర్లు క్రాలే, డకెట్ (21) తొలి వికెట్‌కు 59 రన్స్ చేర్చారు. ముఖ్యంగా స్పిన్నర్లపై క్రాలే ఎదురుదాడికి దిగి రన్స్ రాబట్టాడు. అయితే, అక్షర్ బౌలింగ్‌లో శ్రేయాస్ బ్యాక్‌వర్డ్ పాయింట్ నుంచి వెనక్కి పరిగెడుతూ అందుకున్న క్యాచ్‌తో క్రాలే వెనుదిరిగాడు. పోప్‌తో క్రాలే రెండో వికెట్‌కు 55 రన్స్ జత చేశాడు. ఆ తర్వాత మిడిలార్డర్‌ను కుదురుకోనీయకుండా వరుస ఓవర్లలో రూట్, పోప్‌ను బుమ్రా అవుట్ చేయడంతో ఇంగ్లండ్ లంచ్ బ్రేక్ సమయానికి 155/4 స్కోరుతో నిలిచింది.

స్టోక్స్ పోరాడినా..: ఆఖరి సెషన్‌లోనూ బుమ్రా కదం తొక్కి.. ఆరంభంలోనే బెయిర్‌స్టోను అవుట్ చేశాడు. ఫోక్స్ (6), రెహాన్ (6)లను కుల్దీప్ దెబ్బతీయగా.. చివర్లో కెప్టెన్ స్టోక్స్ పోరాటానికి హార్ట్‌లీ సహకరించాడు. ఇద్దరూ బౌలర్లను ఎదుర్కొంటూ ఎనిమిదో వికెట్‌కు 47 రన్స్ జత చేశారు. ఈ దశలో మళ్లీ బంతి పట్టిన బుమ్రా ఫలితం సాధించాడు. 50వ ఓవర్‌లో నమ్మశక్యంకాని కట్టర్‌తో స్టోక్స్‌ను బౌల్డ్ చేసి కెరీర్‌లో 150వ వికెట్ పూర్తి చేశాడు. అటు స్టోక్స్ 'వాట్ ఈజ్ దిస్ బాల్' అన్నట్టుగా రెండు చేతులూ చాపి నిరాశగా వెళ్లాడు. ఆ తర్వాత హార్ట్‌లీ, అండర్సన్ (6)లను కూడా అవుట్ చేసిన బుమ్రా ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌కు చెక్ పెట్టాడు.

భారత్ నుంచి టెస్టుల్లో అత్యంత వేగం (34 టెస్టులు, 6781 బంతుల్లో)గా 150 వికెట్లు తీసిన పేసర్‌గా బుమ్రా. అలాగే వకార్ యూనిస్ (27 టెస్టులు) తర్వాత ఈ ఘనత సాధించిన రెండో ఆసియా పేసర్‌గా బుమ్రా నిలిచాడు.

1 స్వదేశంలో ఓ భారత పేసర్ (బుమ్రా 6/45) అద్భుత గణాంకాలు నమోదు చేయడం ఈ శతాబ్దంలో ఇదే తొలిసారి.

2 టెస్టుల్లో మెరుగైన సగటు (20.28)తో 150+ వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా బుమ్రా. సిడ్నీ బార్నెస్ (ఇంగ్లండ్, 16.43) టాప్‌లో ఉన్నాడు.

స్కోరుబోర్డు

భారత్ తొలి ఇన్నింగ్స్: జైస్వాల్ (సి) బెయిర్‌స్టో (బి) అండర్సన్ 209, రోహిత్ (సి) పోప్ (బి) బషీర్ 14, గిల్ (సి) ఫోక్స్ (బి) అండర్సన్ 34, శ్రేయాస్ (సి) ఫోక్స్ (బి) హార్ట్‌లీ 27, రజత్ (బి) రెహాన్ 32, అక్షర్ (సి) రెహాన్ (బి) బషీర్ 27, భరత్ (సి) బషీర్ (బి) రెహాన్ 17, అశ్విన్ (సి) ఫోక్స్ (బి) అండర్సన్ 20, కుల్దీప్ (నాటౌట్) 8, బుమ్రా (సి) రూట్ (బి) రెహాన్ 6, ముకేశ్ (సి) రూట్ (బి) బషీర్ 0, **ఎక్స్‌ట్రాలు: 2; మొత్తం: 396 ఆలౌట్; వికెట్ల పతనం:** 1-40, 2-89, 3-179, 4-249, 5-301, 6-330, 7-364, 8-383, 9-395, 10-396; **బౌలింగ్:** అండర్సన్ 25-4-47-3; రూట్ 14-0-71-0; హార్ట్‌లీ 18-2-74-1; బషీర్ 38-1-138-3; రెహాన్ 17-2-65-3.

ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్: క్రాలే (సి) శ్రేయాస్ (బి) అక్షర్ 76, డకెట్ (సి) రజత్ (బి) కుల్దీప్ 21, పోప్ (బి) బుమ్రా 23, రూట్ (సి) గిల్ (బి) బుమ్రా 5, బెయిర్‌స్టో (సి) గిల్ (బి) బుమ్రా 25, స్టోక్స్ (బి) బుమ్రా 47, ఫోక్స్ (బి) కుల్దీప్ 6, రెహాన్ (సి) గిల్ (బి) కుల్దీప్ 6, హార్ట్‌లీ (సి) గిల్ (బి) బుమ్రా 21, అండర్సన్ (ఎల్బీ) బుమ్రా 6, బషీర్ (నాటౌట్) 8, **ఎక్స్‌ట్రాలు: 9; మొత్తం: 253 ఆలౌట్; వికెట్లపతనం:** 1-59, 2-114, 3-123, 4-136, 5-159, 6-172, 7-182, 8-229, 9-234, 10-253; **బౌలింగ్:** బుమ్రా 15.5-5-45-6; ముకేశ్ 7-1-44-0; కుల్దీప్ 17-1-71-3; అశ్విన్ 12-0-61-0; అక్షర్ 4-0-24-1.

భారత్ రెండో ఇన్నింగ్స్: జైస్వాల్ (బ్యాటింగ్) 15, రోహిత్ (బ్యాటింగ్) 13; **మొత్తం: 5 ఓవర్లలో 28/0; బౌలింగ్:** అండర్సన్ 2-0-6-0; బషీర్ 2-0-17-0; రెహాన్ 1-0-5-0.



రామ్‌కుమార్

భారత్ 2 - 0 పాక్

దేవిస్‌కప్‌లో తొలిరోజు మనదే

ఇస్లామాబాద్: పాకిస్థాన్‌తో డేవిస్ కప్ గ్రూప్-1 ప్లేఆఫ్ పోరులో తొలిరోజు జరిగిన రెండు సింగిల్స్‌లో రామ్‌కుమార్ రామనాథన్, శ్రీరామ్ బాలాజీ జయకేతనం ఎగుర వేశారు. తద్వారా జట్టుకు 2-0 ఆధిక్యం అందించారు. శనివారం జరిగిన మొదటి సింగిల్స్‌లో రామ్‌కుమార్ 6-7 (3), 7-6 (4), 6-0తో పాక్ వెటరన్ స్టార్ ఖురేషిని చిత్తు చేసి భారత్‌కు శుభారంభం అందించాడు. రెండో సింగిల్స్ మ్యాచ్‌లో శ్రీరామ్ 7-5, 6-3తో అకీల్‌పై నెగ్గాడు. ఆదివారం జరిగే మ్యాచ్‌లో గెలిస్తే, పాక్‌పై భారత్‌దే పైచేయి. డబుల్స్‌లో బర్కతుల్లా/ముర్తజా జంటతో యుకీ భాంబ్రీ/సాకేత్ మైనేని జోడీ తలపడనుంది.

రన్నరప్.. కార్తీక్ జోడీ



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): టర్కీలోని అంటాల్యాలో జరిగిన వరల్డ్ టూర్ టెన్నిస్ టోర్నీలో గంటా సాయికార్తీక్ రెడ్డి డబుల్స్ రన్నరప్‌గా నిలిచాడు. ఫైనల్లో కార్తీక్-సిద్ధాంత్ జోడీ 3-6, 6-3, 8-10తో బోగ్డాన్ (రొమేనియా)-డొమినిక్ (చెక్) జంట చేతిలో ఓడింది.

ఆంధ్ర 313/5

బిహార్‌తో రంజీ

పట్నా: బిహార్‌తో ఎలైట్ గ్రూప్ 'బీ'లో బిహార్‌తో రంజీ పోరులో ఆంధ్ర జట్టు ఆటగాళ్లు రషీద్ (76 బ్యాటింగ్), కెప్టెన్ రికీ భుయ్ (58) అర్ధ శతకాలతో సత్తా చాటారు. ఫలితంగా రెండో రోజైన శనివారం ఆట ముగిసేసరికి ఆంధ్ర ఐదు వికెట్లకు 313 పరుగుల భారీ స్కోరు చేసింది. గిరినాథ్ రెడ్డి (41) పర్వాలేదనిపించాడు. రషీద్‌తో పాటు నితీశ్ (39) క్రీజులో ఉన్నాడు. ఇక, బిహార్ మొదటి ఇన్నింగ్స్‌లో 182 పరుగులు చేసిన సంగతి తెలిసిందే. దీంతో..ఆంధ్ర జట్టు 131 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది.

ఇంకా.. టర్నింగ్ పిచ్‌లు ఏల?: గంగూలీ

విశాఖపట్నం: భారత్‌లో స్పిన్ పిచ్‌లు కాకుండా..స్పోర్టింగ్ వికెట్లు రూపొందించాలని టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ సూచించాడు. ఇంగ్లండ్‌తో రెండో టెస్ట్ రెండోరోజు మధ్యాహ్నం భారత ప్రధాన పేసర్ బుమ్రా 6 వికెట్లతో చెలరేగిన నేపథ్యంలో గంగూలీ ఆ విధంగా స్పందించాడు. 'బుమ్రా, షమి, సిరాజ్, ముకేశ్ అమోఘంగా బౌలింగ్ చేస్తున్నారు. మనకు ఇంత మంచి పేస్ దళముండగా, దేశంలో ఇంకా టర్నింగ్ వికెట్లు ఎందుకు తయారు చేస్తున్నారో అర్థం కావడంలేదు' అని దాదా అన్నాడు.

మాథ్యూస్, దినేశ్ శతక మోత

• శ్రీలంక 410/6 • అఫ్ఘానిస్థాన్‌తో టెస్టు

కొలంబో: వెటరన్ బ్యాటర్లు ఏంజెలో మాథ్యూస్ (141), దినేశ్ చాండిమల్ (107) శతకాలతో కదం తొక్కడంతో అఫ్ఘానిస్థాన్‌తో ఏకైక టెస్టులో శ్రీలంక పట్టుబిగించింది. ఓవర్‌నైట్ స్కోరు 80/0తో శనివారం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఆతిథ్య జట్టు రెండోరోజు ఆట ముగిసేసరికి 410/6 స్కోరు చేసింది. మాథ్యూస్, దినేశ్ నాలుగో వికెట్‌కు 232 పరుగులు జోడించారు. అఫ్ఘానిస్థాన్ మొదటి ఇన్నింగ్స్‌లో 198 పరుగులకు ఆలౌటైన సంగతి తెలిసిందే. దాంతో శ్రీలంక 212 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది.

సెమీస్‌లో అస్మిత ఓటమి

బ్యాంకాక్: థాయ్‌లాండ్ మాస్టర్స్ సూపర్ 300 టోర్నీ బరిలో మిగిలిన ఏకైక భారత షట్లర్ అస్మిత చాలిహా కథ కూడా ముగిసింది. శనివారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీస్‌లో అస్మిత 13-21, 12-21తో స్థానిక షట్లర్ సుపనిదా కతేథాంగ్ చేతిలో ఓటమి పాలైంది.

టైటాన్స్‌కు తప్పని నిరాశ

న్యూఢిల్లీ: తెలుగు టైటాన్స్ పరాజయాల పరంపర కొనసాగుతోంది. శనివారం దబాంగ్ ఢిల్లీ చేతిలో టైటాన్స్ 33-44 స్కోరుతో ఓటమిపాలైంది. టైటాన్స్‌కు ఈ సీజన్‌లో ఇది 16వ ఓటమి. ఆషూ మాలిక్ 20 పాయింట్లతో ఢిల్లీ గెలుపులో కీలకపాత్ర పోషించాడు. మరో మ్యాచ్‌లో యూపీ యోధాస్ 39-23తో యు ముంబాపై గెలిచింది.

వచ్చే నెలలో పేటీఎం పేమెంట్స్ బ్యాంక్

లైసెన్స్ రద్దు?

బ్యాంక్‌పై మనీ లాండరింగ్ ఆరోపణలు!

రంగంలోకి ఈడీ!!

న్యూఢిల్లీ: పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ (పీపీబీఎల్) లైసెన్సును వచ్చే నెలలో రద్దు చేసే దిశగా భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) యోచిస్తున్నదని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. తొలుత డిపాజిటర్ల సొమ్ముకు రక్షణ కల్పించాక బ్యాంక్‌పై వేటు వేయవచ్చన్నారు. ఈ విషయంపై ఆర్‌బీఐ ఇంకా తుది నిర్ణయానికి రాలేదని, పేటీఎం వివరణ కీలకం కానుందని వారన్నారు. కాగా, పీపీబీఎల్‌లో మనీలాండరింగ్ జరిగినట్లు ఆర్‌బీఐ గుర్తిస్తే, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తు చేస్తుందని రెవెన్యూ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా అన్నారు. అలాగే, ఈ సంక్షోభంపై కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ కూడా స్పందించారు. ఫిన్‌టెక్ కంపెనీలు బ్యాంకింగ్ నియమావళికి అతీతం కాదని, పీపీబీఎల్‌పై చర్యలు చేపట్టేందుకు ఆర్‌బీఐకి అన్ని అధికారాలున్నాయన్నారు. ఫిబ్రవరి 29 తర్వాత కస్టమర్ల సేవింగ్, కరెంట్ అకౌంట్లతో పాటు ప్రీ-పెయిడ్ సాధనాలైన వాలెట్లు, నేషనల్ కామన్ మొబిలిటీ కార్డ్‌లు (ఎన్‌సీఎంసీ) ఫాస్టాగ్ అకౌంట్లలోకి డిపాజిట్లు లేదా టాప్-అప్‌లను స్వీకరించవద్దని పీపీబీఎల్‌ను ఆర్‌బీఐ బుధవారం ఆదేశించిన సంగతి తెలిసిందే.

పీపీబీఎల్‌పై నిషేధం అందుకే..

మనీలాండరింగ్ ఆందోళనలు, కేవైసీ (వినియోగదారు ధ్రువీకరణ ప్రక్రియ) నిబంధనలను పాటించని కారణంగానే పీపీబీఎల్ సేవలపై ఆర్‌బీఐ నిషేధం విధించిందని విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. పీపీబీఎల్‌లో లక్షలాది అకౌంట్ల ప్రారంభంలో కేవైసీ నిబంధనల ఉల్లంఘన జరిగిందని, ఒకే పాన్ నంబర్‌తో పలు ఖాతాలు తెరిచిన ఉదంతాలు వేలకొద్దీ ఉన్నాయన్నారు. కనీస కేవైసీతో తెరిచే ఈ అకౌంట్లలో కొన్నింటి ద్వారా జరిగిన లావాదేవీల విలువ రూ.కోట్లలో ఉండటం మనీలాండరింగ్ జరిగి ఉండవచ్చన్న సందేహాలకు తావిస్తోందన్నారు. పీపీబీఎల్‌లో దాదాపు 35 కోట్ల ఈ-వాలెట్లు ఉండగా.. అందులో 31 కోట్ల వాలెట్లు అచేతనంగా పడి ఉన్నాయని, మిగతా 4 కోట్ల వాలెట్లలోనూ జీరో లేదా అతి స్వల్ప బ్యాలెన్స్ ఉందని ఓ విశ్లేషకుడు తెలిపారు. కోట్ల సంఖ్యలో వాలెట్లు అచేతనంగా ఉండటాన్ని బట్టిచూస్తే, మనీలాండరింగ్ అక్రమాల కోసం చాలా మంది బోగస్ ఖాతాలు తెరిచి ఉండవచ్చన్నారు. పీపీబీఎల్‌లో కేవైసీ యాంటీ మనీలాండరింగ్ నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు ఆర్‌బీఐ 2021లోనే గుర్తించిందని, లోపాలను సరిదిద్దుకోవాలని బ్యాంక్‌ను ఆర్‌బీఐ అప్పట్లోనే నిర్దేశించిందన్నారు. అయినప్పటికీ, బ్యాంక్ వ్యవహారంలో మార్పు లేనందు వల్లే కొత్త కస్టమర్లను చేర్చుకోకుండా 2022 మార్చిలో బ్యాంక్‌పై ఆర్‌బీఐ నిషేధం విధించింది. అలాగే, బ్యాంక్‌లో సమగ్ర ఆడిటింగ్ కోసం ఓ ఆడిటింగ్ సంస్థను కూడా నియమించింది. ఆడిటింగ్ రిపోర్టు ఆధారంగానే బ్యాంక్‌పై ఆర్‌బీఐ తాజా చర్యలు చేపట్టింది.

10 శాతానికి పేటీఎం షేరు ట్రేడింగ్ లిమిట్

పేటీఎం మాతృసంస్థ వన్97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్ షేరు రోజువారీ ట్రేడింగ్ లిమిట్‌ను 20 శాతం నుంచి 10 శాతానికి తగ్గిస్తున్నట్లు స్టాక్ ఎక్స్ఛేంజీలైన బీఎస్ఈ, ఎన్ఎస్ఈ శనివారం ప్రకటించాయి.

బిజినెస్

ఎస్‌బీఐ లాభం రూ.9,164 కోట్లు

ముంబై: ఎస్‌బీఐ.. డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో నిరుత్సాహకర ఫలితాలను ప్రకటించింది. అక్టోబరు-డిసెంబరు త్రైమాసికంలో బ్యాంక్ నికర లాభం 35 శాతం క్షీణించి రూ.9,164 కోట్లుగా నమోదైంది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో నికర లాభం రూ.14,205 కోట్లుగా ఉంది. సమీక్షా త్రైమాసికంలో వేతనాలు, పెన్షన్ ఎరియర్స్ కోసం ఒకేసారి రూ.7,100 కోట్లు కేటాయించటంతో లాభదాయకత తగ్గిందని ఎస్‌బీఐ ఛైర్మన్ దినేశ్ కుమార్ ఖారా తెలిపారు. ఈ కాలంలో బ్యాంక్ మొత్తం ఆదాయం రూ.98,084 కోట్ల నుంచి రూ.1,18,193 కోట్లకు పెరగగా, వడ్డీ ఆదాయం రూ.86,616 కోట్ల నుంచి రూ.1,06,734 కోట్లకు పెరిగిందని తెలిపారు. స్థూల మొండి బకాయిలు (ఎన్‌పీఏ) 3.14 శాతం నుంచి 2.42 శాతాని (రూ.86,749 కోట్లు)కి, నికర ఎన్‌పీఏలు 0.77 శాతం నుంచి 0.64 శాతాని (రూ.22,408 కోట్లు)కి తగ్గినట్లు బ్యాంక్ పేర్కొంది.

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)



3వ తేదీ		విజయవాడ	533
హైదరాబాద్	530	విశాఖపట్నం	555
4వ తేదీ		వరంగల్	532
చిత్తూరు	573	డజను గుడ్లు రూ.72	
గోదావరి	533		

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	101	గోదావరి 108	
వరంగల్	101	విజయవాడ	108
కరీంనగర్	101	గుంటూరు	109
మహబూబ్‌నగర్	101	ఒంగోలు	109
కర్నూలు	101	చిత్తూరు	118
విశాఖపట్నం	105		

మైక్రోసాఫ్ట్‌లో నాదెళ్ల సారథ్యానికి పదేళ్లు

గడిచిన దశాబ్దకాలంలో 1000% వృద్ధి చెందిన కంపెనీ షేరు



వాషింగ్టన్: అమెరికన్ టెక్నాలజీ దిగ్గజం మైక్రోసాఫ్ట్ సీఈఓగా తెలుగు వ్యక్తి సత్య నాదెళ్ల బాధ్యతలు చేపట్టి నేటితో పదేళ్లు పూర్తయ్యాయి. నాదెళ్ల సారథ్యంలో మైక్రోసాఫ్ట్ సరికొత్త శిఖరాలను అధిరోహించింది. పలు కొత్త రికార్డులను నమోదు చేసింది. గడిచిన దశాబ్దకాలంలో అమెరికన్ ప్రామాణిక ఈక్విటీ సూచీ ఎస్ అండ్ పీ 185 శాతం వృద్ధి చెందగా.. మైక్రోసాఫ్ట్ షేరు ధర మాత్రం 1,000 శాతానికి పైగా పెరిగింది. 2014 ఆరంభంలో 40 డాలర్ల స్థాయిలో ట్రేడైన కంపెనీ షేరు.. ప్రస్తుతం 411 డాలర్ల స్థాయికి చేరుకుంది. అంతేకాదు, నాదెళ్ల హయాంలోనే సంస్థ మార్కెట్ విలువ (క్యాపిటలైజేషన్) తొలిసారిగా లక్ష, 2 లక్షలు, 3 లక్షల కోట్ల డాలర్ల మైలురాళ్లను అధిగమించింది. అమెరికన్ స్టాక్ మార్కెట్లో శుక్రవారం ట్రేడింగ్ ముగిసేసరికి, మైక్రోసాఫ్ట్ మార్కెట్ క్యాపిటలైజేషన్ 3.05 లక్షల కోట్ల డాలర్లుగా నమోదైంది. ప్రపంచంలో 3 లక్షల కోట్ల డాలర్లకు పైగా మార్కెట్ విలువ కలిగిన ఏకైక కంపెనీ ఇదే. అలాగే, అత్యంత విలువైన కంపెనీ కూడా. గడిచిన పదేళ్లలో మైక్రోసాఫ్ట్ తన షేర్‌హోల్డర్ల సంపదను 2.8 లక్షల కోట్ల డాలర్ల మేర పెంచింది. ఉదాహరణకు, నాదెళ్ల సారథ్యం చేపట్టిన సమయంలో మైక్రోసాఫ్ట్ షేర్లలో 10,000 డాలర్ల పెట్టుబడుల విలువ ప్రస్తుతం 1.13 లక్షల డాలర్లకు పెరిగింది.

కంపెనీకి మూడో సీఈఓ

మైక్రోసాఫ్ట్‌కు నాదెళ్ల మూడో సీఈఓ. 1975లో మైక్రోసాఫ్ట్‌ను ఏర్పాటు చేసిన బిల్‌గేట్స్. 1986లో కంపెనీని స్టాక్ మార్కెట్లో లిస్ట్ చేశారు. కంపెనీ వ్యవస్థాపక ఛైర్మన్, సీఈఓ అయిన బిల్‌గేట్స్. 2000 జనవరిలో సారథ్య బాధ్యతల నుంచి తప్పుకున్నారు. ఆయన స్థానంలో సీఈఓగా నియమితులైన స్టీవ్ బామర్ కంపెనీకి 14 ఏళ్లపాటు నేతృత్వం వహించారు. 2014 ఫిబ్రవరిలో కంపెనీ పగ్గాలు నాదెళ్ల చేతికొచ్చాయి. అంతకు ముందు నాదెళ్ల కంపెనీలో క్లౌడ్ అండ్ ఎంటర్‌ప్రైజ్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు.

క్లౌడ్‌తో కదం తొక్కించాడు..

సారథ్య బాధ్యతలు చేపట్టాక నాదెళ్ల కంపెనీ వ్యాపార వ్యూహంలో పలు మార్పులు తీసుకొచ్చారు. అప్పటివరకు మైక్రోసాఫ్ట్‌కు విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్ ప్రొడక్ట్ విక్రయాలు, రాయల్టీలే ప్రధాన ఆదాయ మార్గంగా ఉండేది. నాదెళ్ల తన హయాంలో విండోస్‌తో పాటు అజూర్ క్లౌడ్ కంప్యూటింగ్ ప్లాట్‌ఫామ్, కృత్రిమ మేధ (ఏఐ) సేవలపై అధిక దృష్టిసారించారు. అంతేకాదు, 2018లో సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ ప్లాట్‌ఫామ్ గిట్ హబ్, 2022లో క్యాండీక్రష్, కాల్ ఆఫ్ డ్యూటీ వంటి వీడియోగేమ్స్ అభివృద్ధి సంస్థ యాక్టివిజన్ బ్లిజార్డ్‌ను మైక్రోసాఫ్ట్‌ను కొనుగోలు చేసింది. అంతేకాదు, ఈ మధ్య కాలంలో ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన జనరేటివ్ ఏఐ అప్లికేషన్ చాట్ జీపీటీ అభివృద్ధి సంస్థ ఓపెన్ ఏఐలోనూ పెట్టుబడులు పెట్టింది. చాట్‌జీపీటీని తన ఉత్పత్తుల్లో వినియోగించుకోనున్నట్లు మైక్రోసాఫ్ట్ ప్రకటించడం గడిచిన ఏడాది కాలంలో కంపెనీ షేర్లు భారీగా పుంజుకున్నాయి.

తగ్గిన కిమ్స్ హాస్పిటల్స్ లాభం

హైదరాబాద్: కిమ్స్ హాస్పిటల్స్ డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన రూ.76.5 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలం (రూ.81.80 కోట్లు)తో పోల్చితే లాభం 6.4 శాతం క్షీణించింది. సమీక్షా కాలంలో రెవెన్యూ మాత్రం 7.1 శాతం వృద్ధి చెంది రూ.568 కోట్ల నుంచి రూ.601 కోట్లకు పెరిగింది. డిసెంబరు త్రైమాసికంలో పండగల సీజన్ కారణంగా హాస్పిటల్స్‌కు వచ్చే వారి సంఖ్య తక్కువగా ఉంటుందని, ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో తుఫాన్, తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు కూడా పనితీరుపై కొంత ప్రభావం చూపించాయని కిమ్స్ హాస్పిటల్స్ సీఎండీ బీ భాస్కర్ రావు తెలిపారు. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సర నిర్దేశిత లక్ష్యాలను కచ్చితంగా అందుకుంటామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కాగా 2024-25 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో మహారాష్ట్రలోని నాసిక్‌లో హాస్పిటల్‌ను ప్రారంభించనున్నట్లు భాస్కర్ రావు చెప్పారు.

సిటీ యూనియన్ బ్యాంక్ లాభంలో 16% వృద్ధి



హైదరాబాద్: డిసెంబరు తో ముగిసిన త్రైమాసికంలో సిటీ యూనియన్ బ్యాంక్ నికర లాభం 16 శాతం వృద్ధి చెంది రూ.253 కోట్లు గా నమోదైంది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో బ్యాంక్ లాభం రూ.218 కోట్లుగా ఉంది. త్రైమాసిక కాలంలో నిర్వహణా లాభం తగ్గినప్పటికీ మొండి పద్దుల (ఎన్‌పీఏ) కోసం చేసిన కేటాయింపులు తక్కువగా ఉండటం కలిసి వచ్చిందని బ్యాంక్ ఎండీ, సీఈఓ ఎన్ కామకోడి తెలిపారు. త్రైమాసిక కాలంలో స్థూల ఎన్‌పీఏలు 4.62 శాతం నుంచి 4.47 శాతానికి, నికర ఎన్‌పీఏలు 2.67 శాతం నుంచి 2.19 శాతానికి తగ్గినట్లు తెలిపింది. ఈ కాలంలో బ్యాంక్ డిపాజిట్లు 5 శాతం వృద్ధితో రూ.52,726 కోట్లకు చేరాయి.

విద్యా సంస్థలు అందించే అనుబంధ సేవలపై

జీఎస్టీ చెల్లించాలా?



రాంబాబు గొండాల

ఇదీ GST

మన దేశంలో ఉన్న ప్రాధాన్యత రంగాల్లో విద్యా రంగం ఒకటి. విద్యకు ఉన్న ప్రాముఖ్యత దృష్ట్యా ప్రభుత్వం ఈ రంగానికి పలు ప్రోత్సాహకాలను అందిస్తోంది. అలాగే బోధన రుసుమునకు సంబంధించి జీఎస్టీ మినహాయింపు ఇస్తోంది. అయితే కొన్ని విద్యా సంస్థలు ముఖ్యంగా ప్రైవేట్ విద్యా సంస్థలు వివిధ రకాల అనుబంధ సర్వీస్‌లకు సంబంధించి విడివిడిగా ఫీజులు వసూలు చేస్తుంటాయి. ఉదాహరణకు స్పోర్ట్స్, యూనిఫారం, మెస్, హాస్టల్, స్కూల్ బస్ ఇలా వివిధ రకాల సర్వీస్‌లకు ఫీజు వసూలు చేస్తుంటాయి. అలాగే చాలా కళాశాలల్లో క్యాంటీన్‌లు కూడా ఉంటాయి. ఇవన్నీ బోధనేతర సేవలు. మరి ఇలా వసూలు చేసే బోధనేతర మొత్తం మీద జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుందా అనే మీమాంస ఆయా విద్యా సంస్థలతో పాటు తల్లిదండ్రులకు కూడా ఉంటుంది. అలాగే ఇలాంటి సేవలు అందించటానికి విద్యా సంస్థలు బయటి సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంటాయి. దానికి గాను విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేసి ఆయా సంస్థలకు చెల్లిస్తుంటాయి. మరి సదరు బయటి సంస్థలు తాము పొందిన మొత్తం మీద జీఎస్టీ చెల్లించాలా? ఈ విషయాలు మీ కోసం.

స్థూలంగా చెప్పుకోవాలంటే ఈ సేవలు రెండు రకాలు. మొదటిది విద్యా సంస్థ తాను విద్యార్థులకు అందించే సేవలు. వీటికి గాను జీఎస్టీలో పన్ను మినహాయింపులు ఇచ్చారు. అంటే బోధన రుసుముతో పాటుగా పైన చెప్పిన బోధనేతర సేవలకు సంబంధించి వసూలు చేసే మొత్త మీద ఆయా విద్యా సంస్థలు ఎలాంటి జీఎస్టీ చెల్లించనవసరం లేదు. ఇక రెండో రకం.. విద్యా సంస్థలు తమ విద్యార్థుల కోసం బయటి వ్యక్తుల ద్వారా తీసుకునే సేవలు. ఉదాహరణకు మెస్, హాస్టల్, కాలేజీ బస్ మొదలైనవి. దీంతో పాటుగా విద్యా సంస్థలు తమ నిర్వహణ బాధ్యత అంటే క్లీనింగ్, సెక్యూరిటీ మొదలైన సేవలు బయటి వ్యక్తుల నుంచి పొందవచ్చు. వీటిలో ముఖ్యమైన సర్వీస్‌లు అంటే కాలేజీ బస్, మెస్, క్లీనింగ్, సెక్యూరిటీ, హౌస్ కీపింగ్ వంటి మొదలైన సర్వీసులు బయటి వ్యక్తులు అందజేసినప్పటికీ దాని మీద జీఎస్టీ ఎలాంటి వర్తించదు. ఇలా బయటి వ్యక్తులు అందించే సేవల మీద జీఎస్టీ మినహాయింపు పొందాలంటే సదరు విద్యా సంస్థలు ఇంటర్ లేదా అంతకంటే తక్కువ కోర్సులు అందించాలి. అంటే, ఏదేనీ ఇంజనీరింగ్ లేదా మెడికల్, మరేదైనా డిగ్రీ, పీజీ కాలేజీలకు పైన చెప్పిన ట్రాన్స్‌పోర్ట్, మెస్ వంటి సేవలు బయటి వ్యక్తులు అందిస్తుంటే.. అలాంటి సర్వీస్‌లపై జీఎస్టీ చెల్లించాలి.

మనం పైన చెప్పుకున్న సర్వీస్‌లు విద్యా సంస్థ నేరుగా విద్యార్థులకు అందించేవి లేదా విద్యా సంస్థలకు బయటి వ్యక్తులు అందించేవి. అలాకాకుండా, బయటి వ్యక్తులు నేరుగా విద్యార్థులకు సేవలు అందిస్తుంటే మాత్రం కోర్సులతో సంబంధం లేకుండా జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది. ఉదాహరణకు కొన్ని కళాశాలల్లో బయటి వారు క్యాంటీన్ నిర్వహిస్తుంటారు. అందులోని ఐటమ్స్‌కు విద్యార్థుల నుంచి డబ్బు తీసుకుంటారు. అంటే వీళ్లు విద్యా సంస్థలకు కాకుండా నేరుగా విద్యార్థులకు సేవలు అందిస్తుంటారు. కాబట్టి, దీనికి జీఎస్టీ నుంచి ఎలాంటి పన్ను మినహాయింపు ఉండదు.

జీఎస్టీ పరిభాషలో చెప్పాలంటే 'విద్యా సంస్థ' అంటే ఇంటర్మీడియట్ లేదా అంతకు తక్కువ కోర్సు అందించే స్కూల్ లేదా కాలేజీ. దీంతోపాటుగా ఇంజనీరింగ్, మెడిసిన్ లాంటి చట్ట ప్రకారం గుర్తింపు పొందిన కోర్సులు, వొకేషనల్ కోర్సులు అందించే కళాశాలలు. అంటే ఎలాంటి కోర్సులు నిర్వహించకుండా కేవలం కోచింగ్ ఇచ్చే సంస్థలు 'విద్యా సంస్థ' నిర్వచనంలోకి రావు. దీని అర్థం ఆయా కోచింగ్ సంస్థలు తాము కోచింగ్ నిమిత్తం వసూలు చేసే మొత్తం మీద జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది.

గమనిక: కేవలం అవగాహన కల్పించటం కోసం మాత్రమే ఇందులో కొన్ని ముఖ్య విషయాలను ప్రస్తావించటం జరిగింది. పూర్తి వివరాలకు సంబంధిత చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించాలి.

వైసీపీ వీరభక్తుడీ తహశీల్దార్



- ఎక్కడ ఎన్నికలుంటే అక్కడ పోస్టింగ్
- మళ్లీ పెద్దిరెడ్డి నియోజకవర్గంలోకి బదిలీ

(కడప-ఆంధ్రజ్యోతి)

ఈ తహశీల్దార్ వైసీపీకి వీరభక్తుడు. ఎక్కడ ఎన్నికల విధులు ఉంటే, అక్కడ ఆయనకు పోస్టింగ్ వేస్తారు. ఆయన పని చేసిన ప్రతిచోటా వైసీపీకి గులాంగా ఉంటారనే ఆరోపణలున్నాయి. ఆయనే అన్నమయ్య జిల్లా రాజంపేట తహశీల్దారుగా పనిచేసిన సుబ్రమణ్యంరెడ్డి. ఎన్నికలు సమీపిస్తున్న వేళ తాజాగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పుంగనూరు నియోజకవర్గంలోకి ఆయన బదిలీ కావడం రెవెన్యూ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. రెండురోజుల క్రితం రాష్ట్ర వ్యాప్తంగా తహశీల్దార్ల బదిలీలు జరిగాయి. మూడేళ్లుగా ఒకేచోట పనిచేస్తున్న వారందరినీ బదిలీ చేశారు. అందులో భాగంగా రాజంపేట తహశీల్దారు సుబ్రమణ్యంరెడ్డిని పుంగనూరుకు బదిలీ చేశారు. సుబ్రమణ్యంరెడ్డి స్వస్థలం ఉమ్మడి వైఎస్సార్ కడప జిల్లాలోని చిట్వేలి మండలం. ఈయన గతంలో చాపాడు తహశీల్దారుగా పనిచేశారు. 2019 ఎన్నికల్లో ఈయనను ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని పుంగనూరుకు బదిలీ చేశారు. ఆ తరువాత తిరుపతి లోక్‌సభ ఉపఎన్నికల సమయంలో శ్రీకాళహస్తికి బదిలీ అయ్యారు. ఆ ఎన్నికల్లో దొంగఓట్లు కుమ్మేసిన విషయం సంచలనం రేపింది. ఆ తరువాత బద్వేలు ఉపఎన్నికల సమయంలో కాశినాయన తహశీల్దారుగా సుబ్రమణ్యంరెడ్డి బదిలీ అయ్యారు. ఆ ఎన్నికలూ వన్‌సైడ్‌గానే జరిగాయి. తరువాత రాయచోటికి అక్కడినుంచి రాజంపేట తహశీల్దారుగా వచ్చారు. ఇప్పుడు తిరిగి పుంగనూరుకే బదిలీపై వచ్చారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఎన్నికలంటేనే అపహాస్యంగా మారింది. పెద్దిరెడ్డి అండ్ కో తిరుపతి ఉప ఎన్నికల్లో దాష్టీకానికి పాల్పడ్డారనే ఆరోపణలున్నాయి. వైసీపీకి వీర భక్తులుగా ఉండే రెడ్లనే ఇప్పుడు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కీలక అధికారులుగా తెచ్చుకున్నారన్న విమర్శ ఉంది. పుంగనూరు తహసీల్దారుగా సుబ్రమణ్యంరెడ్డి రావడం ఈ వాదనకు బలం చేకూర్చింది.

సర్వేల్లో జగన్‌కు 59శాతమే!

- నాకు 57శాతం.. టికెట్ నిరాకరణపై ఎమ్మెల్యే వరప్రసాద్
- తిరుపతి నుంచి ఎంపీగా పోటీ చేస్తానని ప్రకటన



గూడూరు, ఫిబ్రవరి 3: "సర్వేల్లో సీఎం జగన్‌కు 59శాతం అనుకూలంగా వచ్చింది. నాకు 57శాతం అనుకూలంగా వచ్చింది. అయినా నాకు మాత్రమే టికెట్ లేదన్నారు. ఇది బాధాకరం?" అని వైసీపీలో టికెట్ దక్కని తిరుపతి జిల్లా గూడూరు ఎమ్మెల్యే వరప్రసాదరావు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ, సర్వేల పేరుతో రాష్ట్రంలో ఎస్సీ నియోజకవర్గాలలో మాత్రమే 28మంది అభ్యర్థులను మార్చడం మంచి పద్ధతి కాదన్నారు. రానున్న ఎన్నికల్లో తిరుపతి నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తానని, స్వతంత్రంగానా, ఏ పార్టీ నుంచి అనేది త్వరలోనే చెబుతానని తెలిపారు. చిరంజీవి పార్టీ పెట్టిన సమయంలో ఐఏఎస్ వదులుకుని రాజకీయాల్లోకి వచ్చానన్నారు. వైసీపీ కష్టకాలంలో ఉన్న సమయంలో పార్టీలో చేరానని తెలిపారు. "పదేళ్లుగా క్రమశిక్షణతో, విధేయతతో కుటుంబాన్ని కూడా వదులుకుని పార్టీ కోసం పనిచేశా. సిలికా, ఇసుక వంటి అక్రమ మైనింగ్ వసూళ్లకు నేను పాల్పడలేదు" అని చెప్పారు. కాగా మంగళగిరిలో పవన్‌కల్యాణ్‌ను స్నేహపూర్వకంగానే కలిశానని, టికెట్ అడగలేదని చెప్పారు.

తిట్టించేందుకూ సలహాదారులు

- న్యాయమూర్తులతో సమంగా వారికి వేతనం
- ఇబ్బడిముబ్బడిగా అడ్వైజర్లకు ప్రజాధనం చెల్లింపు
- వారి కార్యాలయాల నిర్వహణకూ వివిధ శాఖల నిధులు
- హైకోర్టు ఉత్తర్వులను ధిక్కరించి మరీ నియామకం
- మంత్రులను మించి వీరికి ప్రత్యేక ప్రోటోకాల్: మనోహర్



అమరావతి, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): 'రాష్ట్ర కేబినెట్ మంత్రి నెలవారీ బేసిక్ పే రూ.14 వేలు. కానీ సీఎం జగన్‌కు ప్రసంగం రాసే కమ్యూనికేషన్స్ సలహాదారుని నెలవారీ వేతనం సరాసరి రూ.2 లక్షలు. ప్రజాధనంతో నిర్వహించే బహిరంగ సభల్లో ప్రతిపక్షాలను తిట్టించడమే వీరి పనిగా పెట్టుకున్నారు. వీరి వేతనం హైకోర్టు న్యాయమూర్తుల నెలవారీ వేతనంతో దాదాపు సమానం' అని జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. శనివారం మంగళగిరి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'కేబినెట్ హోదా కల్పించి, ఆయనిచ్చే సలహాలు అద్భుతంగా ఉన్నాయంటూ ప్రత్యేకంగా జీవో జారీ చేసి మరీ వేతనం పెంచడం వైసీపీ ప్రభుత్వ పని తీరు ఏ విధంగా ఉందో వెల్లడిస్తోంది. ఆ జీవోలో వేతనం పెంపు గత తేదీ నుంచి వర్తిస్తుందంటూ చెప్పి రూ.26 లక్షలు చెల్లించారు. కార్యాలయ నిర్వహణ, కంప్యూటర్లు, సిబ్బంది జీతభత్యాలు ఇతర అలవెన్సులు వేతనానికి అదనం. ప్రజాధనం నుంచి ఇబ్బడిముబ్బడిగా సలహాదారులకు వెచ్చించిన ప్రభుత్వం ఏ పద్దు, ఖాతా కింద వాటిని చెల్లించిందో బయటపెట్టాలి. ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తోన్న సలహాదారుని తాడేపల్లి ప్రాంతంలోని కార్యాలయం ఎంత భారీగా ఉంటుందో విలేకరులకి తెలుసు. దాని నిర్వహణకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నిధులు వెచ్చించడం నిజం కాదా? మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నిధులను సలహాదారుల కోసం వాడుతున్నది నిజం కాదా? దీనిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి. సలహాదారుల వేతనాలు, ఇబ్బడిముబ్బడి ఖర్చులపై పూర్తి వివరాలతో జనసేన పార్టీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే.. ఫ్యాక్ట్ చెక్ పేరుతో దానిని ఖండించేలా సాక్షి పత్రిక అసత్య వార్తలు ఎందుకు ప్రచురిస్తోంది? పైగా సాక్షి పత్రిలో ఈ ఏడాది సలహాదారుల కోసం రూ.29.61 కోట్లు కేటాయించినట్లు రాస్తే, వైసీపీ అధికారిక సోషల్ మీడియాలో మాత్రం ఐదేళ్లలో రూ.40 కోట్లు ఖర్చు చేసినట్లు చెబుతున్నారు. ఫ్యాక్ట్ చెక్ ఎవరు చేసుకోవాలో ప్రజలే అర్థం చేసుకోవాలి. గతంలో జస్టిస్ పీకే మిశ్రా, సోమయాజుల ధర్మాసనం సలహాదారు వ్యవస్థ ప్రమాదకరంగా మారుతుందని వ్యాఖ్యానించింది. ఈ కేసులో ప్రభుత్వాన్ని లిఖితపూర్వకంగా సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. అప్పట్లో ప్రభుత్వం అఫిడవిట్ ద్వారా కోర్టుకు లిఖితపూర్వకంగా సమాధానం ఇస్తూ... 'ప్రభుత్వ సలహాదారులను ఇష్టానుసారం నియమించేది లేదు. పాలసీ తీసుకువస్తాం. కేవలం మంత్రులకు విలువైన సలహాలు అందించేందుకు మాత్రమే అవసరాల మేరకు సలహాదారులను నియమిస్తాం' అని కోర్టుకు తెలిపింది. కోర్టుకు చెప్పిన దానితో సంబంధం లేకుండా గత నెలలో ఒక సలహాదారుడిని ప్రభుత్వం నియమించింది. ఇది కచ్చితంగా కోర్టు ధిక్కరణ కిందకే వస్తుంది. వైసీపీ ప్రభుత్వంలో మంత్రుల ప్రోటోకాల్ కంటే, సలహాదారులకు ప్రత్యేక ప్రోటోకాల్ ఉంటోంది. ప్రభుత్వం ఇప్పటికైనా సూటిగా దీనిపై ప్రజలకు సమాధానం చెబుతుందని ఆశిస్తున్నాం' అని మనోహర్ అన్నారు.

నాకొద్దీ రాజకీయాలు!

ఎన్నికల బరిలో నిలబడను.. విలువ లేనిచోట ఉండలేను: వేమిరెడ్డి



అమరావతి/నెల్లూరు, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): విలువలేని రాజకీయాలు తనకొద్దంటూ రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి నిర్ణయించారని సమాచారం. నెల్లూరు సిటీ సమన్వయకర్తగా నెల్లూరు డిప్యూటీ మేయర్ ఎండీ ఖలీల్ అహ్మద్‌ను నియమిస్తూ సీఎం జగన్ తీసుకున్న నిర్ణయంతో ఆయన తీవ్ర మనస్తాపానికి గురయ్యారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. నెల్లూరు లోక్‌సభ సభ్యునిగా బరిలోకి దిగాలని కోరుతున్న జగన్.. తనను సంప్రదించకుండా, మాట మాత్రమైనా చెప్పకుండా నెల్లూరు సిటీ సమన్వయకర్తగా ఖలీల్‌ను నియమించడంపై వేమిరెడ్డి అసంతృప్తిని వ్యక్తం చేశారని వెల్లడించాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు... శనివారం తన కార్యాలయ సిబ్బందితో ప్రభాకరరెడ్డి సమావేశమయ్యారు. విలువ లేనిచోట ఇమడలేనని, నెల్లూరు లోక్‌సభ బరిలో తాను నిలబడటం లేదని చెప్పినట్లుగా తెలిసింది. తన భార్య ప్రశాంతిని నెల్లూరు సిటీ స్థానానికి పోటీ చేయిస్తానంటూ తానేనాడూ జగన్ ముందు ప్రతిపాదన ఉంచలేదని, సీఎం కార్యాలయమే నెల్లూరు సిటీకి ప్రశాంతి పేరు ప్రతిపాదించిందని వెల్లడించారు. సమన్వయకర్తగా నియమితుడైన ఖలీల్‌ను కలిసేందుకు కూడా వేమిరెడ్డి సుముఖత చూపలేదు. ఖలీల్ కలుస్తామంటున్నారని ఆయన వ్యక్తిగత సహాయకుడు ఫోన్‌లో కోరగా... తానెవరినీ కలువదలచుకోలేదంటూ ఫోన్ పెట్టేశారు. శనివారం తన కుటుంబంతో కలసి వేమిరెడ్డి ఢిల్లీకి వెళ్లిపోయారు. కొంతకాలంగా నెల్లూరు జిల్లాపై జగన్‌కు స్పష్టత రావడం లేదు. నెల్లూరు సిటీ ఎమ్మెల్యేగా అనిల్‌కుమార్ యాదవ్‌ను కొనసాగించడంపై మీనమేషాలు లెక్కించారు. దీనిపై వేమిరెడ్డిని జగన్ ఒప్పించారని ప్రచారం జరిగింది. ఇప్పుడు అనిల్‌ను నరసారావుపేట లోక్‌సభకు ప్రకటించారు. ఆ వెంటనే ఖలీల్‌ను నెల్లూరు సిటీ సమన్వయకర్తగా ప్రకటించారు. తనకు తెలియకుండా జరుగుతున్న ఈ పరిణామాలపై వేమిరెడ్డి కినుక వహించారు. ఆయన తీసుకున్న నిర్ణయం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

మాట మాత్రం చెప్పలేదని కినుక

నెల్లూరు జిల్లాలో క్వార్ట్జ్ తవ్వకాల వ్యవహారంలో వైపీఆర్ విన్నపాన్ని వైసీపీ అధిష్ఠానం పట్టించుకోలేదు. మనస్తాపానికి గురైన ఆయన కొంతకాలం పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. ప్రచారానికి ఫుల్‌స్టాప్ పెట్టారు. దీంతో జగన్ ఆయన్ను పిలిపించుకొని బుజ్జగించి పోటీకి ఒప్పించారు. ఇప్పుడు మళ్లీ సిటీ ఇన్‌చార్జి విషయంలో వీపీఆర్ మనస్తాపానికి గురైనట్లు సమాచారం. ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్‌ను నరసారావుపేట ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన క్రమంలో నెల్లూరు సిటీకి పలువురి పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. ఇందులో వీపీఆర్ సతీమణి ప్రశాంతి రెడ్డి పేరు కూడా ఉంది. అయితే ఎవరూ ఊహించని విధంగా అనిల్ వర్గానికి చెందిన కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఎం.డి. ఖలీల్ పేరు ప్రకటించారు. తనకు మాటమాత్రంగా చెప్పకుండా ఇన్‌చార్జిని ప్రకటించడంతో వీపీఆర్ మనస్తాపానికి గురైనట్లు తెలిసింది. దీనికి తోడు కందుకూరు టికెట్ ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డికే ఇవ్వాలని ఆయన గట్టిగా కోరినా వైసీపీ అధినేత పక్కన పెట్టారు. ఈ కారణాలన్నీ వీపీఆర్‌ని కలతకు గురిచేసినట్లు చెబుతున్నారు. శనివారం నెల్లూరుకు వచ్చిన వేమిరెడ్డి.. తనను కలిసిన కేడర్‌తో ముభావంగా మాట్లాడారని, ఎన్నికల ప్రస్తావన తీసుకొచ్చినా తరువాత మాట్లాడుకుందాం అంటూ దాటవేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

జగన్ రాకముందే.. జనం జంప్!

(మొదటి పేజీ తరువాయి)

ప్రైవేటు కాలేజీలు, పాఠశాలల బస్సులనూ వదలకుండా వాడిన వైనం.. మూడు ఉమ్మడి జిల్లాల నుంచి లక్షల్లో జనాన్ని తరలించాలని వైసీపీ అధిష్ఠానం ఆదేశం.. ఒక్కో బస్సుకు రూ.10 వేల నగదు పంపిణీతో శ్రేణుల సమీకరణకు సన్నద్ధం. కట్ చేస్తే ఒక్కో నియోజకవర్గం నుంచి కనీసం 2 వేల మంది కార్యకర్తలు కూడా రాని 'సిద్ధం' సభ చూసి ప్రభుత్వ పెద్దలు ఉసూరుమంటున్నారు. వచ్చినవారు కూడా సీఎం రాకముందే తిరుగుముఖం పట్టారు. ఆయన ప్రసంగం మొదలుపెట్టగానే పుంజాలు తెంచుకున్నట్లుగా పరుగులు పెట్టారు. శనివారం మిట్టమధ్యాహ్నం మండుటెండకు.. వచ్చిన జనం నీరసించిపోయారు. మధ్యాహ్నం 3.30 గంటలకు జగన్ సభకు వచ్చి ప్రసంగిస్తారని మొదట ప్రకటించారు. దీంతో దూర ప్రాంతాల నుంచి వెళ్లిన వారితోపాటు ఏలూరు, దెందులూరు, పరిసర ప్రాంతాల నుంచి వెళ్లిన కేడర్ సభ వద్ద పడిగాపులు పడింది. కూర్చునేందుకు వీఐపీలకు మినహా కుర్చీలు లేకపోవడం, నిలువ నీడలేని ప్రాంతంలో సభ ఏర్పాటు, సభకు కొన్ని కి.మీ.ల పరిధిలో చెట్టు అనేదే లేకుండా నరికేయడంతో జనం విలవిలలాడారు. కేడర్ అసహనానికి లోనయ్యారు. ఎండ తీవ్రత భరించక ఏలూరు, దెందులూరు తదితర ప్రాంతాల నుంచి వెళ్లిన వైసీపీ కార్యకర్తలు ఇంటి ముఖం పట్టారు. పోలీసులు, నాయకులు వారిని అడ్డుకున్నారు. తాము వెళ్లిపోవడం లేదని, మళ్లీ వస్తామని నమ్మబలికి.. వెళ్లిపోయారు. సీఎం రాక కొద్దిగా ఆలస్యమైంది. ఆయన వేదికపైకి చేరుకునే సరికి సరిగ్గా 3.50 గంటలైంది. కానీ వెంటనే ప్రసంగం మొదలుపెట్టలేదు. వేదికకు ఎదురుగా ఏర్పాటుచేసిన వాక్‌వేపై నడుస్తూ, అందరికీ అభివాదం చేస్తూ దాదాపు 20 నిమిషాలు తిరిగారు. ఓపిక నశించిన జనం ఒక్కొక్కరుగా వెనుదిరగడం మొదలుపెట్టారు. 'నా అక్కచెల్లెమ్మలు' అని జగన్ ప్రసంగం ప్రారంభించగానే తలో దిక్కుకు వేగంగా కదిలారు. ప్రసంగం మొదలై అరగంట కాకముందే సగం సభ ఖాళీ అయిపోయింది. ప్రసంగంలో యథాప్రకారం చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ను తిట్టడమే తప్ప కొత్తదనం లేదు. సభ నుంచి పోతున్నవారిని ఆపేందుకు అధికారులు, పోలీసులు పెద్దగా ప్రయత్నించలేదు. ప్రవేశ మార్గం గుండా బయటకు వెళ్లనివ్వకపోవడంతో.. వైసీపీ కార్యకర్తలు గ్యాలరీల మధ్య ఏర్పాటుచేసిన ఇనుప బారికేడ్లను దాటుకుంటూ బయటకు వెళ్లారు. బస్సుల వద్దకు వెళ్తే అడ్డుకుంటారని తెలిసి పక్కనే ఉన్న పంట కాలువలోకి దిగి నీళ్లలోనే నడుచుకుంటూ వెళ్లిపోయారు.

4 వాయిదాలు పడ్డా!

ఉమ్మడి గోదావరి జిల్లాలతో పాటు కృష్ణా జిల్లా నుంచి పార్టీ శ్రేణులతో ఏర్పాటుచేసిన 'సిద్ధం' సభకు ఆది నుంచి ఆటంకాలే. జనసమీకరణ జరగదన్న అనుమానంతో నాలుగుసార్లు వాయిదాపడింది. తొలుత జనవరి 27న నిర్ణయించిన సభను 30కి.. తర్వాత ఫిబ్రవరి 1కి మార్చినట్లుగా స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల నాని ప్రకటించారు. చివరగా ఫిబ్రవరి 3న సభ కచ్చితంగా జరుగుతుందన్నారు. ఇన్నిసార్లు ఎందుకు సభను వాయిదా వేయాల్సి వచ్చిందో జనానికి అర్థం కాలేదు. అయితే ఇటీవలే భీమిలి సభకు గోదావరి జిల్లాల నుంచి కేడర్‌ను తరలించారు. మళ్లీ కొద్ది రోజులకే ఏలూరు సభకు తరలించాలంటే ఎవరూ రారనే నాలుగుసార్లు వాయిదావేశారు. ఇన్ని వాయిదాలు పడినా చివరకు జనసమీకరణలో నేతలు సఫలం కాలేదని వైసీపీ పెద్దలు ఆగ్రహంతో ఉన్నారు.

నాకు ఓటేయకపోతేనా!

సీఎం జగన్ తన ప్రసంగంలో ఓటర్లను గట్టిగానే బెదిరించారు. తనకు ఓటేయకపోతే అన్ని సంక్షేమ పథకాలు రద్దయిపోతాయన్నారు. పథకాల లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ వంద ఇళ్లకు వెళ్లి ఓట్లేయించాలన్నారు. ఈ ప్రసంగంలో ఒకింత భయంతో కూడిన హెచ్చరికలు వినిపించడంతో నాయకులు, కార్యకర్తలు విస్తుపోయారు.

నేను సీఎం కాకపోతే..!

పెన్షన్లు సహా ఏ పథకాలూ అందవు.. దెందులూరు 'సిద్ధం' సభలో జగన్

ఏలూరు, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): తాను మళ్లీ సీఎం కాకపోతే పెన్షన్లు సహా ఇతర పథకాలు ఏవీ అందవని సీఎం జగన్ అన్నారు. తనకు ఓటేయకుంటే సంక్షేమ పథకాలు వద్దనుకున్నట్లేనని చెప్పారు. పథకాల లబ్ధిపొందిన ప్రతి ఒక్కరూ తనకు స్టార్ క్యాంపెయినర్‌గా పనిచేయాలని కోరారు. శనివారం ఏలూరులోని మల్కాపురం గ్రామ పరిధిలో జరిగిన 'సిద్ధం' ఎన్నికల సభలో ప్రసంగించారు. 'ఎన్నికలకు మరో 60 రోజులే మిగిలున్నాయి. నాకు ఓటేయకపోవడం అంటే సంక్షేమ పథకాలు వద్దనుకున్నట్లే. పెన్షన్ ఇంటికి రావాలంటే నేను సీఎంగా ఉండాలి. భవిష్యత్తులో పెన్షన్లు పెరగాలంటే ఈ ప్రభుత్వమే రావాలి. నేను ఏర్పాటు చేసిన 56 కార్పొరేషన్లు ఉండవు. పథకాల లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ నా స్టార్ క్యాంపెయినర్‌గా పనిచేయండి. నా మాటగా ప్రతి ఒక్కరూ ఓ వంద మంది ఇళ్లకు వెళ్లి నాకు ఓట్లేయించండి. ప్రతి ఒక్కరినీ మరో మెట్టెక్కిస్తా. మీ ఇంటికేం చేశానో? సామాజిక వర్గానికి ఏం చేశానో? చెప్పండి. 57 నెలల్లో 124 సార్లు బటన్లు నొక్కాను. నా కోసం రెండు సార్లు మీరు నొక్కండి. ఒకటి అసెంబ్లీకి, రెండోది పార్లమెంటు కోసం' అని సీఎం జగన్ అన్నారు. 'సామాజిక న్యాయానికి మన ప్రభుత్వమే కేరాఫ్ అడ్రస్ అని చెప్పడానికి గర్వపడతాను. సంక్షేమ పథకాలు రావాలంటే నేనే సీఎంగా ఉండాలి. అందుకే నా టార్గెట్ 175కి 175 మంది ఎమ్మెల్యేలు, 25కి 25 మంది ఎంపీలు గెలవాలి. నాకు మోసాలు చేసే అలవాటు లేదు. అబద్ధాలు చెప్పే, జిత్తులు చేసే అలవాటు కూడా లేదు. రా.. కదలిరా అంటూ చంద్రబాబు దత్తపుత్రుడ్ని, వాళ్ల వదినమ్మను, వైఎస్సార్ పేరును చార్జిషీటులో చేర్చిన పార్టీని పిలుస్తున్నారు. ఆ సైన్యాన్ని, వందల బాణాల్ని తట్టుకునే శక్తిలా మీరు అండగా ఉండాలి. కృష్ణుడి పాత్రలో మీరందరూ నన్ను నడిపిస్తే, నేను అర్జునుడిలా యుద్ధం చేస్తా. నా పైకి ఈ చంద్రబాబు సైకిల్ తొక్కడానికి ఇద్దరినీ, తోయడానికి ఇద్దరినీ తోడు తెచ్చుకుంటున్నారు' అని జగన్ అన్నారు.



జగన్ ప్రసంగిస్తుండగానే కాల్వలు, తుప్పలు దాటి వెళ్లిపోతున్న జనం

సీఎం సభ నుంచి తిరిగి వెళ్తూ ఒకరి మృతి

జగన్ సభకు వచ్చి తిరిగి వెళ్తుండగా ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మరణించాడు. దెందులూరు హైవేవద్ద లారీ ఢీకొనడంతో పశ్చిమగోదావరి జిల్లా ఎ.గోపవరం గ్రామానికి చెందిన పెదపాటి వెంకటేశ్వరరావు(60) మృతి చెందాడు. సమీపంలోని ఆశ్రం ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్టు వైద్యులునిర్ధారించారు.



కాకినాడలో జరిగిన టీడీపీ మాల సామాజిక సాధికార సభలో మాట్లాడుతున్న మహాసేన రాజేశ్

జగన్ మావయ్యను తొక్కిపెట్టి నార తీయాలి

- ఈసారి మాలల ఓట్లు టీడీపీకే
- కాకినాడ మాల సామాజిక సాధికార సభలో మహాసేన రాజేశ్ వ్యాఖ్యలు
- బాబు రుణం తీర్చుకోవాలని పిలుపు

కాకినాడ సిటీ, ఫిబ్రవరి 3: "దళితులకు మేనమావనని చెప్పి ఓట్లు వేయించుకుని ముఖ్యమంత్రి అయ్యాక మాలలను అణగదొక్కిన జగన్ మావయ్యను రాబోయే ఎన్నికల్లో తొక్కి పెట్టి నార తీయాలి" అని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మహాసేన రాజేశ్ పిలుపునిచ్చారు. కాకినాడలో శనివారం ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా టీడీపీ మాల సామాజిక సాధికారసభ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేశ్ మాట్లాడుతూ.. కాకినాడలో దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని చంపి శవాన్ని డోర్ డెలివరీ చేసిన వ్యక్తి భుజంమీద చేయివేసి జగన్ పదవులు ఇచ్చారని విమర్శించారు. పైగా రాజేశ్‌ను తొక్కేయాలని ప్రత్తిపాడుకు ఇన్‌చార్జిగా పంపించాలని చూశారని, అన్నింటికీ తెగించిన రాజేశ్ రక్తంలో దమ్ము, ధైర్యం ఉందన్నారు. జగన్ మాలోళ్లతో పెట్టుకుంటున్నారని, మాలలు అన్నింటికీ తెగించిఉన్నారని హెచ్చరించారు. 55లక్షల మాలల ఓట్లలో టీడీపీకి 20 శాతం అంటే 10 లక్షల ఓట్లు పడతాయని, అవి 40శాతం, 60శాతం, 80శాతానికి చేరాయంటే జగన్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో చుక్కలు కనిపిస్తాయన్నారు. గతంలో మాలలు 80 శాతం ఓట్లు జగన్ పార్టీకే గుద్దారని, రాబోయే ఎన్నికల్లో రివర్స్ గుద్దుడు మొదలవుతుందని హెచ్చరించారు. "భవిష్యత్తులో మనకి, మన పిల్లలకి గౌరవం ఉండాలి. అది చంద్రబాబు హయంలోనే సాకారమైంది" అని అన్నారు. ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టులో ఉందని, వైసీపీ వచ్చాక వర్గీకరణ గుండుసున్నా అయిందని దుయ్యబట్టారు. జగన్ వచ్చాక 27 ఎస్సీ పథకాలు రద్దు చేశారని, చంద్రబాబు ఇన్నోవా కార్లు ఇస్తే, జగన్ మావయ్య బియ్యం వ్యాన్‌లు ఇచ్చారని ఎద్దేవా చేశారు. "ఎవరికైనా దమ్ముంటే, పినిపే విశ్వరూప్ కావచ్చు.. మేరుగ నాగార్జున కావచ్చు ఎస్సీలకు ఏవరేం చేశారో నేరుగా రచ్చకు రావాలి. చంద్రబాబు వల్ల మాలలకు మేలు జరుగుతుంది. జగన్‌రెడ్డి వల్ల నాశనం జరిగింది. వైసీపీకి కొమ్ము కాస్తే మాలలను టిష్యూ పేపర్‌లా వాడుకుని వదలేస్తారు. మాలలకు ఎంతో మేలు చేసిన చంద్రబాబుకు, లోకేశ్‌కు, టీడీపీకి రుణపడి ఉండాలి" అని పిలుపునిచ్చారు. మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ.. ఈ రాష్ట్రంలో రాజ్యాంగానికి విఘాతం కలిగించేలా పాలకులు వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దళితులకు టీడీపీ ఎన్నో ఉన్నత పదవులు ఇచ్చిందన్నారు.

మెజారిటీ సీట్లపై ఇంకా ఉత్కంఠ

- ఉమ్మడి అనంత జిల్లాలో టీడీపీ కసరత్తు
- ఐదు స్థానాలకు అభ్యర్థులు ఖరారు

(అమరావతి-ఆంధ్రజ్యోతి): రాయలసీమలో టీడీపీకి కంచుకోటలాంటి ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆ పార్టీ అభ్యర్థుల ఎంపికపై ఉత్కంఠ కొనసాగుతోంది. మెజారిటీ సీట్లలో అభ్యర్థులపై ఇంకా స్పష్టత రాలేదు. అధినాయకత్వం చేస్తున్న కసరత్తు ముగింపునకు రాకపోవడమే దీనికి కారణమని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో మొత్తం 14 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా, వాటిలో ఐదు స్థానాలకు మాత్రం అభ్యర్థులు ఖరారయ్యారు. హిందూపురం, ఉరవకొండల్లో సిటింగ్ ఎమ్మెల్యేలు నందమూరి బాలకృష్ణ, పయ్యావుల కేశవ్ మరోసారి పోటీ చేయనున్నారు. తాడిపత్రిలో పార్టీ సీనియర్ నేత జేసీ ప్రభాకర్‌రెడ్డి తనయుడు అస్మిత్‌రెడ్డిని ఖరారు చేశారు. రాప్తాడులో మాజీ మంత్రి పరిటాల సునీతను తిరిగి నిలపాలని నిశ్చయించారు. కదిరిలో మాజీఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌ను ఖరారు చేశారు. ఆయనకు ఏదైనా ఇబ్బంది వస్తే ఆయన సతీమణి పోటీ చేసే అవకాశం ఉంది.

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఖరారైన టీడీపీ అభ్యర్థులు వీరే..

నియోజకవర్గం	అభ్యర్థి
హిందూపురం	నందమూరి బాలకృష్ణ
తాడిపత్రి	జేసీ అస్మిత్ రెడ్డి
రాప్తాడు	పరిటాల సునీత
ఉరవకొండ	పయ్యావుల కేశవ్
కదిరి	కందికుంట వెంకట ప్రసాద్ కుటుంబం

పరిశీలనలో ఎవరెవరి పేర్లు..?

అనంతపురంలో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి బలమైన నాయకుడైనా వివాదాల్లో చిక్కుకొన్నారు. దీంతో అక్కడ ప్రత్యామ్నాయంగా పంచాయతీరాజ్ చాంబర్ ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి ప్రసాద్, మైనారిటీ నేతలు జకీవుల్లా, గౌస్‌మొయినుద్దీన్ పేర్లు పరిశీలనలో ఉన్నాయి. ఇక్కడ అనేక కోణాల్లో పరిశీలన జరుగుతోంది. రాయదుర్గం ఇన్‌చార్జిగా మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు ఉండగా, ఆయన పేరును పార్టీ అధిష్ఠానం ఎంపీ పదవికి పరిశీలిస్తోంది. ఆయన మాత్రం ఎమ్మెల్యేగానే పోటీ చేయాలని గట్టి ప్రయత్నాల్లో ఉన్నారు. ఆయన కానిపక్షంలో జడ్పీ మాజీ చైర్మన్ పూల నాగరాజు, పోలీస్ ఇన్‌స్పెక్టర్ శేఖర్‌లో ఒకరికి అవకాశం దక్కవచ్చంటున్నారు. గుంతకల్లులో ప్రొఫెసర్ శ్రీకాంత్, వెంకట శివుడు యాదవ్, పత్తి హిమబిందు పేర్లు పరిశీలనలో ఉన్నాయి. బీసీ సామాజిక వర్గానికి చెందిన పొరుగు జిల్లా ప్రముఖుడొకరు కూడా పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. కల్యాణదుర్గంలో ఇద్దరు అభ్యర్థుల మధ్య గట్టిపోటీ నెలకొంది. గత ఎన్నికల్లో పోటీ చేసిన ఉమామహేశ్వర నాయుడు, మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి కోడలు ఉన్నం వరలక్ష్మి పేర్లు పరిశీలనలో ఉన్నాయి. సింగనమల నియోజకవర్గంలో నిర్ణయం పార్టీ అధినాయకత్వానికి సవాల్‌గా మారింది. పోయినసారి పోటీచేసిన బండారు శ్రావణికి సర్వేల్లో మొగ్గు వస్తున్నా, ఆమెను పార్టీ ముఖ్యులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ప్రత్యామ్నాయంగా కంబగిరి రాములు, ఆయన కోడలు స్నిగ్ధ పేర్లను పార్టీ నాయకత్వం పరిశీలిస్తోంది.

హిందూపురంలో తీవ్ర పోటీ..

హిందూపురం లోక్‌సభ స్థానం పరిధిలోని సీట్లలో కూడా టీడీపీ టికెట్లకోసం పోటీ తీవ్రంగా ఉంది. ధర్మవరం సీటు ఎవరికి దక్కుతుందన్నది ఉత్కంఠను రేకెత్తిస్తోంది. ప్రస్తుతం నియోజకవర్గ ఇన్‌చార్జిగా పరిటాల శ్రీరామ్ ఉన్నారు. కానీ, ఒక కుటుంబానికి ఒకే టికెట్టు విధానం ఆయనకు అడ్డుగోడగా మారింది. ఆయన తల్లి సునీతకు రాప్తాడు టికెట్ ఇవ్వాలని పార్టీ నాయకత్వం నిర్ణయించింది. రాప్తాడులో ఆమె అయితేనే విజయావకాశాలున్నాయని పార్టీ నాయకత్వం భావిస్తోంది. దీని వల్ల శ్రీరామ్‌కు అవకాశం రాకపోతే మాజీ ఎమ్మెల్యే వరదాపురం సూరి(గోనుగుంట్ల సూర్యనారాయణ)కు టికెట్టు దక్కవచ్చని అంటున్నారు. గత ఎన్నికల్లో టీడీపీ ఓడిపోగానే బీజేపీలోకి వెళ్లిన సూరి అక్కడ ఉండే టీడీపీ టికెట్టు కోసం ప్రయత్నం చేసుకొంటున్నారు. రిజర్వుడు నియోజకవర్గం మడకశిరలో మాజీ ఎమ్మెల్యే ఈరన్న కుమారుడు సునీల్ వైపు కొంత మొగ్గు ఉంది. కానీ, యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు భూతన్న, పార్టీ నేత సుధీర్ కూడా గట్టి పోటీ ఇస్తున్నారు. పెనుగొండ నియోజకవర్గంలోనూ పోటీ బలంగా ఉంది. ఇక్కడ మహిళా నేత సవిత వైపు పార్టీ నాయకత్వం మొగ్గు ఉంది. కానీ, ఆమె వ్యతిరేక వర్గం శివబాల అనే మరో మహిళా నాయకురాలి పేరు తెర మీదకు తెచ్చింది. ఈ నియోజకవర్గానికి సుదీర్ఘకాలం ప్రాతినిధ్యం వహించిన బీకే పార్థసారథి ఈసారి ఎంపీగా పోటీచేయనున్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఈసారి పోటీచేసే అవకాశం లేదని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఆయన కుటుంబం నుంచి కోడలు సింధూర పేరును పార్టీ నాయకత్వం పరిశీలనలోకి తీసుకొంది. అదే సమయంలో బీసీ సామాజిక వర్గం నుంచి గట్టి అభ్యర్థి ఎవరైనా దొరుకుతారా అని అన్వేషిస్తున్నారు. జనసేన పార్టీ నేతలు ఈ జిల్లాలో అనంతపురం, ధర్మవరం సీట్లను ఆశిస్తున్నారు. అవి వారికి దక్కేదీలేనిదీ చర్చల్లో తేలనుంది. హిందూపురం ఎంపీగా బీకే పార్థసారథి పేరు ఖరారైనట్లు సమాచారం. అనంతపురం ఎంపీగా కాల్వ శ్రీనివాసులు వైపు నాయకత్వం మొగ్గుచూపుతోంది. కానీ, ఆయన అంత ఆసక్తిగా లేరు. ప్రత్యామ్నాయంగా పూల నాగరాజు, కంబూరి నాగరాజు, శ్రీకాంత్ పేర్లు వినిపిస్తున్నాయి. ఒక ఉన్నతాధికారి పేరు కూడా పరిశీలనలో ఉన్నట్లు సమాచారం.

కావలికి 'కావ్య' కృష్ణారెడ్డి.. తిరువూరుకు కొలికపూడి!

నెల్లూరు జిల్లా కావలికి కావ్య కృష్ణారెడ్డి, ఎన్టీఆర్ జిల్లా తిరువూరుకు కొలికపూడి శ్రీనివాసరావు పేర్లను టీడీపీ అధిష్ఠానం పరిశీలిస్తోంది. వీరి అభ్యర్థిత్వాలపై పార్టీ నాయకత్వం మొగ్గుతో ఉన్నట్లు టీడీపీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కావలికి ప్రస్తుతం సుబ్బానాయుడు ఇన్‌చార్జిగా ఉన్నారు. ఆ స్థానంలో పారిశ్రామికవేత్త కావ్య కృష్ణారెడ్డి పేరు ఖరారైనట్లు ఆ వర్గాలు తెలిపాయి. అక్కడ టికెట్టు ఆశిస్తున్న సుబ్బానాయుడు, పసుపులేటి సుధాకర్‌తో పార్టీ నేతలు సంప్రదింపులు జరిపి అధినాయకత్వం ఆలోచనను వివరించారు. రిజర్వుడు స్థానం తిరువూరుకు ప్రస్తుతం శ్యావల దేవదత్ ఇన్‌చార్జిగా ఉన్నారు. అమరావతి ఉద్యమంతో వెలుగులోకి వచ్చిన కొలికపూడి శ్రీనివాసరావు ఇటీవలే టీడీపీలో చేరారు. ఆయన గతంలో స్టడీ సర్కిల్‌లో అధ్యాపకునిగా పనిచేశారు. ఆయన సతీమణి షెడ్యూల్ తెగలకు చెందినవారు. టీడీపీ అధినాయకత్వం నిర్వహించిన సర్వేల్లో దేవదత్‌తో పోలిస్తే కొలికపూడికి ఎక్కువ మొగ్గు వ్యక్తమైనట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

రేపటి నుంచి జనంలోకి షర్మిల



- వరుసగా రచ్చబండలు, సభలు
- మడకశిర నుంచి శ్రీకారం

అమరావతి, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై రాజకీయ పోరాటం పెంచేందుకు ఆయన చెల్లెలు, పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల జనంలోకి వెళ్లాలని నిర్ణయించారు. సోమవారం నుంచి రచ్చబండలు, బహిరంగ సభల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేశారు. మొదటగా సోమవారం (5న) సాయంత్రం ఐదుగంటలకు ఉమ్మడి అనంతపురం జిల్లా మడకశిరలో బహిరంగ సభ జరుగుతుంది. మర్నాటి ఉదయం 10 గంటలకు శింగనమల అసెంబ్లీ స్థానం పరిధిలోని బండ్లపల్లిలో రచ్చబండ కార్యక్రమం చేపడతారు. సాయంత్రం ఐదు గంటలకు నంద్యాలలో బహిరంగ సభ ఉంటుంది. ఏడోతేదీన ఉదయం పది గంటలకు దర్శి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో రచ్చబండలో పాల్గొంటారు. సాయంత్రం ఐదు గంటలకు బాపట్లలో బహిరంగ సభ జరుగుతుంది. 8వ తేదీన ఉదయం తెనాలి అసెంబ్లీ పరిధిలో రచ్చబండ, సాయంత్రం జంగారెడ్డిగూడెంలో బహిరంగ సభ.. 9న ఉదయం పది గంటలకు కొవ్వూరు అసెంబ్లీ పరిధిలో రచ్చబండ, సాయంత్రం ఐదు గంటలకు తునిలో బహిరంగ సభ.. పదో తేదీ ఉదయం పది గంటలకు నర్సీపట్నంలో రచ్చబండ, సాయంత్రం ఐదు గంటలకు పాడేరు బహిరంగ సభలో షర్మిల పాల్గొంటారు.

ఇది పశు ప్రవర్తన

(మొదటి పేజీ తరువాయి)

మద్దతుగా నిలుస్తామని రాహుల్ స్పష్టం చేశారు. షర్మిలకు ప్రజల నుంచి భారీ మద్దతు లభిస్తుండటంతో ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని శక్తులు వణికిపోతున్నాయని వేణుగోపాల్ పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ రోజురోజుకూ బలం పుంజుకుంటోందని చెప్పారు. షర్మిల ప్రతిష్ఠను, వైఎస్ రాజశేఖర రెడ్డి వారసత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నాలను ఆయన తీవ్రంగా ఖండించారు. కాగా, "ఓటమిని ఎదుర్కోలేని పిరికివాళ్లే క్రూరత్వాన్ని ఆశ్రయిస్తారు" అని తన అన్న, ముఖ్యమంత్రి, వైఎస్ జగన్‌ను ఉద్దేశించి ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పరోక్ష వ్యాఖ్యలు చేశారు. గత కొన్ని రోజులుగా షర్మిలపై సోషల్ మీడియాలో వైసీపీకి చెందిన కొందరు కార్యకర్తలు అనుచిత పోస్టులు పెడుతున్న విషయం తెలిసిందే. దీనిపై ఆమె నేరుగా స్పందించకుండా ఎక్స్(ట్విట్టర్) వేదికగా నిప్పులు చెరిగారు. "ఓటమిని ఎదుర్కొనలేనివారు క్రూరత్వాన్ని ఆశ్రయించడంతో పాటు దుర్మార్గంగా కూడా ఉంటారు" అని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి. ఇదిలావుంటే, ఏపీకి ప్రత్యేక హోదా డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని ఏపీ భవన్‌లో షర్మిల నిరసన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో.. రాష్ట్ర ప్రజలు చూపుతున్న మద్దతు, ఆప్యాయతలే తనకు బలమని పేర్కొన్నారు. "మాకు మద్దతు పలికిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు" అని షర్మిల పేర్కొన్నారు.

అధికారులకే రక్షణ లేదు

» ఏపీ జేఏసీ విశాఖ జిల్లా చైర్మన్ నాగేశ్వరరెడ్డి

విశాఖపట్నం, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భూములను పరిరక్షించే రెవెన్యూ అధికారులకు రక్షణ లేకుండా పోయిందని ఏపీ జేఏసీ విశాఖ చైర్మన్, జిల్లా రెవెన్యూ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు సత్తి నాగేశ్వరరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. రమణయ్య భౌతికకాయాన్ని కేజీహెచ్ మార్చురీ వద్ద రెవెన్యూ సంఘ సభ్యులంతా సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ... రమణయ్యను హత్య చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటుచేసి త్వరగా శిక్ష పడేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడడంలో రెవెన్యూ అధికారులు అనేక ఒత్తిళ్లకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వ భూములను కాపాడుతున్న రెవెన్యూ అధికారులు, సిబ్బందినే మాఫియా లక్ష్యంగా చేసుకుంటోందన్నారు. తహశీల్దార్లకు క్వార్టర్లు నిర్మించి అక్కడ పోలీసు రక్షణ ఏర్పాటు చేయాలన్నారు. విశాఖ రూరల్ మండలానికి డిప్యూటీ కలెక్టర్ హోదా కలిగిన అధికారిని నియమించాలని డిమాండ్ చేశారు. హత్యకు గురైన రమణయ్య కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించడంతోపాటు అన్ని రకాలుగా ఆదుకోవాలని కోరారు. రెవెన్యూ అధికారులకు రక్షణ కల్పించాలని, నిందితులను శిక్షించాలని ఈ సందర్భంగా ఉద్యోగులు నినాదాలు చేశారు. కాగా, భూ వివాదాల కారణంగా విశాఖలో తహశీల్దారు రమణయ్యను హత్య చేయడాన్ని ఖండిస్తూ శనివారం నెల్లూరు జిల్లావ్యాప్తంగా రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. నెల్లూరులోని తెలుగుగంగ స్పెషల్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏపీ ఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు అల్లంపాటి పెంచలరెడ్డి, కార్యదర్శి డానియర్ పీటర్‌రావు తదితరులు నిరసన చేపట్టారు.

హంతకులను అరెస్టు చేయాలి: బొప్పరాజు

తహశీల్దారు రమణయ్యను హత్య చేయటం దారుణమని ఏపీజేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. రమణయ్యను హత్య చేసిన హంతకులను తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రమణయ్య హత్యకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియచేస్తున్నామన్నారు.

శాంతిభద్రతలపై శ్రద్ధ ఏదీ?: అచ్చెన్న

అమరావతి, విశాఖపట్నం, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): సీఎం జగన్‌కు తన ఆర్థిక భద్రతపై ఉన్న శ్రద్ధ రాష్ట్రంలోని శాంతి భద్రతలపై లేకపోవడంతో తహశీల్దార్ రమణయ్య హత్య లాంటి సంఘటనలు జరుగుతున్నాయని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో విమర్శించారు. తహశీల్దార్ హత్యపై వెంటనే విచారణ చేపట్టి దోషుల్ని శిక్షించాలని డిమాండ్ చేశారు.

నేర రాజధానిగా విశాఖ: గంటా

ప్రశాంతమైన నగరంగా పేరున్న విశాఖపట్నం నేర రాజధానిగా మారిపోయిందని టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. రమణయ్య భౌతికకాయాన్ని శనివారం కేజీహెచ్ మార్చురీలో సందర్శించి నివాళులర్పించారు. మృతుని సోదరుడు రోహిణీరావును పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ విశాఖ దక్షిణ ఇన్‌చార్జి గండి బాబ్జీ మాట్లాడుతూ... తహశీల్దారును పొట్టనపెట్టుకోవడం వెనుక వైసీపీ నేతలు ఉన్నారన్న అనుమానం వ్యక్తం చేశారు.

తహసీల్దారు దారుణ హత్య


రమణపై దాడి చేసిన వ్యక్తి

(మొదటి పేజీ తరువాయి)

జనం, వ్యాపారులు భయపడే పరిస్థితిని కల్పించింది. ఐదేళ్ల క్రితం వరకు విశాఖ ప్రశాంత నగరం. అలాంటిది ఇటీవల కాలంలో భూకబ్జాలు పెరిగిపోవడం, హత్యలకు దారితీస్తుండడంపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో జరిగిన తహసీల్దారు హత్య ఆర్థిక రాజధానిని కలవరపాటుకు గురిచేసింది. కన్వేయన్స్ డీడ్ (20 సంవత్సరాలపాటు చేతులు మారకుండా ఉన్న ప్రభుత్వ పట్టా భూములపై హక్కు కల్పించే పత్రం) జారీ వ్యవహారమే రమణయ్యను బలిగొన్నదని విశాఖ పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. పోలీసుల కథనం ప్రకారం.. ఎన్నికల నేపథ్యంలో తహసీల్దార్ సనపల రమణయ్య శుక్రవారం కొత్త చోట బాధ్యతలు తీసుకుని, తిరిగి విశాఖలోని తననివాసానికి చేరుకున్నారు. ఆదేరోజు రాత్రి పది గంటల సమయంలో ఆయనపై దాడి జరిగింది. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతిచెందారు. శ్రీకాకుళం జిల్లా నందిగాం మండలం దిమిలాడ గ్రామానికి చెందిన సనపల రమణయ్య (41) 2012లో గ్రూపు-2 ద్వారా డిప్యూటీ తహసీల్దార్‌గా ఉద్యోగంలో చేరారు. ఆరేళ్ల


రోదిస్తున్న తహసీల్దార్ కుటుంబ సభ్యులు

కిందట తహసీల్దారుగా పదోన్నతి లభించింది. శ్రీకాకుళం జిల్లాలో పలుచోట్ల పనిచేశారు. గత ఏడాది ఫిబ్రవరి తొమ్మిదిన విశాఖ రూరల్ తహసీల్దారుగా బదిలీపై వచ్చారు. కొమ్మాదిలో ఎస్‌టీబీఎల్ థియేటర్ వెనుక గల అపార్టుమెంట్‌లో నివాసం ఉంటున్నారు.

విమానం, రైలు టికెట్లు బుక్ చేసుకుని...

నిందితుడు శనివారం ఉదయాన్నే విమానంలో ఇతర రాష్ట్రాలకు వెళ్లినట్టు పోలీసులు గుర్తించారు. నిందితుడు ఫ్లైట్‌తోపాటు రైలు టికెట్‌ను కూడా ఘటన జరగడానికి ఆరు గంటల ముందే బుక్ చేసుకున్నాడు. దీనికి సంబంధించిన వివరాలను పోలీసులు సేకరించారు. పది ప్రత్యేక బృందాలతో గాలింపు ప్రారంభించారు. నాలుగు బృందాలు ఇప్పటికే ఇతర రాష్ట్రాలకు కూడా వెళ్లి సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితుడిని పట్టుకునేందుకు యత్నిస్తున్నట్టు సీపీ తెలిపారు. కాగా తహసీల్దార్ రమణయ్య మృతదేహానికి కేజీహెచ్‌లో పోస్టుమార్టం పూర్తిచేసి కుటుంబ సభ్యులకు అందజేశారు.

విధుల్లో చేరిన కొద్ది గంటల్లోనే.....

ఎన్నికల నేపథ్యంలో రెండు రోజుల క్రితం ఆయనను విజయనగరం జిల్లా బొండపల్లి మండలం తహసీల్దారుగా బదిలీ చేశారు. ఆయన అక్కడ శుక్రవారం 12.30 గంటలకు బాధ్యతలు చేపట్టారు. 2:30 గంటల వరకు కార్యాలయంలోనే ఉన్నారు. ఉప తహసీల్దార్ రౌతు శంకరరావుతో కార్యాలయ సిబ్బంది పనితీరు, ఎన్నికల ప్రక్రియ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల సర్వేయర్ ఎచ్చెర్ల గౌరీశంకరరావుతో మాట్లాడి సర్వేప్రక్రియ ఎలా సాగుతోంది, ప్రభుత్వ ప్రాధాన్యతా అంశాలపై ప్రతీ ఒక్కరూ శ్రద్ధ చూపాలని సూచించారు. అనంతరం వీఆర్వోలు, సచివాలయ సర్వేయర్లతో ముఖాముఖి చేపట్టి సూచనలు అందజేశారు. ఆ తర్వాత ఇంటికి రాత్రి ఎనిమిది గంటలకు చేరుకున్నారు. ఆ సమయంలో ఇద్దరు వ్యక్తులు సెల్లార్‌లో తహసీల్దార్ రమణయ్యతో మాట్లాడారు. వాళ్లిద్దరూ వెళ్లిన వెంటనే మాస్క్ ధరించి ఉన్న మరొక వ్యక్తి వచ్చి రాత్రి పది గంటల సమయంలో అపార్టుమెంట్ సెల్లార్‌లో రమణయ్యతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఇద్దరి మధ్య పది నిమిషాలపాటు చర్చ జరిగింది. తహసీల్దార్ మాట్లాడుతున్న సమయంలో చేతులు కట్టుకుని ఉన్న నిందితుడు ఒక్కసారిగా తన వెంట తెచ్చిన ఇనుపరాడ్డుతో రమణయ్య తలపై బలంగా కొట్టడంతో ఆయన అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. తర్వాత పలుమార్లు రాడ్‌తో తలపై విచక్షణారహితంగా మోదడంతో తీవ్ర రక్తస్రావమై రమణయ్య అపస్మారక స్థితికి చేరుకున్నారు. రమణయ్య చనిపోయారని నిర్ధారించుకున్న తర్వాత నిందితుడు నిదానంగా అక్కడి నుంచి బయటకు వెళ్లిపోయాడు. కొద్దిసేపటికి వాచ్‌మన్ రక్తపు మడుగులో పడి ఉన్న రమణయ్యను చూసి పరుగున ఆయన ఫ్లాట్‌కు వెళ్లి విషయం చెప్పాడు. రమణయ్య భార్య కిందికి వచ్చి పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 112కి ఫోన్ చేయడంతో పాటు ఆయనను ఆరిలోవ హెల్త్‌సిటీలోని ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ తెల్లవారుజామున మూడు గంటలకు రమణయ్య మృతిచెందారు. ఈ సమాచారం అందగానే సీపీ రవిశంకర్ అయ్యన్నార్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించడంతోపాటు వాచ్‌మన్, కుటుంబసభ్యులు, చుట్టుపక్కల వారిని విచారించారు. సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా నిందితుడు మధురవాడలోని వుడా కాలనీకి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారిగా గుర్తించినట్టు తెలిసింది. కొన్ని భూములకు సంబంధించిన కన్వేయన్స్ డీడ్‌ల జారీ వ్యవహారంలోనే తహసీల్దార్ హత్య జరిగినట్టు పోలీసులు వెల్లడించారు.

కన్వేయన్స్ డీడ్ కోసమే తహసీల్దార్ హత్య : సీపీ

విశాఖ రూరల్ మండల రెవెన్యూ కార్యాలయం పరిధిలోని భూమికి సంబంధించిన కన్వేయన్స్ డీడ్ జారీ వ్యవహారమే తహసీల్దార్ రమణయ్య హత్యకు కారణమని పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ తెలిపారు. కేసు దర్యాప్తు సక్రమంగా జరగడంతోపాటు నిందితుడు తప్పించుకునేందుకు అవకాశం ఇవ్వకూడదనే ఉద్దేశంతోనే అతడి పేరుగానీ, ఇతర వివరాలుగానీ వెల్లడించడం లేదన్నారు. "రమణయ్య హత్య జరిగిన అపార్టుమెంటు సెల్లారులోని సీసీ ఫుటేజీల్లో లభించిన ఆధారాలను బట్టి తహసీల్దార్ కార్యాలయంలోని సిబ్బందిని, రమణయ్య కుటుంబసభ్యులను విచారించాం. నిందితుడు రియల్ ఎస్టేట్ వ్యాపారిగా తేలింది. హంతకుడికి రియల్ ఎస్టేట్ కార్యాలయం ఉంది. కొన్ని భూములకు సంబంధించిన కన్వేయన్స్ డీడ్‌ల జారీకోసం తహసీల్దార్ రమణయ్యపై ఒత్తిడి చేస్తున్నట్టు మా దర్యాప్తులో గుర్తించాం. నిందితుడిని అదుపులోకి తీసుకునేందుకు ఇద్దరు ఏసీపీలు, నలుగురు సీఐతో పది ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేశాం. భూ వివాదాల బాధితులు ఎవరైనా పోలీస్ కంట్రోల్‌రూమ్‌కు గానీ, డయల్ 100, డయల్ 112, డయల్ యువర్ సీపీ, పోలీస్‌వాట్సాప్ నంబర్ 9493336633 లేదంటే 'స్పందన'లో ఫిర్యాదు చేస్తే తక్షణం చర్యలు తీసుకుంటాం. ప్రీ లిటిగేషన్ ఫోరంలో రెవెన్యూ అధికారులతోపాటు పోలీస్ అధికారి ఒకరు, సంబంధిత స్టేషన్ల సీఐలు కూడా అందుబాటులో ఉండి అక్కడికక్కడే సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చిస్తారు. తహసీల్దారును హత్య చేసిన వ్యక్తిపై గతంలో కేసులు ఉన్నట్టు కనిపించలేదు" అని పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ తెలిపారు.

శోకసంద్రంలో దిమిలాడ

నందిగాం, ఫిబ్రవరి 3: తహసీల్దార్ రమణయ్య(41) దారుణ హత్య వార్త వినగానే ఆయన స్వగ్రామం శ్రీకాకుళం జిల్లా నందిగాం మండలం దిమిలాడలో తీవ్ర విషాదం నెలకొంది. కుటుంబ సభ్యులు, గ్రామస్థులు దిగ్భ్రాంతికి గురయ్యారు. రమణయ్య చిన్నప్పుడే తండ్రి రంగారావు మృతిచెందారు. తల్లి శకుంతలమ్మ, అక్క అమరావతి, సోదరుడు రోహిణీరావు ప్రోత్సాహంతో ఆయన చదువుకున్నారు. ఎంఈడీ, ఎంఏ ఆంధ్రా యూనివర్సిటీలో ప్రథమ స్థానంలో నిలిచారు. మారుమూల గ్రామం నుంచి గ్రూప్-2కు ఎంపికయ్యారు. శనివారం ఆయన మృతదేహాన్ని స్వగ్రామం దిమిలాడ తీసుకురాగా, రోదనలు మిన్నంటాయి. తల్లిసోదరితోపాటు భార్య అనూష, బంధువులు బోరున విలపించారు. ఏడేళ్ల కుమార్తె సహస్ర, మూడేళ్ల కుమారుడు కృష్ణరంగ రియాన్స్ బేలచూపులు అక్కడివారిని కలిచివేశాయి. కుటుంబ సభ్యులు, బంధువులతోపాటు గ్రామస్థులంతా రమణయ్యకు అశ్రునివాళి అర్పించారు. అందరితో సరదాగా ఉండేవారని...నిజాయితీనే ఆయన ప్రాణాన్ని తీసిందని... రమణయ్య హత్యకు కారకులైన దుండగులను కఠినంగా శిక్షించాలని గ్రామస్థులు కోరారు. రెవెన్యూ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. రమణయ్య చితికి, ఆయన సోదరుడు, ఉపాధ్యాయుడు రోహిణీరావు నిప్పంటించి అంతిమ సంస్కారాలు పూర్తిచేశారు.

దగా డీఎస్సీ వద్దు..మెగా డీఎస్సీ కావాలి

» నాలుగేళ్లు ఊరించి మినీ డీఎస్సీ ప్రకటన?
» నిరుద్యోగులకు జగన్ ప్రభుత్వం నయవంచన
» అనంత కలెక్టరేట్‌ను ముట్టడించిన నిరుద్యోగులు
» పోలీసులు, డీఎస్సీ అభ్యర్థుల మధ్య తోపులాట

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 3: నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాలు కల్పించలేని దౌర్భాగ్య స్థితిలో వైసీపీ ప్రభుత్వం ఉందని, ప్రజాపాలన చేతకాకుంటే పాలకులు రాజీనామా చేసి వెళ్లిపోవాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.రామన్న మండిపడ్డారు. మెగా డీఎస్సీ అని నాలుగేళ్లుగా ఊరిస్తూ, చివరకు మినీ డీఎస్సీ ప్రకటించారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులను నయవంచన చేసిందని ఆరోపించారు. "దగా డీఎస్సీ వద్దు... మెగా డీఎస్సీ కావాలి" అని డిమాండ్ చేస్తూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా కేంద్రంలో వందల మంది నిరుద్యోగులు శనివారం క్లాక్‌టవర్ కూడలి నుంచి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అక్కడ జాతీయ రహదారిపై బైఠాయించి, రాస్తారోకో చేపట్టారు. అనంతరం కలెక్టరేట్ గేట్లు తోసుకుని లోపలికి చొచ్చుకెళ్లారు. ఈ క్రమంలో పోలీసులు, డీఎస్సీ అభ్యర్థుల మధ్య తోపులాట జరిగింది. పోలీసులు వారిస్తున్నా కలెక్టరేట్ ప్రాంగణంలోకి దూసుకెళ్లి బైఠాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ, మెగా డీఎస్సీ అంటూ జగన్ ప్రభుత్వం మోసగించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే జీవో 117ను రద్దుచేసి, ఎస్జీటీ పోస్టులన్నింటినీ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. తిండీతిప్పలు మానుకొని, రూ.వేలు వెచ్చించి కోచింగ్ తీసుకున్నామని, డీఎస్సీ కోసమే వేచిచూస్తున్నామని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఐఏఎస్‌లు,ఐపీఎస్‌లు అధికారం చేపడితే అప్పటికైనా రాష్ట్రం బాగుపడుతుందన్నారు. మే నెల నాటికి రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 5వేల మంది టీచర్లు ఉద్యోగ విరమణ చేయనున్నారని, ఆ స్థానాలను కలుపుకుని మెగా డీఎస్సీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ తరహాలో ఏపీలోనూ రానున్న ఎన్నికల్లో జగన్‌కు రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని హెచ్చరించారు.


కలెక్టరేట్ ఆవరణలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న నిరుద్యోగులు

మేం చెప్పిందే రూల్

ఐదేళ్లలో కోటి టన్నుల అమ్మకం సాధ్యమే

టెండర్ డాక్యుమెంట్ ఫీజు తగ్గించం

బెరైటీస్ ప్రీబిడ్ సమావేశంలో కాంట్రాక్టర్లకు ఏపీఎండీసీ బదులు

సంస్థకు నష్టం వచ్చే అంశాలపై మౌనం

(అమరావతి-ఆంధ్రజ్యోతి)

'మేమింతే. పెట్టిందే రూల్. అది చెడయినా మార్చుకోం. మంచి అసలే స్వీకరించం'.. అన్నట్లుగా ఏపీఎండీసీ తీరు ఉంది. ఖనిజాభివృద్ధి కార్పొరేషన్‌కు మేలు చేసే, మరింత ఆదాయాన్ని తీసుకొచ్చే సూచనలు, సలహాలు స్వీకరించబోమని అంటోంది. పైగా సకల వనరులు చేతిలో ఉన్న తాము చేయలేని పనిని ప్రైవేటు కంపెనీలు చాలా సులువుగా చేస్తాయని కొత్త విషయాన్ని ప్రతిపాదించింది. బెరైటీస్ టెండర్లలో బిడ్‌లు దాఖలు చేసే కంపెనీలు, కాంట్రాక్టు సంస్థలతో జనవరి 31న ఏపీఎండీసీ ప్రీబిడ్ సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. ఆ సమావేశంలో అసలేం జరిగిందో 'ఆంధ్రజ్యోతి' ఇదివరకే వెలుగులోకి తీసుకొచ్చింది. ఆ విషయాలను ఏపీఎండీసీ పేపర్‌పై పొందుపరచలేకపోయింది. ఎవరికీ ఇబ్బందిరాని అంశాలను ప్రీబిడ్ ప్రశ్నలుగా పేర్కొంటూ, వాటికి తమ సమాధానాలంటూ అధికారులు తాజాగా డాక్యుమెంట్ విడుదల చేశారు. టెండర్ డాక్యుమెంట్ ఫీజును 25 లక్షల నుంచి 5 లక్షలకు తగ్గించాలని కంపెనీలు ముక్తకంఠంతో కోరాయి. అయితే ఇందుకు అధికారులు ససేమిరా అన్నారు. ఎందుకు ఆ ప్రతిపాదన తిరస్కరిస్తున్నారో కూడా సమాధానం చెప్పలేదు. ఈఎండీ(ఎర్నెస్ట్ మనీ డిపాజిట్) 90 కోట్లుగా ప్రతిపాదించడాన్ని కంపెనీలు వ్యతిరేకించాయి. మొత్తం కాంట్రాక్ట్ విలువలో 1 శాతం ఉండాలన్న కేంద్ర నిబంధనను ప్రస్తావించినా ఏపీఎండీసీ స్పందించలేదు. తమదే తుది నిర్ణయమన్నారు. ఐదేళ్లలో 10 మిలియన్ టన్నుల బెరైటీస్‌ను అమ్మాలన్న నిబంధనను మార్చాలని కంపెనీలు కోరాయి. 30 ఏళ్లలో ఏపీఎండీసీ 60 లక్షల టన్నులే అమ్మలేకపోయిందని, అలాంటిది తాము ఐదేళ్లలో కోటి టన్నులు ఎలా అమ్మగలమని, ఇది ఆచరణలో సాధ్యం కాదని పేర్కొన్నాయి. ఒకవేళ టెండర్ నిబంధనకు అంగీకరించినా, ఆచరణలో అనేక న్యాయపరమైన చిక్కులు వస్తాయని వివరించాయి. 'ఐదేళ్ల'కాలమే అని పేర్కొనడంలో అంతర్యం ఏమిటో చెప్పాలని ప్రశ్నించాయి. సకల వనరులున్నాయని, కంపెనీలు సులువుగా ఐదేళ్లలో కోటి టన్నులు అమ్మగలవంటూ ఏపీఎండీసీ పేర్కొంది. బెరైటీస్‌లో పలు గ్రేడ్‌ల మైనింగ్ తక్కువగా ఉంది. ఈ సమయంలో తక్కువ నిల్వలున్న గ్రేడ్‌ల ధరలు పెంచుకోవచ్చు. వాటిని ఇతర గ్రేడ్‌లతో కలిపి ఎక్కువ ధర నిర్ణయించవచ్చు. దీనివల్ల కార్పొరేషన్‌కు లాభం వస్తుంది. ఇందుకు భిన్నంగా మొత్తం ఒకేసారి అమ్మేయడం వల్ల గిట్టుబాటు కాకపోగా, నష్టం వస్తుందని కంపెనీలు తెలిపాయి. అయితే, దీనిపై ఏపీఎండీసీ బదులివ్వలేదు. తాము విధించిన నిబంధనలే ఫైనల్ అని చెప్పుకొచ్చాయి. నష్టమైనా ఒకేసారి అమ్మేస్తామని కార్పొరేషన్ చెప్పకనే చెప్పిందని కంపెనీల ప్రతినిధులు చెబుతున్నారు.

గోపాలపురం అడవిలో పెద్ద పులి

కరగపాడు వద్ద పందిపై దాడి

గోపాలపురం, ఫిబ్రవరి 3: తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తోంది. గత పది రోజులుగా పులి ఏజెన్సీ ప్రాంతంలో తిరుగుతోంది. పెద్దపులి జాడను తెలుసుకునేందుకు అటవీ శాఖాధికారులు ట్రాప్ కెమెరా అమర్చారు. ఈ కెమెరాలో పెద్దపులి జాడలు కనిపించాయి. కరగపాడు రిజర్వ్ ఫారెస్టులో మకాం వేసిన పెద్దపులి శుక్రవారం రాత్రి ఒక మొక్కజొన్న చేను వద్ద అడవి పందిపై దాడి చేసినట్టు గ్రామస్థులు తెలిపారు. అటవీశాఖాధికారులు పులి సమాచారాన్ని వెల్లడిస్తూ సమీప గ్రామ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.


పెద్దపులి దాడితో చనిపోయిన అడవి పంది


ట్రాప్ కెమెరాలో పెద్దపులి

Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 70/1 & 2, Vedurupavuluru Village, Mustabad Gramapanchayathi, Gannavaram Mandal, Krishna District, PIN : 521 107, Editor : K. Srinivas, RNI No:3470/1960, Managing Director : Vemuri Radha Krishna, Founder : K.L.N. Prasad.

రాత్రంతా కాపుకాసినా..

● చోడవరం అనధికార ఇసుక క్వారీలో తీవ్ర ఉద్రిక్తత ● జేసీబీలను వదిలేసి పారిపోయిన జోగి ముఠా
● దీనివెనుక ఎవరున్నారో తేలేవరకు ఇక్కడే బస అంటూ రాత్రంతా రీచ్‌లోనే.. ● స్పందించని అధికారులు, మధ్యాహ్నం ఇంటికి వెళ్లిన బోడె
● ఆ.. వెంటనే తిరిగి ఇసుక తవ్వకాలు మొదలు ● తాడిగడప మీదుగా ఇసుక రవాణా

చోడవరంలో జోగి ముఠా చేస్తున్న ఇసుక అక్రమ రవాణాపై కన్నెర్ర చేసిన బోడె.. రాత్రంతా కాపుకాసి అధికారుల కోసం వేచి చూసినా వారు స్పందించకపోవడంతో ఆయన ప్రయత్నం వృథా ప్రయాసే అయింది. అధికార పార్టీ అడుగులకు మడుగులొత్తుతున్న అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తుండటంతో కోట్ల విలువైన ప్రజాధనం అక్రమార్కుల జేబుల్లోకి వెళుతోంది. దీనిపై మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ తన అనుచరులతో కలిసి శుక్రవారం అర్ధరాత్రి ఇసుక రీచ్ వద్దకు రావడంతో మంత్రి జోగి ముఠా జేసీబీలను అక్కడే వదిలేసి పలాయనం చిత్తగించింది. అధికారులు వారిపై చర్యలు తీసుకోవాలంటూ మాజీ ఎమ్మెల్యే బోడె అర్ధరాత్రి నుంచి శనివారం మధ్యాహ్నం వరకు వేచి చూశారు. వారు రాకపోవడంతో ఆయన ఇంటికి వెళ్లారు. ఆ మరుక్షణమే సదరు జోగి ముఠా ఇసుక రీచ్‌లపై వాలిపోయి తవ్వకాలు కొనసాగించింది. దీంతో మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ రాత్రంతా చేసిన కృషిని అధికారులు నిష్ప్రయోజనం చేశారు.




చోడవరం అక్రమ ఇసుక రీచ్ వద్ద బోడె ప్రసాద్, టీడీపీ నేతలు, బోడె అనుచరుల రాకతో జేసీబీలను వదిలేసి జారుకున్న జోగి అనుచరులు

పెనమలూరు, ఫిబ్రవరి 3: మంత్రి, పెనమలూరు వైసీపీ ఇన్‌చార్జి జోగి రమేష్ బాధ్యతలు చేపట్టి 10 రోజులు పూర్తి కాకుండానే నియోజకవర్గంలో ఇసుక దోపిడీకి తెర తీశాడని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జి బోడె ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం అర్ధరాత్రి చోడవరం అనధికార ఇసుక రీచ్‌లో జోగి ముఠా చేస్తున్న అక్రమ ఇసుక మైనింగ్‌ను తన అనుచరులతో కలిసి అడ్డుకొని నిరసన తెలిపారు. నిన్నగాక మొన్న వచ్చిన జోగి రమేష్ తన దోపిడీ గ్యాంగుతో నదిలోని లక్షల విలువైన ఇసుకను దోచేస్తున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమ ఇసుక రీచ్‌లలో ఎక్కడికక్కడ తన మనుషులను ఏర్పాటు చేసుకొని జోగి రమేష్ తన దందాలను అప్రతిహతంగా కొనసాగిస్తున్నాడని ఆరోపించారు. అంతేకాక ఈ దందాను అడ్డుకునేందుకు ఆయన తన అనుచరులతో కలిసి తవ్వకాల ప్రదేశానికి వెళ్లారు.

బోడెను చూసి పారిపోయిన జోగి అనుచరులు

అర్ధరాత్రి సమయంలో బోడె ప్రసాద్, ఆయన అనుచరుల రాకను చూసిన జోగి అనుచరులు జేసీబీలను అక్కడే వదిలేసి పారిపోయారు. అక్రమ ఇసుక మైనింగ్‌లో ఎవరి పాత్ర ఉందో తేలే వరకు రాత్రంతా ఇక్కడే ఉంటానని భీష్మించి రాత్రంతా అక్కడే గడిపారు. పోలీస్, రెవెన్యూ అధికారులకు ఫోన్లుచేసి సమాచారమిచ్చినా ఎవరూ స్పందించలేదు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన బోడె అక్రమ తవ్వకందారుల అంతు తేలకుంటే నిరాహార దీక్షకు దిగుతానని హెచ్చరించారు.

50 ప్రాంతాల్లో ఇసుక అక్రమ తవ్వకాలు

ప్రకాశం బ్యారేజి దిగువన అనుమతుల్లేని 50 ఇసుకరీచ్‌ల్లో ఇసుక తోడేళ్లు అనుమతులు లేకుండా ఇసుక దోపిడీకి పాల్పడుతున్నారని బోడె ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. టిప్పర్లు చోడవరం, తాడిగడప గ్రామాల్లో యథేచ్ఛగా తిరుగుతూ రోడ్లను ధ్వంసం చేయడం, రోడ్డు ప్రమాదాలకు ప్రధాన హేతువులుగా మారాయన్నారు. ఎస్ఈబీ, జలవనరులశాఖ అధికారులు, కూతవేటు దూరంలో ఉన్న గనుల శాఖ అధికారులు అటు వెళ్లే సాహసం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక అక్రమ రవాణా ద్వారా వైసీపీ బకాసురులు మింగుతున్న వందల కోట్లను అధికారంలోకి రాగానే కక్కిస్తామన్నారు.

బోడె ఇంటికెళ్లగానే దందా ప్రారంభం

శుక్రవారం రాత్రంతా బోడె ప్రసాద్ రీచ్‌లోనే గడపగా ఎలాంటి అక్రమ మైనింగ్ జరగలేదు. శనివారం ఉదయం బోడె ఇంటికి వెళ్లగానే ఇసుక దొంగలు తిరిగి దందాకు తెరలేపుతూ మధ్యాహ్నం నుంచి తాడిగడప మీదుగా ఇసుక టిప్పర్ల రవాణాలకు ఉపక్రమించారు.

వెలంపల్లిపై సీపీ చర్యలు తీసుకోవాలి

● టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమా

పాయకాపురం, ఫిబ్రవరి 3: కొత్త పిచ్చగాడు పొద్దెరుగడన్నట్టుగా వైసీపీ నేత వెల్లంపల్లి తీరు ఉందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు విమర్శించారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ప్రభుత్వాధికారులతో ఎన్నికల ప్రచారం చేస్తున్న వెల్లంపల్లిపై చర్యలు తీసుకోవాలని బొండా ఉమా డిమాండ్ చేశారు. శనివారం మొగల్రాజపురంలోని ఆయన నివాసంలో విలేకర్ల సమావేశం జరిగింది. సెంట్రల్‌లో వెల్లంపల్లి శ్రీనివాస్ రౌడీలు, కేడీలు, జేబులు కొట్టేవారిని వెంటేసుకుని సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో ప్రచారం చేస్తూ, వైసీపీకి ఓటు వేయకపోతే పింఛన్లు, పథకాలు నిలిపేస్తామని బెదిరిస్తున్నారన్నారు. బొండా ఉమా ఓ రౌడీ, గుండా అంటూ అసత్య ఆరోపణ లు చేస్తున్నారని, అసలు వెల్లంపల్లి హైట్‌కి మాట్లాడే మాటలకు పొంతన ఉం దా అని ప్రశ్నించారు. నా కాలు అంత ఎత్తు లేని వెల్లంపల్లి తనను తాటతీస్తా, ఒళ్లు దగ్గరపెట్టుకో అంటూ ప్రగల్భాలు పలుకటం హాస్యాస్పదమన్నారు. వెల్లంపల్లిని పోలీసులు కంట్రోల్ చేయలేకపోతే తానే కంట్రోల్‌లో చేస్తానన్నారు. నిబంధనలను అతిక్రమించి వలంటీర్లు, ప్రభుత్వాధికారులతో ఎన్నికల ప్రచారంలో పాల్గొనడంపై సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తానన్నారు.

న్యాయవాదుల దీక్షకు 'రావి' సంఘీభావం

విజయవాడ, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): భూహక్కు చట్టం-2022ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నగరంలోని న్యాయస్థానాల ప్రాంగణం వద్ద న్యాయవాదులు చేస్తున్న నిరాహారదీక్షలకు జనసేన నేతలు శనివారం మద్దతు ప్రకటించారు. జనసేన వీరమహిళ, కృష్ణా, పెన్నా రీజనల్ కో-ఆర్డినేటర్ రావి సౌజన్య, సుజాతరావు, పసుపులేటి విజయలక్ష్మి సంఘీభావం ప్రకటించారు.

అంతర్‌జిల్లాల హాకీ టోర్నీలకు జిల్లా జట్లు

విజయవాడ స్పోర్ట్సు: శ్రీకాకుళంలో ఈ నెల 9 నుంచి బాలురకు, 11 నుంచి కర్నూల్ జరిగే బాలికల అంతర్ జిల్లాల పోటీల్లో పాల్గొనే జిల్లా బాలబాలికల జట్ల ఎంపికకు స్పందన లభించింది. అజిత్‌సింగ్‌నగర్‌లోని ఎంబీపీ స్టేడియంలో జిల్లా అసోసియేషన్ సెక్రటరీ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఎంపికలను నిర్వహించారు. ప్రదీప్ ఫార్మ్స్ అధినేత ఇంట ప్రదీప్, తారక్ చక్రవర్తి, దినేష్ పాల్గొని స్టిక్స్ బాల్స్ కోన్స్, 40 జతల టీషర్టు, 40 స్టిక్స్ స్పాన్సర్ చేశారు.

సినీనటుడు అజయ్‌ఘోష్ హల్‌చల్



కృష్ణలంక: సినీ నటుడు అజయ్ ఘోష్ కృష్ణలంకలో నివారం హల్‌చల్ చేశారు. సొంతపనిపై ఉద యం ఇక్కడికి వచ్చిన ఆయన నల్లగేటు సెంటర్‌లోని ఓ టీస్టాల్ వద్ద ఉండి అక్కడకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలుకరించారు. పుష్ప, గుంటూరు కారం, అఖండ వంటి పలు భారీ చిత్రాలలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొన్న నటుడు అజయ్‌ఘోష్ ఎంత నటుడినైనా తాను కూడా సాదాసీదా మనిషినేనంటూ టీ స్టాల్ వద్ద వచ్చిన వారితో మర్యాదపూర్వకంగా ముచ్చటించారు. కృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ నేతలు లొల్లా కృష్ణమోహన్, సురేష్ వర్మ ఆయన్ను కలిశారు.

జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా చంద్రశేఖరరెడ్డి



కృష్ణలంక: జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ (ఇన్‌చార్జి)గా వి.చంద్రశేఖరరెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ఎస్.ఢిల్లీరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రస్తుతం ఆయన ఏలూరు ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేస్తున్నారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన చంద్రశేఖరరెడ్డికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా చంద్రశేఖరరెడ్డి

కృష్ణలంక: జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ (ఇన్‌చార్జి)గా వి.చంద్రశేఖరరెడ్డి శనివారం బాధ్యత లు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ఎస్.ఢిల్లీరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రస్తుతం ఆయన ఏలూరు ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేస్తున్నారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన చంద్రశేఖరరెడ్డికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.

హైదరాబాద్, విదర్భ జట్ల విజయం

విజయవాడ స్పోర్ట్సు: మూలపాడు వేదికగా ట్విన్ స్టేడియాల్లో ఏసీఏ పర్యవేక్షణలో జరుగుతున్న బీసీసీఐ అండర్-23 ఉమెన్ వన్డే టోర్నీలో బరోడాపై హైదరాబాద్, మేఘాలయపై విదర్భ జట్లు శనివారం విజయం సాధించాయి. బరోడా-హైదరాబాద్ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాదీ అమ్మాయిలు 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 213 పరుగులను చేశారు. 214 పరుగుల లక్ష్య చేదనలో బరోడా జట్టు పోరాడి ఓడింది. 47.2 ఓవర్లలో 198 పరుగులకు కుప్పకూలింది. మేఘాలయ-విదర్భ మ్యాచ్‌లో తొలుత బ్యాట్‌పట్టిన మేఘాలయ 30.5 ఓవర్లలో 57 పరుగులకు ఆలౌటయ్యింది. 58 పరుగుల లక్ష్యాన్ని విదర్భ కేవలం 10.3 ఓవర్లలో వికెట్లేమి నష్టపోకుండా సాధించి జయభేరి మోగించింది.

జిల్లా వెబ్‌సైట్లలో పోస్టుల ఫైనల్ సెలక్షన్ లిస్ట్

కృష్ణలంక: ప్రాంతీయ వైద్య ఆరోగ్య సంచాలకులు, జోన్-2 రాజమహేంద్రవరం పరిధిలోని ఎం.ఎల్.హెచ్.పి/సి.హెచ్.ఓ పోస్టులను కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసి జనవరి 12 వరకు దరఖాస్తులు స్వీకరించినట్టు రాజమహేంద్రవరం, జోన్-2 ప్రాంతీయ వైద్య ఆరోగ్య సంచాలకులు డాక్టర్ పి.పద్మా శశిధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు పరిశీలించి ఫైనల్ సెలక్షన్ లిస్టు అన్ని జిల్లా వెబ్‌సైట్లలో పొందుపరిచామని ఆమె తెలిపారు. కావున ఎంపిక కాబడిన అభ్యర్థులు ఫిబ్రవరి 5న 10 గంటలకు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకొని ప్రాంతీయ వైద్య ఆరోగ్య సంచాలకులు, జోన్-2, ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణం, రాజమహేంద్రవరానికి హాజరు కావాల్సిందిగా కోరారు.

పూజిత చావుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి

● గ్రామ, వార్డు సచివాలయ సమాఖ్య అధ్యక్షుడు నాగరాజు

అమరావతి: బాపట్ల జిల్లా చావలి రైతు భరోసా కేంద్రంలో పనిచేసే అగ్రికల్చర్ అసిస్టెంట్ పూజిత ఆత్మహత్యకు కారణమైన అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గ్రామ, వార్డు సచివాలయ ఎంప్లాయిస్ సమాఖ్య అధ్యక్షుడు గుడి నాగరాజు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అగ్రికల్చరల్ ఆఫీసర్, ఏడీఏ ఒత్తిడితోనే ఆత్మహత్యకు పాల్పడినట్టు ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి వేధింపులు జరుగుతున్నాయని, ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. పూజిత కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియో ఇచ్చి, వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

వెంకటపాలెం, రాయపూడి

ఈ-లాటరీ 8కి వాయిదా

కృష్ణలంక, ఫిబ్రవరి 3: ఏపీ సీఆర్‌డీఏ పరిధిలో భూ సమీకరణ పథకంలో భూములను, సీఆర్‌డీఏకు అప్పగించిన రైతులకు కేటాయించిన నివేశన, వాణిజ్య స్థలాలు భూ సేకరణలో ఉన్నందున, అదింకా పూర్తికానందున రైతులకు కేటాయించేందుకు ఫిబ్రవరి 3న జరగాల్సిన వెంకటపాలెం, రాయపూడి గ్రామాల 3వ విడత ఈ-లాటరీ ఫిబ్రవరి 8న మధ్యాహ్నానికి వాయిదా వేసినట్టు అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండుసార్లు నోటీసులిచ్చినా రైతులు హాజరుకానందున మరో అవకాశం ఇచ్చి ఫిబ్రవరి 8న బుధవారం మధ్యాహ్నం 2.30 గంటలకు వెంకటపాలెం, మధ్యాహ్నం 3.30 గంటలకు రాయపూడి గ్రామాలకు లాటరీ నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు.

ఈనెల 5 నుంచి 8 వరకు ఈ-లాటరీ

సీఆర్‌డీఏ పరిధిలో భూ సమీకరణ పథకంలో భూములను సీఆర్‌డీఏకు అప్పగించిన రైతులకు కేటాయించి నివేశన, వాణిజ్య స్థలాలు భూ సేకరణలో ఉన్నందున వారికి ప్రత్యామ్నాయ ప్లాట్లు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. భూ యజమానులకు 3వ విడత ఈ-లాటరీని జనవరి 27 నుంచి ఫిబ్రవరి 3 వరకు నిర్వహించారు. షెడ్యూల్ ప్రకారం 16 గ్రామాల రైతులకు వారంపాటు ఈ-లాటరీ నిర్వహించగా రైతుల హాజరు కాలేదు. దీంతో నిబంధనలకు లోబడి ఫిబ్రవరి 5 నుంచి ఫిబ్రవరి 8 వరకు మూడో విడత ఈ-లాటరీని గ్రామాల వారీగా షెడ్యూల్ మార్చారని, విజయవాడలో సీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయంలో కాంపిటెంట్ అథారిటీస్ నిర్వహిస్తారని సీఆర్‌డీఏ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఐనవోలు, నేలపాడు, తుళ్లూరు-1&2, అనంతవరం రైతులకు ఫిబ్రవరి 5న ఈ-లాటరీ నిర్వహిస్తారన్నారు. అలాగే 6న కురగల్లు -1&2, నెక్కల్లు, నిడమర్రు 1&2, ఫిబ్రవరి 7న వెలగపూడి, ఉద్దండరాయనపాలెం, మందడం-1&2, కొండమరాజపాలెం, 8న నవులూరు -1&2, లింగాయపాలెం, వెంకటపాలెం, రాయపూడి-1&2 గ్రామాలకు ఈ-లాటరీలు నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు. అమరావతిలో 16 గ్రామాల రైతులు ప్రత్యామ్నాయ ప్లాట్లు పొందేందుకు సీఆర్‌డీఏ కాంపిటెంట్ అథారిటీల ద్వారా ఈలాటరీ నిర్వహిస్తున్నామని, హాజరయ్యే రైతులకు ఆయా గ్రామాలకు లే అవుట్ ప్లాన్లు సీఆర్‌డీఏ కార్యాలయంలో అందుబాటులో ఉంచామన్నారు. రైతుల సందేహాలు నివృత్తి చేసుకోవచ్చన్నారు.

మత్తులో ముఠా కూలీపై దాడి

● బాధితుడికి తీవ్ర గాయాలు ● ముగ్గురు నిందితుల్లో ఇద్దరు మైనర్లు

విజయవాడ, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): మత్తులో ఉన్న ముగ్గురు యువకులు ముఠా కూలీపై శనివారం తెల్లవారుజామున దాడి చేసి తీవ్రంగా గాయపరచి పర్సులోని రూ.16వేలను ఎత్తుకుపోయారు. పశ్చిమగోదావరి జిల్లా భీమడోలుకు చెందిన దిలీప్ (24) నగరంలో ముఠా కూలీగా పనిచేస్తున్నాడు. రాజీవ్‌గాంధీ మార్కెట్ నుంచి వచ్చిన టమాటాల లోడ్‌ను పటమట రైతుబజార్‌లో దింపుతాడు. అతడితోపాటు మరో ముగ్గురు కూలీలు రైతుబజార్‌కు సమీపంలో రూమ్ అద్దెకు తీసుకుని ఉంటున్నారు. శనివారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో టమాటాల గోడౌన్‌లో లోడ్ దింపడానికి వెళ్తున్నాడు. ఇండోర్ స్టేడియం వద్ద ఉన్న ఎస్‌బీఐ ఏటీఎం వద్దకు వెళ్లేసరికి నంబర్ ప్లేట్ లేని స్కూటీపై ముగ్గురు యువకులు వచ్చి దిలీప్‌ను అడ్డగించి డబ్బులివ్వాలని బెదిరించారు. దీంతో అతడు జేబులోని రూ.2వేలిచ్చి ముందుకు కదిలాడు. కానీ ఆ యువకులు వెళ్లినట్టే వెళ్లి తిరిగి వచ్చారు. అడగ్గానే రూ.2వేలిచ్చాడంటే అతడి వద్ద ఇంకా డబ్బులున్నాయని భావించి తిరిగి దిలీప్ వద్దకు వచ్చారు. రోడ్డుపక్కనున్న పండ్ల బళ్లకున్న కర్రలను తీసుకుని ఎక్కువ డబ్బులు ఉంచుకుని అబద్ధం చెప్తావా అని దాడి చేసి ఇష్టానుసారంగా కొట్టారు. దీంతో దిలీప్ కంటికి తీవ్రమైన గాయమైంది. మెడ చీరుకుపోయింది. పర్సు, సెల్‌ఫోన్ లాక్కుని దిలీప్‌ను రైతుబజార్ పక్కనున్న సచివాలయం పక్కన పడేశారు. అటుగా వెళ్తున్న ముఠా కూలీలు రక్తపు మడుగులో ఉన్న దిలీప్‌ను చూసి వెంటనే ఆసుపత్రికి తరలించారు. పటమట సీఐ మోహన్‌రెడ్డి కేసు నమోదు చేశారు. దాడి చేసిన వారిలో యనమలకుదురుకు చెందిన ఇద్దరు మైనర్లు, పటమట రెల్లి కాలనీకి చెందిన ఆదిశేషు అనే యువకుడు ఉన్నట్టు గుర్తించారు.

ఆదిశేషుపై పటమట పోలీస్‌స్టేషన్‌లో షీట్ ఉంది. పలు కొట్లాటల కేసులున్నాయి. తనపై దాడిచేసిన ముగ్గురూ మత్తులో ఉన్నారని బాధితుడు దిలీప్ ఆసుపత్రిలో తోటి కూలీలతో చెప్పాడు. ఇది ఏ మత్తు అన్నది నిర్ధారణ కాలేదు. ఆదిశేషుకు గంజాయి అలవాటు ఉందని స్థానికులు చెబుతున్నారు. ఆ మత్తులోనే దాడి చేశారని ముఠా కూలీలు చెబుతున్నారు.

ఉద్యోగులకిచ్చిన హామీల అమలేదీ ?

నేడు ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర కార్యవర్గ సమావేశం

విజయవాడ, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): ఉద్యమం నేపథ్యంలో ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవటంపై ఉద్యోగుల్లో పెల్లుబుకుతున్న ఆందోళనల నేపథ్యంలో ఆదివారం ఏపీజేఏసీ అమరావతి కీలక ప్రకటన చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉద్యోగుల సమస్యలకు సంబంధించి ఇచ్చిన హామీల అమలుకు కార్యాచరణ ప్రకటించే అవకాశాలున్నాయి. ఏపీజేఏసీ అమరావతి అత్యవసరంగా రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహిస్తోంది. ఏపీ రెవెన్యూ భవన్‌లో ఉదయం 10 గంటల నుంచి ఏపీ రెవెన్యూ సర్వీసు అసోసియేషన్ (ఏపీఆర్ఎస్ఏ) సమావేశాలు జరగనున్నాయి. మధ్యాహ్నం 3 గంటలకు ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఏపీజేఏసీ చైర్మన్ బొప్పరాజు ప్రెస్‌మీట్ నిర్వహిస్తున్నారు.

ఉద్యోగుల్లో అసంతృప్తే ఈ సమావేశానికి ప్రధాన కారణమని తెలుస్తోంది. ఇటీవల ప్రభుత్వం హామీలు అమలు చేయకపోవడంతో అంగన్‌వాడీల పోరాటం మరిచిపోలేనిదని ఆ స్థాయిలో పోరాడాలన్న కసి తమకు ఉన్నా చర్చల పేరుతో ప్రభుత్వం ఇచ్చే హామీల పేరుతో ఉద్యమాలు పరిపూర్ణంగా జరగటం లేదని, దీంతో ప్రభుత్వం దృష్టిలో చులకన అవుతున్నామన్న భావన ఉద్యోగుల్లో నెలకొంది. ఈ క్రమంలో ఏపీజేఏసీ అమరావతిలోని సభ్య సంఘాలన్నీ ఇటీవల బొప్పరాజు దగ్గర ఉద్యోగుల ఆందోళనలకు సంబంధించిన తీవ్రత గురించి చెబుతున్నారు. ఆయన ఏపీజేఏసీ రాష్ట్రకార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రధానంగా ప్రభుత్వ హామీలు అమలు కాకపోవటంపైనే చర్చించనున్నట్టు తెలుస్తోంది. ప్రభుత్వ హామీల అ మలు సాధన కోసం ఎలాంటి కార్యాచరణ తీసుకుం టారో వేచి చూడాల్సిందే!



సదస్సులో మాట్లాడుతున్న రాజారామ్

రాజ్యాంగ హక్కుల్ని రక్షించుకోవాలి

● న్యాయమూర్తి రాజారామ్

పటమట, ఫిబ్రవరి 3: రాజ్యాంగంలో కల్పించబడిన హక్కుల పట్ల విద్యార్థి లోకానికి అవగాహన ఉండాలని, వాటిని పరిరక్షించుకోవాలని 4వ అదనపు సీనియర్ సివిల్ న్యాయమూర్తి పి. రాజారామ్ అన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థ మానవత నగర శాఖ ఆధ్వర్యంలో శనివారం కేబీసీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్టాలు, హక్కుల పట్ల న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన న్యాయమూర్తి రాజారామ్ మాట్లాడుతూ మనిషి పుట్టుక నుంచి మరణం వరకు జీవితం ఒక పోరాటం అయిందన్నారు. కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి అన్న అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకుని, లక్ష్యసాధన వైపు అడుగులు వేయాలని మానవత సంస్థ ప్రాంతీయ అధ్యక్షుడు చెరుకూరి బాబు అన్నారు. అనంతరం ప్రతిభా పరీక్షల్లో విజేతలకు నగదు పురస్కారాలు అందజేసారు. ప్రముఖులు దావులూరి సాంబశివరావు, వేమూరు బాబురావు, యశోద, న్యాయవాది పగిడి రాము, పాఠశాల హెచ్ఎం మున్నంగి సీతారెడ్డి, అధ్యాపకులు వి. సత్యనారాయణ పాల్గొన్నారు.

కంటైనర్ ఢీకొని యువకుడి దుర్మరణం

విజయవాడ, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): ఒక పక్క కంటైనర్. రెండో పక్క మరో వాహనం. మధ్యలో బైక్. రెండూ వేగంగానే కదులుతున్నాయి. బైక్ నడుపుతున్న యువకుడికి చేయి వణికింది. హ్యాండిల్ వెళ్లి కంటైనర్‌కు తగిలింది. అంతే వెనుక ఉన్న స్నేహితుడు తిరిగి రాని లోకాలకు చేరుకున్నాడు. ఈ ఘటన జాతీయ రహదారిపై శనివారం రాత్రి జరిగింది. యూపీకి చెందిన విక్రమ్ చౌహాన్(21) సీలింగ్ పనులు చేస్తుంటాడు. తాడేపల్లిలో ఉంటున్న అతడు తన స్నేహితుడు బంటీ చౌహన్‌తో కలిసి నిత్యావసర సరుకులు తీసుకుని విజయవాడ రాణిగారితోట బాలాజీనగర్‌లో ఉన్న స్నేహితుడి రూమ్‌కు బయలుదేరాడు. బంటీ బైక్‌ను నడుపుతున్నాడు. వెనుక విక్రమ్ కూర్చున్నాడు. నేతాజీ బ్రిడ్జి వద్దకు వచ్చే సరికి కుడి చేతి వైపున కంటైనర్ వచ్చింది. ఎడమ చేతి వైపున మరో వాహనం వచ్చింది. రెండు వాహనాల మధ్య బైక్‌ను నడుపుతున్న బంటీకి వణుకు పుట్టింది. హ్యాండిల్‌ను కంటైనర్ వైపునకు తిప్పిడంతో బైక్ అదుపుతప్పింది. వెంటనే విక్రమ్ కంటైనర్ కింద పడి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. బంటీ మాత్రం ప్రాణాలతో బయటపడ్డాడు. కేసును కృష్ణలంక ఇన్‌స్పెక్టర్ ఆకుల మురళీకృష్ణ దర్యాప్తు చేస్తున్నారు.

గుణదలమాతకు భక్తుల నీరాజనాలు

● 4వ రోజుకు చేరిన నవదిన ప్రార్థనలు



దివ్యసత్ప్రసాదంతో కొండపైకి వెళుతున్న గురువులు

గుణదల, ఫిబ్రవరి 3: దేవుడి తల్లి మరియ మాత ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది భక్తులచేత నీరాజనాలు అందుకుంటుందని పూణే విద్యాభవన్ పీఈఎంఈ రెక్టర్ ఫాదర్ జ్యోతి మనోహర్ అన్నారు. గుణదలమాత నూరు వసంతాల మహోత్సవ నవదిన ప్రార్థనల్లో భాగంగా శనివారం 4వ రోజు జరిగిన ప్రార్థనలకు ముఖ్యఅతిథిగా ఫాదర్ జ్యోతి మనోహర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ గుణదలమాత పుణ్యక్షేత్రం దినదినాభివృద్ధి చెంది నేడు 100 వసంతాల మహోత్సవాలకు సిద్ధమవడం వెనుక ఎంతోమంది పీఠాధిపతులు, గురువుల త్యాగాలున్నాయన్నారు. విజయవాడ కతోలిక పీఠం మోన్సిగ్నోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, పుణ్యక్షేత్రం రెక్టర్ ఫాదర్ యేలేటి విలియం జయరాజులు మాట్లాడుతూ ఉత్సవాలకు వచ్చే భక్తులు క్రమశిక్షణతో లూర్దుమాతను దర్శించుకొని మరియమాత చల్లని దీవెనలు పొందాలని సూచించారు. ఫాదర్ మువ్వల ప్రసాద్, ఎస్ఎస్‌సీ డైరెక్టర్ తోట సునీల్‌రాజు, ఫాదర్ యేలేటి విలియం జయరాజు దివ్యసత్ప్రసాద మందసంతో ప్రదర్శనగా భక్తులతో కొండపైకి చేరుకున్నారు. అనంతరం సమష్టి దివ్యపూజాబలి సమర్పించారు. కానూరు, లబ్బీపేట, తదితర విచారణల నుంచి వందలాది మంది భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

రవాణా ఫిట్‌నెస్ ఫీజుల భారం రూ.వెయ్యి కోట్లు

● ఫీజుల భారాలపై సీపీఎం ఆందోళన



ఫిట్‌నెస్ భారాలు రద్దు చేయాలని కోరుతూ ఆందోళన సీపీఎం

గవర్నర్‌పేట, ఫిబ్రవరి 3: రవాణా ఫిట్‌నెస్ ఫీజుల పేరుతో రూ.వెయ్యి కోట్లు వాహనదారులపై అదనపు బారం వేసేందుకు ప్రభుత్వం యత్నిస్తోందని సీపీఎం నేతలు ఆరోపించారు. ఫిట్‌నెట్ సర్టిఫికెట్ల జారీ ప్రక్రియ ప్రైవేట్ కంపెనీలకు అప్పగించేందుకు, ఫీజుల భారాలను వ్యతిరేకిస్తూ శనివారం సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక లెనిన్ సెంటర్‌లో ఆందోళన, ధర్నా జరిగింది. జిల్లాల వారీగా టెండర్ల ప్రక్రియ చేపట్టేందుకు జారీచేసిన జీవో కాపీలను ఆందోళనకారులు దగ్ధం చేశారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సీహెచ్ బాబూరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్కటై రవాణా శాఖ ద్వారా వాహనదారులపై భారీగా బారాలు వేస్తున్నాయన్నారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ ఫిట్‌నెస్ పేరుతో రూ. 700, 900లున్న ఫీజులను రూ.12వేలు, రూ.15వేలు వరకు పెంచడం దుర్మార్గమన్నారు. పెంచిన ఫీజులు ఆపకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. నేతలు, కార్మిక నేతలు పి.కృష్ణ, సీతారాములు, శేఖర్, రూబేన్, సుబ్బారావు, కోరాడ రమణ, మురారి పాల్గొన్నారు.

ఎస్సీలను విస్మరించిన వైసీపీ ప్రభుత్వం: పేరుపోగు

ధర్నాచౌక్, ఫిబ్రవరి 3: రాష్ట్రంలోని ఎస్సీల సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఐదేళ్లుగా పూర్తిగా విస్మరించిందని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పేరుపోగు వెంకటేశ్వరరావు ధ్వజమెత్తారు. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను నవరత్నాలకు మళ్లించి ఎస్సీలకు తీరని ద్రోహం చేసిన ఏకైక సీఎం జగన్ అని విమర్శించారు. గాంధీనగర్‌లోని కందుకూరి కల్యాణమండపంలో శనివారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. దళితులకు కేటాయించిన నిధులను వారి అభివృద్ధికి ఖర్చు చేయాలని లేదంటే వచ్చే ఎన్నికల్లో ఓడిస్తామన్నారు.

కేశినేని నానీపై బుద్దా తీవ్ర విమర్శలు

వన్‌టౌన్, ఫిబ్రవరి 3: కేశినేని శ్రీనివాస్ (నాని) పరమ చెత్త వెధవ అంటూ టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి బుద్దా వెంకన్న తీవ్రంగా విమర్శించారు, వన్‌టౌన్‌లోని ఆయన కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిన్నటి వరకు కొడాలి నాని మొరిగాడని, ఇప్పుడు కేశినేని నాని చేరాడని విమర్శించారు. ఇప్పుడు వైసీపీ వాళ్ల కాళ్ల కింద వేలాడుతున్న కేశినేని నాని ఒకప్పుడు జగన్ వంటి నీచ నికృష్ట సీఎంను తన జీవితంలో చూడలేదంటూ విమర్శించిన వైనాన్ని ఎవరూ మరచి పోలేదన్నారు. కేశినేని నాని రాకతోనే వసంత కృష్ణప్రసాద్ బయటకు వచ్చాడన్నారు. చంద్రబాబును విమర్శించనని గతంలోనే కృష్ణప్రసాద్ చెప్పాడని గుర్తుచేశారు. కేశినేనితో తిరిగితే ఓటమి తప్పదనుకుని బయటకు వచ్చాడన్నారు. కేశినేని నాని-వెలంపల్లి శ్రీనివాస్ మధ్య గతంలోనే ఒప్పందాలున్న కారణంగానే కేశినేని కోవర్టు రాజకీయాలు చేశాడన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు ఇప్పిస్తానని ఇద్దరి వద్ద డబ్బులు తీసుకున్నాడన్నారు. అతను చేసిన అప్పులు తీర్చాకే రోడ్డు మీదకు రావాలన్నారు. గద్దె రామ్మోహన్ తనవల్లే గెలిచాడని నాని ప్రగల్భాలు పలుకుతున్నాడని, రామ్మోహన్ ఇండిపెండెంట్‌గా ఒకసారి, టీడీపీ టికెట్‌తో ఒకసారి గెలిచాడని, పార్టీ అధ్యక్షుడిగా గద్దె ఆరేళ్లు పనిచేశాడన్నారు. చంద్రబాబును తిడుతుంటూ చూస్తూ ఊరికే ఉండబోమన్నారు.

ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలి

● జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ సుధాకర్

మొగల్రాజపురం, ఫిబ్రవరి 3: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందుబాటులో ఉంచుతున్న స్కిల్ హబ్ కేంద్రాలను ఔత్సాహికులు వినియోగించుకుని ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ ఎ.సుధాకర్ పిలుపు ఇచ్చారు. జనశిక్షణా సంస్థాన్ నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మొగల్రాజపురం మొగల్ ఫంక్షన్ హాలులో మహిళా ఉత్సవ్‌ను శనివారం ఆయన జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వృత్తి విద్యను నేర్చుకోవాలని, అలాంటి వారికి ఉపాధి అవకాశాలు విరివిగా ఉన్నాయన్నారు. మరో ముఖ్య అతిథి ఎన్ఎస్‌డీసీ స్టేట్ డైరెక్టర్ పి. శాంతన మాట్లాడుతూ నిరుద్యోగ యువత జనశిక్షణా సంస్థాన్ అందిస్తున్న ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఇన్నర్ వీల్ క్లబ్ విజయవాడ దివస్ అధ్యక్షురాలు వై.స్వరూపరాణి, విజయవాడ మిడ్ టౌన్ అధ్యక్షురాలు కె. హరిత చౌదరి, ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు వి.సరోజిని పాల్గొన్న ఈ కార్యక్రమానికి జనశిక్షణా సంస్థాన్ చైర్ పర్సన్ డాక్టర్ నాగళ్ల విద్యాఖన్నా అధ్యక్షత వహించి మాట్లాడుతూ మహిళా ఉత్సవ్ 11వరకు జరుగుతుందన్నారు. ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలు తమ ఉత్పత్తులను ప్రదర్శించారు. సంస్థాన్ డైరెక్టర్ ఎ.పూర్ణిమ నిర్వహించారు.

కేంద్ర బడ్జెట్ సామాజిక న్యాయానికి చెంపదెబ్బ

● డీబీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు చిట్టిబాబు

ధర్నాచౌక్, ఫిబ్రవరి 3: ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన 2024 బడ్జెట్‌లో సామాజిక న్యాయానికి చెంపదెబ్బ అని, దళిత, ఆదివాసీలకు మొండిచేయి చూపించిందని నేషనల్ క్యాంపెయిన్ ఆన్ దళిత్ హ్యూమన్ రైట్స్, దళిత బహుజన శ్రామిక యూనియన్ నేతలు విమర్శించారు. గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో డీబీఎస్‌యూ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.చిట్టిబాబు మాట్లాడారు. డీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కరవది సుబ్బారావు, రెల్లి సంఘం నేత నాగేంద్రరావు, డీబీఎస్‌యూ రాష్ట్ర నేత టి.అప్పారావు, దాసరి రమేష్, బంగ్రరాజు పాల్గొన్నారు.



విజయకీలాద్రి దివ్యక్షేత్రంపై నిర్వహించనున్న వార్షిక బ్రహ్మోత్సవాల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న అహోబిల చినజీయర్‌స్వామి

విజయకీలాద్రి దివ్యక్షేత్రంపై

13 నుంచి 7వ వార్షిక బ్రహ్మోత్సవాలు

ధర్నాచౌక్, ఫిబ్రవరి 3: తాడేపల్లిలోని విజయకీలాద్రి దివ్యక్షేత్రం 7వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 13 నుంచి ప్రారంభమవుతాయనీ అహోబిల చిన్న జీయర్‌స్వామి తెలిపారు. సంబంధిత బ్రోచర్‌ను గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ 13న ఉదయం 8 గంటలకు ఉత్సవారంభ స్నాపణముతో ఈ బ్రహ్మోత్సవాలు ప్రారంభమై 18న పుష్పయాగం, చక్ర తీర్థం, పూర్ణాహుతి, వేదాశీర్వచనంలో ముగుస్తాయన్నారు. ఇవన్నీ చిన్నజీయర్‌స్వామీ పర్యవేక్షణలో జరుగుతాయన్నారు. భక్తులందరూ పాల్గొని స్వామి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని అహోబిల చిన్న జీయర్‌స్వామి పిలుపునిచ్చారు. జీయర్ ఎడ్యుకేషన్ సభ్యులు వెంకటాద్రి యుగాలు, రఘు పాల్గొన్నారు.

జగన్ రాష్ట్రం విడిచి పారిపోతాడు

▸ వచ్చే ఎన్నికల్లో వైసీపీకి అభ్యర్థులే దొరకరు: కన్నా

అమరావతి, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): వచ్చే ఎన్నికల్లో వైసీపీ తరఫున పోటీచేసే అభ్యర్థులు దొరకక పార్టీ మూ సేసి జగన్ రాష్ట్రం విడిచి పారిపోతాడని మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం మంగళగిరి టీడీపీ కార్యాలయంలో మాట్లాడుతూ.. 'జగన్ విచ్చలవిడి దోపిడీ, అధికారం తలకెక్కిన అహంకారంతో వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలే పక్కచూపులు చూస్తున్నారు. 2019 ఎన్నికల్లో ఒక్క చాన్స్ అని ప్రజల్ని నమ్మించారు. సీఎం బాధ్యతలు చేపట్టిన తర్వాత బ్రిటీష్ వారి కంటే దారుణంగా పాలిస్తున్నారు. ఆయన తండ్రి సీఎం గా ఉన్నప్పుడు దేశంలోనే గొప్ప ధనవంతుడు కావాలని జగన్ భావించేవాడు. జగన్ చర్యలతో వచ్చే ఎన్నికల్లో ప్రజలు తిరుగుబాటుతో చివరకు ఏం చేయాలో తెలియక జగన్ పారిపోతారు' అని కన్నా వక్కాణించారు.

వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఔట్: అచ్చెన్నాయుడు

అమరావతి, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): చంద్రబాబు రా కదలిరా సభలకు వస్తున్న ప్రజాదరణ చూసి వైసీపీ ఫ్యాన్ రెక్కలు విరిగిపోతున్నాయి. ప్రజా వ్యతిరేక సునామీలో జగన్ కొట్టుకుపోవడం ఖాయం' అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. 'రాష్ట్ర అభివృద్ధిని, ప్రజా సంక్షేమాన్ని ధ్వంసం చేసిన జగన్‌కు ఓటనే ఆయుధంతో రాజకీయ సమాధి కట్టడం ఖాయం. యుద్ధానికి ముందే ఓటమి ఒప్పుకున్న జగన్ మాపై విమర్శలు చేస్తారా? తాడేపల్లి ప్యాలెస్ గేట్ ముందు శాపనార్థాలు పెడుతున్న వైసీపీ ఎమ్మెల్యేలే జగన్ ఓటమికి సజీవసాక్ష్యాలు' అని అచ్చెన్న అన్నారు.

చరిత్ర హీనుడు జగన్: దేవినేని

గోపాలపురం, ఫిబ్రవరి 3: గడచిన 56 నెలల పాలనలో ప్రాజెక్టులను నిర్వీర్యం చేసిన చరిత్ర హీనుడు జగన్మోహన్‌రెడ్డి అని జలవనరుల శాఖ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు దుయ్యబట్టారు. తూర్పుగోదావరి జిల్లాలోని చింతలపూడి ఎత్తిపోతల పథకంలో నిలిచిన నిర్మాణ పనులను శనివారం పరిశీలించి మాట్లాడారు. 'గత ప్రభుత్వ హ యాంలో చంద్రబాబు పర్యవేక్షణలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం 72 శా తం పూర్తయింది. చింతలపూడి నిర్మాణానికి రూ.1,100 కోట్లు ఖర్చు చేశాం. 72 శాతం పనులు పూర్తి చేస్తే చింతలపూడి, పట్టిసీమ ప్రాజెక్టు పనులను జగన్ గాలికొదిలేశాడు' అని ఉమా మండిపడ్డారు.

ఏపీని తలదించుకునేలా చేశారు: గిడుగు రుద్రరాజు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 25 ఎంపీ సీట్లు ఇస్తే కేంద్రం మెడలు వంచుతామ ని చెప్పిన సీఎం జగన్ ఇప్పుడు ఏపీని తలదించుకునేలా చేశారని ఏపీసీసీ మాజీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యేక హోదా, విభజన హామీలపై కేంద్రాన్ని నిలదీయకుండా ఏపీని పప్పుబెల్లంలా అంబానీ, అదానీలకు పంచిపెడుతున్నారని ధ్వజమెత్తారు. స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. శనివారం, కాంగ్రెస్ ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ, ఎన్ఎస్‌యూఐ స్టేట్ ప్రెసిడెంట్ మధుయాదవ్‌తో కలిసి ఏపీ భవన్‌లో గిడు గు మాట్లాడుతూ... ఒక వర్గంపై కక్షతో రాజధాని అమరావతిని జగన్ నిర్ల క్ష్యం చేశారని ఆరోపించారు.

రైల్వే జోన్ భూ కేటాయింపుల్లో డ్రామా: లంకా దినకర్

అమరావతి, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): విశాఖపట్నంలో రైల్వే జోన్ ఏర్పాటుకు భూ కేటాయింపుల్లో వైసీపీ ప్రభుత్వం డ్రామా ఆడుతోందని బీజేపీ నాయకుడు లంకా దినకర్ అన్నారు. రైల్వేకి అప్పగించాల్సిన భూమి 52 ఎకరాలు బదిలీ చేయకుండా, నిర్మాణాలకు ఆమోద యోగ్యం కాని భూమి చూపించి కేటాయింపులు చేసినట్లు డ్రామాలు ఆడటం హేయమన్నారు. వైసీపీ ప్రభుత్వ అలసత్వాన్ని అర్థం చేసుకున్న కేంద్ర ప్రభుత్వం రైల్వే జోన్ విశాఖ డివిజనల్ కార్యాలయంలో ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంటే ప్రజల్ని మభ్యపెట్టేలా రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు ప్రకటనలు చేస్తోందన్నారు.

ప్రభుత్వ విధానాల వల్లే ఉద్యోగి మృతి: సీపీఐ

అమరావతి, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): బాపట్ల జిల్లా రైతు భరోసా కేంద్రం ఉద్యోగిని పూజిత బలవన్మరణానికి జగన్‌రెడ్డి ప్రభుత్వ ఆనాలోచిత విధానాలే కారణమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ విమర్శించారు. ఒకవైపు అధికారుల ఒత్తిడి, మరోవైపు అద్దె భవన యజమాని వేధింపులు తాళలేకనే పూజిత ఆత్మహత్యకు పాల్పడిందని, ఆమె కుటుంబానికి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆయన శనివారం ఒక ప్రకటనలో కోరారు. తిరుపతి జిల్లా ఇనగనూరు ఆర్బీకే ఉద్యోగిని వీఏఏ శ్రీలక్ష్మి గొంతు కోసుకుని ఆత్మహత్యాయత్నం చేసి, ఆసుపత్రిలో చికిత్స పొందుతోందని, అనంతపురం జిల్లాలో పలువురు వ్యవసాయ సహాయకులు ఉద్యోగాలు వదిలిపెట్టి వెళ్లిపోయారని వివరించారు.

కొండెక్కిన వైసీపీ రాజకీయం

▸ నిబంధనలకు విరుద్ధంగా తిరుమలలో కుల సంఘం సమావేశం

▸ భూమన కుమారుడిని గెలిపించుకోవాలంటూ తీర్మానం


తిరుమల పార్వేట మండపం వద్ద ఓ కులసంఘం ప్రతినిధులు

తిరుమల, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): వైసీపీ రాజకీయం ఏకంగా శ్రీవారు కొలువైన తిరుమల కొండెపైకి ఎక్కింది. తిరుపతి డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ ఆధ్వర్యంలో తిరుమలలోని పార్వేట మండపంలో శనివారం ఒక కుల సంఘం ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే భూమన కుమారుడు అభినయ్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించి తమ కులం విశ్వాసాన్ని చాటాలని తీర్మానం చేశారు. తిరుమలలో ఇలాంటి సమావేశాలు నిర్వహించడం నిషేధం. అనుమతులు లేకుండా గోప్యంగా సమావేశాన్ని నిర్వహించడం విమర్శలకు తావిచ్చింది.

సీనియర్ ఏసీలు చిట్టచివరికి!

▸ మంత్రి అండతో అవినీతి అధికారి సొంత నిర్ణయాలు

▸ నిబంధనలకు లోబడే పదోన్నతులివ్వాలని కోర్టు సూచన

అమరావతి, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): దేవదాయ శాఖలో 13 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న అసిస్టెంట్ కమిషనర్ల పదోన్నతుల వ్యవహారం ఇప్పుడు గందరగోళంగా మారింది. గతంలో సీనియార్టీలో టాప్‌లో ఉన్న వారు, కొత్త లిస్టులో చిట్టచివరకు చేరడమే ఇందుకు కారణం. దీనిపై ఏసీల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. కొంత మంది కోర్టును ఆశ్రయించారు. మరోవైపు కోర్టు కేసుతో సంబంధం లేకుండా దేవదాయ శాఖ అధికారులు మాత్రం శరవేగంగా పదోన్నతులు కల్పించేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. దేవదాయ శాఖలో ఏసీబీ కేసులున్న వ్యక్తి ఈ పదోన్నతుల్లో కీలకంగా వ్యవహరిస్తుండడం గమనార్హం. అయితే, మంత్రి అండదండలతో దేవదాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కమిషనర్‌ను కూడా సంప్రదించకుండా ప్రొవిజినల్ సీనియార్టీ లిస్ట్ తయారు చేసి బయటకు విడుదల చేసేశారు. దీంతో మంత్రి అండదండలున్న వ్యక్తే షాడో కమిషనర్‌గా వ్యవహరిస్తున్నారని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినందున సదరు అధికారిని సస్పెండ్ చేయాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి. కాగా, నిబంధనల లోబడే పదోన్నతులు కల్పించాలని కోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

దేశానికి ఎనలేని సేవలందించిన అడ్వాణీ

▸ శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్, చంద్రబాబు, పవన్, అచ్చెన్న

అమరావతి, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): బీజేపీ సీనియర్ నేత, మాజీ ఉప ప్రధాని, రామ రథ సారథి లాల్ కృష్ణ అడ్వాణీని దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న వరించింది. ఈ సందర్భంగా పలువురు నేతలు ఆయనకు అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ అడ్వాణీకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేస్తూ ఎక్స్‌లో పోస్టు చేశారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఎక్స్ వేదికగా స్పందిస్తూ... 'దేశ అత్యున్నత పౌర పురస్కారాన్ని అందుకుంటున్న ఎల్‌కే అడ్వాణీకి శుభాకాంక్షలు. ఆయన దేశంపట్ల అంకితభావం, కఠోర శ్రమతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. మేధావి, రాజనీతిజ్ఞుడు అయిన ఆయన దేశానికి ఎనలేని సేవలందించారు. ఆయనతో కలిసి పనిచేసే భాగ్యం నాకు కలిగింది. ఆయన నిజమైన ఆప్యాయత, అభిమానించే తత్వం ప్రతి ఒక్కరిపై చెరగని ముద్ర వేస్తాయి' అని పేర్కొన్నారు. అడ్వాణీ కేంద్ర హోం మంత్రిగా, ఉపప్రధానిగా ప్రజలకు అందించిన సేవలు ఎనలేనివని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పందిస్తూ... 'భారత రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించుకున్న నాయకుడు అడ్వాణీ' అని అన్నారు. దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన లాల్ క్రిష్ణ అడ్వాణీకి భారత రత్న రావడం సంతోషకరమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు.

శ్రీశైలంలో విజయనగరం రాజులకాలం నాటి

తామ్ర శాసనాలు లభ్యం



నంద్యాల, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలం క్షేత్రంలో ఘంటా మఠం జీర్ణోద్ధరణ పనులు సందర్భంగా విజయనగరం రాజుల కాలం నాటి తామ్ర శాసనాలు శనివారం లభ్యమయ్యాయి. ఈ శాసనాలు విజయనగర రాజు సంగమ వంశానికి చెందిన మూడో విరూపాక్షుడి కాలానికి చెందిన శక సంవత్సరం 1395లో విజయ సంవత్సరం చైత్ర మాసం శుక్ల పక్షం 13వ తిథిన అంటే ప్రస్తుతం అనుసరిస్తున్న కేలండర్ ప్రకారం 1473వ సంవత్సరం మార్చి 12 శుక్రవారం నాడు రాయించినట్లు తెలుస్తోంది. ఈ శాసనాలు సంస్కృత, కన్నడ, నాగరి లిపిలో ఉన్నాయి. వీటి ప్రకారం మూడో విరూపాక్షుడు శ్రీశైల మల్లికార్జున స్వామి రథోత్సవాల సందర్భంగా ఉత్సవాలను నిర్వహించేందుకు అప్పటి కోపాణ సీమ యాదవపురంలోని మంగళపురం, యలబర్గసీమలోని తిప్పరసోపల్లి, వేదవతి గ్రామాలను దానంగా రాయించి, అప్పటి భిక్షవృత్తి మఠాధిపతి సిద్ధయ్యదేవుడికి అందించినట్లు తెలుస్తోంది. అంతే కాకుండా ఆత్రేయ గోత్ర, యజు శాఖకు చెందిన వల్లభ, దుర్గయ, విరాణ బ్రాహ్మణులకు 20 వరహాలను బహుమతిగా ఇచ్చినట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది.

ఇష్టారాజ్యంగా పదోన్నతులు

▸ నిబంధనలకు డీఎంఈ అధికారులు తూట్లు

▸ అసోసియేట్ వైద్యులకు ప్రొఫెసర్లుగా పదోన్నతి

▸ వెంటనే అసిస్టెంట్లకు అసోసియేట్లుగా అవకాశం

▸ కొత్త స్థానాల్లో చేరేందుకు సమయమేదీ?

▸ వైద్యుల ఫిర్యాదులు బుట్టదాఖలు

▸ రెగ్యులరైజేషన్ కాని వైద్యులకూ పదోన్నతులు

(అమరావతి-ఆంధ్రజ్యోతి)

డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అధికారులు ఇష్టారాజ్యంగా నిబంధనలు మార్చేసి మరీ పదోన్నతులు కల్పిస్తున్నారు. హడావుడిగా పదోన్నతులు ఇచ్చే క్రమంలో తప్పుల మీద తప్పులు చేస్తున్నారు. శుక్రవారం కొంతమంది వైద్యులకు అసోసియేట్ ప్రొఫెసర్ నుంచి ప్రొఫెసర్‌గా పదోన్నతులు కల్పించారు. గతవారంలో కౌన్సెలింగ్ నిర్వహించి వైద్యుల దగ్గర నుంచి ఆప్షన్స్ తీసుకున్నారు. వైద్యులిచ్చిన ఆప్షన్స్ ఆధారంగానే పోస్టింగ్‌లు ఇచ్చారు. ఈ మేరకు ప్రభుత్వం జీవోలు జారీ చేసింది. కానీ సోమవారం అసిస్టెంట్ ప్రొఫెసర్ నుంచి అసోసియేట్ ప్రొఫెసర్‌గా పదోన్నతులు కల్పించడానికి రంగం సిద్ధం చేశారు. ఇప్పటికే సీనియారిటీ లిస్ట్ సిద్ధం చేసి, కౌన్సెలింగ్ నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. దీనిపై వైద్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం పదోన్నతులు పొందినవారు జాయిన్ అయ్యేందుకు కనీసం వారం నుంచి 15 రోజులు సమయం ఇవ్వాలి. జాయిన్ అయ్యాక వారు ఖాళీ చేసిన స్థానాలను తర్వాత పదోన్నతులు పొందే వారికి చూపించే వెసులుబాటు ఉంటుంది. 15 రోజుల తర్వాత అసిస్టెంట్ నుంచి అసోసియేట్ పదోన్నతులకు సంబంధించిన కౌన్సెలింగ్ నిర్వహిస్తే స్పష్టమైన ఖాళీలు కనిపిస్తాయి. డీఎంఈ అధికారులు ఈ నిబంధనలు పాటించలేదు. మూడు రోజుల వ్యవధిలోనే పదోన్నతులు కల్పిస్తున్నారు. గతంలో కూడా ఇలాంటి తప్పులే చేయడంతో పోస్టింగ్‌ల్లో తీవ్ర గందరగోళం ఏర్పడింది. ఇప్పుడు సేమ్ సీన్ రిపీట్ కాబోతుంది. వైద్యులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఫిర్యాదులను బుట్టదాఖలు చేస్తున్నారు. దీంతో కొంతమంది వైద్యులు కోర్టును ఆశ్రయించేందుకు సిద్ధమవుతున్నారు. కాగా బీసీబీఆర్ (బేసిక్ కోర్సు బయోమెట్రిక్ రీసెర్చ్) పరీక్ష వల్ల చాలా మంది పదోన్నతులు కోల్పోతున్నారు. బీసీబీఆర్ పరీక్షను ప్రతి ఆరు నెలలకోసారి ఎన్ఎంసీ నిర్వహిస్తోంది. దీనిలో అర్హత సాధిస్తేనే పదోన్నతులకు అవకాశం లభిస్తుంది. అంతేగాక సెప్టెంబరు వరకూ అర్హత సాధించిన వారికే పదోన్నతులు కల్పిస్తామని అడ్డగోలు నిబంధన పెట్టారు. డిసెంబరులో పరీక్ష పాస్ అయిన వారికి పదోన్నతులు ఇవ్వడం లేదు. ఈ విషయంపై కొంతమంది వైద్యులు కోర్టును ఆశ్రయించారు. దీంతో న్యూరోసర్జరీ, పీడియాట్రిక్ విభాగాల్లో కోర్టు పదోన్నతులను నిలిపివేసింది. ఇప్పుడు ఇదేబాటలో మిగిలిన వైద్యులు కూడా కోర్టును ఆశ్రయిస్తున్నారు. మరోవైపు సర్వీస్ రెగ్యులరైజేషన్ కాని వారికీ పదోన్నతులు కల్పించేందుకు డీఎంఈ అధికారులు సిద్ధమయ్యారు. నిబంధనల ప్రకారం సర్వీస్ రెగ్యులరైజేషన్ కానీ వైద్యులకు పదోన్నతులు కల్పించడానికి వీల్లేదు. కానీ అధికారులు నిబంధనలు పాటించడం లేదు.

రికార్డుల్లో చంపేశారు!

రూ.60 కోట్ల భూమి కొట్టేశారు

▸ మాజీ మంత్రి అనుచరుడు సూత్రధారి

▸ చక్రం తిప్పిన హైదరాబాద్ జిల్లా రిజిస్ట్రార్

హైదరాబాద్, ఫిబ్రవరి3(ఆంధ్రజ్యోతి): రాజధాని హైదరాబాద్‌లో ల్యాండ్ మాఫియా కొత్త పుంతలు తొక్కింది. బతికి ఉన్న వ్యక్తి చనిపోయాడని చెప్పి, ఆయనకు నకిలీ వారసుడిని సృష్టించి, అతని నుంచి ఏకంగా 60 కోట్ల విలువైన భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకుంది. తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లిలో జరిగిన ఈ వ్యవహారంలో హైదరాబాద్ జిల్లా రిజిస్ట్రార్ భార్య పాత్రధారి కావడం గమనార్హం. ఉన్నతాధికారి కుటుంబం కొనుగోలుదారుల్లో ఉండటంతో శంకర్‌పల్లి రిజిస్ట్రేషన్ కార్యాలయం కూడా రియల్టర్ మాఫియా సమర్పించిన పత్రాల్లో అనేక తేడాలున్నా కళ్లు మూసుకొని రిజిస్ట్రేషన్ చేసేసింది. కేవైసీలో తేడా ఉన్నా, అసలు రిజిస్ట్రేషన్ చేస్తున్న వ్యక్తే వేరయినా సబ్ రిజిస్ట్రార్ డిక్లరేషన్ తీసుకుని రిజిస్ట్రేషన్ చేసేశాడు. గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన మహబూబ్‌నగర్ జిల్లా నేత ప్రధాన అనుచరుడు కూడా కొనుగోలుదారుల్లో ఉన్నారు. ఈ భూమి నిజానికి ఎస్ఆర్ఎంటీ డైరెక్టర్ ముళ్లపూడి వీర వెంకట సత్యనారాయణది. ఆయన 2006లో ప్రొగ్రెసివ్ ఆగ్రో సర్వీసెస్ పేరుతో ఒక సంస్థను ఏర్పాటు చేసి, శంకరపల్లిలోని సర్వే నంబరు 334, 335లో 5.12 ఎకరాల భూమి కొనుగోలు చేశారు. 2023లో ఓ సంస్థతో డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ చేసుకున్నారు. ఈ భూమిపై కన్నేసిన కొందరు ఎంవీవీ సత్యనారాయణరావు అనే పేరే ఉన్న వ్యక్తిని తెర మీదకు తెచ్చారు. తను 2014లోనే చనిపోయాడని డెత్ సర్టిఫికెట్ సంపాదించారు. ఆయన వారసుడిగా ఎం.వరప్రసాద్‌ను రంగంలోకి దించారు. వరప్రసాద్ నుంచి 2024 జనవరిలో నలుగురు దొంగ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. అందులో రవీంద్రకుమార్, పి.ప్రశాంత్‌లతో పాటు మాజీ మంత్రి అనుచరుడు నీలం గౌడ్, హైదరాబాద్ జిల్లా రిజిస్ట్రార్ భార్య హరి రజని కూడా ఉన్నారు. ఈ ముఠా అసలు యజమాని ఎంవీవీ సత్యనారాయణపై జనవరి 12న శంకరపల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. సీఐ జనవరి 17న కాకినాడలో ఉన్న సత్యనారాయణను పిలిపించి నకిలీ రిజిస్ట్రేషన్‌పై హెచ్చరించి పంపారు. ఆయన ఈసీలో చెక్ చేసుకోగా పేరు మారి ఉంది. శంకర్‌పల్లి సబ్ రిజిస్ట్రార్ దగ్గరకు వెళ్లి నిలదీశారు. దాంతో పొరపాటు జరిగిందని ఆయన అంగీకరించారు. విచారణ జరపాలంటూ పోలీసులకు లేఖ రాశారు.

ఏసీబీ ట్రాప్ కేసులో

సాక్షి యూటర్న్

▸ అధికారి లంచం అడిగారని ఫిర్యాదు

▸ కోర్టులో మాట మార్చి.. మంచివారని వెల్లడి

▸ సదరు వ్యక్తిపై కేసు పెట్టాలన్న హైకోర్టు

▸ ఏసీబీ కోర్టుకు న్యాయస్థానం ఆదేశం

అమరావతి, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): ఏసీబీ ట్రాప్ కేసులో అబద్ధపు సాక్ష్యం చెప్పిన ఓ ఫిర్యాదుదారుడికి హైకోర్టు షాక్ ఇచ్చింది. ఓ అధికారి తన నుంచి లంచం డిమాండ్ చేస్తున్నారని ఫిర్యాదు చేసిన వ్యక్తి.. విచారణ సమయంలో మాట మార్చారు. అధికారిపై తప్పుడు ఆరోపణలు చేశానని చెప్పారు. దీంతో హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఐపీసీ సెక్షన్ 191, 193 కింద ఆయనను ప్రాసిక్యూట్ చేసేందుకు వీలుగా 3వారాల్లో సంబంధిత చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్‌కు ఫిర్యాదు చేయాలని విజయవాడ ఏసీబీ కోర్టును ఆదేశించింది. అధికారి చంద్రశేఖర్‌కు విధించిన శిక్ష అమలు చేసేందుకు వీలుగా తీర్పు కాపీతో పాటు, కేసుకి సంబంధించిన రికార్డులను 5లోగా ప్రత్యేక మెసెంజర్ ద్వారా ట్రయల్ కోర్టుకు పంపించాలని రిజిస్ట్రీని ఆదేశించింది. తీర్పు అమలుకు సంబంధించి నివేదికను తమ ముందు ఉంచాలని కోరింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ ఏవీ రవీంద్రబాబు ఇటీవల తీర్పు ఇచ్చారు. ఫిర్యాదుదారుడు హోస్టైల్ సాక్షిగా మారినప్పటికీ ఇతర సాక్ష్యాలను పరిగణనలోకి తీసుకుని ఏసీబీ కోర్టు విధించిన శిక్షను న్యాయమూర్తి సవరించారు. ఏసీబీ విధించిన ఏడాది జైలు శిక్షను రద్దు చేశారు. ఆదేశసమయంలో సెక్షన్ 13 ప్రకారం విధించిన శిక్షను సమర్థించారు.

విషయం ఇదీ

కృష్ణాజిల్లా, మచిలీపట్నం మున్సిపల్ కార్యాలయంలో సంకుల చంద్రశేఖర్ 1997-2003 మధ్య శానిటరీ, ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేశారు. ఈ క్రమంలో ఓ బియ్యం దుకాణంపై కేసు నమోదు చేయకుండా ఉండేందుకు రూ.5000 లంచం డిమాండ్ చేశారని, మచిలీపట్నం ప్రాంతానికి చెందిన ఎం. మురళీధర్ ఏసీబీకి ఫిర్యాదు చేశారు. దీంతో అధికారి చంద్రశేఖర్‌పై 2003 జూలై 17న విజయవాడ రేంజ్ ఏసీబీ డీఎస్పీ కేసు నమోదు చేశారు. అదే రోజు సాయంత్రం ఇంటి వద్ద లంచం తీసుకుంటుండగా చంద్రశేఖర్‌ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. సొమ్మును సీజ్ చేశారు. అవినీతి నిరోధక చట్టం 1988లోని సెక్షన్ 7, సెక్షన్ 13(1)(డీ)రెడ్ విత్ 13(2) కింద కేసు నమోదు చేశారు. సీఆర్పీసీ సెక్షన్ 164 కింద ఫిర్యాదుదారుడు మురళీధర్ వాంగ్మూలాన్ని ఏసీబీ అధికారులు రికార్డు చేశారు. ఈ కేసు విచారణ సందర్భంగా ఏసీబీ కోర్టు సాక్ష్యులను ప్రశ్నించింది. ఫిర్యాదుదారుడు మురళీధరరావు శానిటరీ అధికారి చంద్రశేఖర్‌పై తాను చేసిన ఆరోపణలు అన్నీ వాస్తవాలు కావని చెప్పారు. కేసుకి సంబంధించిన సాక్ష్యాలను, ఇతర ఆధారాలను పరిగణనలోకి తీసుకొన్న ఏసీబీ కోర్టు చంద్రశేఖర్‌కు ఏడాది సాధారణ జైలుశిక్ష, రూ.1,000 జరిమానా విధించింది. అలాగే, సెక్షన్ 13(1)(డీ) రెడ్ విత్ 13(2) కింద ఏడాది జైలుశిక్ష, రూ.2000 జరిమానా విధిస్తూ 2007లో తీర్పు ఇచ్చింది. ఏసీబీ కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ చంద్రశేఖర్ అదే ఏడాది హైకోర్టులో అప్పీల్ వేశారు. ఈ అప్పీల్‌పై హైకోర్టు న్యాయమూర్తి ఏవీ రవీంద్రబాబు ఇటీవల విచారణ జరిపారు. చంద్రశేఖర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. ప్రాసిక్యూషన్ వాదనతో ఫిర్యాదుదారుడు విభేదిస్తున్నారని తెలిపారు. సీఆర్పీసీ సెక్షన్ 164కింద వాంగ్మూలం ఇవ్వాలని ఏసీబీ అధికారులు ఒత్తిడి చేసినట్లు ఫిర్యాదుదారుడే చెప్పారన్నారు

సోలార్ కంపెనీలకు దోచిపెడుతున్నారు

▸ భారమంతా వినియోగదారులపై వేస్తున్నారు

▸ లాభదాయక రూఫ్ టాప్ సోలార్ పథకం

▸ అమలుపై దృష్టి పెట్టరెందుకు?

▸ 'కుసుమ్' రాయితీలను ఉపయోగించుకోకుంటే

▸ వినియోగదారులకే కాదు... రాష్ట్రానికీ నష్టమే

▸ సీఎం జగన్‌కు లేఖ రాసిన రిటైర్డ్ ఐఏఎస్ ఈఏఎస్ శర్మ

అమరావతి, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులకు లబ్ధి చేకూర్చేలా రూఫ్ టాప్ సోలార్ పథకాన్ని ప్రకటిస్తే... వైసీపీ ప్రభుత్వం వినియోగదారులపై భారాన్ని మోపుతూ, సోలార్ విద్యుత్ కంపెనీలకు దోచిపెట్టేలా విధానాలను అమలు చేస్తోందంటూ విశ్రాంత ఐఏఎస్ అధికారి ఈఏఎస్ శర్మ విమర్శించారు. శనివారం ఆయన సీఎం జగన్మోహన్‌రెడ్డికి ఓ వివరణాత్మక లేఖ రాశారు. 'కేంద్రం వినియోగదారులకు రూఫ్ టాప్ సోలార్ విద్యుదుత్పత్తి ద్వారా ఏటా రూ.1,500 నుంచి రూ.1,800 దాకా ఆదాయాన్నిచ్చే పథకాలను ప్రకటిస్తోంది. అందుకు విరుద్ధంగా వినియోగదారులకు నష్టం కలిగించేలా, సోలార్ విద్యుదుత్పత్తి కంపెనీలకు దోచిపెట్టేలా నిర్ణయాలు తీసుకుంటున్నారెందుకు? గత ఏడాది మార్చి 14న మీ ప్రభుత్వం అమలు చేస్తున్న సోలార్ విద్యుత్ విధానాల వల్ల వినియోగదారులకు కలుగున్న నష్టాలను వివరిస్తూ మీకు లేఖ రాశాను. ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కోటి కుటుంబాలకు రూఫ్ టాప్ సోలార్ పవర్ పథకాన్ని అమలు చేస్తామని ప్రకటించారు. ఈ పథకం ముఖ్య ఉద్దేశం సోలార్ పవర్ ఉత్పత్తిని వినియోగదారుల అధీనంలో ఉంచి, నెట్ మీటరింగ్ ద్వారా వారికి అదనపు ఆదాయం కలిగించడమే. ఇటువంటి మంచి పథకాన్ని స్వాగతించి ఆంధ్రలోనూ అమలు చేయాల్సిన మీ ప్రభుత్వం అందుకు విరుద్ధంగా సౌర విద్యుదుత్పత్తిని ప్రైవేటు కంపెనీల చేతుల్లో పెట్టడం ద్వారా వారికి దోచిపెడుతోంది. సోలార్ విద్యుత్ ఉత్పత్తిదారులకు లాభాలను పంచిపెడుతూ ఆ భారాన్ని వినియోగదారులపై మోపుతున్నారు. మీ అధ్యక్షతన గత నెల 31న జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) నిర్ణయాలను ఆమోదించడం ఆక్షేపణీయం. జిందాల్ కంపెనీకి రాష్ట్రంలో 3,350 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌లను నిర్మించేందుకు రాయితీలు ఇచ్చి అనుమతులు ఇవ్వడం సరికాదు. ఒకేచోట కేంద్రీకృతమయ్యే పెద్ద సోలార్ కంపెనీలకి భూముల కేటాయింపులతో వేలాది మంది నిర్వాసితులు అయ్యే ప్రమాదం ఉంది. ఇలాంటి ప్లాంట్లు తమకు కేటాయించిన భూమిలో 15 నుంచి 20 శాతం మాత్రమే వినియోగించుకోగలుగుతాయి. కాని పూర్తి పెట్టుబడి రాయితీని ఇవ్వడం వల్ల ఆ భారమంతా వినియోగదారులపైనే పడుతుంది. దీనికితోడు ప్లాంటు నుంచి వినియోగదారుల వద్దకు వచ్చేసరికి 15 శాతం వరకూ డిస్ట్రిబ్యూషన్ నష్టాలు వస్తాయి. సోలార్ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకుంటున్న దీర్ఘకాలిక ఒప్పందాల వల్ల వినియోగదారునిపై భారీగా భారం పడుతుంది. కేంద్రం కుసుమ్ పథకం కింద ఇస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవడంపై ఎందుకు దృష్టి పెట్టడం లేదు? ఈ పథకాన్ని వినియోగించుకోకపోవడం వల్ల వినియోగదారులకే కాదు... రాష్ట్రానికీ నష్టం వాటిల్లుతోంది. ఇప్పటిదాకా రాష్ట్రంలోని 4,565 మెగావాట్ల సోలార్ సామర్థ్యంలో రూఫ్ టాప్ వాటా కేవలం 263 మెగావాట్లు మాత్రమే. ప్రతి వినియోగదారునికీ స్మార్ట్ మీటర్లను బిగించాలంటూ మీ ప్రభుత్వం ఆదేశాలు ఇస్తూ... వాటి బిగింపు బాధ్యతను అదానీ, షిర్డీ సాయికి ఇచ్చింది. ఈ నిర్ణయంతో లాభాలు కంపెనీలకు వస్తుంటే భారం మాత్రం వినియోగదారులపై పడుతోంది. కొద్ది మంది పెట్టుబడిదారులకు లాభం చేకూర్చేలా కాకుండా వినియోగదారులందరికీ ప్రయోజనం చేకూర్చేలా నిర్ణయాలు తీసుకోండి' అంటూ శర్మ తన లేఖలో సీఎం జగన్‌కు సూచించారు.


శ్రీసత్యసాయి జిల్లా చాలకూరులో మంత్రి ఫ్లెక్సీలను చించేస్తున్న సర్పంచ్ వర్గీయులు

మంత్రి ఉషకు సొంతపార్టీలోనే సెగ

▸ సోమందేపల్లి మండలంలో ఫ్లెక్సీల చించివేత

▸ చిత్రీకరిస్తున్న 'ఆంధ్రజ్యోతి'పై గన్‌మన్లను ఉసిగొల్పిన మంత్రి

పెనుకొండ టౌన్, ఫిబ్రవరి 3: 'ఎన్నికల బదిలీ'పై పెనుకొండ నియోజకవర్గానికి వెళ్లిన మంత్రి ఉష శ్రీచరణ్‌కు సొంతపార్టీవారే చుక్కలు చూపిస్తున్నారు. ఒకరి వద్దకు వెళితే మరొకరు అలుగుతున్నారు. ఓ గ్రామ పంచాయతీలో నాయకులు 'మేం కావాలా..? వారు కావాలా..?' అని పేచీకి దిగడంతో మంత్రి గంటపాటు నడిరోడ్డుపై కాన్వాయ్‌ను నిలుపుకొని తంటాలు పడాల్సి వచ్చింది. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గంలోని సోమందేపల్లి మండలం చాలకూరు పంచాయతీలో సోమవారం ఆమె పర్యటించారు. చాలకూరులో భోజన విరామం అనంతరం అసమ్మతి నాయకురాలు అశ్వర్థమ్మ ఇంటికి మంత్రి బయలుదేరారు. దీనికి నిరసనగా మంత్రి వాహనం నుంచి సర్పంచ్ భర్త లక్ష్మీనరసప్ప మధ్యలోనే దిగిపోయారు. తమను కాదని, వ్యతిరేకుల వద్దకు మంత్రి వెళ్లడంతో సర్పంచ్ లలితమ్మ, ఆమె భర్త లక్ష్మీనరసప్ప, వారి అనుచరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రికి స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను చించివేశారు. దీంతో కంగుతిన్న మంత్రి.. సుమారు గంటపాటు చాలకూరు సమీపంలోని రోడ్డుపై తన వాహనంలోనే ఉండి మంతనాలు జరిపినా వారు వినలేదు. చేసేది లేక అక్కడి నుంచి మరో పంచాయతీకి వెళ్లారు. మంత్రి పర్యటనలో వివాదాలను చిత్రీకరిస్తున్న ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ విలేకరిపై మంత్రి తన గన్‌మన్‌ను ఉసిగొల్పారు. విలేకరి సెల్‌ఫోన్‌ను గన్‌మెన్ లాక్కుని, వీడియోలు డిలీట్ చేసే ప్రయత్నం చేశారు. మంత్రి పర్యటన దృశ్యాలను చిత్రీకరించడం తమ విధిలో భాగమని, ఇలా వ్యవహరించడం తగదని తోటి విలేకరులు అభ్యంతరం చెప్పడంతో వెనక్కి తగ్గారు.

సాగర్ స్వాధీనంపై మళ్లీ కేంద్రం సమీక్ష

▸ 16న రెండు రాష్ట్రాల సీఎస్‌లతో భేటీ

▸ ప్రాజెక్టుల అప్పగింతపై తుది నిర్ణయానికి చాన్సు

అమరావతి, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): కృష్ణా నదిపై ఆంధ్ర, తెలంగాణ నిర్మించిన ప్రాజెక్టులను.. ప్రధానంగా నాగార్జున సాగర్‌ను కృష్ణానదీ యాజమాన్య సంస్థ (కేఆర్ఎంబీ)కు కట్టబెట్టే దిశగా కేంద్రం వేగంగా అడుగులు వేస్తోంది. ఈ నెల 16న సాగర్ ప్రస్తుత స్థితిపై రెండు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో సమీక్ష నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు వారికి కేంద్ర జలశక్తి శాఖ సమాచారం పంపింది. అదే రోజు సాగర్ అప్పగింతపై తుది నిర్ణయం తీసుకోవాలని భావిస్తోంది. గతేడాది నవంబరు 29న అర్ధరాత్రి.. కొద్దిగంటల్లో తెలంగాణ ఎన్నికల పోలింగ్ ఉందనగా.. సాగర్‌ను ఏపీ పోలీసు బలగాలు ఆక్రమించుకోవడాన్ని కేంద్రం సీరియస్‌గా తీసుకున్న సంగతి తెలిసిందే. డిసెంబరు 1నుంచి వరుసగా కేంద్ర హోం, జలశక్తి శాఖల కార్యదర్శులు అజయ్ భల్లా, దేబర్షి ముఖర్జీ సమావేశాలు నిర్వహిస్తున్నారు. సాగర్, శ్రీశైలం సహా కృష్ణా నదిపై రెండు రాష్ట్రాల అధీనంలోని ప్రాజెక్టులూ.. అవుట్‌లెట్‌లనూ అప్పగించాల్సిందేనని కేంద్రం ఇప్పటికే స్పష్టం చేసింది. అవి బోర్డు పరిధిలోకి వస్తే.. ఆటోమేటిగ్గా కేంద్ర భద్రతాబలగాల పహరాలోకి వెళ్లిపోతాయని చెబుతోంది. అయితే ఈ ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి ఇచ్చేందుకు తెలంగాణ అంగీకరించడం లేదు. ఆ రాష్ట్రం అప్పగిస్తేనే తామూ స్వాధీనపరుస్తామని ఏపీ మెలిక పెడుతోంది. ఈ నెల 1న హైదరాబాద్‌లోని కేఆర్ఎంబీ కార్యాలయంలో చైర్మన్ శివనందన్‌కుమార్ నేతృత్వంలో జరిగిన సమావేశంలో.. తెలంగాణ తన వాదనను పునరుద్ఘాటించింది. గత నెల 17న కేంద్ర హోం, జలశక్తి కార్యదర్శుల సమక్షంలో జరిగిన సమావేశం మినిట్స్‌ను సవరించాలని పట్టుబట్టింది. మరోవైపు.. ఒకటో తేదీనాటి సమావేశం మినిట్స్‌ను బోర్డు శుక్రవారం విడుదల చేసింది. ఈ మినిట్స్‌లో ప్రాజెక్టుల అప్పగింతపై తెలంగాణ పితలాటకం పెట్టడంపై కేంద్రం అసహనం వ్యక్తం చేస్తోంది. దీంతో.. మినిట్స్‌లోని అంశాలను సీరియస్‌గా తీసుకుంది. వాటిని పరిశీలించిన వెంటనే.. 16వ తేదీన నాగార్జున సాగర్‌పై సమీక్షకు రావాలని సీఎస్‌లు కేఎస్ జవహర్ రెడ్డి, శాంతికుమారిని ఆదేశించింది.

ఖర్చు మీది.. నిర్వహణ మాది

ప్రాజెక్టులు, అవుట్‌లెట్లను అప్పగించిననాటి నుంచి అవన్నీ పూర్తిగా తమ నియంత్రణలోకి వచ్చేస్తాయని బోర్డు చైర్మన్ శివనందన్‌కుమార్ ఒకటో తేదీ నాటి భేటీలో స్పష్టం చేశారు. 'వీటిలో పనిచేస్తున్న సిబ్బందికి జీతభత్యాలు మా ద్వారానే బట్వాడా చేయాల్సి ఉంటుంది. అందుచేత రెండు రాష్ట్రాలూ సిబ్బందికి సంబంధించిన వాస్తవ సమాచారం క్రోడీకరించి మాకు అందజేయాలి. ఇకపై అవుట్‌లెట్లకు మరమ్మతులు చేపట్టాలంటే ముందస్తుగా మా ఆమోదం తీసుకోవాలి. అవుట్‌లెట్ల నిర్వహణకు భారీ వ్యయం అవుతుంది. ఆ భారాన్ని రెండు రాష్ట్రాలూ భరించాల్సిందే. నిధులు విడుదల చేయాల్సిందే' అని శివనందన్‌కుమార్ స్పష్టం చేశారు. వాస్తవానికి కృష్ణానదిపై నిర్మించిన ప్రాజెక్టులను తమకు స్వాధీనపరచాలని కేఆర్ఎంబీ గడచిన తొమ్మిదేళ్లుగా కోరుతున్నా.. తెలంగాణ మాత్రం ఎప్పటికప్పుడు దాటవేస్తూ వస్తోంది. గత నెల 17వ తేదీన జరిగిన సమావేశంలో ప్రాజెక్టులను తక్షణమే అప్పగించాలని.. ఇందుకు వారం రోజులు గడువిస్తున్నామని కేంద్ర జలశక్తి శాఖ ఆదేశించింది. కేంద్ర నిర్ణయాన్ని తెలంగాణ వ్యతిరేకించింది. మినిట్స్‌లో తమ అభ్యంతరాలను చేర్చి సవరించాలని కృష్ణా బోర్డు సమావేశంలో డిమాండ్ చేసింది. కేఆర్ఎంబీకి నిర్వహణ వ్యయం కోసం నిధులిచ్చేందుకూ అంగీకరించలేదు. సాగర్ డ్యాంపై తమ భూభాగంలోని గేట్లకు కేంద్ర బలగాల పహరా అవసరం లేదని కూడా స్పష్టం చేసింది. ఏకాభిప్రాయం లేని ఈ పరిస్థితుల్లో.. త్వరలో సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో.. కృష్ణా బోర్డుకు ప్రాజెక్టుల అప్పగింత, వాటి నిర్వహణకు రూ.వందల కోట్లు విడుదల ఇప్పట్లో ఉండదని ఏపీ జల వనరుల శాఖ వర్గాలు చెబుతున్నాయి.

'ల్యాండ్ టైట్లింగ్'పై కేంద్రం ఒత్తిడి

▸ సమగ్ర సర్వే తర్వాతే పూర్తిస్థాయిలో అమలు: మంత్రి ధర్మాన

శ్రీకాకుళం అర్బన్, ఫిబ్రవరి 3: దేశ వ్యాప్తంగా ల్యాండ్ టైటిల్ చట్టం అమలుపై కేంద్రం ఒత్తిడి తీసుకొస్తోందని రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు తెలిపారు. శ్రీకాకుళం వంశధార ఎస్ఈ కార్యాలయం ఆవరణలో శనివారం ఆయన దివంగత మాజీ ఎంపీ బొడ్డేపల్లి రాజగోపాలరావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ల్యాండ్ టైట్లింగ్ చట్టం మీద ప్రజల్లో ఆందోళన ఉందన్నారు. 20 ఏళ్ల అధ్యయనం చేసిన చట్టం ఇదని, దేశమంతా ఈ చట్టం అమలు చేయాలని కేంద్రం ఒత్తిడి తెస్తోందని చెప్పారు. అయితే, ఈ చట్టం అమలుకు కొన్ని అడ్డంకులు ఉన్నాయన్నారు. న్యాయవాదుల సలహాలను, సూచనలను పరిగణన లోకి తీసుకుని సమగ్రంగా సర్వే చేసిన తరువాతే ఈ చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తామని మంత్రి తెలిపారు. కాగా విశాఖలో జరిగిన శ్రీకాకుళం జిల్లాకు చెందిన తహసీల్దార్ హత్య కేసును మూడు ప్రత్యేక బృందాలు దర్యాప్తు చేస్తున్నాయని, ఈ హత్య కేసులో ఎంతటి వారున్నా విడిచిపెట్టబోమని మంత్రి ధర్మాన చెప్పారు.

తాగొచ్చావా.. కార్యకర్తపై రాప్తాడు ఎమ్మెల్యే మండిపాటు

ధర్మవరం రూరల్, ఫిబ్రవరి 3: సమస్యలపై ప్రశ్నించిన సొంత పార్టీ కార్యకర్తపై 'తాగొచ్చావా?' అంటూ రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసరా చెక్కులను పంపిణీ కోసం శ్రీసత్యసాయి జిల్లా కనగానపల్లి మండలం చంద్రాచెర్ల గ్రామానికి ఎమ్మెల్యే శనివారం వెళ్లారు. ఈ సందర్భంగా వైసీపీ కార్యకర్త బోయ శివయ్య హౌసింగ్ బిల్లుల గురించి ఎమ్మెల్యేను ప్రశ్నించారు. 'జలకళ'కు దరఖాస్తు చేస్తే బోరు కూడా వేయలేదని నిలదీశారు. అసహనానికి గురైన ఎమ్మెల్యే శివయ్యపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'తాగొచ్చి మాట్లాడుతున్నావా? అల్లరి చేయడానికి వచ్చావా? ఇక్కడ ఉన్న విషయం మాట్లాడు' అని మండిపడ్డారు. దీంతో అక్కడున్న పోలీసులు శివయ్యను దూరంగా నెట్టేశారు. ఎమ్మెల్యే తీరుపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యల గురించి ప్రశ్నిస్తే సమాధానం చెప్పాలని, ఇలా దూషించడం ఏమిటని అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఆంధ్రజ్యోతి
దిక్సూచి
diksuchi@andhrajyothy.com
విజయవాడ ● ఆదివారం 4 ఫిబ్రవరి 2024

ముంబైలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సెక్యూరిటీస్ మార్కెట్స్(ఎన్‌ఐఎస్‌ఎం)- 'పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ ఇన్ సెక్యూరిటీస్ మార్కెట్స్'లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది వీకెండ్ ప్రోగ్రామ్. దీని వ్యవధి 15 నెలలు. ఈ ప్రోగ్రామ్‌లో పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్, ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజరీ, రీసెర్చ్ అనాలిసిస్ అనే మూడు స్పెషలైజేషన్‌లు ఉన్నాయి. వర్కింగ్ ప్రొఫెషనల్స్‌కు ఈ ప్రోగ్రామ్ అనువుగా ఉంటుంది.

ఎన్‌ఐఎస్‌ఎంలో పోస్టుగ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్

ప్రోగ్రామ్ వివరాలు: ఇందులో నాలుగు ట్రైమెస్టర్‌లు ఉంటాయి. చివరి ట్రైమెస్టర్‌లో స్పెషలైజేషన్‌ను ఎంచుకోవాల్సి ఉంటుంది. మొదటి మూడు ట్రైమెస్టర్‌లు అందరికీ కామన్‌గా ఉంటాయి. ఫౌండేషన్ కోర్సులకు తొమ్మిది నెలలు, స్పెషలైజేషన్ కోర్సులకు మూడు నెలలు, స్పెషలైజేషన్‌కు సంబంధించిన డిజర్టేషన్‌కు మరో మూడు నెలలు ప్రత్యేకించారు. ప్రోగ్రామ్ మొత్తానికి 45 క్రెడిట్స్ నిర్దేశించారు.

- ప్రోగ్రామ్‌నకు సంబంధించిన సెషన్స్‌ను వారాంతాల్లో హైబ్రిడ్ మోడ్‌లో నిర్వహిస్తారు. ముంబయిలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లో క్లాస్ రూం తరగతులు ఉంటాయి. వీటినే ఆన్‌లైన్ ద్వారా కూడా అందిస్తారు. అభ్యర్థులు ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ సెషన్స్ ఎంచుకోవచ్చు. ప్రతి శనివారం సాయంత్రం ఆరు గంటల నుంచి తొమ్మిదింబావు వరకు; ప్రతి ఆదివారం ఉదయం పది గంటల నుంచి సాయంత్రం అయిదు గంటల వరకు సెషన్స్ ఉంటాయి. ఇంగ్లీష్ మాధ్యమంలో బోధన ఉంటుంది. ప్రోగ్రామ్‌లో భాగంగా ఆన్‌లైన్ అసైన్‌మెంట్లు, క్విజ్‌లు, కేస్ స్టడీ డిస్కషన్స్, ఆఫ్‌లైన్ అసెస్‌మెంట్(పేపర్-పెన్సిల్ టెస్ట్) ఉంటాయి. కనీసం 80 శాతం అటెండెన్స్ తప్పనిసరి.

అర్హత-ఎంపిక: ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. డిగ్రీ సర్టిఫికెట్, మార్కుల పత్రాలు దరఖాస్తుకు జతచేయాలి. ఇంగ్లీష్‌లో వెర్బల్, రిటెన్ కమ్యూనికేషన్ స్కిల్స్ ఉండాలి. వయోపరిమితి నిబంధనలు లేవు. అకడమిక్ ప్రతిభ, ఆన్‌లైన్ పర్సనల్ ఇంటర్వ్యూల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

ముఖ్య సమాచారం
- **దరఖాస్తు ఫీజు:** రూ.500
- **దరఖాస్తుకు చివరి తేదీ:** మార్చి 28
- **మొదటి మెరిట్ లిస్ట్ విడుదల:** మే 15
- **ప్రోగ్రామ్ ప్రారంభం:** జూన్ 1 నుంచి
- **వెబ్‌సైట్:** www.nism.ac.in



గాంధీనగర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ)- పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. రాత పరీక్ష, ఇంటర్వ్యూల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

ఐఐటీ గాంధీనగర్‌లో పీహెచ్‌డీ



విభాగాలు: బయలాజికల్ సైన్సెస్ అండ్ ఇంజనీరింగ్, కెమికల్ ఇంజనీరింగ్, కెమిస్ట్రీ, సివిల్ ఇంజనీరింగ్, కాగ్నిటివ్ అండ్ బ్రెయిన్ సైన్సెస్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్-ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, ఎర్త్ సైన్సెస్-ఎర్త్ సిస్టమ్స్ సైన్స్ అండ్ ఆర్కియలాజికల్ సైన్సెస్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్-సొసైటీ అండ్ కల్చర్, మెటీరియల్స్ ఇంజనీరింగ్, మేథమెటిక్స్, మెకానికల్ ఇంజనీరింగ్, ఫిజిక్స్.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాల నుంచి సంబంధిత విభాగంలో కనీసం 55 శాతం మార్కులతో ఎంఏ/ఎమ్మెస్సీ/బీటెక్/ఎంటెక్/బీఎస్(ఐసర్/ఐఐఎస్సీ)/బీఎస్-ఎంఎస్(ఐసర్)ఉత్తీర్ణులై ఉండాలి. నెట్/గేట్ అర్హత ఉన్నవారికి; సీఎఫ్‌టీఐ సంస్థల నుంచి కనీసం 8 సీజీపీఏతో బీఈ/బీటెక్ ఉత్తీర్ణులకు; ఐఐటీలు, ఐసర్లు, ఐఐఎస్సీ నుంచి 8 సీజీపీఏతో పీజీ/ఎంఎస్ పూర్తిచేసినవారికి సంస్థ ఫెలోషిప్ ఇస్తుంది.

ఫెలోషిప్: మొదటి రెండేళ్ల నెలకు రూ.37,000; తరవాత నెలకు రూ.42,000ల ఫెలోషిప్ చెల్లిస్తారు. విదేశీ యూనివర్సిటీల్లో నాలుగు నుంచి ఆర్నెల్లపాటు రీసెర్చ్ వర్క్ చేసేందుకుగాను 12,500 యూఎస్ డాలర్లు ఇస్తారు. ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లలో రిసెర్చ్ వర్క్ ప్రజంటేషన్ కోసం రూ.2,00,000 వరకు ఇస్తారు.

ముఖ్య సమాచారం
- **దరఖాస్తు ఫీజు:** జనరల్ అభ్యర్థులకు రూ.300; దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.150
- **దరఖాస్తుకు చివరి తేదీ:** మార్చి 20
- **అభ్యర్థుల షార్ట్‌లిస్ట్ విడుదల:** ఏప్రిల్ 3
- **రాత పరీక్ష/ఇంటర్వ్యూలు:** ఏప్రిల్ 8 నుంచి 22 వరకు
- **ఎంపికైన అభ్యర్థుల జాబితా విడుదల:** మే 15
- **వెబ్‌సైట్:** iitgn.ac.in

నిమ్‌హాన్స్‌లో సర్టిఫికెట్ కోర్సు

బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరో సైన్సెస్(నిమ్‌హాన్స్)- 'బేసిక్స్ ఆఫ్ యోగ థెరపీ ఫర్ మెంటల్ హెల్త్ ప్రొఫెషనల్స్' కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది సర్టిఫికెట్ కోర్సు. ఇందులో 100 సీట్లు ఉన్నాయి. అకడమిక్ మెరిట్, అనుభవం ఆధారంగా అడ్మిషన్స్ ఇస్తారు. కోర్సు వ్యవధి ఒక నెల. రోజుకి రెండు గంటలు చొప్పున వారానికి అయిదు రోజులు ఆన్‌లైన్ ట్రెయినింగ్ ఉంటుంది. సోమవారం నుంచి శుక్రవారం వరకు ప్రతిరోజూ సాయంత్రం నాలుగుంబావు నుంచి ఆరుంబావు వరకు ట్రెయినింగ్ సెషన్స్ నిర్వహిస్తారు. కోర్సు చివరలో ఒక రోజు ఆఫ్‌లైన్ వర్క్‌షాప్ నిర్వహిస్తారు.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాల నుంచి ఎంబీబీఎస్/బీఏఎంఎస్/బీహెచ్‌ఎంఎస్/బీఎన్‌వైఎస్/బీయూఎంఎస్/బీఎస్ఎంఎస్ ఉత్తీర్ణతతోపాటు మెంటల్ హెల్త్ క్లినికల్ సర్వీసెస్ విభాగాల్లో పనిచేస్తున్నవారు అప్లయ్ చేసుకోవచ్చు. (పీహెచ్‌డీ/ఎమ్మెస్సీ/ఎంఫిల్)(సైకియాట్రీ/క్లినికల్ సైకాలజీ/సైకియాట్రిక్ సోషల్ వర్క్/సోషల్ వర్క్/సైకియాట్రిక్ నర్సింగ్) ఉత్తీర్ణులు; కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు సహా ఆర్మ్‌డ్ ఫోర్సెస్, ఎన్‌జీఓ సంస్థలు స్పాన్సర్ చేసిన అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

ప్రోగ్రామ్ ఫీజు
- **మెడికల్ ప్రొఫెషనల్స్‌కు:** ప్రైవేట్ సంస్థల్లో పనిచేసేవారికి రూ.5,000; విద్యార్థులు, ప్రభుత్వ సంస్థల్లో పనిచేసేవారికి రూ.3,000.
- **నాన్ మెడికల్ పీజీ ప్రొఫెషనల్స్‌కు:** ప్రైవేట్ సంస్థల్లో పనిచేసేవారికి రూ.3,000; విద్యార్థులు, ప్రభుత్వ సంస్థల్లో పనిచేసేవారికి రూ.1500.
- **నర్సింగ్ ప్రొఫెషనల్స్, కౌన్సెలర్స్, టీచర్స్‌కు:** ప్రైవేట్ సంస్థల్లో పనిచేసేవారికి రూ.2,000; విద్యార్థులు, ప్రభుత్వ సంస్థల్లో పనిచేసేవారికి రూ.1000

ముఖ్య సమాచారం
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** ఫిబ్రవరి 24
- **ఎంపికైన అభ్యర్థుల జాబితా విడుదల:** ఫిబ్రవరి 26
- **ప్రోగ్రామ్ ప్రారంభం:** మార్చి 1 నుంచి
- **ఈ-మెయిల్:** yogaforstress.nimhans@gmail.com
- **వెబ్‌సైట్:** nimhans.ac.in

అప్లయిడ్ స్టాటిస్టిక్స్‌లో పీజీ డిప్లొమా



కోల్‌కతాలోని ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్(ఐఎస్‌ఐ)- పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ అప్లయిడ్ స్టాటిస్టిక్స్ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది ఏడాది వ్యవధి గల ఆన్‌లైన్ ప్రోగ్రామ్. ఇందులో రెండు సెమిస్టర్లు ఉంటాయి. గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు. హైస్కూల్ స్థాయి మేథమెటిక్స్‌లో ప్రావీణ్యం ఉండాలి. అకడమిక్ మెరిట్, అసెస్‌మెంట్ టెస్ట్ ఆధారంగా అడ్మిషన్స్ ఇస్తారు.

ప్రోగ్రామ్ వివరాలు: మొదటి సెమిస్టర్‌లో బేసిక్ స్టాటిస్టిక్స్, బేసిక్ ప్రాబబిలిటీ, స్టాటిస్టికల్ మెథడ్స్, సర్వే శాంప్లింగ్, ఇంట్రడక్షన్ టు అఫీషియల్ స్టాటిస్టికల్ సిస్టమ్, స్టాటిస్టిక్స్ అండ్ ఎకానమీ కోర్సులు ఉంటాయి.

- రెండో సెమిస్టర్‌లో అఫీషియల్ స్టాటిస్టిక్స్, డేటా సైన్స్ స్పెషలైజేషన్‌లు ఎంచుకోవాలి.
- ప్రోగ్రామ్‌లో భాగంగా లెక్చర్లు, క్విజ్‌లు, అసైన్‌మెంట్లు, ఇంటరాక్షన్ సెషన్స్, కెరీర్ వర్క్‌షాప్‌లు, మెంటార్‌షిప్ సెషన్స్ ఉంటాయి.

అసెస్‌మెంట్ టెస్ట్ సిలబస్: లీనియర్ ఈక్వేషన్స్, క్వాడ్రాటిక్ ఈక్వేషన్స్, అర్థమెటిక్ అండ్ జామెట్రిక్ ప్రోగ్రెషన్స్/సిరీస్, సింపుల్ ఇన్‌ఈక్వాలిటీస్, ఈక్వేషన్స్ ఆఫ్ స్ట్రయిట్ లైన్ అండ్ సర్కిల్, ఎలిమెంటరీ సెట్ థియరీ, పర్ముటేషన్స్ అండ్ కాంబినేషన్స్, బైనామియల్ ఎక్స్‌పాన్షన్, ఎలిమెంటరీ ప్రాబబిలిటీ అండ్ కండిషనల్ ప్రాబబిలిటీ, బేసిక్స్ ఆఫ్ ఫంక్షన్స్-లిమిట్స్-కంటిన్యుటీ-డిఫరెన్షియేషన్-మాగ్జిమమ్ అండ్ మినిమమ్-ఇంటిగ్రేషన్, ఎలిమెంటరీ నాలెడ్జ్ ఆఫ్ కాంప్లెక్స్ నెంబర్స్, బేసిక్స్ ఆఫ్ వెక్టర్స్ అండ్ మ్యాట్రిసెస్.

ముఖ్య సమాచారం
- **దరఖాస్తు సబ్మిషన్‌కు చివరి తేదీ:** ఫిబ్రవరి 18
- **అసెస్‌మెంట్ టెస్ట్ తేదీ:** ఫిబ్రవరి 25
- **వెబ్‌సైట్:** www.isical.ac.in

ఏపీలో స్పెషలిస్ట్ డాక్టర్లు

ఖాళీలు 234

జాతీయ ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలోని వివిధ ఆరోగ్య వ్యవస్థలలో ఒప్పంద ప్రాతిపదికన స్పెషలిస్టు వైద్యుల నియామకానికి ఏపీ వైద్య సేవల నియామక మండలి దరఖాస్తులు కోరుతోంది. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, స్పెషల్ న్యూబోర్న్ కేర్ యూనిట్, డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్‌వెన్షన్ సెంటర్, తదితర ఆసుపత్రుల్లో పోస్టులు భర్తీ చేస్తారు.

పోస్టు: స్పెషలిస్ట్ డాక్టర్

విభాగాల వారీగా ఖాళీలు: జనరల్ మెడిసిన్-38, ఓబ్‌స్టేట్రిక్స్ అండ్ గైనకాలజీ-37, పీడియాట్రీషియన్-114, కార్డియాలజిస్ట్/జనరల్ మెడిసిన్-29, ఎపిడెమియాలజిస్ట్-15.

అర్హత: అభ్యర్థులు ఎంబీబీఎస్‌తో పాటు సంబంధిత స్పెషాలిటీలో ఎంపీహెచ్, పీజీ డిగ్రీ/డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.

వయోపరిమితి: 42 ఏళ్లు మించకూడదు

జీతభత్యాలు: నెలకు రూ.1,10,000 - రూ.1,40,000. ఎపిడెమియాలజిస్ట్ పోస్టులకు రూ.60,000.


ఎంపిక ప్రక్రియ: అకడమిక్ మెరిట్, పని అనుభవం, రూల్ ఆఫ్ రిజర్వేషన్, డాక్యుమెంట్ వెరిఫికేషన్ తదితరాల ఆధారంగా.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఫిబ్రవరి 7

వెబ్‌సైట్: apmsrb.ap.gov.in/msrb



కృష్ణా జిల్లాలో సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్, ఆఫీస్ అసిస్టెంట్ పోస్టులు



జాబ్ కార్నర్

కృష్ణా జిల్లా కానూరులోని జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారత అధికారి కార్యాలయం... ఒప్పంద ప్రాతిపదికన కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

ఖాళీలు 13

ఉద్యోగాలు: సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్, కేస్ వర్కర్, పారా లీగల్ పర్సనల్, పారా మెడికల్ పర్సనల్, ఆఫీస్ అసిస్టెంట్, సెక్యూరిటీ గార్డ్.

అర్హత: సంబంధిత విభాగంలో ఎస్ఎస్‌సీ, డిగ్రీ, డిప్లొమా, పీజీ ఉత్తీర్ణులై ఉండాలి.

వయోపరిమితి: 42 ఏళ్లు మించకూడదు

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ దరఖాస్తులను జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారత అధికారి కార్యాలయం, ఉమాశంకర్ నగర్, అకాడమీ రోడ్, కానూరు, కృష్ణా జిల్లా చిరునామాకు పంపించాలి.

ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఫిబ్రవరి 9

వెబ్‌సైట్: https://krishna.ap.gov.in/

ఎన్‌ఎండీసీలో అప్రెంటిస్‌లు

ఖాళీలు 120

దంతెవాడ(ఛత్తీగఢ్)లోని భారత ప్రభుత్వ సంస్థ నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్(ఎన్‌ఎండీసీ), బచేలి కాంప్లెక్స్... కింద పేర్కొన్న విభాగాల్లో ట్రేడ్ అప్రెంటిస్ ఖాళీల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.

ట్రేడ్ అప్రెంటిస్ ఖాళీల వివరాలు
1. మెకానిక్ డీజిల్ - 25
2. ఫిట్టర్- 20
3. ఎలక్ట్రీషియన్-30
4. వెల్డర్(గ్యాస్ అండ్ ఎలక్ట్రికల్)- 20
5. మెకానిక్(మోటార్ వెహికిల్) - 20
6. మెషినిస్ట్- 05

అర్హత: పదో తరగతి, సంబంధిత ట్రేడ్‌లో ఐటీఐ ఉత్తీర్ణత

ఇంటర్వ్యూ తేదీలు: ఫిబ్రవరి 22 నుంచి 26 వరకు

వేదిక: శిక్షణ సంస్థ, బీఐఓఎం, బచేలి కాంప్లెక్స్, బచేలి, దంతేవాడ, ఛత్తీస్‌గఢ్.

వెబ్‌సైట్: www.nmdc.co.in/careers

బెల్‌లో ఇంజనీర్లు

ఖాళీలు 22

కోట్‌ద్వారా(ఉత్తరాఖండ్)లోని ప్రభుత్వ రంగ సంస్థ భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్... తాత్కాలిక ప్రాతిపదికన కింద పేర్కొన్న పోస్టుల నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.

1. ట్రెయినీ ఇంజనీర్-1: **8 పోస్టులు**
2. ప్రాజెక్ట్ ఇంజనీర్-1: **14 పోస్టులు**

విభాగాలు: ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్

విద్యార్హతలు: సంబంధిత విభాగంలో బీఎస్సీ(ఇంజనీరింగ్/బీఈ/బీటెక్ ఇంజనీరింగ్(ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.

వయోపరిమితి: ట్రెయినీ ఇంజనీర్ పోస్టుకు 28 ఏళ్లు; ప్రాజెక్ట్ ఇంజనీర్ పోస్టుకు 32 ఏళ్లు మించకూడదు.

ఎంపిక విధానం: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఫిబ్రవరి 12

వెబ్‌సైట్: https://bel-india.in/

ఢిల్లీ ఎలక్షన్ కమిషన్‌లో డేటా ఎంట్రీ ఆపరేటర్లు

ఖాళీలు 18

న్యూఢిల్లీలోని బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్(బెసిల్)... న్యూఢిల్లీలోని ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా కార్యాలయంలో ఒప్పంద ప్రాతిపదికన కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

1. డేటా ఎంట్రీ ఆపరేటర్: **15 పోస్టులు**
2. ఎంటీఎస్(అన్‌స్కిల్డ్): **3 పోస్టులు**

అర్హత: ఎంటీఎస్‌కు మెట్రిక్యులేషన్, డీఈవోకు డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.

వేతనం: నెలకు డీఈవోకు రూ.23,082. ఎంటీఎస్‌కు రూ.17,494

ఎంపిక ప్రక్రియ: రాత పరీక్షలు, ఇంటర్వ్యూ, డాక్యుమెంట్ వెరిఫికేషన్ ఆధారంగా.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఫిబ్రవరి 7

వెబ్‌సైట్: https://www.becil.com/

ఈఎస్‌ఐసీ మెడికల్ కాలేజీలో ప్రొఫెసర్లు

న్యూఢిల్లీలోని బసాయిదరాపూర్‌లోని ఈఎస్‌ఐసీ మెడికల్ కాలేజీ... తాత్కాలిక ప్రాతిపతిపదికన కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.

పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్

విభాగాలు: సంబంధిత విభాగంలో పీజీ, పీహెచ్‌డీతో పాటు టీచింగ్/రీసెర్చ్ విభాగంలో పని అనుభవం తప్పనిసరి.

వేతనం: నెలకు ప్రొఫెసర్‌కు రూ.2,22,543, అసోసియేట్ ప్రొఫెసర్‌కు రూ.1,47,986, అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు రూ.1,27,141.

ప్రదేశం: డీన్ ఆఫీస్, 5వ ఫ్లోర్, ఎంఎస్ ఆఫీస్ బిల్డింగ్, ఈఎస్ఐ-పీజీఐఎమ్ఎస్ఆర్, బసాయిదరాపూర్, న్యూఢిల్లీ.

వెబ్‌సైట్: https://esic.gov.in/



పొగరు జింక.. ప్రమాదం!

ఒక అడవిలో ఓ జింక ఉండేది. ఆ జింక అందంగా ఉండేది. దానికి తోడు రెండు కొమ్ములు చెట్ల కొమ్మల్లా ఉండేవి. చూడటానికి ఎంతో అందంగా ఉన్నాయా కొమ్ములు అని ఇతర జంతువులు అనేవి. దీంతో ఆ జింక కొన్నాళ్లకు 'నా లాంటి అందమైన జింకలే లేవు' అని అనుకునేది. ఆ తర్వాత తన లాంటి అందమైన కొమ్ములు మరెవరికీ లేవని రూఢీ చేసుకుంది. దీంతో అతి నమ్మకం కాస్త పొగరుగా మారింది. తన లాంటి కొమ్ములు ప్రపంచంలోనే ఎవరికీ ఉండవని భ్రమతో ఉండేది. ఆ గర్వంతోనే తాను మరింత గొప్పదాన్నని. దైవ స్వరూపంలా భావించేది.

ఒక రోజు ఉదయాన్నే సూర్యోదయం అయ్యాక ఒక సరస్సు దగ్గరకు వచ్చింది. అక్కడి నీళ్లు శుభ్రంగా ఉన్నాయి. దీంతో ఆ నీళ్లను తాగటానికి వెళ్లింది. తన శరీరంతో పాటు కొమ్ములు నీటిలో నీడలా కనపడ్డాయి. మరింత పొంగిపోయింది. కొమ్ములంటే నావే.. అనుకుంది. ఈ చిన్న కాళ్లు ఉపయోగం లేదు.. సన్నగా ఉన్నవి అనుకుంది. కొమ్ములే అందం..



కాళ్లు విహీనం అనుకుంది. క్షణాల్లో తన వెనుకల ఓ పులి ఉందనే విషయం అర్థం చేసుకుంది. చెంగుమని ఎగిరి అక్కడి నుంచి పారిపోయింది. సన్నని కాళ్ల వలన జింక వేగంగా పరిగెత్తింది. పులి కూడా వెంటనే పరిగెత్తింది.


అడవిలోకి వెళ్తానే పులికి కనపడలేదు. జింక జాడను పులి కనుక్కుని వేగంగా పరిగెత్తింది. దీంతో దట్టమైన అడవిలోకి జింక పరిగెత్తింది. తన కాళ్ల గొప్పతనమేంటో పులికి తెలీదు కాబోలు అనుకుంది. ఎదురుగా చూస్తే చెట్లు. కొమ్ములు అడ్డొస్తున్నాయి. దీంతో ఎంత పరిగెత్తినా కొమ్ములకు చెట్లు అడ్డువస్తున్నాయి. జింకకు ఆయాసం వచ్చింది. జింకలా పరిగెత్తటం కష్టం. దాని కాళ్లలా నాకూ ఉంటే అనుకుంది పులి. అయితే జింక తన అందమైన కొమ్ములు పోతే ఎలా? అనుకుంది. జాగ్రత్తగా అడవిలో పరిగెత్తుతోంది. దీంతో పులికి చిక్కింది. పులి మీద పడిన తర్వాత జింకకు అర్థమైంది ఓ విషయం. 'కొమ్ములు బావున్నాయని విర్రవీగాను. కాళ్లు సన్నగా ఉన్నాయి కాబట్టి ఇంత సమయం పరిగెత్తాను' అనుకుంది. ఆ క్షణంలో తన కొమ్ములు ఉపయోగం లేదని చెప్పినా.. ఉపయోగం లేదు. కొమ్ములు ఉన్నందుకు గర్వంగా ఉన్నాను. కొమ్ములే లేకపోతే ఈ ప్రాణాలు దక్కేవి అనుకుంది మనసులో.


నీతి- ఏది మంచో, ఏది చెడో గుర్తించటమే విజయం.

చుక్కలు కలిపి రంగులు వేయండి



చుక్కలు కలిపి రంగులు వేయండి





డైలీ సుడోకు - 221

	5		8			4		7
		6			2		9	
4			9					
		4	2					
	6	9				2	1	
					8	5		
					4			5
	2		1			7		
7		3			6		2	

సుడోకు - 220 సమాధానం

1	6	4	3	2	9	5	8	7
3	2	9	7	8	5	6	4	1
5	8	7	6	1	4	3	9	2
4	9	3	8	5	7	1	2	6
7	5	2	4	6	1	8	3	9
6	1	8	9	3	2	4	7	5
2	4	6	5	9	3	7	1	8
9	7	5	1	4	8	2	6	3
8	3	1	2	7	6	9	5	4

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.


ఆంధ్రజ్యోతి
నవ్య | దృశ్యం
ఆదివారం • 4 ఫిబ్రవరి 2024


సంక్రాంతి గురి తప్పింది
పోనీలే ఫిబ్రవరిలో ప్రేక్షకుల ముందుకొద్దామని సర్దుకుపోయారు. తీరా చూస్తే ఇక్కడా సంక్రాంతి సీనే రిపీట్ అయ్యింది.
మళ్లీ డేట్లు క్లాష్. తాము వెనక్కు వెళ్లబోమంటూ నిర్మాతల మంకుపట్టుతో వాతావారణం వేడెక్కింది. అయితే పరిశ్రమ పెద్దల సలహాలు, సంప్రదింపులు ఫలించడంతో కొత్త రిలీజ్ డేట్స్‌ను మేకర్స్ ప్రకటిస్తున్నారు. దీంతో ఫిబ్రవరి బరిలో వాయిదా పడిన చిత్రాలదే హవా అనే పరిస్థితి కనిపిస్తోంది.





వాయిదా చిత్రాలదే హవా







సంక్రాంతికి బరిలో దిగేందుకు సిద్ధమైన చాలా సినిమాలకు నిరాశే ఎదురైంది. తగినన్ని థియేటర్లు దొరికే పరిస్థితి లేకపోవడంతో మేకర్స్ ఫిబ్రవరిపై దృష్టి పెట్టారు. అయితే అనూహ్యంగా ఈ నెల్లోనూ సినిమాల రిలీజ్ డేట్ల విషయంలో సంక్రాంతి తరహాలోనే కంగాళి మొదలైంది. చదరంగంలో పావుల్లా సినిమాల విడుదలను ముందుకు వెనక్కు జరుపుతూ వచ్చారు. దీంతో అటు ఇండస్ట్రీలో ఇటు ప్రేక్షకుల్లో ఏ సినిమా ఎప్పుడు రిలీజవుతుందో తెలియని అయోమయ పరిస్థితి ఏర్పడింది. అయితే ఎట్టకేలకు పరిశ్రమ పెద్దలు, నిర్మాతల మండలి చొరవతో ఇప్పుడు సమస్య పరిష్కారమైనట్లే అనిపిస్తోంది. వరుసగా ఒక్కో చిత్రం రిలీజ్ డేట్‌ను ప్రకటించడంతో ఫిబ్రవరి బరిలో నిలిచే చిత్రాలపై స్పష్టత వస్తోంది. దీంతో చిత్రబృందాలు ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేస్తున్నాయి.

ఈగల్‌తో మొదలై...

అగ్రహీరోలు నటించిన, పెద్ద నిర్మాణ సంస్థలు నిర్మించిన చిత్రాలకు సైతం సంక్రాంతికి థియేటర్లు దొరక్క విడుదల వాయిదా వేసుకోవాల్సి వచ్చింది. ఈ కోవలో ముందుగా చెప్పుకోవాల్సింది రవితేజ 'ఈగల్' చిత్రం గురించే. రవితేజ లాంటి స్టార్ హీరో నటించిన చిత్రం సంక్రాంతికి సందడి చేస్తే ఆ కిక్కే వేరు. మేకర్స్, అభిమానులు కూడా అదే అనుకున్నారు. కానీ వీలుపడలేదు. రిలీజ్ డేట్ ప్రకటించి కూడా చివరి నిమిషంలో విడుదల వాయిదా వేసుకోవాల్సి వచ్చింది. తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి సోలో రిలీజ్ డేట్ హామీ ఇవ్వడం, పరిశ్రమ బాగుకోసం అనే కోణంలో ఆలోచించి తమ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వాయిదా వేసుకొంది. ఈ చిత్రం ఈ నెల 9న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ యాక్షన్ థ్రిల్లర్‌కు కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. అనుపమా పరమేశ్వరన్ కథానాయిక. ఇప్పటి వరకూ విడుదలైన ప్రచార చిత్రాలు 'ఈగల్'పై అంచనాలు పెంచాయి. అయితే రజనీకాంత్ 'లాల్‌సలామ్' రూపంలో 'ఈగల్'కు బలమైన ప్రత్యర్థే ఉన్నాడు. తొలుత ఈ చిత్రాన్ని కూడా సంక్రాంతి బరిలో దింపాలని చూసినా వీలుకాలేదు. దీంతో ఫిబ్రవరి 9న విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. రజనీకాంత్ కూతురు ఐశ్వర్య దర్శకత్వం వహించిన చిత్రమిది. ఇందులో రజనీకాంత్ అండర్‌వరల్డ్ డాన్ పాత్రలో కనిపించనున్నారు. విష్ణు విశాల్, విక్రాంత్ కీలకపాత్రలు పోషించారు. అలాగే సందీప్ కిషన్ హీరోగా నటించిన 'ఊరుపేరు భైరవకోన' చిత్రం కూడా ఫిబ్రవరి 9న విడుదలవ్వాల్సి ఉంది. చేసేదేం లేక 'ఈగల్' సినిమా కోసం మరో వారం వెనక్కు జరిపి ఫిబ్రవరి 16న విడుదల చేస్తున్నారు.



కావ్యాథాపర్, వర్ష బొల్లమ్మ హీరోయిన్లు. అతీంద్రియ శక్తుల నేపథ్యంలో ఉత్కంఠభరితంగా వీఐ ఆనంద్ ఈ చిత్రాన్ని తీర్చిదిద్దారు.

మార్చికి మారాయి

ఇక 'ఈగల్', 'లాల్‌సలామ్' చిత్రాల దెబ్బకు ఫిబ్రవరి 9న రావాల్సిన 'టిల్లూ స్క్వేర్' చిత్రం వెనక్కుతగ్గాల్సి వచ్చింది. మార్చి 29కు ఈ సినిమా రిలీజ్ డేట్ మారింది. 'డీజే టిల్లు' చిత్రానికి ఇది సీక్వెల్. సిద్ధు జొన్నలగడ్డ, అనుపమా పరమేశ్వరన్ జంటగా నటించారు.

ఆపరేషన్ వాలెంటైన్


వరుణ్‌తేజ్ కథానాయకుడిగా నటించిన 'ఆపరేషన్ వాలెంటైన్' చిత్రాన్ని ఫిబ్రవరిలో విడుదల చేయాలనే నిర్ణయం చాలా ముందుగానే జరిగింది. ముందు ప్రకటించిన విధంగా ఈ చిత్రం ఈ నెల 16న ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది. అయితే అనూహ్యంగా మేకర్స్ ఈ చిత్రం రిలీజ్ డేట్‌ను మార్చారు. మార్చి 1న విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. గోపీచంద్ హీరోగా నటించిన 'భీమా' చిత్రం కూడా ఫిబ్రవరి 16నే విడుదల కావాల్సి ఉంది. మారిన పరిస్థితుల్లో మార్చి 8న వస్తోంది. భారీ అంచనాలతో వస్తున్న సినిమాలతో పాటు కొన్ని చిన్న సినిమాలు కూడా ఫిబ్రవరిలో అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాయి. రాజ్‌తరుణ్ హీరోగా ఏఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'తిరగబడరా సామి'. మాల్వీ మల్హోత్రా కథానాయిక. ఈ నెల 23న విడుదలవుతోంది. ఆర్‌టీటీం వర్క్స్, గోల్డెన్ మీడియా పతాకంపై హీరో రవితేజ నిర్మిస్తున్న చిత్రం 'సుందరం మాస్టర్'. హర్ష చెముడు, దివ్యశ్రీ ప్రధాన తారాగణం. ఓ మారుమూల గ్రామంలో స్కూల్ టీచర్ విద్యార్థుల జీవితాల్లో తాను కోరుకున్న మార్పు కోసం ఎలాంటి కృషి చేశాడనేది వినోదాత్మకంగా తెరకెక్కించారు. కల్యాణ్ సంతోష్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 23న విడుదలవుతోంది.

తెలుగులోనూ అభిమాన గణం దండిగా ఉన్న కథానాయకుడు మమ్ముట్టి. ఈనెల 15న 'భ్రమయుగం' చిత్రంతో వస్తున్నారు. హారర్ థ్రిల్లర్ జానర్‌లో తెరకెక్కిన ఈ చిత్రానికి రాహుల్ సదాశివన్ దర్శకుడు. భిన్నమైన కథతో ఈ చిత్రం తెరకెక్కినట్లు ప్రచార చిత్రాలను చూస్తుంటే అర్థమవుతోంది.











బుర్జ్ ఖలీఫాలో గ్రాండ్‌గా..

సెలబ్రిటీ క్రికెట్ లీగ్ పదవ సీజన్‌ను శుక్రవారం దుబాయ్‌లో అద్భుతమైన షోతో కిక్ స్టార్ట్ చేశారు. బుర్జ్ ఖలీఫాపై ఈ సీజన్ ప్రోమోను లాంచ్ చేశారు. మొత్తం ఎనిమిది జట్ల నుంచి కెప్టెన్లు కిచ్చా సుదీప్ (కన్నడ), సోహైల్ ఖాన్ (హిందీ), ఆర్య, జీవా(తమిళం), తమన్, సుధీర్‌బాబు (తెలుగు), జిస్సు సేన్ గుప్తా(బెంగాలీ), బన్ను ఢిల్లాన్, సోనూ సూద్ (పంజాబీ), ఇంద్రజిత్ సుకుమారన్, ఉన్ని ముకుందన్ (మలయాళం) పాల్గొన్నారు.

సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ విష్ణువర్ధన్ ఇందూరి మాట్లాడుతూ 'ప్రతి సంవత్సరం లీగ్ అభివృద్ధి చెందడం.. లీగ్‌లో ఆడే క్రికెట్ ప్లేయర్స్ ప్యాషన్‌కు ప్రతిబింబం. ఈ ఏడాది గతంలో కంటే భారీ స్థాయిలో ఉంటుంది' అని తెలిపారు.

'మన గొప్పదేశంలోని ఎనిమిది పవర్‌ఫుల్ ఫిల్మ్ ఇండస్ట్రీలు ప్రాతినిధ్యం వహిస్తున్న సూపర్ స్టార్స్‌తో కలసి పాల్గొనడం ఈ లీగ్ విశేషం. భారతదేశం ఉద్వేగభరితంగా వీక్షించే క్రికెట్ మ్యాచ్‌లివి' అని చెప్పారు సోనూ సూద్.

ఛత్రపతి శివాజీ పాత్రలో షాహిద్ కపూర్



మహారాష్ట్ర యోధుడు ఛత్రపతి శివాజీ జీవిత కథను భారీ స్థాయిలో తెరపై చూపించడానికి ప్రయత్నాలు ముమ్మరం అయ్యాయి. అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మించడానికి నిర్మాత అశ్విన్ వర్దే సన్నాహాలు జరుపుతున్నారు. 'ఓ మైగాడ్ 2' చిత్ర దర్శకుడు అమిత్ రాయ్ ఈ సినిమాకు దర్శకత్వం వహించనున్నారు. ఈ సినిమాలో షాహిద్ కపూర్ నటించనున్నారు. ఇప్పటికే సచిన్ రవి దర్శకత్వంలో జాకీ, విష్ణు భగ్నానీ నిర్మించే బిగ్ బడ్జెట్ ఫిల్మ్‌లో నటించడానికి సైన్ చేసిన షాహిద్‌కు వెంటనే వచ్చిన మరో మంచి అవకాశం ఛత్రపతి శివాజీ చిత్రం. అయితే ఈ చిత్రం షూటింగ్ వెంటనే ప్రారంభమయ్యే అవకాశాలు లేవు. ఆకాశమే హద్దు అన్నట్లుగా అపరిమితమైన బడ్జెట్‌తో తీయాలనుకుంటున్న ఛత్రపతి శివాజీ చిత్రం కోసం మంచి పార్టనర్ ను వెదుకుతున్నారు అశ్విన్. ఫండింగ్ చేసే స్టూడియోలు కానీ సంస్థలు కానీ ముందుకు వస్తే షూటింగ్ ప్రారంభించడమే తరువాయి అంటున్నారు అశ్విన్. పలు సంస్థలతో ఆయన చర్చలు జరుపుతున్నారు.

ఎస్వీఆర్ మత్తు.. గమ్మత్తు!

ఫ్లాష్‌బ్యాక్





ఏవీఎం సంస్థ తమిళంలో నిర్మించిన చిత్రం 'కళత్తూర్ కన్నమ్మ'. ఈ సినిమా విజయం సాధించడంతో తెలుగులో 'మూగనోము' (1969) పేరుతో రీమేక్ చేశారు ఏవీయం చెట్టియార్. అక్కినేని నాగేశ్వరరావు, జమున ఇందులో జంటగా నటించారు. అక్కినేని తండ్రిగా జమిందార్ పాత్రలో ఎస్వీ రంగారావు నటించారు. ఆయన మూడ్ డిస్టర్బ్ అయితే షూటింగ్స్ అన్నీ వదిలి పెట్టి తోటలో ఉన్న గెస్ట్ హౌస్‌కు వెళ్లిపోయేవారు. గదిలో తలుపులు వేసుకుని బాటిల్ మూత తెరిచేవారు. వారం, పది రోజుల వరకూ ఇదే పరిస్థితి. ఆ సమయంలో ఆయన్ని చూసి 'గురువుగారు సమాధిలోకి వెళ్లారు' అనేవారు ప్రొడక్షన్ సిబ్బంది. ఆయన ఎప్పుడు బయటకు వస్తారా అని ఓపికతో ఎదురు చూసేవారు. ఆయన షూటింగ్‌కు హాజరైన తొలి రోజున కాస్త దిమ్ముగా ఉంటుంది కనుక షాట్‌లో డైలాగులు మరచిపోయేవారు. అయితే రంగారావు దగ్గర ఓ కిలాడీతనం ఉండేది. ఇలా డైలాగులు మరచిపోయినప్పుడల్లా ఎక్స్‌ప్రెషన్స్ ఇస్తూ డైలాగుల్ని గుర్తుకు చేసుకొనేవారు. అవి గుర్తుకు రాగానే అదే ఫ్లోలో చెప్పేసేవారు. రంగారావు పద్ధతి తెలుసు కనుక ఎదుట ఉన్న ఆర్టిస్ట్ చాలా అలెర్ట్‌గా ఉండేవారు.

'మూగనోము' షూటింగ్‌లో ఒకసారి ఇలాగే జరిగింది. దేవాలయంలో గౌరి పాత్రధారిణి జమునతో జమిందారు పాత్రధారి రంగారావు ప్రమాణం చేయించే సీన్ చిత్రీకరిస్తున్నారు దర్శకుడు యోగానంద్. రంగారావు సమాధి నుంచి బయటకు వచ్చిన తొలి రోజు అది. అందుకే మొదట్లో డైలాగులు మరిచిపోయారు రంగారావు. రకరకాల ఎక్స్‌ప్రెషన్స్ ఇస్తున్నారు కానీ డైలాగులు నోటి వెంట రావడం లేదు. ఆ షాట్‌లోనే ఉన్న జమునకు పరిస్థితి అర్థం అయింది టేకుల మీద టేకులు తింటున్నారు రంగారావు. చివరకు ఆయనకు డైలాగులు గుర్తుకు రావడంతో ఎలాగోలా ఆ సీన్ పూర్తి చేశారు. ఏ రోజు తీసిన సన్నివేశాలు ఆ రోజు రష్ చూడడం ఏవీయం మెయ్యప్పన్‌కు అలవాటు. ఆయనకు ఈ సీన్ చూపించారు. 'అబ్బే బాగోలేదు.. చాలా డల్‌గా వచ్చింది. రీ షూట్ చేయండి' అన్నారాయన. దర్శకుడు యోగానంద్, సంభాషణల రచయిత డి.వి. నరసరాజు ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు. మెయ్యప్పన్‌కు తెలుగు రాదు కనుక స్క్రిప్ట్ తయారైన తర్వాత డైలాగుల్ని ఇంగ్లీషులోకి ట్రాన్స్‌లేట్ చేసి వినిపించేవారు. 'రీ షూట్ ఎందుకు? నేను మీకు వినిపించిన డైలాగులే కదా.. చిన్న మార్పు కూడా చేయకుండా అలాగే చెప్పించాం' అని మెయ్యప్పన్‌కు వివరించారు నరసరాజు. 'ఏమో.. సీన్ చాలా నీరసంగా ఉంది. అందుకే రీ షూట్ చెయ్యమంటున్నా' అని చెప్పారు మెయ్యప్పన్. ఆయనకు సీన్ ఎందుకు నచ్చలేదో అప్పుడు వీరిద్దరికీ అర్థమైంది. ఆ మర్నాడు షూటింగ్ ఉందని రంగారావుకి కబురు చేసి ఆ సీన్ మళ్లీ తీశారు. మెయ్యప్పన్ అప్పుడు బాగుందని ఓకే చేశారు.

ఓటీటీ స్పెషల్

ఈ వారమే విడుదల
ఈ ఆదివారం నుంచి వచ్చే శనివారంలోగా విడుదలవుతున్న సినిమాలు, వెబ్‌సిరీస్‌ల వివరాలు

ఓటీటీ వేదిక	సినిమా/సిరీస్	విడుదల తేదీ
నెట్‌ఫ్లిక్స్		
ఒన్ డే	హాలీవుడ్ మూవీ	ఫిబ్రవరి 08
గుంటూరు కారం	తెలుగు చిత్రం	ఫిబ్రవరి 09
భక్షక్	హిందీ సిరీస్	ఫిబ్రవరి 09
అమెజాన్ ప్రైమ్		
కెప్టెన్ మిల్లర్	తమిళ చిత్రం	ఫిబ్రవరి 09
డిస్నీ ప్లస్ హాట్‌స్టార్		
ఆర్య	హిందీ సిరీస్ 3	ఫిబ్రవరి 09
ఆహా...		
బబుల్‌గమ్	తెలుగు చిత్రం	ఫిబ్రవరి 09
బుక్ మై షో		
ఆక్వామాన్	హాలీవుడ్ మూవీ	ఫిబ్రవరి 05
జియో సినిమా		
ది ఎగ్జార్సిస్ట్	హాలీవుడ్ మూవీ	ఫిబ్రవరి 06
ది నన్ 2	హాలీవుడ్ మూవీ	ఫిబ్రవరి 07
హాలో	వెబ్‌సిరీస్	ఫిబ్రవరి 08
సన్ నెక్స్ట్		
అయలాన్	తమిళ చిత్రం	ఫిబ్రవరి 09





